ఉప వేదాంగాలు

సర్వసిద్ధాంత సౌరభవము-9



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ మధ్వాచార్య
సత్యసిద్ధాంత
సంగ్రహ

సర్వ సిద్ధాంత సౌరభము

శైవము

Acc. No. 23245

'సాధవరహస్యా'ది బహు గ్రంథకర్తలు,

శ్రీ రామకృష్ణాశ్రమములు (బాపట్ల & భీమునిపట్నము)

సంస్థాపకులు :

పరమహంస - పరివ్రాజకాచార్య

శ్రీ అనుభవానంద స్వాములవారు

తొలి పలుకు

అనుభవముతోకూడిన వచన రచనములు, సాధనా పటిమచే గలిగిన ఏకాగ్రతవలన సాధ్యము. ఆ ఏకాగ్రతచే జ్ఞానమును, 'ఏక విజ్ఞానేన సర్వ విజ్ఞానం భవతి' అజ్ఞానముచే సర్వ విజ్ఞానములు కలుగుచున్నవనిగదా శాస్త్రము. అదికూడ పూర్వజన్మ సుకృతలభ్యమే!

శ్రీ అనుభవానంద స్వాములవారు, సకల సమన్వయావతార మగు శ్రీ రామకృష్ణదేవుని సర్వాదర్శమూర్తిగా ఆరాధించిన మహనీయులగుటచేనేమో, వారి వచన రచనము లందు ఆ సమత్వము వ్యక్తమగుచుండును. ఆ సమత్వము వారి సకల గ్రంథములలో ప్రబవహించుచుండును. అట్టి గ్రంథమే 'సర్వ సిద్ధాంత సౌరభము'. ఆ పేరులోనే ఆ సమరసత్వము వ్యక్తము.

"సర్వ సిద్ధాంత సిద్ధాంత సారసంగ్రహము"ను శ్రీ శంకరులును, "సర్వ సిద్ధాంత లేశ సంగ్రహము"ను శ్రీ అప్పయ్య దీక్షితులును రచించినట్లుగా 'సర్వ సిద్ధాంత సౌరభము'ను శ్రీ అనుభవానంద స్వాములవారును రచించిరి. పుష్పముల సువాసన నాఘ్రాణించినవారు, ఆ కుసుమము ఎచ్చట నున్నదో అని అన్వేషించి, ఆ వృక్షమును కనుగొని నంతసించినట్లు సిద్ధాంతమను పుష్ప సౌరభమును గాంచినవారుకూడ గవేషణము సలిపి, ఆ సిద్ధాంత వృక్షరాజమును కనుగొని ఆనందించవలయునని శ్రీ స్వాములవారి ఉద్దేశము. ఏ పూవు విలువ సుగంధములు దానివే! అట్లే ఏ సిద్ధాంత విశిష్టత

దానిదే : ఆ సమత్వ గ్రహణమువకే, ఆచరణమునకే యీ 'సౌరభ' రచనము. ఆ సామరస్యముచే సంకుచిత త్వము బాసి, పర మత దూషణములు మాని, విశాలమును విశ్వతోముఖము నగు ఆనంద మును పొందనగును.

ఇదియే శ్రీ రామకృష్ణదేవుని ప్రత్యేక సాధనా విధానము: ఇదియే ప్రత్యక్ష అనుభవస్థితి: సాధనలనేకములు గాని అనుభవము ఒక్కటే: సిద్ధాంతములు బహుళములుగాని గమ్యమొక్కటే: సకలానుభవ స్వరూపుడైన శ్రీ రామకృష్ణుని సమస్త సాధనా విధానములను, సర్వమత సామరస్యమును, సకలానుభవ రహస్యములను వ్యక్తము చేయుటకే యీ శ్రీ అనుభవానంద గ్రంథమాలను శ్రీ అనుభవానంద స్వాములవారు సంస్థాపించిరి.

పాఠకులు దీనిని పఠించి మన మహర్షుల భౌతికాభౌతిక విజ్ఞాన సంపదకు వారసులై, మన ప్రాచీన భారతీయాధ్యాత్మిక సంస్కృతీ ప్రవాహమున వీదులాడి, యదార్థ భారతీయులై మనెదరు గాక :

ఈ గ్రంథ ముద్రణకు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారు రు. 7398-00 లు ఆర్థిక సహాయముచేసి, మా గ్రంథమాల కృషికి ప్రోత్సహించినందులకు వారికి మా కృతజ్ఞతలు.

మా తాత్రీ

తాత్రీ శానంద

సమర్పణము

శ్రీ రామాది దశావతారములకున్, శ్రీలక్ష్మి వాణి ఉమా తారాశక్తులకున్, త్రిమూర్తులకు స్వస్థానంబుగానొప్పు నా పారావారము, రామకృష్ణగురు, సర్వాధ్యాత్మిక స్థానమున్ ఆరాధించుచు గ్రంథమిచ్చెదను సర్వాధ్యాత్మికాన్వేషినై

శ్రీవిద్యా ప్రతిభాస్వరూపులు, మహోత్కృష్టానుభూతస్థితుల్ భావాతీతులు, తత్త్వసిద్ధులును, సర్వాధ్యాత్మికాచార్యులై భావిన్ భూతము వర్తమానములలో భాసిల్లు తత్త్వజ్ఞులన్ భావించే నిడువాడ గ్రంథమును సర్వాధ్యాత్మికాన్వేషినై

శుభమై, సుందరమై, సుఖప్రదమునై శోభిల్లు తత్త్వార్థ సు ప్రభకన్వేషకులౌ ముముక్షులకు సర్వాధ్యాత్మికోత్కృష్టతా విభవార్థంబు ననుగ్రహింపగల దేవిన్ 'సర్వ సిద్ధాంత సౌ రభమున్' నేను సమర్పణంబిడుదు సర్వాధ్యాత్మికాన్వేషినై



నమో మహద్భ్యో నమో అర్భకేభ్యో
నమో యువభ్యో నమ ఆశినేభ్యః।
యజామ దేవాన్ యది శక్న వామ
మా జ్యాయసః శం నమా వృక్షిదేవాః॥

(ఋగ్వేద. 1. మం. 27 సూ. 18.)

గొప్ప దేవతలకు నమస్కారము, స్వల్ప దేవతలకుగూడ బ్రమాణములు, యువకులకు నమస్సులు, వృద్ధులకు నమోవాకములు; మా శక్తికొలది నెల్ల దేవతల నారాధించెదము. పెద్ద దేవతల సంస్కృతిని మేము విస్మరింపకుందుముగాక।

విషయసూచిక

ముఖ్యప్రబంధము 1-46

శివాదర్శనము-1, సర్వ సిద్ధాంత సౌరభము-4, శైవఖండము-5

ఉపోద్ఘాతము 11-36

శివుడు : పారమార్థికత-11, దైవచింతనము-19, భారతీయము-23, వేదఃఆగమములు-31

శైవతత్త్వ ప్రాశస్త్యము 47-118

శివతత్త్వము-47, శైవమతము-62, శంకరాచార్యుడు : శైవము-66, శివుడు : మహాదేవుడు-68, శైవము విశ్వవ్యాప్తము-69 శివలింగ తాత్పర్యము-75, లింగప్రాశస్త్యము-76, లింగము : అండము-80, లింగ : లైంగికము-82, లింగము : శివాకృతి-84, మహాలింగోద్భవము-86, లింగము : యోగస్తంభము-91, లింగార్చన వ్యాప్తి-94, లింగశబ్ద మీమాంస-99, లింగారాధన : అనార్యత్వము-100, లింగస్వరూపము-108, పంచభూతలింగములు-112.

శివుడు - వేదశాస్త్రములు 119-193

రుద్రుడు : ఋగ్వేదము-119, రుద్రుడు : వేదములు-129, రుద్రుడు : రుద్రాధ్యాయము-134, శివుడు : అనార్యసంబంధము-142, శివుడు : ఉపనిషత్తులు-145, శివుడు : పురాణములు-167, శివనామావళి-174, రుద్ర-శివుడు : గుణవర్ణములు-180, మూర్తిత్రయము : త్రిగుణములు-181, శివుడు తామసికుడాఁ-182, నక్షత్రము : శివుడు-183, రుద్రవర్ణము-187.

శైవాచార్య సంప్రదాయము 194-232

గురుపరంపర-194, నాయనారులు-197, తిరుజ్ఞానసంబంధ నాయనారు-202, వాగీశనాయనారు-207, సుందరమూర్తినాయనారు-211, ఞాణిక్కవాచకనాయనారు-214, తిరుమూల నాయనారు-216, కారక్కాలమ్మ-217, నీలకంఠనాయనారు-218, ఇయర్పగైనాయనారు-219, నేత్రతేశ (కన్నప్ప) నాయనారు-220, మూర్తినాయనారు-223, అపర వారగమ్యనాయనారు-224, నమినందియడిగళ్నాయనారు-225, మూర్ఖ నాయనారు-226, ద్వాదశాచార్యులు-228.

శైవమత సిద్ధాంతము 233-296

సామాన్యశైవము-233, పాశుపతము-240, పాశుపత తాత్పర్యము-244, కాశ్మీర శైవాద్వైతము-249, శైవసిద్ధాంతము-268, శైవసిద్ధాంత తాత్పర్యము-279, వీరశైవము-284, లింగాయత తాత్పర్యము-292,

సమాప్తి వచనము 297-300

ఓం

శ్రీ శారదా రామకృష్ణాభ్యాం నమః

★

సర్వసిద్ధాంత సౌరభము

★

నవమ సంపుటము

ముఖపరిబంధము

శివాదర్శము

హే పార్వతీహృదయవల్లభ చంద్రమౌళే
భూతాధిప ప్రమథనాథ గిరీశదేవ ।
హే వామదేవ భవ రుద్ర పినాకపాణే
సంసారదుఃఖగహనా జ్జగదీశ రక్ష॥

శివనామావల్యష్టకం-౨

ఓ పార్వతీహృదయనాథా! చంద్రార్ధ! సకలభూత పాలకా! ప్రమథగణనాథా! కైలాసాధిపతీ! వామదేవా! భవా! రుద్రా! త్రిశూలపాణీ! సంసారదుఃఖకాననమునుండి జగదీశా రక్షింపుము. శరీరి సంస్తుతింపబడిన శాంతిసుఖప్రదాతయగు శివస్వరూపుడు

సర్వభూతాధివాసుడై, తా 'బ్రహ్మాద్యాస్తంబ పర్యంతాం పశవఃపరికీర్తితాః। తేషాంహి నాథుకో యస్మాచ్ఛివఃపశుపతి స్స్మృతః॥' చతుస్ముఖబ్రహ్మ మొదలు తృణము వరకుగల సర్వజీవులు పశువులని వ్యవహారము. వానికి నాయకుడగుటచే శివుడు పశుపతి యగుచున్నాడు. కావున సర్వ సమదృష్టికలవాడై 'స్మశానేష్వాక్రీడా స్మరహర పిశాచాః సహచరాః। చితాభస్మాలేపః స్రగపి నృకరోటీ పరికరః॥' సదా స్మశానవాటికల క్రీడయు, పిశాచ సహచర బృందమును, స్మశాన భస్మధారణయు, కపాల కంఠహారములును గలిగి, బాహ్యమునకు 'అమంగల్యం శీలం' అమంగళ కరుడుగా దోచినను, 'నామైవమఖిలం ....స్మర్తృణాం వరద పరమం మంగళమసి' (2) నీనామమును స్మరించువారికి సమస్త మంగళము కలుగుచున్నది. నీవు నీభక్తులకు మంగళము ప్రసాదించువాడవయితివని పుష్పదంతుడు శివమహిమ్న స్తోత్రమున విశదపరచినట్లు, తన సమరస వ్యవహారమునే అమంగళ ముగా గోచరించినను 'శం కరోతీతి శంకరః' అనురీతి సర్వజీవ కల్యాణమునే అతడు అనుగ్రహించుచున్నాడు. He is the very oul of gentleness, refusing none. Up here have gathered ou·d Him all those who were weary of earth, having ound no acceptance amongst the fortunate (1) అతడు శాంతమున కాధారము. ఆశ్రితుల నేరిని విరాకరింపడు. అదృష్ట వంతులలో గణింపబడక సంసారమునకు రోసినవారెల్లరు శివుని చుట్టు జేరిరి. The serpents, whom all the world hates and

(1) Sister Nivedita : The web of Indian Life, p 202.

denies, come to Kailash, and Mahadev finds room for them in His great heart (1) లోకము ద్వేషించి తోసివేయు సర్పములు కైలాసము నాశ్రయించెను. తన మహదుదారహృదయ పుటిన మహాదేవుడు వానికి స్థానమును గాంచెను. and the tired beasts came-for He is the refuge of animals- and it is one of these, a shabby old bull, that He specially loves and rides upon (1) అటులే అలసిపోయిన జంతుజాలము లరుదెంచెను. అతడు పతికావున వానిలో నొక వికృత వృద్ధ వృషభము అతనికి ప్రత్యేక ప్రేమపాత్రమై వాహనముగ నయ్యెను. And here, too, come the spirits of all those men and women who are turbulent and troublesome and queer, the bad boys and girls of grown up world, as it were. All the people who are so ugly that no one wants to see them; those who do things clumsily and talk loudly, and upset everything, though they mean no harm, and the poor things who are ridden by one idea, so that they never can see straight, but always seem a little mad - such are the souls on whom He alone has mercy. He is surrounded by them and they love and worship Him. He uses them to do His errands and they are known as Siva's demons (1) భయంకరులై, బాధాకరులై విచిత్రమైన, వయస్కమగు లోకమున చెడ్డనారైన బాలబాలికలు నాబిడ్డ స్త్రీపురుషుల ప్రేమ లుమాడ నచటికి చేరుదురు. ఒక్కడైన జూడనొల్లని వికృతాకారులైనవారు, హాని తలంపకున్నను, బిగ్గరగా బ్రసంగించుచు, అసహ్యకరముగి

(1) Sister Nivedita : The Web of Indian Life p 202.

కార్యముల జేయుచు, వక్రదృష్టిగలవారై కొలదిగ నున్నత్తులవలె నున్న వారుగూడ నరిగిరి. అతనికి మాత్రమే అట్టివారిపై అనుగ్రహము. అతడు వారిచే పారివృతుడైయుండ, వారతనిని బేర్మిమించుదురు, పూజించెదరు. తన కార్య నిర్వహణమునకు వారి నాతడుపయోగించును. వాపు శివుని పరిమథగణము నాఁడుమరు అని సోదరి నిపేదిత శివుని అపార దయాస్వరూపమును స్మరించి, చిత్రించి మనముందుంచినది. అట్టి విశాల హృదయుడు జీవకోటినంఁటిని ఆకర్షించుటయు ఆరాధింపబడుటయందు ఆశ్చర్యమేమిగలదుఁ ఆతని మూర్తిపత్వ మసాధారణము, అద్భుతము ఆశ్చర్యకరము అట్టి అనమాన శివస్వరూపమే 'Siva embodies eternal India' శాశ్వత భారతి యనదగును, ఆ సువిశాల హృదయస్థానమున కెవరికి ఆశ్చర్యము దొరుకదుఁ సర్వజీవుల కాధారమతడేగదాఁ పుష్పదంతుడు వచించురీతి 'ఇవ తత్త్వం న జానామి కీదృశోఽసి మహేశ్వరఁ యాదృశోఽసి మహాదేవ తాదృశాయ నమోనమఃఁ' (శివమహిమ్న-40) కొంచమైనను నీతత్త్వమును మహేశ్వరాఁ నేను ఎరుగను. మహాదేవఁ నీ వెటులగలవో అట్టి నీకు నమోవాకములు. అగమ్యమైన ఆమూర్తికి పరిణామ సహస్ర మాచరించి శరణు పొందుచున్నాము.

సర్వ సిద్ధాంత సారభము

అట్టి సుప్రసిద్ధ విశాలహృదయశోభితులైన దేవతాగణమున శాకరమై, తదారాధన అనుసరణములయం దారితేరినదై, తదాకారా

కారిక్ష తత్త్వమై విరాజిల్లి పవ రాజకేతువ అవనికాంత మంచి వంతక పవాప్రావా రూపమువ వటబెంచుటవ్ల ఆపాక వంస్కృతీస్వరూపమువ మనంత పీఠించి, అద్దాని మహిమాత్వమునే గాక, ఆపాదాడ మాధుర్యమునుగూడ అవిరూడి, ఆమందానందము పొంది, పవ 'వర్ష సిద్ధాంత పౌరభము' వచివంపక్పరముఱుగ తదారాధవ. ఆమవరణ. వివరణములు గావించుచు అమిత కృషి గావించుచున్నారి. ఆది విద్వాంసులైన కపిలాచార్యాది దర్శనక్రమంవాళ్ళాంది, దర్శవషద్భోదానుభవ ఆప్యాయతతో వాప్యాపింది తిన్మయము పొంది: వకలాత్మిక పాదవ సిద్ధాంత శోభాషణమైన ఆద్వైత వంస్థితిని వేదాది వర్వవాఙ్మయపాగరమునుంచి మథించితీసి, పవ కంచించిన శ్రీ శంకరాచార్యాది ఆచార్యవర్యుల గ్రంథక్షతతో బ్రీతిమిల్లి, వారిబోధంగ్రహించి, సైమరలిన అంత మగుణాత్మమమొక్క వ్యవస్థణ పీయూషమువ ద్రాపి. దాని మాధుర్యమునం మనంగ శ్రీ రామానుజాది వైష్ణవాచార్యుల ఆకర్షణీయ తత్వమువ శరణుజొంది, పవ 'పౌరభ' గ్రంథమ ఇంతదమక రమ్యక గాంచియున్నారి తవ వంకల్పరూపమైన షోడశ వంపుటములలో అష్టమమున పాదింది చాంవరకు పూర్ణత వాంచినది.

శైవ ఖండము

కాని వంపూర్ణ భారతీయ ఆత్మిక వంస్కృతీ వ్వరూపమువ వదా ఆరాధించు 'పౌరభము' మందడుగు వేయుచు, యీ పవవ వంపుటమునో శైవాగ్ర ఖండమువ ద్రోపేంచుచు, వంచు ద్రిస్తుతమ

శైవ సంప్రదాయమును జవిచూచి, అందలిపరిమళాన్ని వ్యక్తపరుచ యత్నించుచున్నది. శైవారాధనావిధానము భరతఖండమున అతి ప్రాచీనముగ వెలుగొందుటయు, నా శివతత్త్వ విచారణసమయముల ననేక సంశయములు వాటిల్లి వివిధ సిద్ధాంతములు ప్రబలుటయు, నందును శివరూపము కేవలము సాకార, సగుణములతో దృష్టిగాంచు భక్తులకు గోచరింపక, నిరాకార, నిర్గుణములగూడ నావరించి, అగోచరస్థాయిని బొందియుండుటయు గాననగును. ఈ సాకార నిరాకారములకు సంధిస్థానముగ సాకారమునుండి నిరాకారమునకు మార్గదర్శకముగ నొక చిహ్న స్వరూపమునుగూడ ధరించి 'లింగా' కృతితో మరియు ననేక సమస్యలకును, సందేహములకును శైవ మాస్పదమైయున్నది. స్థూలమయిన కరచరణాద్యవయవాలంకృత మూర్తిమత్వము గల్గియుండుచు, నా స్థూల బుద్ధులైన భక్తులమాత్ర మాకర్షించి, ముక్తి నొసంగుచుండుటమాత్రమేగాక, సూక్ష్మమై సృష్టికి బూర్వస్థితియైన అండాకారమునుగూడ గ్రహించి, అవయవ పరిత్యాగ మున లింగన్యాయమున నిర్గుణ బ్రహ్మమునకు మార్గగామియో యనునటుల అండప్రతీకముగొని చిహ్నమై అసగాలింగమై సూక్ష్మరీతి ఆరాధనాపరము శైవము సాధించియున్నది. అంతట ప్రతీకమును గూడ విసర్జించి, ఆద్వితీయ నిర్వికార నిరాకార బ్రహ్మము తానై, శివుడు, అతి సూక్ష్మబుద్ధులకుగూడ నాదర్శమై యొప్పి, నిర్గుణముగ మండుటయు నిందు గోచరము.

అందుచే నీశైవము మందాధికారులనుండి ఉత్తమాధికారుల వరకుగల సర్వ ముముక్షుకోటికి ఆలంబనమున కవకాశముల బ్రసా-

దించుచు, సర్వుల నాకర్షించుచు, సర్వ మానవశరణ్యమై యొప్పారుట ముఖ్యోపదేశము. అట్టి సువిశాల శైవతత్త్వ విచారణము నీతొమ్మిదవ సంపుటమున గొలదిగ బ్రిదర్శింప 'సౌరభము' ఉద్యోగించుచున్నది.

కాన ముముక్షుకోటి యథాపూర్వముగ 'సౌరభ' తాత్పర్యమును గ్రహించి, శైవతత్త్వ మాహాత్మ్యమునుగూడ నాస్వాదించి, అనుసరించి, అనందించెదరుగాక!

—[o]—

సర్వసిద్ధాంత సారసంగ్రహము

శైవఖండము

శైవమత సిద్ధాంతము

కాంచక్రియు ధరియించి సర్వజగతి

లయము నొందింప సాత్వికమయుడ పగుచు

నీలవర్ణుడ శివుడను నిశ్చయముగ

ననుభవానందుడన్.....

సర్వ సిద్ధాంత సౌరభము

ఉపోద్ఘాతము

శివుడు - పారమార్థికత

Oh India ! for get not that the God thou worshippest is the Grcat Ascetic of ascetics, the all-renouncing Sankara.

Swami Vivekananda 2

ఓ భారతీ! నీ వారాధించు భగవంతుడు సన్న్యాసులకు మహోత్కృష్ట సన్న్యాసియైన సర్వసంగపరిత్యాగి శంకరుడని మరువకుము. ఈ ప్రపంచమున జీవించుచు, నిందుగల నల్పసుఖమునకును బహుళమైన దుఃఖమునకు నతీతముగ శాంతిసంధానమొనరించి, తన్మయత నమృతమింప నొక్క భారత దేశమునకుమాత్రమేగాక సర్వప్రపంచమున మానవకోటికెల్ల నా దేవాధిదేవుడు మహాదేవుడు శంకరుడు మార్గమును జూపియున్నాడని పై వివేకానందుని వాక్యముల తాత్పర్యము. అందుచే తత్పలసిద్ధికై మానసపీఠిల నా స్థిత ప్రజ్ఞుని బరంజ్యోతిగా మనిచి,

---

(2) Swami Vivekananda : The Vedanta Kesari, 1957. p 412.

చిత్తరథమునకు ఆతని సారథిగానుంచి, పయనము గావించుచో నిస్సం దేహముగ నా శాంతి సౌధమును అధిరోహించి ఆనందింపగలమనియు నా స్వామి అభయహస్తము.

పై దృక్పథము కేవలము అలౌకికానందప్రాప్తినేగాక భౌతిక సుఖదుఃఖద్వయమునధ్యగూడ శాంతి సౌఖ్యముల బ్రసాదింపగలదు. ఈ విషయమును వివరించుచు, India's message is two-fold - activistic and meditative...But the meditative India was at the back of this activistic aspect...This dual aspect is the mesage of life too. Life comprises of both contemplation and action. And both are symbolised in the conception of Siva (3) ప్రవృత్తి నివృత్తు లనెడు ద్వివిధ సందేశమును భారతదేశము ఒసంగును. కాని ప్రవృత్తితత్వమునకు నివృత్తి భారతము ఆధారముగ గలదు. ఈ ద్వంద్వ తత్త్వము జీవితమున కొక సందేశముగూడ నగును. జీవనము యీ ప్రవృత్తి నివృత్తుల గలిగియుండును. ఈ రెండును శివతత్త్వమున సూచింప బడియున్నవి. ధ్యానవిమగ్నతనున్న శివుడు నటత్త్వమునకు, నమత్వము నకు, శాంతమునకు, ధ్యానమునకు ఆదర్శము. కర్మధ్యానమును కొలుత గోరును. ధ్యానము కర్మగ రూపొందుము. ఆలయములోని శివస్వరూపముగాని, చిత్రర్వ్యగాని will remind you that life is not at all activity, movement, race, it is contemplation, poise, absorption too (3) జీవనము కేవలము కర్మాచరణము గను, సంచలనముగను, పోరాటముగనుగాక, అది ధ్యాన నిమగ్నత,

(3) The Editor: The Vedanta Kesari, 1957, p 410.

నమస్థి, అంతర్ముఖత్వములుగగూడ నీకు స్ఫురింపజేయును. యథార్థ ముగ ఆచార్య నగరాజారావు వాక్యములలో It is the contemplative that keep the world disinfected. They are the salt of the earth (4) ధ్యానవిష్ఠులే ప్రపంచమును దుష్టత్వమునుండి కాపాడుదురు. వారు యీ ప్రపంచమునకు సారభూతులు. అంధకార బంధురమైన ప్రపంచమునకు వారు జ్యోతులు. అట్టివారు లేని లోకము సంపూర్తిగ నంధప్రాయము. A world without the mystics is totally blind (4) అనియు నాతని విశ్వాసము.

ఈ యాంతర్యము నెరింగిన హిందూజాతికి వివేకానందుని వచనములచందము you will find one national idea- spirituality (5) పారమార్థికదృష్టి ఒకే జాతీయ దృక్పథముగ గాంచ గలము. ఈ దృష్టివరిణామమునకై ఏ యితరమతము నందును, యింత అపార కృషి గాంచజాలమనియు నా యతీశ్వరుని విశ్వాసము. అందుచేతనే India is the world's ancestral home of religious consciousness (6) పారమార్థిక స్ఫురణమున ప్రపంచమునకు బుట్టినిల్లుగ హిందూదేశము కీర్తిగాంచినది. దీనికారణముగ Hindu imagination long ago detached itself from the cycle of

(4) Dr. P. Nagaraja Rao : Introduction to Vedanta, p 67.
(5) Swami Vivekananda : The Complete Works, Vol. 2, p 370.
(6) Sadhu T. L. Vaswami ; The Vedanta Kesari, 1930, p 18.

physical beauty, to seek its fullest satisfacton of subtler realms (7) హైందవ మనోవ్యావృత్తి ప్రాచీన కాలమునసే సుసూక్ష్మపండితుల సంపూర్ణతృప్తి వ న్వే షి ం ప భౌతికసౌందర్య భ్రమణమునుండి విముఖత్వము నొందినది. అట్లనాదికాల.. న ఆధ్యాత్మిక జ్యోతిసి వెలిగించిన భారతి అతులానందుని విశ్వాసమున That fire she holds alive todoy. Her torch of spiritual culture must dispel the darkness of materialistic civilizations (8) ఆ జ్యోతిని సజీవముగ నేటికిని ధరించియున్నది. భౌతిక సంస్కృతీ నిమగ్న దేశముల నంధకారము నా యాధ్యాత్మిక సంస్కృతీ జ్యోతి నివారణ మొనరించును.

ఈ పరమసత్యమును గ్రహించియే నెహూ్రి పండితుడు, కార్య కర్తల సమావేశమును సంబోధించుచు, materialism is not the only thing that mattered to a nation. Spiritualism also ennobles a nation, India is proud of its spiritualism (9) జాతికి కేవలము భౌతిక తత్త్వముమాత్రమే ఔ ఔన్నత్యముగాదు, పార మార్థిక వ్యవస్థయు జాతిని శ్రేష్ఠత్వమునకు గొంపోవును. భారత దేశము తన పారమార్థిక దృష్టికి గర్వించుచున్నదని గట్టి హెచ్చరిక జేసియున్నాడు. బొంబాయి నగరమున భారతీయ విద్యాభవనమున బ్రసంగించుచు జవహర్‌లాల్ నెహూ్రూ పండితుడు, హిందూదేశము

(7) Sister Nivedita : The Web of Indian Life, p 194.
(8) Swami Atulananda : The Vedanta Kesari, 1935 p 189.
(9) Pandit Jawahar Lal Nehru : Addres, Congress Legislature Party, Hyderabad, 20-7-1963

పారిశ్రామికముగ నభివృద్ధిపథమందుచున్నాడుగాని, on spiritual foundations (10) అది పారమార్థిక ప్రాతిపదికలపై నేర్పడునని నొక్కి చెప్పియున్నాడు.

ఎందుచేత ? Man is not exhausted by body and mind, In the complex of human personality, there is an element which uses both. yet is neither (11) మానవుడు దేహమనములలో బూర్తికాలేదు. క్లిష్టమైన మానవవ్యక్తిత్వములో నీ రెండింటి నుపయోగించుకొనుచు నా రెండునుగాని పరియొక తత్త్వముగలదు. కాన Man's never-eeasing effort to read the riddle of the sphinx and raise himself above the level of the beast to a moral and spiritual hieght finds a striking ilustration in India (12) పశుత్వమునుండి తానుద్ధరించుకొని, నైతిక పారమార్థిక ఔన్నత్యమును పొంది, నీక్లిష్టత్వమును విచ్ఛేదించు మానవుని నిత్య నిర్విరామ వ్యాయామము భారతదేశమున బ్రిస్పుటకీర్తి వర్ధిల్లుచున్నది. అవి రాష్ట్రపతి రాధాకృష్ణని సత్యభాషణము. ఆ పారమార్థిక దృష్టియే లేనినాడు, లోకము అంధత్వమున మునింగి పోవునని విశ్వసించి, అఖిలపర్యంచ నేతృత్వైద్యుల సమావేశములో బ్రిసంగించుచు పండిత రాధాకృష్ణుడు శారీరక అంధత్వ

(10) Pandit Jawahar Lal Nehru : Address, Sardar Patel College of Engineering, Bombay, 20-8-1962.

(11) Dr. S. Radhakrishna : Address, A Seminar on Saints, g 2.

(12) Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p 766.

మును నిర్మూలించు కృషియేగాక we must also try to remove the spiritual blindiness from which we all suffer (13) మన మెల్లరము బాధాకరముగ ననుభవించుచున్న పారమార్థిక అంధత్వ నివారణమునకుగూడ మనము యత్నింపవలెనని ఉద్బోధించియున్నాడు. భారతీయ తాత్త్విక భావచారిత్ర్యమున స్థూలమైన బాహ్యప్రపంచ మున కాధారముగ more real and more intangible which is the true home of the spirit, has been haunting the Indian race (14) అధికతర సత్యత్వమున నావిష్పష్టత్వమునన్న ఆత్మాధారక యథార్థ ఆశ్చర్యము భారతజాతిని చెన్నొంటుచునే యున్నదనియు నా ఆచార్యవర్యుని కథనము. అట్లు మానవజాతి సృష్టి ప్రారంభమునుండి కృషిసల్పిన భారతిని సంస్తుతించుచు India has always pondered on the great problems of life, not of this life only, but also of the life Eternal. And the outeome of these meditations she offers to the world today' (15) ఈ భౌతిక జీవితమునకు మాత్రము సంబంధించినవేగాక నిత్య జీవనసంబంధము లైన గొప్ప సమస్యలనుగూడ భారతదేశము సర్వదా యోచించును. ఏతద్ధ్యాన ఫలితముల ఆధునిక ప్రపంచమున కామె యొసంగుచున్న

(13) Dr. S. Radhakrishnaan : Address Ophthalmologists Conference, New Delhi, 5-12-1962.

(14) Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p. 766.

(15) Swami Atuiananda : The Vedanta Kesari, 1935, p 243.

దని అతులానంద స్వామి విశదపరచును. అట్టి ఆధ్యాత్మిక దృష్టియే లేకున్న, humanity would continue to face the risk of becoming crippled, if not totally destroyed 16 మానవ లోకము సంపూర్తిగ నశింపకున్నను వికృతముగా నగు పరిమాణము నెదుర్కొనుచుండవలసి యుండునని భౌతిక, పారమార్థిక సంస్కృతీ సమన్వయమయొక్క అత్యావశ్యకతనుగూర్చి రాజేంద్రప్రసాద్ మహాశయుడు నొక్కి వక్కాణించియున్నాడు.

అట్లుకానిచో, నీ భౌతిక పారిశ్రామిక అభివృద్ధి మాత్రము ఎంత సుఖాంతుల మానవులకొసంగగలదని ప్రశ్నించి, మానవుని spiritual nature can and does satisfy our longing for the Greater Light or God 17 పారమార్థిక తత్త్వమే పరంజ్యోతి యగు భగవంతునికొరకు మన ఆకాంక్షను దృప్తిపరుపగలదని ఆచార్య ఋషి దరువాలా ప్రబోధము. ప్రపంచ ప్రఖ్యాత చరిత్ర కారుడైన డాక్టరు ఆర్నాల్డ్ టాయిన్‌బీకూడా ఢిల్లీ నగరమున బ్రవంగించుచు Religion is one of the spiritual necessities of human life, which mankind can never do without 18 పారమార్థిక జీవనము మానవుని అధ్యాత్మిక అవసరములలో నొకటి. అది లేక మానవుడు మనజాలడని ప్రస్ఫుటపరచెను. అటులే Religion

---

16. Dr. RaJendra Prasad : Address, Seminar on Science and Spirituality, Patna. 3-1-1963
17. Rusi J. Daruwala: The Indian Express, 8-7-1962
18. Dr. Arnold Toynbee: Statement New Delhi. 17-2-57

is living reality and is as much a part of our existence as some of our physical necessities on which the vital breath depends 19 ప్రాణమునకాధారమగు భౌతికావసరములవలె ధార్మిక జీవనము అత్యవసర సత్యము. ఎట్లన, ఆహారాదికము శరీరము యొక్క కండరములకు బుష్టి గలిగించుచుండము, religion keeps the higher life in man going and it is in this higher life that man really lives 19 పారమార్థిక వ్యవస్థ మానవునిలో నున్నత జీవనవిధానమును అభివృద్ధి నొందించును, ఈ ఉత్కృష్ట జీవన స్థితిలోనాత్మమే యథార్థమున మానవుడు జీవించుచున్నాడని ఆచార్య సురేశచంద్రసేన్ గుప్త స్పష్టపరచెను. అందుచే భౌతికజీవితమున కావశ్యకములైన ఆహారాదులకై మానవుడు కృషి సల్పుచున్నచందము, పారమార్థిక విషయపరిజ్ఞానమునకై యత్నించుచున్నాడు. అంతియగాక, ఆచార్య నగరాజరావు తాత్పర్యమున It is man that has given significance to life. The physical universe remained insignificant until man interpreted it. That is the uniqueness of man 20 జీవనము నర్థవంతము గావించినది మానవుడు. మానవుడు భౌతిక విశ్వమును పరిశీలించి అర్థము దెలుపునంతవరకు అది అనామకముగ నుండి పోయినది, మానవుని స్థితి అంతటి అసమానము అని ఘంటాపథముగ సృష్టిలో మానవుని అనివార్య స్థానమునుగూర్చి సువిదితము చేసియున్నాడు. అనగా నత్యంత బలీయమగు శక్తిసామర్థ్యముల బొందియుండి, సృష్టిలో నుండియు

19 Prof. Suresh Chandra Sen Gupta:
The Vedanta Kesari, 1929, p 98.

20. *Dr. P. Nagaraja Rao: Introduction of Vedanta, p 10*

వీచేతనాచేతన సృష్టికంతటికి బ్రిమ్ముఖ వ్యక్తిత్వమునుగూడ గలిగియుండి, ఆ సృష్టినంతటిని దన మేధాశక్తిచే గ్రహించి నడుప గలుగుచున్న యీ మానవుడు, యీ సృష్టిలోగల అల్ప సుఖములకై లొంగి, అందే మునింగి, తన సంపూర్ణ వ్యక్తిత్వమును మరచి, మరియు నంతకంటె మహదాపణముగ, నీ సృష్టినంతటిని సృజించి, పెంచి, పోషించు నా విధాత పరమేశ్వరుని గ్రహింప యత్నింపకు డుట గడు శోచనీయము, మరియు విచారకరము. కొంచెము వివేకము పరిణమించిన వ్యక్తి వ్యక్తికి బాహ్యమున సత్యముగ గోచరించు సృష్టి చైతన్యములలో అలౌకిక శక్తిసంపన్నుడైన నా పరమాత్ముని అతిలోక శక్తి సామర్థ్యములు తొంగిచూచుచునేయుండును. అంతియగాక, అచేతనములకొక రూపకల్పన మొనర్చి తన సౌఖ్యసంపదలకుపయుక్తము గావించుకొనును, వర మేశ్వరసృష్టికి బునఃసృష్టి గల్పించి, అనుభవించి ఆనందించు మానవుడు ఒకింతైన దన సృష్టిశక్తి నేల గ్రహింపజాలడు? అటులే తరతమ భావములనున్న వ్యత్యానములుగాక, శక్తి సామర్థ్యములు తనకు పరమేశ్వరునకు జాలవరకు సజాతీయములేయై యున్నవనియు, నందుచే దనలోగూడ నా పరమాత్మశక్తులిమిడి యున్నవనియు నెందులకు గుర్తింపలేకున్నాడు?

దైవచింతనము

కాని పూర్వోక్త వాక్యములరీతి నీ సృష్టి అనాది కాలమునుండి భరితావని సదా సర్వథా జరుగుచునే యున్నది. అంతియగాక నా ఆకాంక్ష మానవ వివిధ ప్రవృత్తులలో నొకటిగ నుండుటయేగాక, అత్యంత

బలీయముగనున్నను, దాని యభివృద్ధికి సంపూర్ణ అవకాశమొసంగి, అది సంపూర్ణత్వము నొందుటకు భారతియే అతి ప్రాచీనమునుండి అవమానరీతి అవకాశముల నొసంగియుండుట సువిదితము. మన రాష్ట్రపతియు, the firm conviction that the pure stainless spirit, to know whom is life eternal, is one with the innermost soul of man 21. దేని గ్రహించుట శాశ్వత జీవన మగునో, ఆ పరిశుద్ధ వినిర్మల తత్త్వము మానవుని అంతరాత్మలో నేకమనునది అచంచలమగు విశ్వాసము అని నుడివియున్నాడు, అందుచే తనలో గ్రోవ్యముగను గొంతవరకు బ్రిస్ఫుటముగనున్న తన నిజతత్త్వ గ్రహణమునకై మానవుడు సహజముగ నారాటపడు చుండుటయు వ్యక్తము. అది జీవిత తృష్ణలలో ముఖ్యమై ప్రధాన మైనదిగనూడ గ్రాహ్యము.

ఆ పరివృత్తిని గ్రహించి అభివృద్ధి గాంచజేయని దేశములు ప్రస్తుతకాలమున నా దేశములకేగాక, సర్వ మానవకోటికి బ్రిమాద హేతువులై రాణించియుండుటయు గాంచవగును. స్కాట్‌లండు దేశములో గిల్డుఫోర్డు బిషప్ డాక్టర్ ఇవార్ వాట్కిన్స్ మాట్లాడుచు, God has become, so to speak, a displaced person 22 భగవంతుడు బహిష్కరింపబడినట్లున్నాడు అని స్పష్టపరచియున్నాడు. భగవంతుని భక్తిలేని దేశముల పరిస్థితులు ముఖ్యముగా బ్రిటను

---

21. *Dr. S. Radhakrishnan: Indian Philosophy, Vol. 2, p 766.*

22. *Rev. Dr. Ivor Watkins: The Indian Express 4-9-1960.*

దేశమునగూర్చి ఆందోళనము జెంది, సర్వశ్రేయోభిలాషియైన పీటర్ హౌవర్డు The age of Beasts may be upon us, Man has become an intellectual giant, but stays a moral dwarf. His brain has swollen. His hands grow strong, his heart is shrunken 23 అడవిమృగములయుగము మనపై వ్రాలవచ్చును. మానవుడు ప్రశ్నార్థకస్థితులలో మహాకాయుడుగా నయ్యెనుగాని నైతికముగ మరుగుజ్జుగనే నిలచియున్నాడు. అతని మేధాశక్తి ఉబికినది, అతని హస్తములు శక్తివంతములైనవి. కాని అతని హృదయము ముకుళించుకొనిపోయినది అని వాపోయి, రానున్న బ్రిమాధమును మానవకోటికి హెచ్చరించెను. అవును, ఒక బ్రిటనుదేశమునేగాక, సర్వేతర దేశములపైదృష్టి బరిశీలించి చూచినచో బ్రిపంచమున సర్వేసర్వత్ర నిదియేగదా పరిస్థితి. పిన్నలనుండి పెద్దలవరకు మంచి చెడ్డల వివేకముబాసిన ప్రివర్తనయేగదా! ఎచ్చట చూచినను తిరస్కార ప్రివృత్తులేగదా; ఎచ్చట జూచినను పెద్దలకగౌరవ వాక్యములేగదా; అట్టి పరిస్థితులలో నిక శిక్షణ ఎచ్చటः న్యాయ ప్రివర్తనలెచ్చోటः అంతయు నరాచకమేగదా;

దీనికంతటికి కారణమెయ్యదిः ఫ్రాన్సుదేశస్థుడై జంతుశాస్త్రమున బ్రిపంచప్రఖ్యాతి నార్జించి, లౌకికవిజ్ఞాన ప్రిచారమునకుగా నేర్పరుప బడిన కళింగ బహుమానమును 1959 వ సంవత్సరమున బొందిన జీన్ రొస్టాండు ఉపన్యసించుచు, The awesome results of recent progress in science have placed mankind in a state of

23. *Peter Howard: The Indian Express, 10-11-1953.*

alarm. Now as never before, more and more appeals are made to our conscience, our reason and wisdom. 24 ఈ భయంకర భౌతిక విజ్ఞానకృషి పరిణామఫలితములు మానవకోటిని ఒక ప్రమాదస్థితిలో నుంచిపైచినవి. మన అంతరాత్మకు, బుద్ధికి, వివేకమునకు అసంఖ్యాకమైన విన్నపములు యిప్పటివలె పూర్వ మెన్నడునుగూడ వచ్చియున్నవికావు. But these lofty spiritual qualities cannot be improved suddenly - the West, intoxicated by material prowess and hypnotised by technological fever, has something to learn from the peaceful spirituality of the East 24 కాని ఆకస్మాత్తుగా నీ ఉన్నత పారమార్థిక గుణములు అభివృద్ధి చెందనేరవు. పాశ్చాత్య ఖండము భౌతిక సంపదతో మత్తెక్కియున్నది. భౌతికవిజ్ఞాన యంత్రీకరణముతో విషజ్వరగ్రస్థమై యున్నది. అది భారతాది పూర్వదేశీయ శాంతి సంధాయక పారమార్థిక తత్త్వమును గొంత గ్రహింపవలసి యున్నదనియు విష్కర్షగ వలికియున్నాడు మానవుడభివృద్ధిగాంచుచు, భౌతికముగ సృష్టికధినాయకుడై యున్నను, ఆ స్థితికలంకారమై, సర్వ శాంతికారకమైన ధర్మపరివర్తనము లోపించినచో నిక నీ లోకమున సుఖశాంతులెచ్చటఁ ఈ పరమార్థమును గ్రహించిన మన రాధాకృష్ణ పండితుడుగూడ Dharma is something which is necessary to bind human society into one. No human being can be regarded as a complete human being unless he establishes communion in reality with himself and with his fellow-

24. *Dr. Jean Rostand: The Indian Express, 29-5-1960.*

beings. Dharma is something which brings out the essence in human beings 25 మానవ సంఘమును ఏకముచేయ ధర్మము అత్యంతావసరము. సత్యముగ దనతోడను, తన మానవజాతితోడను ఐక్యతను స్థాపించుకొనినగాని మానవుడు పరిపూర్ణుడుగా బరిగణింపబడడు. ధర్మము మానవునిలోని సారమును బహిర్గతమొనరించునని పలికెను.

భా ర తీ య ము

అట్టి సద్ధర్మమునకాటపట్టగు భారతిని, జూచి, సగర్వముగ చక్రవర్తుల రాజగోపాలాచారి మహాశయుడు, భారతిలో నేదైన సచ్ఛీలము, దయార్ద్రత, దానము, ధర్మము భూతదయాపరత్వములు గలవేని it is due to whatever remains of the old faith and the old culture 26 ప్రాచీన సంస్కృతి, ప్రాచీన మతశేషములే కారణమని భారతీయ విద్యాభవనములో స్పష్టపరచెను. అనగా మానవు సహృదయ శీలములకు ఆధారముగ భగవద్విశ్వాసము అవశ్యకమని వేరుగ వచింపనేల? ఈ తాత్పర్యమును గ్రహించియున్న అఖిల భారత కాంగ్రెసు కార్య నిర్వాహకవర్గముగూడ తన తీర్మానమున Mere material prosperity alone willnot make human life rich and meaningful. Therefore along with economic development ethical, and spiritual values will have to be fostered. This alone will lead to the full development of

---

25. Dr. S. Radhakrishnan: Address, The Indian Express, 18-11-1962.

26. Sri C. Rajagopalachariar: Address, Bharatiya Vidya Bhavan, Bombay, 25-12-1962.

human recourses and character 27 కేవలము భౌతిక సంపన్నతమాత్రము మానవ జీవనమును ఐశ్వర్యవంతముగ అర్థవంతముగ నొనర్పజాలదు. అందుచే ఆర్థికాభివృద్ధికి దోడుగ నైతిక పారమార్థికమైన విషయములగూడ బోషింపవలయును. ఇదియే మానవ పరివర్తనము సంపూర్ణ పరిణామమునకు మార్గదర్శకము కానగును. మతాతీత పరిభుత్వమున నీ పరివర్తనము శుభదాయకము. అది ఆచరణమునకే ఏతెంచినచో మరల భారతి సంపూర్ణాధ్యాత్మిక సంస్థానాధిపత్యమును వహించి, పూర్వ పారమార్థిక చైతన్యమును బునరుజ్జీవింపజేసికొని, అలౌకిక సుగుణసందోహ భూషణాలంకృతయై Light will come again from the East 28. తూర్పుదేశము మండి వెలుగు మరల రాగలదు అను టెండల్ పలుకుల యథార్థముగ నొనర్చును. అట్టి శుభోదయ కాలమునకు నిరీక్షించెదముగాక !

ఈ మహత్కాలమునకై వేచియున్న అసంఖ్యాక మేధావంతులలో నొక్కడైన సి. డి. దేశముఖ్ మహోదయుడు, మానవుడు ఎడతెగని కృషితో ప్రాపంచిక పరిస్థితుల సభివృద్ధి గావించుకొనుచున్నాడు. కాని there is hardly any thing to show improvement in his spiritual make up. Such widening gap can spell disaster. The spiritual influence that has made, especially emanated from India, would give mankind a second lease of life 29 అతని పారమార్థిక నిర్మాణమున అభివృద్ధిసూచికమైన్ది యభావము, ఈ మహదగాధము విపత్సూచికము. పారమార్థిక పరిభావము

---

27. *Resolution: The All India Congress Committee' jaipur, 3-11-1963.*
23. Tyndall: The Influence of the East on Religion of R. Heber Newton, p 4
29. Dr. C. D. Deshmukh : Address, Arebindo Society, Jaipur

ముఖ్యముగ భారతావనినుండి జనించిన ఆధ్యాత్మిక తత్త్వమహిమ రెండవ పర్యాయము మానవకోటిక జీవ . ను చోయగలదు అని వచించి యున్నాడు. మరల నటులే అఖిలపర్యటించు బౌద్ధ మహాసంఘాధ్యక్షుడైన యు చాన్ టూన్ కొత్తఢిల్లీలో బ్రసంగించుచు, భారతిని కేంద్రస్థానముగ నధిష్ఠింపజేసికొని, సంస్కృతీ పారమార్థిక విషయముల సామాన్యతను సాధించుకొని, ఒక కాలమున ఆసియాఖండమంతయు నుండె వనియు, నందుచే I believe that we can re-enliven that culture and revive that spiritual heritage by rising above feelings of national boundaries once again 30 జాతీయ పరిధీభావముల కతీతముగ మరల ఎగసి, ఆ సంస్కృతి పునరుజ్జీవింపజేయ గలమని యును, ఆ పారమార్థిక వారసత్వమును పునరుద్ధరింప జేయగలమనియు నేను విశ్వసించుచున్నాను అని వ్యాకటించెను. అపును, Hinduism is a common-wealth of systems and a fellowship of faiths. It represents a synthetic culture that takes hundreds of thousands of people through different paths to the same gole 31 హిందూమత మొక అఖిలసిద్ధాంత సమ్మేళనము ఒక సర్వమతైక సౌహార్దసృత్వము వివిధమార్గములగమినించు శతసహస్రాధిక మానవుల నొకే గమ్యమునకు గొంపోవు సర్వసమన్వయ సంస్కృతీ ప్రత్యక్ష స్వరూపమని పండిత దేశాయి ప్రస్తుతించియున్నాడు గదా;

---

30. U. Chan Htun: Address, The Mail. 13-1-1959.
31. Sri H. M. Desai: Image Worship, Prabuddha Bharata, 1953, p 166.

పూర్వమేకాక నేడుకూడ in both hemispheres, India played the role of the prime guru 32 పాశ్చాత్యతీచీఖండముల రెండింట భారతదేశము ముఖ్య గురు స్థానమును అలంకరించియున్నదని ఆచార్య రాఘవన్ యథార్థ వచనములు. కేవల మానసిక విశ్వాసముల దృష్టి గాంచక, but in realising - not believing, but in being and becoming 33 అనుభవించుట, వమ్ముటగాక, జీవించుట రూపొందటయే భారతీయ పారమార్థిక తత్త్వమాహాత్మ్యము. అందుచే భారతీయులకు భగవంతుడు was no abstraction of attributes, but a living and knowable experience 34 అగ్రాహ్యములైన గుణ సందోహముగాక, సజీవ, గ్రహణసాధ్య అనుభవముగా సులభముగ బరిణమించెను. భారతీయునికి విశ్వము, దాని శక్తులన్నియు భగవద్రూపములు. In the sun and the wind, in the river's endless flow, and the waving of the forest tops, his is sensible of an aweful yet gracious Presence 35 సూర్యునిలో, వాయువులో నదుల నిరంతర ప్రవాహములో గానన శిఖరసంచలనములలో ఆశ్చర్య కరమును దయార్ద్రమును అయిన మూర్తిమత్త్వ మతనికి గోచరమని

---

32. Prof. V. Raghavan: The expansion of Ancient Indian Culture The Vedanta Kesari, 1955, p 88.
33. Swami Vivekananda; The Complete Works, Vol. 1, p 11.
34. Prof. K. M. Panikkar; Religious Movements, Triveni, p 14.
35. Prof. R. Heber Newton: The Influence of the East on Religion, p 10.

హెబర్ న్యూటన్ కొనియాడియున్నాడు. భారతీయుని పారమార్థిక దృష్టిలో నంతయు ఈశ్వరలీల. అంతటను నాతడే ప్రత్యక్షగోచరము. అదియేగదా బాహ్యాంతరముల నీశ్వర సందర్శనము గావించి, అలౌకికా నందమున మగ్నత నొందుట! The basis, the root, of Indian civilization is to find out within, - the soul, the self, in all creation 36 ఆత్మను అంతరమునను, సర్వసృష్టి యందును గాంచుటయే భారతీయసంస్కృతీమూలము, ప్రాతిభిక అను అతులానందుని వచనము లెంత సమంజసములు! బాహ్యాభ్యంతరములగల సర్వము నాత్మగ కాకపోయినను ఆత్మప్రభావముగ గుర్తించుటయందుగూడ నెంత సమ్మోదము గోచరము! అట్టి సమ్యగ్దృష్టితో సమ్యగ్దర్శనముతో బోల్చిన ప్రాపంచికపై భవము లణుప్రాయములుగదా! హేయములన్నను అతిశయోక్తి కానేరదు. అందుచేతనే గదా ఉపనిషత్తులలో విషయనిర్ణయమున బృహదారణ్యకోపనిషత్తు ఆ పరమానందస్థితిని వర్ణించి 'ఏతస్యై వానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి' (4-3-32) ఆ పరమానంద లేశముపై నాధారపడి సర్వ భూతజాలములు ఆనందపడుచున్నవని స్పష్టపరచియున్నది.

అట్టి సర్వోత్కృష్ట దృక్పథమును బెంపొందింప దాత్త్విక దృష్టి అవసరము. తాత్త్విక దృష్టియన బరిథమమునందే సూచింప బడినట్లు యిహపర సాధనయోగ్య విధానమగుచున్నది. డాక్టరు

36. Swami Atulananda: The Vedanta Kesari, 1935, p 142.

సురేంద్రనాథ దాసుగుప్త వాక్యములలో it is a light which we should illuminate all the dark corners of our being and us realize in this life, the ideals that are set up before by us our thought and wisdom 37 మన వ్యక్తిత్వములో చీ టిముసిగిన మారుమూలలకూడ గాంతివంత మొనరించి, యీ జీవితములనే మనవిచేర ముద్దలచే మన ముందుంచబడిన ఆదర్శముల బొందింపజేయు జ్యోతియే తాత్త్విక విచారణము. అది కేవలము విషేసంయుక్తమైన వాదము కాక. to transform ourselves into perfectly wise beings, enjoying freedom from all bondage and the bliss has follows from it 37 పరిపూర్ణ విజ్ఞానవంతులుగ మనము రూపాంతరము నొంది, సర్వబంధములనుండి విముక్తులమై, పరిపూర్ణ పరమానందము నమభవించుట యగును అనియు వాని వివరణము. అందుచే పండిత రాధాకృష్ణని గాఢ విశ్వాసమున When philosphy is alive, it cannot be remote from the life of the people 38 తాత్త్వికదృష్టి సజీవమైయున్నచో నది పరిశీలనమాత్రమయిన్ జీవన విధానమునకు దూరముగ నుండజాలదు. ఎందుచేత? పరిణామమున దానికి has for its function the ordering of life and the guidance of action 38 జీవితము సక్రమమొనర్చి, కార్యనిర్వహణమును నడుపు కర్తవ్యము ఉన్నది. అంత రాష్ట్రపతి రాధాకృష్ణని

37. Dr. Surendranath Das Gupta: The Cultural Heritege of India, Vol. 3, Intro. p 24
38. Dr. S. Radhkrishnon: Indian Philosophy, Vol. 2, p 770

వివేకవంత వాక్యములలో It sharpens the consciousness of human imperfection and thus deepens the sense of perfection in us 39 నది మానవ అసంపూర్ణత్వ స్ఫురణమును సునిశిత మొనర్చి, మనలోని పరిశుద్ధతను, సంపూర్ణత్వస్ఫూర్తిని బలవత్తర మొనర్చును.

అందుచే నెప్పిధినైన నేటి పర్యవసంక్షోభము నుండి మానవు నుద్ధరింపవలయునన్న, విశ్వవ్యాప్త యుద్బోధముచే, దాత్త్విక విచారణమును, తత్ఫలమైన సమరస మత జీవనవిధానమును బ్రచారమొనరించి, పర్యవసవ్యాప్తముగ కారుమేఘములవలె నల్లుకొను చున్న నాస్తికవాద పెనుభూతమును, తజ్జనిత అధర్మపర్యవసత్తులను బారద్రోలి, పర్యవసము శాంతిసౌఖ్యముల కాకరముగ రూపొందించ నుద్యుక్తుల మగుదుముగాక! అట్టి కార్యభారనిర్వహణమునకు అనాది కాలమునుండి పారమార్థిక గురుపీఠము నధిష్ఠించియున్న భారతి తన సహజ సంపూర్ణ తాత్త్విక ఔన్నత్య శ్రేష్ఠత్వ, జ్యేష్ఠత్వములతో మేల్కాంచి, ఆధ్యాత్మిక పరంజ్యోతియై సర్వమానవకోటికి అంధ కారమును బోద్రోలి పర్యవసము నొసగి విరాజిల్లుగాక! అందులకై సర్వ భారతీయులు ఏకముఖముగ నుద్యుక్తులై. బీదవారి శుష్కించిన మానవ హృదయముల ఆర్ద్రమొనరించి, ఉజ్జీవింపజేసి, పర్యవసమున మానవత్వముతోబాటు దేవత్వమును బ్రసాదించి, 'స్వయం తీర్ణః పరాం తారయతి' అను సూక్తిమాననుసరించి, తాముద్ధరించుకొని, యితరుల

39. Dr. S. Radhakrishnan: Indian Philosophy, Vol. 2, p 68

నుద్ధరింప బూనుకొందురుగాక! ఆ మహదాశయ సిద్ధికై పరమాత్మ డాశీర్వదించుగాక।

Believe in India, and in our Indlan faith. Be strong and hopeful and unashamed, and remember that with something to lake, Hindus have immeasurably more to give than any other people in the world 40 భారతిని విశ్వసింపుడు భారతీయతత్త్వమును నమ్ముడు. శక్తివంతులై, ఆశా పూరితులై, తలవంపులేక నిలువుడు. కొలదిగ స్వీకరించినను, ప్రపంచ మున నితర జాతులందరికంటె హిందువులు అసంఖ్యాకముగ విషయ మును నివ్వగలరను విషయమును సంస్మరింపుడు అను శ్రీ వివేకానంద స్వామి ఉద్బోధ యీ సందర్భమున నెంతయు సముచితము.

అట్టి సర్వతోముఖ పరిపూర్ణ భారతీయ సంస్కృతీ స్వరూపము తానెయై సర్వాకర్షణీయ మూర్తిమత్వమున సర్వాదర్శమై, నిత్య నిర్మల శాంతిసమాధి నిమగ్నచిత్తమున భారతీయ పారమార్థి కాకాశమున బ్రత్యక్షమగుచుండు మహాదేవుడు శివశంకరమూర్తికి సదా నమోవాకములు. ఆతని గ్రహించుకొనినచో సంపూర్ణ భారతీయ సంస్కృతీగ్రహణము. అభివ్యక్తము. ఆమహత్తత్వమునుగూర్చి గ్రహింప యత్నించెదముగాక।

---

40. Swami Vivekananda: The Complete Works, Vol. 5, p 232

వేద - ఆగమములు

'ఆగతం శివవక్త్రాబ్జాద్గతం తు గిరిజాశ్రుతౌ। మతం పశుపతి శ్చైవ తదాగమ మిహోచ్యతే॥' శివముఖాబ్జమునుండి నిర్గళితమై, గిరిజాపార్వతిని శ్రోతగ గలదియై, పాశుపతమతమున కాధారమైనది ఆగమము నా బడును. అందుచే నీ ఆగమ సంచయమునకు 'ఆదికర్త కపిస్సాక్షాత్ శూలపాణీరితి స్మృతః' అను సూక్తిరీతి ఆదికర్త సాక్షాత్ శూలపాణియైన శివుడనియే నిశ్చితార్థము. వైష్ణవమునగూడ ఆగమము పరమ ప్రమాణమగుటచే బూర్వోక్త శ్లోకమున 'మతం పశుపతిశ్చ' అనుటకుగా 'మతం వాసుదేవస్య' అనియు పాఠాంతరము గోచరము. ఇటుల శైవ వైష్ణవములకేగాక, ననాదికాలమున నాద్య శక్తిగూడ ముముక్షువుల నాకర్షించి, బాహ్యాంతరపూజా, ఉపాసనా విధానముల రూపొందించి, ఆ ప్రతిమా, ప్రతీకోపాసనా విధానముల గ్రంథస్థము గావించుటచే నా వాఙ్మయముగూడ నతి ప్రాధాన్యత నార్జించి, ఆగమములు నాబడి, సుప్రసిద్ధములై యొప్పారినవి. ఈ విధముగ ద్రిమతముల నాకర్షించి, ఆవరించి, లయింపజేసికొనిన నీ ఆగమశాస్త్రములు 'అగమానామ ధర్మశాస్త్రైక్యేవ' ఆగమములన ధర్మశాస్త్రములనెడు పరిశ్రమ గాంచినవై శ్రీనివాస అయ్యంగారి వాక్యములలో The influence of the Agamas or Tantras, as they ars morc familiarly known, on Indian life has been profound 41 తంత్రములని అధికతర సామాన్యముగా తెలియబడు

41. Sri V. T. Srinivasa Iyangar: The Outlines of Hindu Philosophy, p 139-31

ఆగమముల ప్రభావము భారతీయ జీవనముపై అద్భుతము. అంతియ గాక అతని విశ్వాసమున The living Hindu religion of today from Cape Comorin to the remotest corners of Tibet is essentially Tantric 41 కన్యాకుమారి అగ్రమునుండి టిబెట్టులోని మారుమూలలవరకుగల హైందవమత జీవనవిధానము నేడు ప్రముఖముగా తంత్రశాస్త్ర నిబద్ధమగనున్నది. అందుచే శ్రీమత్కిరియ 'ఆగమోక్తేన విధినా కలౌ దేవాన్ యజేత్సుధీః। కలావాగమ ముల్లంఘ్య యోఽన్య మార్గే ప్రవర్తతే। నతస్య గతిరస్తీతి సత్యం సత్యం న సంశయః॥' బుద్ధిమంతులు కలియుగమున దేవతల ఆగమోక్తముగ నారాధించెదరు. అట్లుకాక ఆగమమును దిరస్కరించి అన్యమార్గగామి అయినవానికి సద్గతి అభావము. నిస్సందేహముగ నిది సత్యము యథార్థము అని మహానిర్వాణతంత్రము ఘంటాపథముగ బోధించినది. ఈ ఆగమ మాహాత్మ్యమున బ్రసిద్ధ అద్వైతాచార్యుడైన శ్రీ శంకర భగవత్పాదాచార్యుడుగూడ శైవము నాశ్రయించి శక్త్యారాధనతత్పరుడై యొప్పారునుగదా। దీని దానిబలీయ ప్రాభవము సువ్యక్తము. రామానుజాచార్యుడు వైష్ణవుడై యుండి, పాంచరాత్రాగమ సందోహమును బ్రామాణికముగ గ్రహించి, తన భాష్యాదిరచన కాలమున సమసర సమయముల వాని వాక్యముల గైకొనెను. అటులే ద్వైతమత సంస్థాపకుడైన మధ్వాచార్యుడుగూడ is so much under the Agama influence that his Bhashya is but a string of Agama texts with a few words thrown in here and there to connect them 41

42. Sri V. T. Srinivasa Iyangar: The Outlines of Hindu Philosophy, p 130-31

ఆగమ పరిభావమున బూర్తిగనుండి, ఆగమ వాక్యముల వన భాష్యమున మూలగ గుర్చి, అంచందు వాని అనుసంధింప నితర వచనముల గైకొనెనని శ్రీనివాస అయ్యంగారి నిష్కర్షము.

భారతావని ప్రాచీనకాలమునుండి నిగమాగమములు నాద్వయము పరిభావపంతములై సర్వమునుష్ఠుల కాధారమై అలంఘన యోగ్యమై చెలరారియున్నవి. నిగమ ఆగమ పదములు ఏకార్థ పర్యాయోధరములుగ ఐహ్యదృష్టికి గానుపించినను, వేదము అపౌరు షేయము నా బ్రిఖ్యాతి. అనగా మీమాంసా శాస్త్రము ననుసరించి, వేదము ఈశ్వర ప్రోక్తముగూడకాక, నిత్యము సార్వకాలీనము. మరల వేదాంతాది శాస్త్రజ్ఞుల సిద్ధాంతమునకు వేదము ఈశ్వరకృతము, లేక నగుణబ్రహ్మచేషని చతుర్ముఖ నిర్మితము. అదియు చతుర్ముఖ బ్రహ్మ నిర్మితముగాక అతని ముఖమున అనగా, నాతడు తన ధ్యాననిష్ఠలో నా వేదచతుష్టయమునుఁ ఆలకించి, నాల్గు వదనములద్వార మున బహిర్గత మొనర్చియుండుటచే నవి శ్రుతులునాబరగినవి.

కాని ఆగమములు శ్రీ శివుని ముఖమున సిర్గమించి, ఉమాదేవి శ్రవణముల దొన్చి, పరిపూర్ణాభూతములై రాజిల్లినవి. అందుచేతనే నవి శివముఖమునుండి అగతములగుటచే ఆగమములైనవని తాత్పర్యము. కావున నీ విధముగ వేద ఆగమముల కీమృశ వైభిన్నత్వము గోచరము మరియు the practices of Saivism began to develop variations, and this led to the growth of sub-sects at a very early stage. There also grew up a separate literature, highly

esoteric in character, the literature of the Agamas. The history of this growth is lost in obscurity; only the theories of the later age regarding it have come down to us 42 శైవసాధనా విధానములు నానాత్వముల నొంది, ప్రథమదశలలోనే శాఖోపశాఖల అభివృద్ధి కపకాశమొనంగెను. అంత ఆగమశాస్త్రము లుగా, నంపూర్తి అంతరంగిక వ్యక్తిత్వమున బ్రత్యేక నామ్నాయము పెంపొందెను. ఈ జనన పరిణామ చారిత్రము మరుగుపడినదై, కాలాంతర సిద్ధాంతములు మనకు అందియున్నవని ఆచార్య నీలకంఠ శాస్త్రి తాత్పర్యము. దీని ననుసరించి చూచినచో ఆగమశాస్త్రముయొక్క పుట్టు పూర్వోత్తరములు కాలనిర్ణయమున కతీతములని నిశ్చయింప వలసియుండును. అందుచే నివియు వేదమువలె ననాదికాలజనితము లై, సమాన ప్రాముఖ్యము నొందియున్నవని స్పష్టము. శివాగమములవలె వేదముగూడ ఈశ్వరకృతముగ సిద్ధాంతులు నమ్మతించుటచే నీ వేదము గూడ శివాగమ శాస్త్రమే అనియు భాష్యకర్త నీలకంఠాచార్యుని సంభాషణము (బ్ర. సూ. భా, ౫-౩-౫౫). 'వయం తు వేదశివా గమయో ర్భేదం న పశ్యామః। వేదోపి 'శివాగమ' ఇతి వ్యవహారో యుక్తః। తస్య తత్కర్తృత్వాత్।' వేద శివాగమములలోని భేదమును మేము గాంచము. వేదముగూడ-శివాగమమని వ్యవహారము యుక్తము దాని కర్తయుగూడ శివుడేగదా అని అతని వాదము. మకుటాగమ

---

42. Sri V. T Srinivasa Iyangar : The Outlines of Hindu Philosophy, P 130-31
42. Prof. K. A. Nilakantha Sastri : The Cultural Heritage of India Vol. 4, p 69

శాస్త్రముగూడ ఆగమ తాత్పర్యమునుగూర్చి పర్యాలోచించి, 'వేదసారం ఇదం తంత్రం' అని వచించియున్నది. శివుడు వైదిక రుద్రుడే కావున The Sadiva Agamas are not opposed to the Vedas 43 శైవాగమము వేదవిరుద్ధము కాదనియు కొందరి తీర్మానము.

మరియు నాగమశాస్త్రము ఉపనిషత్తులవలె బ్రాహ్మణముల పరిణామములనియు, నందుచే వాని సంహితలని వ్యవహరింపనగు ననియు, నాగమ శాస్త్రోపదంబకులు కొందరు వానిని సంహితలనియు బిలువజొచ్చిరి. ఈ విధముగ వాని వైదిక సంప్రదాయమునకు జెందిన విగ వారు నిరూపింపజొచ్చిరి. అయినను వేదములకు ఆగమము లకు బ్రసిద్ధ భారతమ్యము సువ్యక్తము. While the Yagas and the sacrements (Samskaras) were regulated by the Vadic texts, the temple worship was regulated by a special set of texts called the Agamas. Such Agamas were also recognised as forcing a part of the Vedas. Thus the poius Hindu continued the performance of the Yagas and also worshipped in the temples. They became fraternal institutions in the life of the nation 44 వైదిక శాస్త్రములు యజ్ఞయాగాది సంస్కారముల క్రమబద్ధ మొనర్చ ఆగమములనెడి ప్రత్యేక శాస్త్రములు దేవాలయ అర్చనా విధానముల గ్రమబరీలి నిబద్ధము చేసెను. ఆ యాగమములు ఒక వేద భాగమును వ్యక్తము చేయుచున్నట్లు

43, Sri K. Vaidyanadhan : The Indian Express, 26-4-1964
44. Prof. C. Kunhan Raja : Hindu Religion and Hindu Customs. p 11

గ ర్తింపబడెను. ఈ విధముగ ముముక్షుపైన హింసా ప్రతిష్ఠురయాగ నిర్వహణము నొకవంకను, ఆలయముల నచ్చనాదుల నిరిమించి దిక్కున నిర్వహించుచున్నాడు. జాతి మనుగడలో నీ రెండును సమన్వయస్థలుగా నున్నవని ఆచార్య కుహ్నన్ రాజా నుపరించి యున్నాడు. అందుచే ప్రస్తుత హింసామతము is a blending of lhe two Paths, the Vadic and the Agamic 44 వైదిక ఆగమ మార్గద్వయ సంయుక్త స్వరూపముగా నాతని భావనం. ఈ శాస్త్రద్వయమునకు గల వ్యత్యాసమును విరించియున్న నీ రెండంతా చార్యుడు తన భాష్యమున వేదాగమములకు సమ ప్రాముఖ్యత్వమును ర్పితిపాదించియు, మొ త్తమునకు నిగమాగమములు శివప్రోక్త లేవియు విశ్వసించి. 'అతశ్శివాగమో ద్విపిధః వైదికవైదికి విషయ వర్ణ విషయశ్చేతి। వేదవైదికి విషయ స్సర్వవిషయశ్చాన్య। ఉభయోరేక ఏవ శివ కర్త' (బ్ర. సూ. భా. 2.2,38) ఆ సమ శివాగమము ద్విపిధము త్రివర్ణముల కన్వయించునని మొబటిది. సర్వవర్ణములి వ్యవహరించునది రెండవది. అందు వేదము బ్రాహ్మ క్షత్రియ వైశ్యవర్ణముల కుపయుక్తమనియు, అగమము సర్వవర్ణములకు నేర్పినదనియు ఈ ఉభయము శివకర్తృక సాదాన్యముచే నేకమే అని సమన్వయపరచి యున్నాడు.

కాని కొన్ని పురాణములను మహాభారతముగూడ inclined to treat the Siva Agamas as non - Vedic pseudoscriptures (మోహశాస్త్ర) 45 శైవాగమముల మోహశాస్త్రములుగ భావించి

45. Prof. K. A. Nilakantha Sastri ; The Cultural Heritage of India Vol. p 69.

యున్నవి. ఉన్నతమైన వైదిక మార్గమునకు, వెడమార్గము ద్రొక్కి-యున్న ముముక్షువుల దిద్దుటకై శివ కేశవు లిరుపురు కృపారూప వ్యూహమును బన్ని, యీ శాస్త్రములకు గర్తలుగ వ్యవహరించి రనియు నందల భావము కాలిలోని ముల్లును దీయుటకై మరియొక కంటకము నుపయోగించి. ఉద్ధియము దొలిపివచ్చుట సామాన్యమైనట్లు, అవైదిక పథముల దొక్కిన్ అజ్ఞుల నుద్ధరింప మోహశాస్త్రములగు శైవాగమముల జితిరించి. వారి సకర్మమార్గములకు నాకర్షించి, పిమ్మట అవైదిక మార్గములతోవాటు, శైవాగమ పరిత్యాగముగూడ నీ పురాణ ములు వాంఛించుచున్నవి. వాదమునకు నముచితమనిపించినను, అది సత్యదూరమనిపించును. ఆగమ సిద్ధాంతావలంబకులకు యిది విరుద్ధము. అట్టి వాక్యములు కాలాంతర పక్షిప్తములై యుండనోపు.

ఆగమములగూర్చి అభిప్రాయము లెట్లున్నను. whatever may be the origin of the Agamas, it is clear that they do not insist on sacrificial religion, but support a personal religion in which Vishnu or Siva or Shakti is equated with the Highest Reality. It has also support in the Upanishads 46 ఆగమముల జనకత్వము లెవ్వియైనను, యజ్ఞయాగాది కర్మావలంబనముం నవి శాసింపక, విష్ణు, శివ, శక్తి, దైవతములకు పరమార్థముతో సమస్థాయినొసంగి, ఆ వ్యక్తిగత మతతత్వమును అవి సమర్థించుటమాత్రము స్పష్టము. దీనికి ఉపనిషత్తుల పరిమాణముగూడ గలదు. ఎటులైనను సామాన్యముగ

46. Dr. S. Radhakrishnan: The Brahma Sutra, p 67

వీయాగమశాస్త్రములు దేవాలయముల స్థలనిర్ణయము, విమాన గోపుర భగవత్ప్రతిష్ఠా వివరముల ప్రతిపాదించి శాసించును. అంత నా అర్చామూర్తులకు నిత్యపూజ ప్రత్యేకపూజావిధాన నిర్ణయములు, తత్తల్లోపములకు దగు ప్రాయశ్చిత్తాదికమును నెరింగించును. వైఖా గమములు శ్రుతి చోదితముగ, భస్మ, రుద్రాక్ష, శివలింగధారణ, శివపూజా, శివలింగ ప్రతిష్ఠాపనములను, తత్తత్కర్మానుష్ఠాన, సాధన కుండ, మండప, శివాలయ, శివపూజావిధులను, శాంభవీదీక్షని నిరూపణ ములకు కలుగజేయును. వైష్ణవాగమ సందోహము, వైష్ణవాలయాది వివరముల ప్రతిపాదింప, శాక్తాగమసంచయము శక్తిపూజా ప్రశస్తి వివిధోపాయముల ప్రస్తావించును.

ఈ విధముగ శివ, కేశవ, శక్త్యాది ప్రశస్త దేవతార్చాలయ విషయసర్వస్వములై యాగమ శాస్త్రములు ఆ యా విషయములు ముముక్షుకోటికందించి ఆ యా విషయము లందే ప్రోత్సహించి, హృదయము ల గదల్చి, పండిత శ్రీనివాస అయ్యంగారి మాటలలో The development of the Agama schools gave a great mpetus to Bhakti by concentrating the attention on one Deva and this resulted in an extreme development of Bhakti a devotion that expressed itself in an absorbing love, a complete self-surrender 47 ఆగమసిద్ధాంత పరివృద్ధిచే ఒక దేవతపై దృష్టిని నిలిపి, గొప్ప భక్తిభావోద్రేకమును గలిగించినది.

47. Sri V. T. Srinivasa Iyangar: The Outlines of Hindu Philosoph, p 135.

సంపూర్ణ పేర్మిపతత్త్వమును, సమగ్ర శరణాగతిని అది అభివ్యక్త మొనరించి, భక్తిభావ విజృంభణమును గలుగజేసెను. ఆ భక్తి అఖిల విశ్వమునకు జననియగు శక్తిని మాతృపేర్మితో నారాధించుటయందు గాని, మాధవ మహాదేవుల దండ్రిగ నర్చించుటయందుగాని ఆ యా మత స్వభావమునసరించి, సగుణదైవారాధనమును బురిగొల్పి తీవ్ర భక్తి మార్గముల కవకాశ మొసగెను.

అందుచే గొన్ని ఉపనిషన్నిర్మాణమునకుగూడ నీ ఆగమ విధానము కాలాంతరమున గారణభూతమై పూర్వ ఉపనిషత్తులవలె బరబ్రహ్మ ప్రతిపాదకములుగాక, but are expressly Vaishnava, or Saiva, or Sakta in their tone Probably in many cases, but Agamas under the name of Upanishads Many of the Agamas themselves are called Upanishads though not included in the recognised 108 (48) పూర్తిగ వైష్ణవ, శైవ, శాక్తములుగ విధానమున గోచరించి, బహుశః అనేక సందర్భముల నాగమములే ఉపనిషన్నామముల వ్యవహరించుచున్నవి. అనేక ఆగమములు ప్రామాణికములైన అష్టోత్తరశత ఉపనిషత్తులలో జేర్పబడకపోయినను, ఉపనిషత్తులనియే వాకొనుచున్నవి.

అయినను భారతీయ సంస్కృతీ సౌధనిర్మాణమున వాని పాత్ర అమూల్యము, అమృతము. అవి చేబట్టిన విషయములు. అనమానములు

48. Sri V. T. Srinivasa Iyangar: The Outlines of Hindu Philosophy, p 129

ఈ విషయమున ఆగమములు నుతించుచు శ్రీనివాస అయ్యంగారు The contents of the Agamas are of unequal value 49 ఆగమవిషయములు అసమానములు అమూల్యములు అని వాక్కొనును. ఎట్లు? Here and there we meet with snatches of high philosophy, subtle psychologieal analysis of ecstatic mental states and valuable descriptions of centres of prana and lines of force in the subtle body 49 సమున్నత తాత్విక విచారణము, సహాధ్యవస్థలోగల సుసూక్ష్మ మానసిక విమర్శనము, ప్రాణ చక్రములయొక్క అమూల్య వివరణము. సూక్ష్మశరీరమున శక్తిరేఖావ్యాఖ్యానములు అందందు మనకు గోచరము అవి లభించి విశ్వాసము.

ఆగమములు సామాన్యముగ జ్ఞాన, యోగ, క్రియాచర్యలు నాలుగు చతుష్పాదములు కలిగియుండును. ఇష్టదైవమునుగూర్చిన పరిజ్ఞానము జ్ఞానము నాలుగును. యోగమనగా జిత్తనిరోధమగును, స్థలనిర్ణయాదికమునుండి ఆలయవిగ్రహప్రతిష్ఠాదికమువరకు గల కార్యాకలాపమంతయు క్రియయగుచున్నది. అనంతరఆరాధనాపద్ధతి కర్మిష్ఠులుగూడి చర్యఅని వ్యవహారము. అందుచే సగుణదైవారాధన విషయసర్వస్వమే ఆగమశాస్త్రమన్నను అతిశయోక్తి కానేరదు.

ఈ విధముగ నుపనిషత్తులు నిర్వికార, నిర్గుణ నిరుపాధిక బ్రహ్మవిచారము గావించి, మానవచిత్తమును క్రమన్యాయమున

---

49. Sri V. T. Srinivasa Iyangar: The Outlines of Hindu Philosopuy, P 132

సుసూక్ష్మమొనరించి, ఉత్తమాధికారుల బ్రహ్మస్థితికి మార్గగాములగు చుండ, నీ ఆగమములు సాకార, సగుణ, సోపాధిక బ్రహ్మప్రతిపాదనము గావించి తదుపాసనావిధానముల, ముఖ్యముగ బ్రతిమా ప్రతీకారాధనా పద్ధతుల విచారించి, ప్రతిపాదించి, శాసించి, ముముక్షువులచే సనుష్ఠింపజేసి, స్థూలముగ సర్వతోముఖ పారమార్థికాభివృద్ధి గావింపజేసి, వారి చిత్తముల సుసూక్ష్మమొనరింపజేసి, ఉన్నతోపనిషద్విధానమునకు దారితీయునట్లు జేయుచున్నవని దోచెడిని. అందుచే ఉపనిషదాగమ శాస్త్రవ్యయము సర్వవిధాధికారుల కుపయుక్తమునై, సర్వవిధాభివృద్ధికి దోహదము గావించుచున్నదనుట సువిదితము. అంతియగాక, వేదభాగము బ్రహ్మనిర్వచనము తత్ప్రవరణము గావింపయత్నింప, నీ ఆగమభాగము సాధన విషయముల బ్రతిపాదించి, సగుణబ్రహ్మప్రాప్తి ప్రథమమునను, నిర్గుణబ్రహ్మానుభూతి పిమ్మటను, దొంతివిధానముల బోధించుననియు విజ్ఞుల తాత్పర్యము. అట్లు కాక్షున వేదమునందు సాధనప్రస్తావనుగాని, ఆగమములందు బ్రహ్మవిషయ ప్రతిపాదనముగాని లేదని యర్థము కానేరదు. కాని ప్రాధాన్యముగ నిగమమైన వేదము బ్రహ్మవిషయమునను, ఆగమము తత్సాధనవిషయమునను ప్రామాణికములనినను ఉచితమే. ఈ విధముగ నీ ఆగమశాస్త్రము సర్వముముక్షుకోటికి, వారివారి యేనంప్రదాయములవారైనను, అ యా మార్గగమ్యములసాధించు మార్గముల బోధించి, సిద్ధింపజేయునని కావున సాధకజీవనమున ఆగమము అనివార్యముగ నున్నదనుట.

అగమశాస్త్రములకు తంత్రములనియు నామాంతరము గలదు. తంత్రమన 'తన్యతే విస్తార్యతే అనేన ఇతితంత్రం' అనియు జ్ఞాన మును వ్యాపింపజేయు శాస్త్రము తంత్రము నాబరగును. 'తనోతి విపులా నర్థాన్ తత్త్వమంత్రసమన్వితాన్, త్రాణం చ కురుతే యస్మాత్ తంత్రమిత్యభిధీయతే॥' అనియు నట్టి మంత్రమును, తత్త్వజ్ఞానమును ప్రచారము చేయునదిగాన తంత్రమనియు నర్థము.

ఈ తంత్రములు నాబడు ఆగమములు అసంఖ్యాకములనెడి ప్రతీతియున్నను, ప్రస్తుతము సుమారు అయిదువందలు ప్రచారమున గలవందురు. అందు శాక్తవిధానమునకు జెందినవి ఆరువదిఆరుండ, శైవమునకు ముప్పదిరెండుకాగ, వైష్ణవమునకు దెబ్బదిఅయిదు గల వందురు. ఇతరములు బౌద్ధాది యితర మతముల సంబంధించి యున్నవి. అటులే ఉపతంత్రములుగూడ గలవు. వాని యామల ములు డామరములు, సంహితలు అనికూడ అందురు. సామాన్య ముగ ఆగమములు సాత్త్వికములనియు, యామలములు రాజసికముల నియు, డామరములు తామసికములనియు వ్యవహారము. అందు శాక్త మునకు మూడువందల ఇరువదిఏడు పరిగణింపబడ, నూటఇప్పదిరెండు శైవమున కన్వయింపబడినవి. రెండువందల అందు వైష్ణవము నకు జెందును.

కొందరి పరిగణనమున శైవఆగమములు ఇరువదిఎనిమిది మాత్రము. ఇతరాచార్యులు రచించిన అనేక ప్రకరణగ్రంథము లును, బ్రహ్మసూత్రములపై నీలకంఠాచార్యులచే నిర్మింపబడిన

భాష్యము, తమిళదేశమున నాయనారులచే చెలుపబడిన అనేక పద్య గద్యాత్మక రచనములు, మరియు, కాశ్మీరమున ప్రతిపాదించబడిన వసుగుప్తాచార్యుని నుండి అభినవగుప్తునరకు గల అనేక రచయితల గ్రంథములును, మహారాష్ట్రమున పాశుపత తత్త్వవిమర్శక గ్రంథకోటియు, ఆంధ్ర కర్ణాటకముల వ్యాప్తినున్న లింగాయత అనగా వీరశైవసంబంధ రచనములును శైవసంప్రదాయమునకు ప్రమాణ గ్రంథములు. మొత్తమునకు నీ గ్రంథములన్నియు శైవసరములై రాజిల్లినను, సిద్ధాంత, సాధనభాగముల పరస్పర విభిన్న శాఖలకు సంబంధించియుండుటచే, సర్వ ప్రామాణికముగాక పాక్షికములై యొప్పారినవి. కాని ఆగమములుమాత్రము సర్వ ప్రామాణికములై విరాజిల్లును.

ఆగమ గ్రంథములు ఉపనిషత్తులవలె సంస్కృతభాషా శాస్త్రీ ములుగ నుండుటయేగాక, ద్రావిడ భాషలయందును, మరియు నన్నే భారతీయ భాషందును గలవు. టిబెట్ దేశమున నా భాషలయం దును, చైనా మొదలగు దేశములందు ఆ యా భాషలయందును సర్వవ్యాప్తముగ గోచరము. పూర్వోక్త 28 ఆగమములకు ఉపా గమగ్రంథము లనేకములుండి మొత్తమునకు సుమారు రెండువందల గ్రంథములుగ రూపొంది, ఆగమిక శైవము నాశైవపతితాఖను గల్పించెనని పండితులు మహాశయుని తాత్పర్యము. 50

---

50. Prof. R. C. Mazumdar ; The Cultural Heritage of India, Vol, 4, P 51.

సంస్కృత ఆగమములలో ముఖ్యముగ మాలినీవిజయ, స్వచ్ఛంద, విజ్ఞానభైరవ, ఉచ్ఛుష్మభైరవ, అనందభైరవ, మృగేంద్ర, మతంగ, నేత్ర, సైచాస, స్వయంభువ, రుద్రయామలములు ప్రసిద్ధి గాంచినవి. ఈ శాస్త్రములు వసుగుప్తుని శివసూత్రములం దుపదేశింపబడిన అద్వైతభావముల నిరూపణకొరకుగా నేర్పడినవని యందురు. కాని అటుల భావించుటకంటె నివి అద్వైతభావములగాక ద్వైతభావముల ప్రతిపాదించునవియై యున్నవి అని వాకొనుట ఉచితము. లేకున్న వసుగుప్తుని శివసూత్రములకు కాలాంతర నిర్మితములుగ నివి వ్యవహరింపబడును. అని ఆయా సిద్ధాంతుల తాత్పర్యమునకు విరుద్ధము.

ముఖ్యముగ నీ ఆగమ శాస్త్రములన్నియు గొన్ని మత విభిన్నత్వముల గలిగియున్నను, గొన్ని సామాన్యనిషయముల గలిగియున్నవి. అవిసామాన్యముగ ముప్పదియారుతత్త్వముల బోధించును. కపిలాచార్యుని సాంఖ్యసిద్ధాంతమున, 'ప్రకృతేర్మహాన్ తతోఽహంకారః తస్మాద్గుణశ్చ షోడశకః, తస్మాదపి షోడశకాత్ పంచభ్యః పంచభూతాని' (సాంఖ్యకా. 22) ప్రకృతినుండి మహన్నామక బుద్ధియు, అన్దాని నుండి అహంకారము, దానినుండి పంచతన్మాత్రలతో ఏకాదశేంద్రియములు, గలిసి షోడశకమును జనించినది. పంచతన్మాత్రలనుండి పంచ మహాభూతములు జనితములు నా చెలిసి, ప్రకృతినుండి పృథివీభూతమువరకు ఇరువదినాలుగు తత్త్వముల ప్రతిపాదించియున్నది. 1. ప్రకృతి, 2. బుద్ధి, 3. అహంకారము, 4. శబ్ద, 5. స్పర్శ, 6. రూప, 7. రస,

8. గంధ, 9. శ్రోత్ర, 10. త్వక్, 11. చక్షు, 12. జిహ్వా, 13. ఘ్రాణ, 14. వాక్, 15. పాణి, 16. పాద, 17. పాయు, 18. ఉపస్థ, 19. మనస్సు, 20. ఆకాశ, 21. వాయు, 22. అగ్ని, 23. జల, 24. పృథి పీతత్త్వములు ఇరువదినాలుగు కాపిలమునే వచింపబడియున్నవి. ఇందు ప్రకృతి బుద్ధులకు మధ్య గుణము నా తత్త్వమును జేర్చి, మొత్తమునకు వీని ఇరువదిఅయిదు తత్త్వములుగ రూపొందించి, పురుషుని ఇరువది ఆరవ తత్త్వముగ నీ ఆగమశాస్త్రము గైకొనినది. పురుషతత్త్వమునకు బైన పంచకంచుకము నా పంచ తత్త్వముల 'నియతి, కాల, రాగ, విద్యా, కళా, పంచకమునుజేర్చి ముప్పదియొక్క తత్త్వములుగ నిర్మించి, వీనిపై పరుల 'మాయా, శుద్ధవిద్యా, ఈశ్వర, సదాశివ, శివతత్త్వము'ల నైదింటిని జేర్చి, ముప్పదియారు తత్త్వముల నీ యాగమశాస్త్రము బోధించుచున్నది.

ఈ ముప్పదియారు తత్త్వములు ముఖ్యవిధముగ విభజింపబడియున్నవి. అందు ప్రథమము శివతత్త్వము ప్రత్యేకమై సర్వోత్తమస్థాయి వ్యవహరింపబడును. అంత సదాశివ, ఈశ్వర, శుద్ధ విద్యలు మూడును ద్వితీయ స్థానమునొంటి, విద్యాతత్త్వము నాబదెను. శేషించిన ముప్పదిరెండు తత్త్వములును, ఆత్మతత్త్వము నాబరగును.

ద్వైవిధముగ సాంఖ్యతత్త్వముల స్వీకరించి, మరియు నేకదశక మునుజేర్చి, ముప్పదియారు తత్త్వములుగా రూపొందించిన ఆగమ శాస్త్రము శంకరఅద్వైతవాదమునగల ప్రపంచభ్రాంతి సిద్ధాంతమైన

మాయావాదమును, అనగా వివర్తవాదమును సమర్థింపక పరిణామవాదమునే అవలంబించును. అందుచే ఆగమసిద్ధాంతము చాలవరకు రామానుజ శ్రీవిశిష్టాద్వైతమునుబోలి, కొన్నివిషయముల దానికి భిన్నమై, కొన్ని సమయముల శివాద్వైతము గ్రహింపగలిగి, అద్వైత మూలసిద్ధాంతముల నిరసించుచు,దన ప్రత్యేక స్థానమును ధారాళ రాత్తిర చారిత్రమున పొందియున్నది.

కావున హిందూశాఖల .కన్నింటికి ప్రమాణభూతమయిన శ్రుతితో సహ ఈ యాగమముగూడ సమాన ప్రామాణికతను సాధించి, భారతీయ నిత్యజీవన వర్ధతిలో నొకముఖ్య అనివార్యస్థానము నధిష్ఠించి విరాజిల్లుచున్నది. శ్రుతియొక ఉపనిషత్తులు కేవలాసుష్ఠిత ఫలప్రాప్తికి జీవు సుయుక్తునిగ నొనరింప, నీ ఆగమ శాస్త్రమందో హము, అభ్యుదయ నిఃశ్రేయససిద్ధికై ముముక్షువునకు దోడ్పడును గదా! అనగా భుక్తి ముక్తి ఫలసిద్ధుల సుభయముల గురించి మనము గావించి, ఆగమము సర్వాదరణీయమై, అవలంబనీయమై, వ్యాప్తమై, సర్వప్రామాణికమై, ప్రకాశించుటయందాశ్చర్యము లేదు. అందుచే నీ శాస్త్రము భారతీయ జీవన విధానములో అనివార్య ఏకత్వమును దాల్చి, ఆసేతుశీతనగపర్యంతము ముముక్షుకోటి హృదయ పీఠముల నధిష్ఠించి, రాజ్యపాలనము సేయుచున్నది అని వాకొనినను అతిశయోక్తి రానేరదు. భారతీయ సంస్కృతీ నికాయమునకు అది అత్యంతసహకారియునై రాజిల్లినది. వివరముల నింక ముందు గ్రంథాగముల గాంచెదముగాక !

శైవతత్త్వ ప్రాశస్త్యము

శివ తత్త్వము

శ్లో॥ అసితగిరిసమం స్యాత్కజ్జలం సింధుపాత్రే
సురతరువరశాఖా లేఖినీ పత్రముర్వీ।
లిఖతి యది గృహీత్వా శారదా సార్వకాలం
తదపి తవ గుణానామీశ పారం న యాతి॥ 32

కాటుకకొండ మసి, సముద్రమే శిరాపాత్రము, కల్పవృక్షశాఖ కలము, భూమి పత్రముగ గలిగి, సరస్వతీదేవియే సర్వకాలము నీ గుణవర్ణనము జేసినను సమాప్తి కొందదు అని పుష్పదంతునిచే నుతింప బడియున్న శివమాహాత్మ్యము అవాఙ్మానసగోచరము. ఒకించుక నా తత్త్వమును గ్రహింప యత్నించి, గ్రహణశక్తి కలుగుటచే 'నమస్తే గపుస్తే విభో విశ్వమూర్తే, నమస్తే నమస్తే చిదానందమూర్తే। నమస్తే నమస్తే తపోయోగగమ్య, నమస్తే నమస్తే శ్రుతిజ్ఞానగమ్య॥' అనుచు కీర్తించి యుచ్ఛస్వరమున నా పాడుచు, మైపరచి నిలిచిపోవలయునేగానీ, వ్యక్తీకరణసాధ్యము కాదు. అయినను గొంత ఆ మూర్తిని గ్రహింప యత్నించెదమునాక.

The Saiva philosophy is, in a sense, typical of the ntire range of Hindu thought 51 ఒకరీతిగ శైవసిద్ధాంత

విచారము నంపూర్ణ హింసాభావక్రమమునకు ప్రతిరూపము కాన గును. 'కిలో దేవో మహేశ్వరిః' కలియుగమునకు దేవుడు మహేశ్వరుడని కూర్మపురాణము నుతించునట్లు శివుడు తన రూపగుణ కార్య పరంపరలచే సర్వ జీవకోటి నాకర్షించి 'శివో బ్రహ్మా శివో విష్ణు శ్శివో రుద్ర శ్శచీపతిః। శివో వహ్ని ర్యమశ్చైవ నిఋతి ర్వరుణ శ్శివః।' (7.28) శివుడే బ్రహ్మ, శివుడే విష్ణువు, శివుడే రుద్రుడుగూడ నైయున్నాడు. ఆ శివుడు ఇంద్రుడును, అగ్నిదేవుడును, యముడును, నిఋతియు, వరుణాది దేవతలునై యున్నాడను 'శివతత్త్వ సుధానిధి' యను స్కాందపురాణాంతర్గత సనత్కుమార సంహితయందుగ గ్రంథముయొక్క వచనములకీతీ క్షడు సర్వదేవతాస్వరూపుడగుటయేగా, నిర్గుణాత్మకమైన ఆ పరబ్రహ్మముగూడ నాతడే యని 'ఏతద్వస్తు పరంబ్రహ్మ తద్వస్తు పరమశ్శివః। శివ ఏవ పరంబ్రహ్మ శాశ్వతః పరమశ్శివః॥' (8.21) శ్లోకతాత్పర్యము వ్యక్తము చేయుచున్నది. అతడట్లు పరంబ్రహ్మమైయుండియు 'ఏక ఏవ మహాదేవశ్చాన్యే దేవా ప్రదంశజాః। ఏక ఏవ స్వప్రకృత్యా బహుధాః దృశ్యతే శివః॥' (8 అ) మహాదేవుడు ఏకమైయుండ నితరదేవతలెల్లరు అతని హంశజన్యులు. అతడు ఏకమైయుండియు, స్వీయ మాయాప్రభావమున నానాత్వముగ గోచరమని అ గ్రంథ తాత్పర్యము. అందుచే నా శివుడే 'సదాశివోఽ క్షరోఽ నంత స్సర్వవ్యాపీ నిరంజనః। తేనేదమఖిలం వ్యాప్త మ్ జగత్థావరజంగమం॥' (4 అ) అక్షరుడనియు, అనంతుడై సర్వవ్యాపి యనియు, నందుచే నిరంజనుడైన యీతనిచే స్థావర జంగమాత్మక సృష్టి

అంతయు వ్యాపింపబడియున్నదనియు 'సుఖానిధి' పర్యాగాధ విశ్వాసము.

శివశంకర స్వరూపమును మనసా చింతించి, శ్వేతాశ్వతరోపనిషత్తు శివుని సర్వ స్వరూపత్వమును స్మరించి నుతించి, 'త్వం స్త్రీ త్వం పుమానసి త్వం కుమార ఉత వా కుమారీ। త్వం జీర్ణో దండేన వంచసి త్వంజాతో భవసి విశ్వతోముఖః॥' (4.3) నీవు స్త్రీ స్వరూపవు. పురుషుడవు నీవే. నీవు యువకుడవు, యువతివి నీవు కర్రసూకగగొని వణకు వృద్ధుడవు. నీవు సర్వ స్వరూపుడవునై యున్నావు అని అత్యంత విపులముగ వివరించియున్నది. అటులే తర్వాత శ్లోకమున నా ఉపనిషత్తు శివుని చేతనాచేతన స్వరూపవర్ణనము గావించి తన్మయత నొందియున్నది. పైశ్లోకములు పరమ శివుని సర్వ స్వరూపత్వమును వర్ణింప స్కాందపురాణాంతర్గతమైన, శివగీతయు 'న చ స్త్రీ న పుమానేష న చైనాయం నపుంసకః। అ మూర్తః పురుషః పూర్ణో ద్రష్టా సాక్షీ న జీవనః॥" (2_16) అని నిర్గుణత్వ ప్రతిపాదనము గావించెను. సర్వోపనిషత్తులెటు పరమ శివుని గీర్తించియున్నదియు ముందు గ్రంథమున జూచెదముగాక భగవద్గీతా శాస్త్రముగూడ శివప్రస్తావనము గావించి, 'ఉపద్రష్టానుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః' అనియు స్తుతించియున్నది.

అదేవిధముగ పరాశర పురాణముగూడ 'సర్వకారణమీశానః సాంబః సత్వాదిలక్షణాః। న విష్ణు ర్నవిరించిశ్చ న రుద్రో నాపరః పుమాన్॥' సత్వాది లక్షణోపేతుడైన యీశానుడు సాంబశివుడు సర్వ కారణుడగుచున్నాడు. కాని విష్ణు, బ్రహ్మ, రుద్రాదులు కానేరరు అని

వచించి 'శ్రుతయశ్చ పురాణాని కారతాదీని నత్తమ। శివమేవ సదా సాంబం హ్యాది కృత్వా బ్రువంతి హి॥' శివంకరుడైన సాంబశివుని హృది గరించి, శ్రుతి, స్మృతి, పురాణాదికము, భారతాదులు శివునే దెలుపుచున్నవి అని సర్వశాస్త్ర తాత్పర్యము శివుడనియే వక్కాణించుచున్నది.

పరమశివుడే యిట్లు సర్వశాస్త్ర తాత్పర్యముగ నేంద్రమై, విరాజిల్లుటకు గారణమెద్ది? Siva is beginningless free from defects, (mala) the all-doer, the all-knower, removes from the individual soul (here called Anu from its limitation) the web of bonds that obscure its nature, (వృగేంద్ర ఆగమ - 2. 1) 52 శివుడు అనాదికాలగతుడై నిర్మలత్వమున భాసించి, సర్వకర్తృత్వ, సర్వజ్ఞత్వాది లక్షణోపేతుడై, అణుత్వాది ఉపాధిగతుడైన జీవుని యావరించి, మరుగవరుచుచున్న పాశవ్యూహను దొలగించువాడైయున్నాడు. ఈ విషయమును స్పష్టపరుప యత్నించి, సోదరి నివేదితగారు, He is the self - born, the eternally existent postulate of freedom and purity and light. He is the great teaching soul of things. His function is to destroy ignoran and wherever knowledge is achieved, He is 53 ఆతడు స్వయంభువు అయి, నిత్య సత్యస్వరూపుడై, స్వాతంత్ర్యి

52. Sri V. T. Srinivasa Iyangar : The Outlines of Hindu Philosophy, p 152.

53. Sister Nivedita : The Web of Indiau Life, p 203.

నిర్మల జనులకు ఆధారప్రతిపాదనము అతడే సర్వోత్తమ ఉప దేష్ట. అజ్ఞాన నిర్మూలనమే అతని కార్యము. ఎక్కడ జ్ఞానము గలిగినను అచ్చట శివుడుండును అని తెలిపియున్నది. శివుడు వైదిక రుద్రుని లక్షణముల గలిగి, సర్వ సంహారకర్తయైయుండియు, పరమ కృపామయుడుగా నుండును. మరియు నతడు తన శాంత్యాది నల్ల క్షణమురచే బారమార్థిక విషయముల ముముక్షువులలో రేకెత్తించి. అనుగ్రహించుచున్నాడు. అంతియగాక A third aspect, perhaps the most ancient, is the ascetic Siva in the posture of Yogin, with an eye in the middle of his forehead, and dressed in skulls, and snakes. His mount is the white bull, Nandin, his essential symbol is linga 54 బహుశ: అతి ప్రాచీనమైన మూడవ తత్త్వము; యోగముద్రలో పాలమున నేత్రధారియై, కపాల, సర్పముల ధరించియున్న యోగియగు శివుడు. అతనికి వాహనము తెల్లని వృషభము నందీశ్వరుడు, అతని ముఖ్యచిహ్నము లింగము అని ఆచార్య లూయీ రేనో పండితుని చిత్రణము.

అవును, అతడు శ్రీ నీలకంఠాచార్యుడు వచించునట్లు 'నిరస్త సమస్త దోష కళంక నిరతిశయ మంగళాధారత్వం హి శివత్వం' (బ్ర.సూ.భా. 1.1.4) సమస్త దోషములనెడు కళంకములు లేనివాడై, నిరతిశయ మంగళస్వరూపుడు కావుట ఆ పరమశివుడు

54. Prof. Loius Renou : The Civilization of Ancient India, 22.

కావుట ఆ పరమశివుడు నిత్య నిరంతర యోగముద్రాధరుడై, ధ్యానసమాధిస్థితుడై, ప్రపంచాతీత సంస్థిత చిత్తమున పిరాడిల్లి చుండుటయందు ఆశ్చర్యములేదుగదా: అట్టివాని గొల్చిన 'తస్య స్యా త్ఫలం జన్మముక్తిశ్చైవ కరే స్థితా' (1 5) దాని ఫలితముగ ముక్తి కరతలామలకమని 'శివతత్త్వ సుధానిధి' ప్రతిజ్ఞ చేయుట యందును సంశయ మావంతయు నభావము. అందుచే 'సంసార వ్యాధి భేషజం, అనంతదుఃఖశమనం శివ ఇత్యక్షరద్వయం' (18. అ) సంసారమను వ్యాధికి పరమౌషధమును, అనంతమైన దుఃఖము నుపశమింప జేయునదియు నీ 'శివ' మను అక్షరద్వయ ముగ నా గ్రంథరాజము నొక్కి వక్కాణించినది. అట్టిదో 'శివ ఏకోధ్యేయః శివంకరః సర్వ మన్య త్పరిత్యజ్య' శివుడే ఏకరూపు డైన ధ్యేయ తత్త్వము. అతడు సుఖప్రదాత. అందుచే సర్వే శ్వరుని ధ్యానించి. అతనినే ఆశ్రయింపవలయుననియు అథర్వ శిఖోపనిషత్తు ప్రకటించుచున్నది.

ఆ పరమేశ్వరునియందు భక్తి జనించుట సులభ సాధ్యము కానేరదు. కావున శివగీతయు 'కోటి జన్మార్జితైః పుణ్యైః శివే భక్తిః ప్రజాయతే (1_15; 14_40) అనేక జన్మలలో నార్జించిన పుణ్యఫలితముగ శివభక్తి జనించును అని వచించినది. అట్టి భక్తియు 'శుద్ధ కైవల్య ముక్తిదం' (1_1) అనియు 'భవదుఃఖస్య భేషజం' (1_1) అనియు నా గ్రంథము కొనియాడియున్నది. పర్యవసాన వాక్యముగ 'బహూనాత్ర కిముక్తేన యస్య భక్తిశ్శివే

ధృతా। మహాపాపోప పాపేభ్యకోటిభ్యస్తో విముచ్యతే॥' (.20) పెక్కు-మాటలవలన నేమి ప్రయోజనము? ఎవనికి బరమేశ్వరుని యందు నిశ్చలభక్తి కలుగునో వాడు మహాపాపములచేతను ఉప పాపములచేతను విముక్తుడగును అని కొక్కొ వక్కాణించినచె. అంతియగాక 'అన్యాని నైవకర్మాణి కరోతి న కరోతి వా। శివనామ జపేద్యస్తు సర్వదా ముచ్యతే త్తు నః॥ (18.2శ్) ఇతర శివకర్మల గావించినను, లేకున్నను, శివనామ జపమాత్రము జేసినచో ముక్తి నొందగలడు అని జపమునకు ప్రాధాన్యము నొసంగి యున్నది శివగీతాశాస్త్రము.

మరియు, విష్ణువవలె జక్రవర్తిత్వము విరాజిల్లుచు, సదా స్త్రీజన ప్రావృతుడై, రాజాంతఃపురవాసియై సామాన్య మానవుల కందుబాటు లేనివాడై యుండునట్లుగాక, పరమశివుడు సదా యోగియై గజ, వ్యాఘ్ర చర్మాంబరధరుడై, స్మశానవాటికల నేకాంతవాసముఁ నుండి ఎల్లర కందుబాటున నుండుట నాతని కొక అలంకారము మిరియు, విష్ణువునకు సామాన్య మానవులకు కష్టము లవగా హనమగుట కష్టమగునేమోగాని, సామాన్య మానవుకంటె సామాన్య జీవనమున, శీతోష్ణములమధ్య వాని కతీతుడై స్థిరసమాధి నిమగ్న చిత్తమున నున్న పరమశివునకు ఆ యా కష్టనిష్ఠురముల బాధ సులభగ్రాహ్యమై, క్షణకాల ప్రార్థనముతో భక్తుని అండదండగ నాతడు నిలుచును. అందుచేత నైయ్యుడనోపు, అతనికి బోళా శంకరుడనియు ప్రతీతి గలదు. అనగా అల్పసంతోషియు నతడగ

చున్నాడు. త్యాగమునగత కష్టమును గ్రహించిన త్యాగి అగుటచే, ముముక్షువులు తన కొరకై యొకించుక త్యాగ మొసరించిసను, సంతోషమున వారి స్వీకరించు దయానముద్రడు శంకరుడని ఉపఖ్యాతి. కాన సర్వేతర దేవతాగణముకంటె నితడు సులభసాధ్యుడగుటచేత 'మహాదేవు' డనియు ప్రశస్తిగాంచెను.

Siva desires that all should know Him It is not merely the ambition of the soul to know God, but it is the desire of the Lord as well 55 ఎల్లరు తన నెరుంగవలయునని శివుని ఆకాంక్ష. జీవుడు భగవంతు నెరుంగ గోరుటమాత్రమేగాక, భగవంతుని కోరికకూడనదియే అని రాష్ట్రపతి రాధాకృష్ణని వివరణము. సృష్టి స్థితిళ్ళ సంహారో తిరోభావోభ్యను గ్రహాః' (శ. 20) సృష్టి స్థితి, లయ మిలమ కార్యత్రయమేగాక తిరోభవ అను గ్రహములుగూడ శివలక్షణములలో జేర్చబడి అవి ఆతని సహజధర్మములుగ గుర్తింపబడినవి. అనగా ముముక్షు వెంత తీవ్రముగ నా పరమేశ్వరు బొంద నాతురుడై యుండునో, ఆ పరమేశ్వరుడుగూడ నా భక్తుని తీవ్రతకు సాటియగు తృష్ణతో నా భక్తుని జేరగోరునని అనుగ్రహధర్మముయొక్క అంతరార్థము. మరియొక విశేషమున సృష్టిస్థితిలయ తిరోధానములు బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వరులకు అన్వయింప, సదాశివునకు మాత్రము అనుగ్రహ లక్షణము జెందుననియు విజ్ఞుల నుడి. సదాశివుడు

55. Dr. S. Radhakrishnan : Indian philosophy, Vol. 2, p 728.

సర్వదా కృపామయుడై భక్తుల బ్రోచు దీక్షా యుతచిత్తుడై విరాజిల్లుచుండునని ప్రగాఢ విశ్వాసము. పరమశివునిలో మరియొక ప్రత్యేకతయుగూడ నున్నది. శివదీక్షితుడైనవాడు కర్మవశమున రాగద్వేషాది దుశ్శీలుడై, ప్రాకృత జీవితమును గడుపుచున్నను, దేహపతనానంతరము వాని దోష సంచయ నివారణము గావించి, అనుగ్రహించి, తనలో శివుడు జేర్చుకొనునని యు తజ్జుల విశ్వాసము. అటులేగదా కాశీక్షేత్రమున దేహము వీడు సర్వమానవులకు దారక మంత్రోపదేశము గావించుచు, శివుడు నారి దరింపజేయుగని వాడుక.

ఇట్టి అసాధారణ ప్రేమను బ్రదర్శింప నొక్క పరమ శివునకే సాధ్యము. Siva is full of grace and is waiting through successive aeons to recieve the recognition of the soul and his absorbing love. A personal tie binds the soul to God 55 శివుడు అనుగ్రహపూర్ణుడై, జీవునినుండి నైర్వినీయ ప్రేమను, ఆతని సంస్తుతిని బొంద ననేక యుగముల నుండి నిరీక్షించుచున్నాడు. కాన పరమశివుడు సర్వాకర్షణీయ దివ్యమూర్తియై, భక్తుని కష్టముల గ్రహించి బ్రోచు కరుణా స్వరూపుడై వెలుగొందుట నాతడు సర్వవిధముల మహాదేవుడనియు సర్వేశ్వరుడనియు సంస్తుతిపాత్రుడగుటయం దాశ్చర్యములేదు.

మరియు నాతని స్వరూపముగూడ విశిష్టమై అసంఖ్యాక శిష్టత్వములతో గూడియుండుటయు గాంచనగును. పూర్వవచనము

55. Dr. S. Radhakrishnan : Indian philosophy, Vol. 2. p 728.

రీతి నా ధ్యాననిష్ఠుడైయున్న శంకరమూర్తి, అభ్యుదయ నిఃశ్రేయసిద్ధికై అవసరమగు క్రియాధ్యాన ప్రవృత్తుల బోధించును. జీవితమన యీ రెండు తత్త్వముల మేళికలయికగదా! ఆ పరమరహస్యమును తనలో మూర్తీభవింపజేసికొని, మనకు అట్టిది ప్రత్యక్షమగు చున్నాడు. జీవితాదర్శము అతని ప్రత్యక్షమూర్తిలో ద్యోతకమగు చున్నది. జీవిత నిత్యవిభిన్నత్వములలో, పోరాటములకు, అసంఖ్యాక సంక్షోభములకు మధ్యనున్నను, అతీంద్రియ ప్రవృత్తులలో, అతి లౌకికదృష్టులతో మేరువురీతి నిశ్చలముగా మానవుడు మెలగ నవకాశమును సాధ్యత్వమును మహాదేవుడు చాటి, తానే తదనుగుణ నిదర్శన రూపుడై యుండుటయు సర్వానుభవసిద్ధము.

The divine human representation of Siva is based on a grand conception. 56 శివుని దివ్య మానవాకృతి యొక మహత్తర భావముపై నాధారపడియున్నది. ఎట్లు? అతనికి త్రిశూల మొకటి గలదు. దానితో శరీరత్రయముల అహంకార రూపమున నున్న త్రిపురాసురుని అతడు సంహరించెను. త్రిశూలమునకు పైరాగ్య, జ్ఞాన, సమాధులు అంగములు. అతనికి జ్ఞాననేత్రముగ మూడవ కన్ను గలదు. ఈ నేత్రత్రయ సహాయమున నతడు భూత, భవిష్య, వర్తమానముల గ్రహించి సర్వజ్ఞుడగుచున్నాడు. అత డీవిశ్వమున, సత్య, శుద్ధ, దియా, ధర్మములు నాలుగు చతుష్పాదములు గల ధర్మదేవతయగు శుక్ల వృషభముపై విహరించుచుండును.

56. The Editor. The Vedanta Kesari. 1958, p 162.

కాలమును శరీరూపముగ ధరించి, కాలధరుడుగూడ నగుచున్నాడు. సర్వవిభేదముల నడచి, ఏకత్వమున సర్వమును లయమొనరించిన భస్మమును దేహముపై నాత డలంకరించెను. నానాత్వమును లీనము గావించుచు అద్వైతమున స్థిరుడైయున్న వాడుగదా శంకరుడు ; ఆతని హస్తభూషణముగ నున్న లేడి వేదములకు చిహ్నము. దాని పాదచతుష్టయమే వేదచతుష్టయము. వేదముల కధినాథుడు శివుడేయని తాత్పర్యము. ధర్మరక్షకుడు కావుటచే. ధర్మదేవతనే వృషభాకృతి వాహనముగ స్వీకరించెను.

అంతియగాక, నంది ధర్మమునకేగాక, నిత్యతృప్తిరూప ఆనందమునకు చిహ్నము. అందుచే ప్రాపంచిక విషయముల దృప్తుడై, విముఖుడై, శివాభిముఖముగ భక్తుడు శరణాగతి నొంది నచో శివసాక్షాత్కారము లభ్యము అని అర్థము. ఆ నంది శుద్ధ శ్వేతవర్ణము గలది. లోహిత, శుక్ల, కృష్ణవర్ణములు రాజస, సాత్విక తామసగుణవర్ణములగుటచే శివసన్నిధాన మహాభాగ్యము గోరు భక్తుడు, రాజస, తామసముల బోనాడి, సత్త్వగుణాభివృద్ధిని గాంచినగాని సాధ్యముగాదని దీనరహస్యము. చంద్రునిధరించి, చంద్రలక్షణములైన జ్ఞానసుధలను శివుడు భక్తుల కొనంగును. అతడు గజచర్మధారి. గజము మాంద్యమును తమస్సును సూచించును. అనగా శివుడు తమోగుణరూప మాంద్యమును స్వాధీనపరచుకొని, దాని కతీతమున వ్యవహరించువాడు. త్రికాలములు నాబరగు త్రిశూలధరియై కాలమును స్వాధీనము జేసినవాడు అనియు తాత్పర్యము. డమరుకను ధరించి, నాదబ్రహ్మము తానేయనియు,

సంచుచే సర్వసృష్టి కాధారము తానేయనియు శివుడు సూచించు చున్నాడు. ఇన్నియున్నను సర్వవిషయ విదూరచిత్తుడు కావుటచే సర్వాతీతుడై దిగంబరుడై యలరారుచున్నాడు అనియు గొంచెరి భావము.

శివానంద సరస్వతీ స్వామి తాత్పర్యమున శివుని త్రిశూలము త్రిగుణసూచికమై, ఆగుణత్రయముచే శివుడు సార్వభౌముడై ఏశ్వ పాలనము గావించుచున్నాడు. శబ్దబ్రహ్మ మనబడు ఓంకారరూప డమరుకను ధరించి, ఆతడే శబ్దబ్రహ్మమనియు, సర్వభాషాకర్త యనియు వ్యక్తపరచును. మనస్సున కధిష్ఠానమగు చంద్రుని ధరించి, తా స్వాధీన చిత్తుడనియు, గంగను ధరించి అమృత స్వరూపుడనియు, అహంకార వర్జితుడని సూచింప గజచర్మమును మేన ధరించియు, వ్యాఘ్రచర్మాసనముచే విషయ జయత్వమును శివుడు జూపించును. చంచలత్వము బోద్రోలినట్లు లేడిని కరమున ధరించెను. తన వివేక, నిత్యత్వముల నెరుకపరుప సర్పాలంకారముల స్వీకరించెను. నంది ప్రణవమును సూచింప, అద్వైతమును లింగమును తెలుపుచున్నది. 57

ఆర్యులు ప్రథమతః హిమాలయముల ప్రవేశించి, 'అందు అవలోకించిన దృశ్యములచే నాకర్షితులై ఎట్లు మహాదేవుని జిత్రించు కొనినదియు సోదరి వివేదిత కన్య ఊహించికొని రచించినది,

57. Swami Sivananda Saraswati : Lord Siva and His Worship, p 36.

భస్మమును ధరించి ధ్యాననిమగ్నత నున్న యోగిపుంగవునిచందము అత్యంతము హిమసగము గోచరించినదనియు They are like-a great monk, clothed in ashes. lost in his meditation, silent, and alone 58 ఏకాంతమున నిశ్శబ్దమున ధ్యాననిమగ్నత భస్మధారియైన గొప్ప సన్న్యాసివలె అవి కనుపించెను. ఈ భావమున కేగుదెంచి, the Hindu mind began to work out all sorts of accessories and symbols, in which sometimes the idea of flame, sometimes of mountain, sometimes of hermit is uppermost - all contributing to the complicated picture of Siva, the Great God 58 కొన్నిపేళల అగ్ని భావము, కొన్నిసమయముల పర్వతము, మరికొన్నికాలముల యోగియు, చిత్తమున దోప తదనుగుణ చిహ్నములను ఉపకరణ ములను హిందూ మేధాశక్తి చిత్రించుకొనుచు; నివియన్నియుగలిసి మహాదేవుడైన శివుని స్వరూపమును సమగ్రస్తినొందించెను. ఎట్లన, The wood was borne to the sacrifice on a bull; Siva possesses an old bull, on which he rides 58 యాగమునకు సమిధల వృషభముపై గొంపోవుదురు. తా నెక్కుటకు వాహన ముగ శివునకు ముసలి ఎద్దుగలదు. పర్వతములపై చంద్రుడు ప్రకాశించును. so He bears on His forehead the new moon 58 అటుల పూర్ణచంద్రుని నుదుట ధరించును. శివుని ఆకారమును అగ్నిరోచోల్చి, Looking closer at the flame, however, one thing was clear It was white, but it had a blue throat - we see it even when we light a

58. Sister Nivedita : The web of Indian Life, p 198-200.

match ! and in order to bestow a blue throat upon Siva the following story arose 58 అగ్నిని బరిశీలించినచో నొక విషయము స్పష్టము. అదిశ్వేతవర్ణము, కాని దానికి నీల కంఠము గలదు. అగ్నిజ్వాలను వెలిగించినను మనము గాంచగలము. అట్లు శివునకు నీలకంఠమును గలిగింప దేవాసురగణములు క్షీర సాగరమును మథించుట, అందు హాలాహలము జనించుట, దాని శంకరుడు మ్రింగుట మొదలగు గాథ లేర్పడినవి. ఆ ఘట్టమును భావించుచు నివేదిత సోదరి, He smiled gently at their dilemma and their fear, and stooping down He put His hand into the waves, and bade the poison flow into the hollow of His palm. Then He drank it, willing to die, in order to save the world 58 అటుదేవతల భయసంశయములకు మందహాస మొసరించి, ముందునకు వంగి, తరంగములలోనికి హస్తమునుంచి, ఉనకరతలమున బ్రోగిన విషమున కాన నిడెను. అంతబ్రహ్మాండమునుద్ధరింప, మరణమునకు సంసిద్ధుడై అతడు దాని త్రాపెను. But that which would have have been enough to destroy all created beings. was only enough to stain His throat, hence He bears there a patch of blue for ever 59 కాని సృష్టినంతటిని నశింపజేయగల ఆ విషము అతని కంఠమున నొక మచ్చనుమాత్రము చేయగలిగెను. అందుచే నచట అతనికి నీలవర్ణమగు మచ్చ నిత్యముగ నుండిపోయినది అని సోదరి

58. Sister Nivedita : The Web of Indian Life, p 198-200.
59. Sister Nivedita : The Web of Indian Life, p 202.

చిత్రించియున్నది. Sometimes He is entirely a personification of the Himalayas, as when the Milky - Way is made to fall upon His head, wander round and round among the tangled locks, and issue from them at last as the Ganges 59 ఒక్కొక్క సమయమున నాతడు సంపూర్ణ హిమాలయమూర్తి యగుచుండ, నాకసమందున్న తెల్లని నక్షత్రవీధి ఆతని శిరమున చుమికి, ఆతని జటాజూటమున మెలికలు దిరిగి తిరిగి, గంగానదివలె చిపుకు బహిర్గతము అగుచున్నది.

అతని కృప అపారము. అతడు సౌమ్యత కవతారము. శరణుజొచ్చిన వారి నేరిని అతడు నిరాకరింపనొల్లడు. ప్రపంచమున ద్రోసివేయబడిన అదృష్టహీనుల కతడు శరణ్యము. సర్వులచే ద్వేషింపబడు నర్పాదికము కైలాసగిరి చేర, మహాదేవుడు వానికి నెలవు నొసంగెను. అటులే భూతగణములు ఆతని ఆశ్రయించి శరణుజొచ్చినవి. అతడు స్వచ్ఛమైన తెల్లని కాంతిగల వదనము కలవాడు. అందుచే నెల్లరకు సత్త్వాది సద్గుణసంపద నార్జింప నాతని యుచ్చోద.

ఈ విధముగ శివ వర్ణనము గావించి, ఆనందించిన సోదరి నివేదిత కన్య To them there is nothing in the world so strong and pure and all merciful as their Great God, and the books and poems of Hindus are very few in which he is not referred to with this passionate worship 59 హిందువులకు నీ ప్రపంచమున దమ మహాదేవునితో

59. Sister Nivedita : The Web of Indian Life, p 202.

బోల్పడను కపర్దాళువు వకుబ్ధుడు, బలపరాక్రమవంతుడు ఎవరను అడావడు తీవ్రభక్తి ప్రపత్తులతో నాతడు సూచింపబడని గ్రంథము గాని స్తోత్రముగాని హిందువులకు శూన్యము అని వాకొనినది. అట్లను, ఆ యున్మత్తశేఖరుడైన పరమశివుని భావించి, యున్మత్తత బొందనివారెవ్వరు ?

శివాలయమున ప్రవేశింపగనే ఎదుట బలిపీఠ, నందీశ్వరులు కనుపించెదరు. మన అహం కార మమకారములు నా బలిపీఠమున నర్పించి, పాశవిముక్తి నొంది, నందీశ్వరునివలె జీవుత్వమును వ్యక్తిత్వమును బాసి, పశుపతియైన శంకరునకు సర్వార్పణము గావించుకొన నాదేశముగ రహస్యార్థము.

ఆగమశాస్త్రముల ననుసరించి, శివుని రూపకల్పనము బహుదా గోచరము. అందు ముఖ్యమైనవి అనుగ్రహమూర్తి, యోగమూర్తి, శాంతమూర్తి, నృత్తమూర్తి, సంహారమూర్తులుగ పంచవిధములు. ఈ మూర్తుల నించుదు ప్రతిష్ఠించి, ఆలయములు నిర్మించుచుందురు. కాని ఈశ్వర (అర్చనామూర్తిగ లింగాకారమే ప్రశస్తము. ఆ లింగతత్త్వ రహస్యమును గ్రంథాంతరమున గాంచగలము.

శైవ మతము

The worship of Siva, and Sakti may be regarded as the oldest form of Indian theistic religion 60 శివశక్తి

60. Prof. R. C. Mazumdar ; The Cultural Heritage of India, Vol 4, p 32.

ఆరాధనము భారతీయ సగుణోపాసనా విధానములలో అతి ప్రాచీనమైనదిగ పరిగణింపబడును. ఇదే భావమును విల్సన్ పండితుడు గూడ ప్రకటియున్నాడు. The worship of Siva continues, in fact, to be what it appears to have been from a remote period, the religion of the Brahmans Sambhu is declared by Manu to be the presiding deity of the Brahmanical order and the greater the number of them, particularly those who practice the rites of the Vedas, or who profess the study of the Sastras, receive Siva as their tutelary deity, wear his insignia, and worship the linga either in temples. The example of the Brahmans and the practice of the ages maintain the veneration universally offered to the type of Siva 61 బ్రాహ్మణుడుతకాలము నాటికి అతి ప్రాచీనకాలము నుండి సత్యమున శైవారాధనము కలదు. శంభువు బ్రాహ్మణ మహేష్ఠులకు ఆరాధ్య దైవముగను ముఖ్యముగ పైదికకర్మ నిష్ఠులను, శాస్త్రాధ్యయన పరులును ఆ శివుని నిష్టదైవముగ స్వీకరించి, అతని చిహ్నాములు ధరించి, దేవాలయాదులలో లింగార్చనము గావించెదరని మనువు ప్రకటించెను. బ్రాహ్మణుల ఆదర్శము, ప్రాచీనకాలగత ఆచారము యీ శివారాధన విధానమును పోషించినవి అని విల్సను రచించెను. అందుచే విజ్ఞుల తాత్పర్యమున నీ శైవము అతి ప్రాచీనమని చేయును. ఆ విషయము వెంకను ముందు గ్రంథమున గాంచెదముగాక.

ఇట్లు దేశకాలపరివ్యాప్తమైన సిద్ధాంతము భక్తకోటి నాకర్షించి,

61. H. H. Wilson : Hindu Religions, p 125

వాల్నెటు అభిప్రాయమున No cult in the world has produced a richer devotional literature, or one more instinct with brilliance of imagination, fervour of feeling and graee of expression 62 ఇంతకంటె అధికతర భావవిజృంభణము, భక్తి, మృదుమధుర శైలితోగూడిన భక్తివాఙ్మయమును ప్రపంచమున నే యితర మతమైనను నిర్మించియుండలేదు. ఆ మతరచనము లతులములై దక్షిణాపథమున ద్రవిడ వేదపనిగూడ గీర్తిగాంచుట గానందగును. అట్లు యీ శైవము ప్రపంచ ముముక్షుకోటిని సర్వకాలములు నుత్తేజిత మొనర్చులకు దగు సాహిత్యమును నిర్మించి మహోపకారము గావించియున్నది. ఈ శైవ తాత్పర్యగ్రహణమునకు జ్ఞానము గలుగుననియు 'జ్ఞానోత్పత్తేస్తు కారణంవినా యేన శివజ్ఞానం న జాయేత కథంచన' (యజ్ఞ వైభవఖండ - 18 అ) అట్టి జ్ఞాన ముత్పన్నమయినగాని శివసంబంధ జ్ఞానము కలుగనేరదని సూతసంహిత వక్కాణించినది.

అటులే శివసాక్షాత్కార సాధకునకు 'ఆగమార్థను సంధాయీ రాగమోహాదివర్జితః। ధ్యానజ్ఞానసమాయుక్త' 'ఆరాధ్యతే స్వేవ కథ్యతే' ఆగమార్థము దెలిసినవాడు, రాగమోహాదికముల ద్రోసినవాడు, ధ్యాన జ్ఞాన సంలగ్నచిత్తుడు, ఆరాధ్యు డనబరగుననుచు అధికార నిర్ణయము గావింపబడియున్నది. అట్టి శివసాక్షాత్కారపంతుడే అత్యాశ్రమి అనియు ఆతని ఆచరణమే పాశుపతశైవమనియు మహాభారత

62. Dr. Barnett : The Heart of India, p 82

మోక్షధర్మ పర్వమునందు నిరూపితము అనియు, నిటులే అత్యాశ్రమి శబ్దము పాశుపతదీక్షితుని కన్వయమనియు శైవుల తాత్పర్యము. వారి అభిప్రాయమున 'శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం' (ముండకము) శ్రుతియు నత్యాశ్రమియై, బ్రాహ్మవిద్యోపదేష్టయగు పాశుపత వ్రతునే సూచించుననియు, అటులే మాండూక్యశ్రుతి ప్రపంచోప శమం శాంతం శివమద్వైతం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః' (7) అనుచోట శివునే స్మరించుచున్నది. 'కారణం తు ధ్యేయః సర్వైశ్వర్యసంపన్నః సర్వేశ్వరః శంభు' అని అథర్వశిరో పనిషత్తు, 'హిరణ్యనిధి పద్వైతం చతుర్థం బ్రహ్మవిష్ణురుద్రాతీతం' అని భస్మజాబాలోపనిషత్తుగూడ సర్వాతీతమైన శంకరు బ్రతి పాదించుచున్నట్లు నమ్మకము. ఉపనిషత్తులు ఎట్లు శివునిగూర్చి తెలుపుచున్నవో ముందు చూచెదముగాక!

నీలకంఠాచార్య నిర్ణయమున 'అజ్ఞానప్రభవం దుఃఖం జ్ఞానం తస్య నివర్తకం। సర్వవేదాంత వాక్యానాం శ్రవణం తత్ప్రవర్తకం॥' (బ్ర. సూ. భా. 1.1.4) దుఃఖము అవిద్యా జన్యము. అది జ్ఞాన ముచే నివర్తింపబడును. వేదాంతవాక్య శ్రవణముచే జ్ఞానము ప్రవర్తించును అను ఉపనిషత్సూత్రమును పఠించి, 'శ్రవణంనామ వాక్యానాం వైదికానాం పరార్థే। ఉపక్రమాదిభిర్లింగైః శివే తాత్పర్యనిర్ణయః॥' ఉపక్రమాది షడ్లింగములచే వైదికవాక్యములను బరాత్పరుడైన శివపరముగా నన్వయించుటయే శ్రవణము నాబరగును అని నిశ్చయించెను. వేదతాత్పర్యము శివపరమని ఆతని గాఢ

విశ్వాసము. అందుచే శ్రవణ. మనన, నిదిధ్యాసలద్వారమున శివ సాయుజ్యమును బొందుట మానవ కర్తవ్యమని ఆ యాచార్యవర్యుని తాత్పర్యము. ఈ యర్థమునే 'అతః శివ ఏవ పరంబ్రహ్మ మోక్షకామైర్ధ్యాతవ్యో జ్ఞాతవ్యశ్చేతి.' (బ్ర.సూ.భా 1.1.4) అందుచే శివుడే పరబ్రహ్మము. మోక్షకాములచే శివుడే ధ్యానింపదగినవాడు గ్రహింపబడవలసినవాడు అని ఘంటాపథముగా పలికియున్నాడు.

శంకరాచార్యుడు - శైవము

శైవిధముగ సర్వ శాస్త్రసమ్మతమును, అఖిలశాస్త్ర ప్రతి పాదితము నాబరగు నీ శైవము భారతమునగల ముఖ్యాచార్య వర్యులచేగూడ అనుష్ఠింపబడినట్లు స్పష్టము. అద్వైతసిద్ధాంత ప్రబోధకా చార్యుడైన శంకర భగవత్పాదుడు మనసా శైవమునే అనుసరించెను. శృంగేరి సంప్రదాయమువారు రేవణసిద్ధ సంప్రదాయము ననుస రించెదరు. రేవణసిద్ధుడు ప్రముఖ శివాచార్యుడు. అతడు శంకరుని జ్ఞానవైరాగ్యాది లక్షణముల కానందించి, చంద్రమౌళీశ్వర స్ఫటిక లింగమును బహూకరించినట్లు చరిత్ర. అందుచేతనే యగును, నేటికిని శృంగేరీ శంకరపీఠ సంప్రదాయమువారు వైష్ణవము ననుసరింపక శివపూజాదుల నాచరించెదరని కృష్ణశాస్త్రి వాదము. 63 ఈ విధముగ అద్వైత మతాచార్యుడైన శంకరునకు హృదయతః శివభక్తి యుండి, శైవ పూజావిధానమును ప్రోద్బలము గావించి, పీఠమున

63. Rao Bahadur H. Krishna Sastri : Introduction of the Sivatatva Ratnakara.

దన అనుయాయులయందు పరమ శివారాధనము నవలంబింప జేసెను. అందుచే స్మార్తమతము నా సంప్రదాయమువారు, శంకరాను చరులై శైవశత్వావలంబకులై యొప్పారిరి. దాని ననుసరించియే ఆ పీఠసన్న్యాసులును, తదనుచరులును, శివపంచాక్షరీ మంత్ర జపాసుస్థానపరులై, భస్మరుద్రాక్ష మాలాలంకృతులై యలరారుట గమనార్హము. కావున స్మార్తులుగూడ దదాలంబనమునే గావించు చున్నారు అని శైవాచార్యుల వాదము.

. కాని శంకరపీఠ సన్న్యాసులలో నొక ప్రత్యేకస్థితి ద్యోతకము. రుద్రాక్ష భస్మధారులై పంచాక్షరీ జపము నవలంబించియు, వారు నారాయణాష్టాక్షరీ సంస్మరణమును గావించుచు, శ్రీచక్రాదిక శాక్త ఉపాసనావిధుల ననుష్ఠించుచు, దత్త్వమస్యాది మహావాక్య శ్రవణాదికముచే జ్ఞానసముపార్జనము గావించుచు, శివ, గణపతి, విష్ణు, సూర్య, శక్తులు నా బంచాయతన పూజావిధానమును నెలకొల్పి, సర్వమత సామరస్యమును ఆ సన్న్యాసులు ప్రదర్శించిరని దోచును. అందుచే నా సాంప్రదాయిక సన్న్యాసుల, ప్రసిద్ధములైన ఏ మతమునకు అన్వయింప సాధ్యముకాదేమో: అయినను విష్ణుమూర్తి తదవతారముల నర్చించుటకంటె నా సన్న్యాసులు శివు నారాధించుట యందు అభిలాష నెక్కువ ప్రదర్శించుచుండుట విదితము.

శంకరునకు బూర్వము భాష్యకర్తయైన బోధాయన మహర్షియు, దనబ్రహ్మసూత్ర భాష్యమును శైవపరముగ నిర్మించి, శివవిశిష్టా ద్వైతమును ప్రతిపాదించెననియు శైవుల విశ్వాసము. ప్రాచీన

జైనాచార్యుడైన హరిభద్రుని తాత్పర్యమున, న్యాయ వైశేషిక దర్శనకర్తలు, గౌతమ కణాదులు, శైవపతావలంబకులనబరగిరి వారు శివుని తపస్సుచే మెప్పించి శివానుగ్రహమున దమ దర్శనములు నిర్మించిరని వైశేషిక భాష్యకర్త ప్రశస్తపాదుని భావము.

శివుడు - మహాదేవుడు

పురాణయుగమున, ప్రఖ్యాత శివోపాసకులు రాక్షసులనబరగు అతీంద్రియ అమమానుషశక్తులలో ప్రబలము. శివధ్యానతత్పరులై తీవ్రతపోదీక్షాదక్షులై శివుని మెప్పించి, అసమాన వరముల బొంది, అజేయ శక్తిసంపన్నులై నాటి ప్రపంచమును గదలించు శక్తి సామర్థ్యములు గలవారుగ రూపొందిరి. అది యంతయు శివభక్తి మహిమా విశేషమే.

మరియు పురాణముల పరిశీలించినచో, శ్రీమహావిష్ణువు అనేక అవతారముల దాల్చుచు, దా శివభక్తుడై శివ ప్రతిష్ఠాదుల గావించుచు, శైవమతాచార్యుడై వెలసిల్లెను. అందుచేత శైవమునకు గూడ శివాచార్యుల పరంపరలో నారాయణునకు ప్రముఖస్థానము గలదు. ఈ విషయము భాగవత, హరివంశాది పురాణముల ప్రమ్మటమని శైవుల విశ్వాసము. శివుడు మానవ ప్రపంచమున నెవ్విధమైన అవతారముల నెత్తక, భక్తుల నెల్లవిధముల రక్షించుచు, దేవతలకుగూడ వందదండగ వారి కష్టకాలముల నిలువబడుట పురాణము లందును స్పష్టము. శ్రీమహావిష్ణువు మత్స్య కూర్మ

వరాహాది యవతారముల నెత్తి, కర్తవ్యనిర్వహణానంతరముగూడ దన యమరత్వమును విస్మరించి, తన అవతార సంబంధ బాంధవ్య ముల మునింగియుండ, సదాశివుడే అతని నిజతత్త్వమును బోధపరచి, దేవత్వమునకు ఉద్ధరించియున్న గాథలు పురాణములలో వ్యక్తము. అమృత సముపార్జనమునకై దేవాసురులు క్షీరాబ్ధి మథనము గావింప, నందు వెలువడిన ప్రచండ హాలాహలమునకు విష్ణ్వాది దేవతలు భయభ్రాంతులై శివు నాశ్రయింప, నా విషమును క్రమింగి, తన గళమున నుంచుటచేగదా గరళకంఠుడలియు నీలకంఠు డనియు, నామము ప్రఖ్యాతమయ్యెను. ఈ విధముగ మహాదేవుడు, సత్యముగ సర్వదేవతల కధిదేవుడై, సదా తన నిజతత్త్వమును విస్మరింపని సహజస్థితినుండి, సామాన్య మానవులమాత్రమేగాక, సామాన్య దేవతలనేగాక, శ్రీమహావిష్ణువునుగూడ గష్టములనుండి యుద్ధరించినట్లు అనంతాక గాథలహరి బోధించుచున్నది. అందు చేతనే అతడు శాస్త్రముల మహాదేవుడనియు, ఉపనిషదాది పైదిక గ్రంథముల మహేశ్వరుడు, సర్వేశ్వరుడు మొదలుగాగల సర్వోత్తమ పదజాలమున సంబోధింపబడియున్నాడు. అతని మహిమ వర్ణనా తీతముగదా!

శైవము – విశ్వవ్యాప్తము

కావున నీ మహేశ్వరుని అర్చావిధానము ఒక భరతఖండ మునమాత్రము వ్యాపించి యుండజాలక, రాధాకృష్ణ పండితుని వాక్యములలో The devotion of the Saivas is more virile

and masculine than that of the Vaishnavas 64 వైష్ణవుల భక్తికంటె శైవుల భక్తి అధికతర శక్తివంతము పౌరుషమునై యుండుటచే దేశదేశాంతరములగూడ వ్యాపించెను. The towering spires of some of these majestic temples bear testimony to the pervasive and beneficent influence of Saivism which is one of those Hindu cults that have transformed the lives of large sections, not only of the Indian people, but also of others such as the inhabitants of Java and Bali, Champa and Combodia 65 భారతీయ ప్రజాజీవనమున గల అధిక సంఖ్యాకుల జీవితములనేగాక, జావా, బలి, చంప, కంబోడియా దేశములగల జనసందోహములగూడ రూపాంతర మొనరించిన హిందూమతశాఖలలో నొక్కటగు శైవము యొక్క పర్వవ్యాప్త ఉపయుక్త ప్రభావము కొన్ని సమున్నత దేవాలయముల గోపురశిఖరములు నిరూపించుచున్నవని ఆచార్య మహాదేవన్ అభిభాషణము. చంప, కంబోడియా దేశములకు శైవమే ప్రభుత్వమతముగ స్వీకరింపబడెను.

అతి ప్రాచీనకాలమున, వామన పురాణగాథల ననుసరించి మచుచో (కి అ) శైవ ప్రాధాన్యము గోచరము. చతుర్ముఖ బ్రహ్మదేవుడు తా వర్చించుకొనుటకు సువర్ణమయ లింగాకారమును నిర్మించి, ఆరాధించి, ఆవందించి, అయ్యానందమును పొల్లరి

64. Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p 729.

65. Dr. T. M. P. Mahadevan : Prabuddha Bharata, 1953 p 131.

జ్ఞేయ శ్వేతవర్ణలింగము బ్రాహ్మణులకును, రక్తవర్ణలింగము
క్షులకును, పీతవర్ణలింగము వైశ్యులకును, కృష్ణవర్ణ లింగము
ద్రులకును నిర్ణయించి నిర్మించెను. ఆ యా వివిధ లింగార్చనా
ద్ధతులకు చతుర్ముఖుడే నాలుగు శాస్త్రములగూడ నేర్పరచి,
మిత్ర పుత్రుడైన శక్తిమహర్షికి బ్రథమమునొసంగి, తృతీ
యావతారంబగుహర్షి కొసంగెను. ఆపస్తంబుని ముఖ్యశిష్యుడు
కువాడు వైశ్యుడైయుండియు, మధ్యధరా సముద్రమందుగల
అను ద్వీపమునకు పాలకుడై ఆ ప్రాంతముల శైవారాధనా
ప్రచారము గావించెను. ఆతని నామమే గ్రీసుదేశ చారిత్ర
'బాకూస్' అని వ్యవహరింపబడుచు, నతని నొక దేవతగ
ంచుచు, గొన్నిదేశల నతనినే శివునిగ పూజించుచుండురు. [68]

ఆ ద్వీపమునుండి శివలింగారాధనము గ్రీసుదేశమునకు బ్రాకి,
యూరపు ఖండము నంతటిని ఆక్రమించెను. ఈజిప్టుదేశమున
దైవమైన 'ఓరిసిస్' బాకూస్‌యొక్క రూపాంతరము. అచ్చట
'హీబస్' అనియు, అతని భార్యను 'హీబే' అని శివాదేవిని,
అని గౌరిని, లేక 'డెమిటర్' అనగా దేవమాత అనియు
చెదరు. వారి దైవమైన బాకూస్‌కు గజ, వ్యాఘ్రములనిన
గలదు. అతడుకూడ 'తైర్ససు' అన్నగా త్రిశూలమును
ఒక పానపాత్రను చేనుంచెను. ఈ వర్ణనమంతయు

---

[68] Prof. Bhudeb Mukerje : Indian Culture and Its Antiquity, p 13.

శివుని కన్వయముగదా: పాశ్చాత్యఖండముల లింగాకృతిలో నారాధింప బడు దేవతాగణముల నామధేయములు సంపూర్ణముగ శివునకు అన్వయించును, అసియా మైనరులో బూజ్యుడైన Chemos 'ఖెమోస్' శివుని పరనామమైన 'క్షేమేశ' శబ్దము. ఆతడే ఈజిప్టులో Khema 'ఖేమ' అనబడును. అనగా 'క్షేమ' అని సంకోచింప బడిన క్షేమేశుడు అగును. Molock Morodock మోలక్, మోరడక్ శబ్దములు శివుని నామమైన మృడక శబ్ద రూపాంతరములు. Adonais 'అడోనైస్' అను నామము అర్ధనారీశ్వర పదముయొక్క భ్రష్టరూపము. Sabazeus' 'శబజియస్' అనుపదము 'శవశాయి' అను శివనామమే. ఆఫ్రికాదేశమున Langaba 'లంగబా' అను శబ్దము 'లింగదేవుని రూపాంతరము. [66]

ఈరీతిగ నీ శైవము అతి ప్రాచీనకాలముల భరతఖండము నుండి ఖండఖండాంతరముల వ్యాపించి, ఎల్లెడల ఆదరమునుబొంది, అధికసంఖ్యాక ముముక్షుజనులకు దారతోపాయమై వెలుగొందుట గాంచనగును. శైవము అతి ప్రాబల్యమున చారిత్రాత్మక యుగము నకు బూర్వమే, దక్షిణ అమెరికా, మెక్సికో మొదలైన ఖండముల గూడ వ్యాపించి శివనామమునకు బర్యాయముగ Huitzlipochtii 'హైట్ జ్లి పోచ్ట్లి' అను పదమును బొంది, బొలీవియా దేశమున బ్రహ్మాండమైన కైలాస అలయమును, మెక్సికోలో చారిత్రాత్మకమైన గొప్ప శివాలయమును నిర్మించి, మరియు ననేక స్థానముల

66. Prof. Bhudeb Mukerje : Indian Culture and its Antiquity, p 13.

అసంఖ్యాక దేవాలయముల నృజించి, ఆరాధించి, తన ప్రభావము నా యా దేశముల వ్యాపింపజేసికొనినది. 67 అటులనే చైనా, జపాను, మంగోలియా, టిబెట్, దేశముల మాత్రముగాక రష్యా మొదలగు దేశములగూడ నొకకాలమున ఆక్రమించి, అంతట తానెయై, నిత్య ప్రత్యక్ష ఆరాధ్యమూర్తిగ శివుని రూపించి, ప్రఖ్యాతి గాంచియున్నది. ఇంతటి సర్వ ప్రపంచవ్యాప్తి మరి యేయితర భారతీయ మతమునకు లేదనియే రూఢిగ వచింపనగును. శివశంకరుని సమ్మోహనతత్త్వము ప్రతిభావంతముగదా!

Thus Saivism flourished, with minor differentiations from Pre-Vedic times, and its exponents hailed from the North as well as from the South 68 ఈ విధముగ వేద పూర్వకాలమునుండి శైవము అల్ప విభేదములతో నభివృద్ధి గాంచి, ఉత్తర హిందూస్థానమునుండి మాత్రముగాక దక్షిణాపథము నుండిగూడ ప్రవక్తలి గాంచియున్నది. పతంజలి కాలమునకు పూర్వము 'శివభాగవతులు' అను శివమతానుయాయులున్నట్లు పతంజలి మహాభాష్యము (2. 76) తెలుపుచున్నది. నాటికేగాక నేటికిని శైవము భారతావని The living system which exercises at the present day - a marvellous power over the minds of the great majority of the Tamil people. It is the most elaborate influential, and undoubtedly

67. Sri Chaman Lal : Hindu America, p 105.
68. Sri Kumaraswami : The Cultural Heritage of India, Vol 4. p 98

the most intrinsically valuable of all the religions of India 69 ఆధునిక కాలమునగూడ, తమిళ దేశమున నధిక సంఖ్యాకుల హృదయములపై తన అద్భుత ప్రభావమును జూపించు చజీవ సిద్ధాంతముగ నున్నది. అది విస్తారము, ప్రభావంతమునై భారత దేశమున సర్వేతర మతములకంటె సారభూతమై అమూల్యమునై రాజిల్లుచున్నదని శ్రీనివాస అయ్యంగారి నిర్ధారణ వచనము. అవును, భారతదేశమున సుప్రఖ్యాతములై ప్రతి ధాతీయువి వదా ఆకర్షించు మహాక్షేత్రములు కాశీ రామేశ్వరములేగదా. భారతికి అవి ఉత్తర దక్షిణముల నెలకొని, సర్వభారతిని శైవ మతావలంబినిగ గావించినవన్నచో అతిశయోక్తి కానేరదు.

అటులే ఆ మహాదేవుడు సర్వ ప్రపంచమునకు మూల కేంద్రమైన కైలాసగిరినే నెలవుగ గైకొని, తన దివ్య పారమార్థిక జ్యోతుల సర్వవిషయ ప్రాపంచిక దుఃఖోపశమన కిరణముల, యావత్ప్రపంచగత ముముక్షువులపై ప్రసరింపజేయుచు, దానావంచగిరిపై నిత్యప్రపంచోపశమ నిర్వికార నిర్వికల్ప, నిరామయ, నిరతిశయ, ఆనంద, చిద్విలాసమునమునింగి యుండుటయు దీన గమనార్హము. కైలాసపర్వతరాజము, అసలు విశ్వమునకే మూల కేంద్రమేమో అగ్రాహ్యముగదా! ఆ ధవళగిరిపై నున్న, ఆ ధవళ తేజోమయమూర్తి మండి ప్రసారిత మగుచున్న ప్రశాంత నిర్మల చంద్రికావంచయము పేరి హృదయముల దరింపజేయదు :

69. Sri V. T. Srinivasa Iyangar : The Outlines of Hindu Philosophy, p 151.

ఆ రహస్యము నెరింగినవారు ధన్యులు, అదృష్టవంతులు. 'తస్మాత్సర్వం పరిత్యజ్య శంకరం భజ నర్వదా। సమాహితమనా భూత్వా కురు శంకర చింతనం॥' (1. 5) అందుచే సర్వేతరమును త్యజించి శంకరుని సదా భజింపుము. సమాహిత చిత్తమున శంకరు ధ్యానింపుము అని 'శివతత్త్వ సుధానిధి' ప్రబోధ.

శివలింగ తాత్పర్యము

'పంచ్యారంభ విజృంభితం శ్రుతి శిరస్థానాంతరాధిష్ఠితం। సప్రేమభ్రమరాభిరామ మసకృత్సద్భావనా శోభితం। భోగీంద్రా భరణం సమస్తసుమనః పూజ్యం గుణావిష్కృతం। నేపే శ్రీగిరిమల్లికార్జున మహాలింగం శివాలింగితం॥' (50) కా॥ 'సాయం కాల విజృంభితంబు; శ్రుతిశీర్ష స్థాననిష్ఠంబు; సం। ద్గేయాభ్యున్నత వాసనంబు; భ్రమరాతిప్రేమపాత్రంబు; సం। యుక్తాయుత్పమనః ప్రపూజ్యము; గుణోద్ధామంబు; భోగీంద్రభూ। షాయుచ్ఛ్రీగిరిమల్లి కార్జునశివేచ్ఛాలింగమున్ గొల్చెదన్॥' (భమిడిపాటి వెంకట సుబ్రహ్మణ్య శర్మ) అని శ్రీ శంకర భగవత్పాదాచార్యస్వామి శ్రీ శైల మల్లికార్జునస్వామినిగూర్చి ప్రార్థించియున్నాడు. శివస్వరూప చిహ్నమైన మహాలింగమూర్తిని నంబోధించి స్తుతించుట యిందు గోచరము. సాక్షాత్తు శివునిమూర్తిని లింగాకృతిలో యతిసార్వభౌముడు దర్శించి అర్చించుట యిందు కానగును. ఆ లింగాకారము కరచరణాది అవయవభూషితముకాక, అండాకృతినున్నను, శంకరునకు అందు

శివమహాపురాణమున విశ్వేశ్వరసంహితలో పరమేశ్వరుడు వందికేశ్వరునకు బోధించుచు, తన లింగతాత్పర్యముగ 'సకలత్వ మహో జ్ఞేయ మీశత్వం మయి సత్వరం। యదిదం నిష్కలం స్తంభం మమ బ్రహ్మత్వబోధకం॥ లింగలక్షణ యుక్తత్వాన్మమ లింగం భవేదిదం। తదిదం నిత్యమభ్యర్చ్యం యువాభ్యా మత్ర పుత్రకౌ॥' (శి.42) అందుచే నేను సగుణరూపుడనగు నీశ్వరుడనని ఎరుంగవలెను. ఈ నిర్గుణస్తంభము నా పరబ్రహ్మతత్త్వమును వ్యక్తపరచును. ఇది లింగచిహ్నములు గలదగుటచే నాకు లింగమై (గురుతుగనై) యుండగలదు. ఓపుత్రులారా! ఈ శివలింగము నిత్యపూజాయోగ్యము అని వివరించి, అందు నీ లింగము తనకు చిహ్నముగ స్వీకరింపబడెనని యు, నది శుద్ధ బ్రహ్మతత్త్వమున కవ్వయించువని యు దెలిపెను. అచ్చటనే 'మదాత్మక మిదం నిత్యం మమ సాన్నిధ్యకారణం। మహత్పూజ్య మిదం నిత్యమభేదాలంగ లింగినోః॥' (శి.43) ఈ లింగము నా స్వరూపమైయుండ నా నిత్య సన్నిధికి హేతుభూతము కాగలదు. లింగలింగులకు భేదము లేనందువలన యీ లింగము మీకు మిగుల బూజనీయము అని తెలిపి, తన లింగతాదాత్మ్యత్వమును శివుడు విశదీకరించెను. శక్తి శక్తిమంతులకు భేదము కాననట్లు గుణగుణులకు వ్యత్యాస మభావ మైనట్లు శివ లింగములకు తారతమ్యము శూన్యము. తనకు

ప్రతిమాకారముగూడ నున్నను, యీ ప్రతీకాకారముననున్న లింగారాధనము మాత్రమే ముఖ్యమని శంకరుడు అవతు వచించుచు, 'లింగంబేరం చ మే తుల్యం యజతాం లింగముత్తమం। తస్మాల్లింగం పరం పూజ్యం భేదాదపి ముముక్షుభిः॥' (7.37) నా ప్రతిమయు లింగము సమానములై యున్నను, నుపాసకులకు లింగమే ఉత్తమము. అందుచే ముముక్షువులకు ప్రతీకా పూజనమకంటె లింగార్చనమే యుత్కృష్టమైనది అని కైలాసవాసుడు ప్రతిపాదించుగంటె లింగమునకే ప్రాధాన్యము నొసంగెను, ఈ లింగశ్రేష్ఠత్వమును మరియు సుగ్గడించుచు, 'లింగ మోంకార మంత్రేణ బేరం పంచాక్షరేణ తు' (7.38) పంచాక్షరీ మంత్రముచే ప్రతిమను అర్చింప, గేవలోంకారముచేత లింగార్చనము గావింపవలయునని శివుని ఆదేశవాక్యము. అందుచే, నీ పురాణవచనములచే, శివునకు ప్రతిమ, ప్రతికోపాసనాదులు రెండును గలవనియు, అందు కరచరణాది అవయములుగల ప్రతిమారాధనము, తద్విపరీతమై నిరవయవమైన లింగపూజా విధానముకంటె నల్పమనియు విదితము.

ఈ విషయమునే వివరించుచు పండిత ప్రసన్నకుమార ఆచార్య Rudra, of the Vedas, has thus developed into the great and powerful god Siva. He is worshipped in two forms. Siva is represented as a fair man with five faces, and four arms, seated in profound thought, bearing a third eye on the fore head surmounted by the moon's crescent, and matted locks gathered up nto a horn like form, which contains a symbol of

the Ganga. A necklace of skulls hangs round his neck, and he puts on a garment of skin of a tiger, a deer, or an elephant. He is generally accompanied by his bull Nandi 70 వైదిక రుద్రుడు శక్తివంతుడును మహాత్ముడును అగు శివుడుగ బరిణమించెను. అతడు ద్వివిధరూపములలో సర్వులకు బరుము. చతుర్భుజములతో, ధ్యానసమాధిలో ఆసీనుడై, ఫాలనేత్రుడై చంద్రమౌళిధరుడై, గంగాచిహ్నముగల జటాజూటధారియై, శివుడు సుందరమూర్తిగ జిత్రింపబడును. అతని కంఠమున గపాలమాల యుండును. వ్యాఘ్ర, మృగ, గజచర్మములలో నొకదాని వస్త్రముగ ధరించును. సాధారణముగ నతడు నందితో గలిసి యుండును. Although as Rudra or Mahakala he is destroying and dissolving power, he is auspecious (Siva Sankara) because the distinction implies reproduction. As the reproduction power, he is represented by his symbol, the linga or phallus 70 రుద్రుడు మహాకాలుడై వినాశనకరుడును, లయకర్తయునైయున్నను, అతడు శివశంకరుడై పునర్జన్మకారణ మగుటచే శుభకారకుడు అగుచున్నాడు. అతని, పునర్జన్మ హేతువుకే లింగాకృతితో నాతడు సూచితము అని వచించెను. ఆ విధముగ శివుడు ప్రతిమ, లింగాత్మకముగ ద్వివిధ మూర్తుల ధరించి పూజింపబడుట స్పష్టము. ఈ మూర్తిద్వయము సుప్రసిద్ధము.

అయివను 'సర్వేభ్యః పుణ్యకర్మేభ్యః శ్రేష్ఠం లింగస్య దర్శనం' (శివతత్త్వనిధి-18 అ) సర్వ పుణ్యకర్మలలో లింగ దర్శనము శ్రేష్ఠమనియు 'లింగస్యాభ్యర్చనేనైవ సర్వపాపక్షయో

(1). Mahamahopadhyaya Dr. Prasanna Kumar Acharya : Glories of India, p 161

భవేత్' (శి.త.సు.ని. 19 అ) లింగార్చనముచే సర్వపాపక్షయము జరుగునని యు, 'లింగార్చనా త్పరో ధర్మో నా స్తి నా స్తి జగత్త్రయే। లింగార్చనా త్పరం శ్రేష్ఠం న భూతం న భవిష్యతి॥' (శి.త.సు.ని.1శ అ) జగత్త్రయములో లింగార్చనముకంటె శ్రేష్ఠమైన ధర్మము అభావ మని యు, అంతకంటె శ్రేష్ఠతరమైనది భూతభవిష్యత్కాలముల శూన్యమని యు స్కాందపురాణము తెలుపుచుండ, 'లింగ సంపూజనం ముఖ్య మలాభే ప్రతిమాదిషు' (101-104) ప్రతిమార్చనము కంటె లింగపూజ ముఖ్యమని పద్మాది పురాణములును, లింగేతు పూజతే సర్వం ఆర్చితం స్యాచ్చరాచరం। తస్మాత్సదార్చనం కార్యం లింగస్య సుమహాత్మనః॥ న హి లింగార్చనాత్కించిత్ పుణ్యమధ్యధికం క్వచిత్। ఇతి విజ్ఞాయ యత్నేన పూజనీయ స్సదాశివః॥' లింగ పూజనముచే సర్వచరాచరములు పూజింపబడును. అందుచే మహాత్ములకు లింగార్చనము కార్యము. కొంచమైన అధికపుణ్యము లింగార్చనమున కంటె అన్యమున లేదని గ్రహించి, యత్నపూర్వకముగ సదాశివుని పూజింపవలయునని అన్య పురాణములును అతి సుందరమూర్తి మత్వము గలిగిన సర్వాకర్షణీయ శివస్వరూపమును ముఖ్యముగావించి, యీ లింగాకృతి నేల గ్రహింపవలెనుః ఇట్లు శాస్త్రములు మహాత్ములు లింగస్వీకరణము గావించుటయందు గల రహస్యమేమి ?

లీయతే గమ్యతే యత్ర యేన సర్వచరాచరం। తదేవ లింగ మిత్యుక్తం లింగతత్త్వపరాయణై ॥' సర్వ చరాచర సృష్టి యంతయు చేనికొరకు గమనించి, ఎందు లయించు చున్నదో

దానినే లింగమందురని లింగతత్త్వపరాయణులచే వచింపబడును. అనగా యీ సృష్టి ఎందు లయించునో, ఏది సర్వభూతజాలములకు గమ్యస్థానమో అయ్యదియే లింగము అని దీన తాత్పర్యము. 'లయనాత్ లింగముచ్యతే' అనియు సూత్రము. Linga means emblem, symbole. It is the refuge or repository of the entire universe 71 లింగమనగ చిహ్నము. సర్వ విశ్వమునకు ఆశ్రయస్థానమే లింగము అనియు వివరణము.

లింగము - అండము

అదియునుగాక Symbols are signs for expressing the invisible bymeans of the visible or sensuous representation 72 ప్రత్యక్ష ప్రదర్శనమూలమున అప్రత్యక్ష తత్త్వమును వ్యక్తపరచు చిహ్నములు లింగములు నాబడును అని యతీశ్వరానందుల వచనము. The Lingam is like an egg, It represents the Brahmanda. Whatever that is contained in the Brahmanda is in the Lingam. The whole world is in the form of Lord Siva. The world is Lingam also is the form of Siva 73 లింగము అండాకృతి గలది. అది బ్రహ్మాండమును సూచించును. బ్రహ్మాండములోని సర్వము లింగాకారమునందు గందు. సర్వవిశ్వము శివాకృతిలో నున్నది.

71. The Editor : The Vedanta Kesari, 1957. p 415.
72. Swami Yatiswarananda : Prabuddha Bharata. 1954, p 533.
73. Swami Sivananda Saraswati : Lord Siva and His worship, p 206

విశ్వము లింగము. ఆ లింగమే శివస్వరూపము అని శివానంద సరస్వతీస్వామి వివరణము. దీనిని గొంచెము వివరించుచు లింగము సర్వ విశ్వముయొక్క మూర్తిమత్వమనియు, అదియే శివ తత్త్వ మనియు దెలిపి, పండిత మహుందారు According to the derivative meaning of Lingam, it signifies the source of all 74 లింగ శబ్ద వ్యుత్పత్తి ప్రకారము లింగమన సర్వ సృష్టికి జన్మస్థానముగ గలదు. అవయవ విభాగ మావంతయు గోచరింపని అండమునుండి క్రిమి కీటక పక్ష్యాదుల శిశువులు సర్వావయవములతో బుట్టొందుచున్నట్లు సృష్టికిబూర్వము యీ సృష్టియంతయు అనుమానప్రమాణమున అండాకృతిలోనుండి అరు దెంచునట్లు అన్వయము. అట్టి ప్రథమ దశలో నామరూపాత్మక విశ్వము స్థూలముగ గోచరింపకున్నను దానికి సర్వకారణుడుగనున్న పరమేశ్వరుని యునికి అట నుండుటచే నా అండాకారమే పరమే శ్వరుడు అని నిర్ధారణము. అనగా సృష్టికిబూర్వము తాదాత్మ్య స్థితిలో అండాకృతినున్నటు విదితము. అంతియగాక సృష్టికి బూర్వము మాత్రమేగాక నామరూపాత్మక సృష్టియు బ్రహ్మాండము నాబరగుచు గోలాకృతినున్నట్లు అండాండ పిండాండ బ్రహ్మాండ శబ్దములచే స్పష్టము. అది లింగాకారమునకు అభిన్నము. అండము అనినను లింగమన్నను ఏకాకృతియే గదా! అందుచే లింగాకృతిలో నుండి పరమేశ్వరునితో నవినాభావస్థితి నున్న విశ్వమే లింగాకారము

74. Pandit C. Munuswami Mudaliar: The Origin of the World, (Translation) P 214.

అగుచున్నది. అందుచే నద్దాని సూచించుచు, అద్దానియం దంతర్గత ముగ వ్యాప్తముగనున్న పరమశివుని అన్వయించుటకై లింగము చిహ్నముగ నున్నదనియు అర్థము.

లింగ - లైంగికము

కార్యమునసుసరించి కారణమునూహించి తీర్మానించు రీతి నను మానప్రమాణమందురు. ఘటమునుగాంచి, కర్తయగు కుమ్మరిని గుర్తించుచందము సృష్టిని గాంచి, దానికి గర్తయొకడుండవలయు నని అనుమానించుటయు గలదు. దాని అనుమానప్రమాణమందురు. దానినే లైంగికప్రజ్ఞ యనియు నందురు. ఆ కర్త అగోచరుడుగ నున్నను అతని కార్యమైన ప్రపంచము ప్రస్ఫుటము. అందుచే నీసృష్టి అతనిని సూచించు గాన నిది అతని చిహ్నముగ ననగా లింగముగ స్వీకరింపబడును. అటులే సర్వ సృష్టి, స్థితి, లయ కారణుడుగ నొకడుండవలయునుగాని, అతడు ప్రత్యక్షేంద్రియములకు అగోచరుడౌటచే అతని సూచికముగ ప్రత్యక్షగోచరమై యున్నను, సామాన్యరూపములకు గల అవయవాదులులేని అండాకృతి ఆతని చిహ్నముగ నుంచి అర్చించుట పరిపాటి అయినది. ఆ చిహ్నమే లింగముగ వ్యవహారము.

వేదాంతగోచరమైన నిర్గుణబ్రహ్మము అవాఙ్మానస గోచర మగుటచే, ప్రథమ సోపానముగ 'ఆదౌ బ్రహ్మత్వ బుద్ధ్యర్థం విష్ణ్వాదిం లింగ ముత్థితం' (శి. ౪౫) నిర్గుణ బ్రహ్మ బుద్ధిని

జనింపజేయుటకునై శివలింగ మువ్వవించెను అని శివ మహాపురాణ సూతసంహితా వాక్యము. 'సకలం నిష్కలం చేతి స్వరూపద్వయ మస్తి మే' (8-30) నాకు సగుణ నిర్గుణ రూపములు రెండును గూడ గలవు. 'పురస్తాత్స్తంభరూపేణ పశ్చాద్రూపేణ చాభవం' (8.31) ఓపుత్రులారా, నేను మొదట నిర్గుణ స్తంభాకారమున, పిదప సగుణ స్వరూపమున నావిర్భవించితిని అనియు పురాణ వాక్యములు. అనగా 'అజ్ఞానాం భావనార్థాయ ప్రతిమా పరికల్పితా' అజ్ఞానులు భావించుకొనుటకు ప్రతిమాదులు కల్పింపబడుచందము నిర్గుణ నిర్వికార బ్రహ్మము. ముముక్షుజనోద్ధరణ కార్యదీక్ష గైకొని అగోచర స్థితినుండి లింగాకృతితో నిరవయవ మూర్తిమత్వమును చొంది, తర్వాత పూర్తిగ స్థూలముగ సావయవమూర్తిని దాల్చినట్లు యిందు సుస్పష్టము. అందుచేత నీ ప్రతిమా లింగరూపమున ద్వివిధాకృతి వెలసియున్న పరమశివుని, నీ రెండింట స్మరించి, పూజించుట లోకమున విదితము. మరియు నిర్గుణరూపం నామ అప్రాకృత దివ్యమంగళ విగ్రహవత్ సంకోచవికాసావస్థా రహితం- అమూర్త్యాత్మకం మహాలింగస్వరూపమేవ:' నిర్గుణరూపముగ అప్రాకృత దివ్యమంగళ విగ్రహమువలె సంకోచవికాసములులేక మూర్తి మంతముకాక మహాలింగస్వరూపమగును. 'సగుణరూపంనామ మూర్త్యాత్మకం కార్యబ్రహ్మరూపం భవతి' సగుణ రూపమనగ మూర్తి మంతమై కార్యబ్రహ్మ మగుచున్నది. అని వీరేశలింగారాధ్యస్వామి

---

76. (శ్రీ) మురిగొండ వీరేశలింగారాధ్య : పీఠిక, నీలకంఠీయ భాష్యము, పు 8.

కథనము. కావున శివుడు తన నిర్గుణత్వమున అరూపత్వమున లింగాకారమున ద్యోతకము.

లింగము - శివాకృతి

ధ్యానమున్ హృదయందున్న శివాకృతిగూడ దూరముననుండి లింగాకృతిగ గోచరించును. అట్టి ధ్యాననిమగ్నుల స్మరించి, సోదరి నివేదితయు The Lingam, after all is but a fragment of stone. Far better images of Mahadeva are those who come and go yonder, amidst the pressing crowd, the monks.... And finer still will these be, when retiring into the forest....they sit, even like this stone lingam, bolt upright in the shelter of tree or rock, lost to the world without, in solitary meditation 76 లింగము ఒక పాషాణఖండము మాత్రము. జనబాహుళ్యమునకుమధ్య వచ్చుచు బోవుచుండు యోగులు మహాదేవునికి యథార్థమైన చిహ్నములు, మేరు మిక్కిలి, అరణ్యముల కరిగినప్పుడు, వృక్షచ్ఛాయనో పర్వతఛాయనో నిశ్చలముగ కూర్చుండి, ప్రపంచాతీత ఏకాంత ధ్యానమున మునింగి, లింగాకృతిలోనున్న మౌనులు ముఖ్యముగ శివ స్వరూపములు అని వాకొనినది.

కావున A symbol is a figure of thought, and not mere a figure of speech. A symbol is a message expressed in code 77 చిహ్నము కేవలము భాషారూప అలం

76. Sister Nivedita: The Web of Indian Life, p 197.
77. Prof. V. A. Tyagarajan; The Vedanta Kesari, 1948, p 87.

కారముగాక, భావాత్మక అలంకారముగ స్వీకరింపవలెను. సాంకేతికముగ దెలుపబడిన సందేశమే చిహ్నము అని ఆచార్య త్యాగిరాజన్ అభిభాషణము, పై మీమాంస ననుసరించి A symbol in an attempt to express the infinite in terms of the finite 77 అనంతమును పరిమిత రూపముల అభివ్యక్తముచేయ యత్నించుటయే చిహ్నము అనెడి అతని వచనము లెంత సముచితములు! ఈ సందర్భమున The truth cannot be expressed in words, and when words are used even by Sankara, acute minds can always find a loophole for attack 78 నత్పదార్థము పదముల వ్యక్తము కానేరదు. కాని ఆదిశంకరుల చేతనైనను బదము లుపయోగింపబడినచో, సూక్ష్మబుద్ధులు అందు లోపముల నెంచి ఆక్షేపింప నవకాశముండును అను డఫ్ అన్నిన వాక్యము లెంతయు స్మరింపదగియున్నవి. వివరణములతో గూడిన భాషయే యా సత్యమును దెలుప నిర్వీర్యమై అనంతర్భ వ్యాఖ్యానములకు అవకాశమొసగుచుండ, నిక, చిహ్నము స్థూలమై, నిరవయవమైయుండ, నీ లింగభావమును నెట్టి అపోహలకు అవకాశముండును! ఉపమాన ఉపమేయములకు నేదోయొక విషయమున సామ్యముండునుగాని సర్వవిధాన్వయము అసందర్భము, అసాధ్యము గదా! ఇక లింగము పరాత్పరుని సంపూర్ణ వ్యక్తిత్వము నెట్లు అభివ్యక్తమొనరించి ఎల్లర సంతృప్తి పరుపగల్గును! చిహ్న

77. Prof. V A. Tyagarajan : The Vedanta Kesari, 1948, p 87.

78 Prof Douglas Grant Duff Ainslie : The Science of Yoga of Swami Yogananda, p viii

విషయమున A symbol is not an end in itself. It is like a mould, which an artist prepares in order to cast out. It is the abode of thought 79 చిహ్నము పర్యవసాన తత్త్వముకాదు, శిల్పమును రూపొందించుటకు మూర్వమున్న శిల్పుడు మూసవంటిది చిహ్నము. అది భావమునకు నెలవు అని ఆచార్య త్యాగరాజన్ హెచ్చరిక వచనములు. న్యాయముగ నాలోచించినచో, We think in symbols, we act in symbols, we live in symbols, we learn in symbols 80 మనము చిహ్నముల మూలమున యోచించెదము. సాంకేతికములతో వ్యవహరించెదము. వానిలో జీవించెదము. వావిద్వారమున జ్ఞానసరుపార్జనము గావించెదము. అందుచే జీవితవిధానమే సాంకేతికరూపమై, పుహాలింగ స్వరూపమై విరాజిల్లుట సత్యము. అయినను సాంకేతికములపై నాధారపడుచు, సాంకేతికములులేని జీవింపజాలక, మానవజీవితమే సాంకేతికమై యొప్పార, మానవుడు ఆ సాంకేతిక రూపములకే ఆపాదార్థముల గల్పించుకొని, అన్వయములకు దూరుడై అవస్థలగుందుట గమనార్హము.

పుహాలింగోద్భవము

'ఆ పాతాళ నభ స్థలాంతభువన బ్రహ్మాండ మావిర్భవ జ్యోతిస్స్ఫాటికలింగ....'పాతాళమునుండి గగనపర్యంతము బ్రహ్మాండ మంతయున్నింటి నావరించియున్న శుద్ధ స్ఫటికాకృతినున్న మహా

79. Prof. V. A. Tyagarajan: The Vedanta Kesari, 1948, p 89.
80. The Editor: The Vedanta Kesari, 1957, 335.

జ్యోతిర్లింగమును ప్రస్తావించి, శివుని మహాన్యాసము స్తుతించుచున్నది. ఈ మహాజ్యోతిర్లింగ ఆవిర్భావ నిచారణమే వాయు, లింగ, స్కాందాది శైవపురాణముల వేనోళ్ళ వచింపబడి, సర్వేతర దేవతలకంటె, ముఖ్యముగ బ్రహ్మ, విష్ణు, దేవతలకంటె శివుడే అధికుడని నిరూపింప నుద్యుక్తములు. శివమహిమ్నస్తోత్రమున పుష్పదంతుడుగూడ, 'తవైశ్వర్యం యత్నాద్యదుపరి విరించిర్హరి రధః। పరిచ్ఛేత్తుం యాతావనలమనలస్కంధవపుషః। తతో భక్తి శ్రద్ధాభర గురుగృణద్భ్యాం గిరిశ యత్స్వయం తస్థే తాభ్యాం తవకిమనువృత్తిర్న ఫలతి॥' (10) కైలాసాధినాథా : అగ్నిసమూహము వంటి తేజోరూపముగల నీ యైశ్వర్యమును నీ లింగాకారము యొక్క ఆద్యంతముల గ్రహింప నుద్యుక్తులై విరించి, అంత రిక్షమునకును, విష్ణువు పాతాళమునకు అరిగిరి. కాని విఫలులై తమ అశక్తతను గ్రహించి, అంత భక్తిశ్రద్ధాయుక్తులై గిరీశు నిన్ను ప్రార్థింప వారికి ప్రత్యక్షమై వారి ననుగ్రహించితివి అని స్తుతించెను. శివపురాణాంతర్గత విశ్వేశ్వర సంహితయు నీ గాధను వివరించినదై, బ్రహ్మ, విష్ణువుల యుద్ధ నివారణమునకై 'మహానల స్తంభ బిభీషణాకృతి, ర్బభూవ తన్మధ్యతలే న నిష్కలం॥' (7.11) నిష్కలుండగు పరమేశ్వరుడు భీషణమైన మహాగ్నిస్తంభ రూపమున నా బ్రహ్మ, విష్ణువుల మధ్య నావిర్భవించెను. ఈ విషయమును గ్రంథాంతరమున ప్రస్తావించుచు బ్రమశివుడు 'యత్పునఃస్తంబరూపేణ స్వావిరాస మహం పురా' (శి. 15 పూర్వము జ్యోతిర్మయ స్తంభరూపమున నే నావిర్భవించితిని. 'రణరంగతలే ఽ

ముష్మి న్యదహం లింగవర్ష్మణా। జ్యంభితో లింగవత్తస్మాల్లింగస్థాన మిదం భవేత్॥' (శి. 18) ఈ రణరంగమున నేను లింగరూప ముగ (చిహ్నముగ) నావిర్భవించితిని. అందుచే నిది లింగస్థాన మనబడును. మరియు 'అనాద్యంత మిదం స్తంభ మణుమాత్రం భవిష్యతి। దర్శనార్థం హి జగతాం పూజనార్థం హి పుత్రకౌ॥' (శి. 19) ఓ కుమారులారా! లోకములు దర్శించి పూజించుటకై అద్యంతములు లేని యీ తేజోలింగము అల్పమగు నాకారమును గలది యగును. 'అనలాచలసంకాశం యదిదం లింగముత్థితం। అరుణాచల మిత్యేవ తదిదం ఖ్యాతి మేష్యతి॥' (శి 21) అగ్ని పర్వతమువలె నీ లింగము ప్రాదుర్భవించుటచే నియ్యది 'అరుణాచల' మనుపేర ప్రఖ్యాతిగాంచును అనియు బరమశివుడు లింగ తాత్పర్య మును బోధించియున్నాడు. సాధారణముగ దీపికయు లింగాకృతి నుండుట సహజముగదా! అందుచే అగ్నిస్వరూపుడైన శివుడు దీపికాకృతి అనగా లింగాకృతి నొందినట్లు విదితము. కాని యీ దీపిక అద్యంతములులేని మహాజ్యోతియై యొప్పారుటచే, నది మహా స్తంభముగను, మహాపర్వతముగను నిట వర్ణింపబడియున్నది. దీపికకు మధ్యనుండు నీలస్వరూపము నీలకంఠుని స్ఫురింపజేయుట యందాశ్చర్యము లేదు. పై మహాజ్యోతిర్లింగ ఆవిర్భావము 'పకాలో మార్గశీర్షే తు ప్యాదార్ద్ర ఋక్షమర్భకౌ॥' (శి 15) మార్గశిర మాసమున ఆర్ద్ర నక్షత్రమున పనియు, ఆదివమునే శివరాత్రి అనియుగూడ శివుని వివరణము.

జ్యోతిర్మహాలింగోద్భవ ఘట్టమును శైవపురాణములెల్ల చిత్రించి నవి. స్కాందపురాణాంతర్గత సనత్కుమారసంహితలోని శివతత్త్వ సుధానిధి ప్రకరణము. ఆ పురాణమునందేగల శంకరసంహితయందు గల శివరహస్య ఖండమునను, మరియు నింక నితర పురాణము లలోగూడ నీ గాథ తెలుపబడియున్నది. అదెట్లు సంభవించెనో స్పష్టముగ జూచెదము గాక.

పూర్వ మొక సమయమున బ్రహ్మ విష్ణువులు తమ తమ ఆధిక్యతను బ్రగల్భించుకొనుచు, ఆత్మస్తుతి, పరనింద గావించు కొనుచు, గయ్యమునకు దిగిరి. సృష్టిని గల్పించి, విధాతనగుటచే దా నధికుడనని విరించి వాదింప, సృష్టిని బోషించి, సక్రమలీల నుంచువాడ నే నధికుడనని మాధవుడు ప్రతివాదనము చేయ, వారికి ఎట్టి తీర్మానము దోచక, వాదములచే నిర్ణయము సాధ్యముగాదని యిక యుద్ధమునకు బూనుకొనిరి. ఇటు ప్రపంచమున నాధిపత్యము నకై ప్రథమతః వాదములతో బ్రారంభించిన వీరి పోరాటము నైజమున కొట్లాటగ మారి, వివిధాయుధ పరంపరల నొకరిపై నొకరు ప్రయోగించుచు, తీవ్రయుద్ధమునకు గడంగిరి. అంత నా యిరువురు వారివారి ప్రత్యేకాస్త్రములగు బ్రహ్మాస్త్ర, చక్రముల, బ్రయోగింప నవి పరస్పరము ఢీకొని యుభయములు శక్తివంతములగుటచే మహోగ్రలీల బోరాటము సాగించుచు, నేరును పరా భూతము గానవకాశము లేకుంటచే, గల్లోలమును సృజింప బ్రపంచము సంక్షుభితమైపోయెను. అంత దేవేంద్రాది సురగణములు, మహర్షి

సంచయము పరమేశ్వరు నాశ్రయించి, సర్వమును వినిపింప, సంతయు బూర్వమే గ్రహించి యున్న శివుడు మందహాసమున వారి బంపి, తా నదృశ్యరూపుడై రణస్థలమున కేతెంచెను. విష్ణు బ్రహ్మల పరిమిత శక్తిసార్థ్యముల వారికి వ్యక్తముజేయ సంకల్పించి, శివశంకరుడు ఆకస్మికముగ వారిరువురిమధ్య నొక అగ్ని స్తంభాకార మున ఆవిర్భవించెను.

స్తంభాకృతిగ ముందునిలచిన ఆ అగ్నిని జూచి విస్మయ చిత్తులై, విష్ణుబ్రహ్మలు ఒకరిముఖము నొకరు చూచుకొని, ఆ స్తంభ పరిమాణమును దలంచి, ఆశ్చర్యచకితులై, యుద్ధమును నిలిపి. ఆ స్తంభస్వరూప నిర్ణయము గావించుకొన నిశ్చయించుకొనిరి. అందులకై బ్రహ్మ, హంసరూపము నొంది స్తంభ శిరోభాగమునకై యూర్ధ్వముగ బయనము సాగింప, విష్ణువుగూడ వరాహాకృతి దాల్చి, భూమిని ద్రవ్వుచు బాతాళమునకు బోవుచుండెను. ఇట్లు ఉభయులు యత్నించి యత్నించి, ఆ స్తంభాకృతియొక్క ఆద్యంతములగానక, చింతాకులిత స్వాంతులై పూర్వస్థానము జేరి, ఆ మూర్తి రహస్యము నెరుంగ భక్తియుక్తులై పరమశివుని బ్రార్థించిరి. వారి భక్తికి సంతసించిన మహాదేవుడు ఆ అగ్ని స్తంభము మధ్య వారికి ప్రత్యక్షమై, వారివారి సంకుచిత శక్తులబోధించి, యెరింగించి, తనచే నియుక్తులై వారు తమతమ విధ్యుక్తకార్యముల జేయుచున్నారుగాని వారికి ప్రత్యేకత సుమంతయు లేదను రహస్యమును బోధించెను. యదార్థము నెరింగిన చతుర్ముఖ, విష్ణులు, తమ గర్వమడంగ

శివభక్తి పరాయణత్వమున దమ నిజ స్థానములకరిగిరి. పూర్వోక్త శివరహస్యమునసరించి, మాఘకృష్ణ చతుర్దశి తిథి నర్ధరాత్రి యనియు, నది అందుచే మహాశివరాత్రిగ బరిగణింపబడుననియు దెలుపుచున్నది.

ఈ పురాణగాధవలన నా జ్యోతిర్మయ స్తంభమే 'సర్వ పాప ప్రశమనం శివతత్త్వప్రదాయకం। సర్వదుఃఖోపశమనం తాపత్రయ నివారకం। తయోః కలహశాంత్యర్థం బ్రహ్మ విష్ణోర్మ హేశ్వరః। మహాలింగ స్వరూపేణ హ్యవిర్భూతో యథాపురా। తాం కథాం కథయిష్యామి సర్వలోకైకపావనం॥' (17-అ) అను శివతత్త్వ సుధానిధి వచనము ప్రకారము మహాలింగముగ ప్రఖ్యాతినిగూడ నొందియుండుటయు విదితము. అందుచే శివప్రత్యామ్నాయముగ, శివస్థానమున శివసూచికముగ అవగ శివచిహ్నముగ దోచిన ఆ స్తంభము లింగము నాబడినట్లు స్పష్టము. అనగా నీ లింగశబ్దము నకు చిహ్నమనియే తాత్పర్యముగాని అన్యము గాదని శాస్త్రవచన సాధ్యము. అన్యార్థముల కిట ఎట్లును తాత్పర్యమావంతయు శూన్యము.

లింగము - యోగస్తంభము

లింగారాధనము కేవలము అనాగరికమై, అసభ్య శిశ్నపూజా పద్ధతి అని విమర్శించిన పాశ్చాత్య పండితునికి సమాధానముగ పారిస్‌నగరమున జరిగిన మహాసభాస్థలమున వివేకానంద స్వామి the worship of Siva lingam originated from the famous

hymn in Atharva-Veda Samhita sung in praise of the Yupa-Stambha, the sacrificial post 81 అథర్వవేదమున యూప స్తంభమును స్తుతించు బ్రహ్మ మంత్రమునుండి శివలింగ పూజ సముత్పన్నము. In that hymn, a description is found of the beginningless and endless stambha or Skambha, and it is shown that the said skambha is put in place of the eternal Brahman 81 నిత్య బ్రహ్మ స్థానమునకు బదులుగ నీ స్కంభము ప్రతిష్ఠింపబడినదనియు, నది ఆద్యంతములు లేనిదనియు నా మంత్రమున వర్ణింపబడియున్నది. కాలక్రమమున, the Yagna fire, its smoke, ashes, and flames, the Soma plant, and the ox that used to carry on its back the wood for the Vedic sacrifice, gave place to the conception of the brightness of Siva's body, his tawny matted-hair, his blue throat, and the riding on the bull of the Shiva and so on 81 హోమాగ్ని దాని ధూమము, భస్మము, జ్యోతిజ్వాలలును, సోమలత, మరియు సమిధలు యజ్ఞమునకై గొనివచ్చు వృషభము మొదలగునవి, శివుని జ్యోతిర్మయి శరీరము, అతని కపిలవర్ణ జటాజూటము, అతని నీలకంఠము, శివుని వృషభ వాహనాదికము శివ మూర్తిభావనమునకు దోడ్పడెను: Just so, the Yupa Skambha gave place in time to the Siva-Lingam, and was deified to the high Devahood of Siva-Sankara 81 అదేవిధముగ నా యూప

81. Swami Vivekananda : The Complete Works, Vol. 4 p 357.

స్కంభము కాలక్రమమున శివలింగ చిహ్నమునకు ఒ
మొసంగి శ్రీశంకరరూపము ఉన్నత దేవత్వమునకు గొంపో డిన
దని సువిస్పష్ట వచనముల నా యతివరేణ్యుడు వాదించి ఏ సిత
లోకమును సమ్మతింపజేసియుండెను.

మరియు నా యతిరాజు తాత్పర్యమున నీ యూపస్కంభ
కథనము లింగాది పురాణముల బుర్వోక్తరీతి బ్రహ్మ, విష్ణువుల
మధ్య ఆవిర్భవించిన తేజో స్కంభముగ రూపొందింపబడి, అచట
శివుని మహాదేవునిగ నెలకొల్పుటకు వ్యాజముగ నేర్పడినది. ఆ
సభాస్థలమున వేదాంత సింహరూపమున నా స్వామి The explanation of the Salagrama Sila as a phallic emblem was an imaginary invention and, from the very beginning, beside the mark. The explanation of the Siva Lingam as a phallic emblem was brought forward by the most thoughtless 81 సాలగ్రామశిల శిశ్నచిహ్నమను వాదము కేవల యూహాజనిత కల్పనమై, ప్రథమమునుండి పెడమార్గము ద్రొక్కినది. శివలింగముగూడ శిశ్న ప్రతిమయను భావము అతి బుద్ధిహీనులచే ప్రతిపాదింపబడినదనిగూడ గర్జించి యున్నాడు.

అందుచే వివేకానందుని కథనము ప్రకారము యజ్ఞశాలయందు బ్రహ్మవరముగ ప్రతిష్ఠింపబడిన యూపస్తంభము కాలక్రమమున శివచిహ్నముగ మారి, లింగనామమున ప్రఖ్యాతమైనట్లు సువిస్పష్టము.

81 Swami Vivekananda : The Complete Works, Vol. 4, p 357.

లింగార్చన వ్యాప్తి

ఈ విధముగ యోచించి చూచిన. విల్సను మహాశయుని వాక్యములిటీతి, How far the worship of Linga is authorised by the Vedas, is doubtful, but it is the main purpose of the several of the Puranas 82 వేదములచే నీ లింగారాధన మెంతవరకు సమ్మతింపబడినదో సంశయావిష్టముగాని, అనేక పురాణముల కది ముఖ్య తాత్పర్యముగ నున్నది. కాని it is also perhaps the most ancient object of homage adopted in India subsequently to the ritual of the Vedas, which was chiefly. if not wholly. addressed to the elements, and particularly to fire 82 పూర్తిగాకున్నను, ముఖ్యముగ ప్రకృతిశక్తులకు, అందును ముఖ్యముగ అగ్నికి వైదిక కర్మలందు ఒసంగబడిన పూజాదికమునకు బిమ్మట హిందూదేశమున నిదియే అతి ప్రాచీన ఆరాధనాపద్ధతి అయియుండుననియు నా ఆచార్యవర్యుని ఉద్దేశ్యము. అనగా వైదిక కర్మలందు ఆరాధ్యమైన ప్రకృతిశక్తులపుండి సగుణబ్రహ్మమునకు ముముక్షు చిత్తములు ఆకర్షింపబడివకాలమున ప్రథమతః నీ లింగార్చనము అనగా బ్రహ్మచిహ్న పూజ ఏర్పడి యుండుననియు, నదియు నా యజ్ఞ వాటిక ప్రస్ఫుటముగ నిర్గుణ బ్రహ్మ చిహ్నముగ నుంపబడిన యూపస్థంభమే ఆ నిర్గుణ బ్రహ్మమునకు చిహ్నముగ రూపొందిం. అదియు సగుణమూర్తియైన శివశంకరునకు అన్వయింపబడి. శివ

82. H. H Wilson : Hindu Religions, p 139

సూచిత చిహ్నముగ అనగా సాంకేతిక రూపముగ లింగముగ నయ్యెనని యిందు ముఖ్య తాత్పర్యము. అందుచే కాలనిర్ణయము నకు రాని అనాదికాలమున యీ శివలింగార్చనా పద్ధతి భారతదేశ మున జనించినదని దీన వ్యక్తము.

అది అంతట నీ దేశముననే అణగి మణిగియుండక ప్రపంచ మున నితర దేశముల జొచ్చి, వ్యాపించెను. ఆచార్య భూదేవ్ ముఖర్జీ అభిప్రాయమున There is ample testimony in modern times to the fact that the phallism was prevalent in almost every country in the dim ages of antiquity. Even today, there has not been a total extinction of the rites in connection with phallism from countries like Japan, China, Indonesia and the Pacific Archipelago 83 అతి ప్రాచీనయుగముల లింగారాధనము సకల దేశముల గలదని ప్రస్తుతకాలమున, సంపూర్ణ సాక్ష్యము గలదు. నేటికిగూడ, జపాను, చైనా, ఇండోనీషియా, పసిఫిక్ ద్వీపములలో నా లింగార్చనము పూర్తిగ నశింపలేదు. At one time it ran rampant among the aboriginal races of Africa and America and exercised a considerable influence upon their social and religious customs. The Bible and some other sacred scriptures inform us that in days of yore, phallus worship found particular favour with the people of Assyria, Jude, Syria, Asia-minor Babylon and other countries 3

83. Prof. Bhudeb Mukerjee: Indian Culture and Its Antiquity, p 1.

ఒక కాలమున ఆఫ్రికా అమెరికా ఖండములలగల ఆటవిక జాతులలో నీ లింగార్చనము ప్రబలముగనుండి, వారి సాంఘిక, మత ఆచార విషయముల బహుళ ప్రభావమును జూపియున్నది. అతి పూరాతన కాలమున లంగపూజా పద్ధతి ఆస్సీరియా, జూడియా, సిరియా, ఏసియా మైనరు, బాబిలోనియా మొదలగు దేశములగల ప్రజా నీకమునకు ప్రేమపాత్రమై యుండెనని బైబులు మొదలగు మత గ్రంథములు తెలుపుచున్నవి. ఈమధ్య బాబిలోను దేశమున పురాతత్త్వశాఖవారి ప్రవ్వకములలో శివలింగ రూపమున ననేకములు లభించెను, In several parts of ancient Egypt various gods under the names of Khem (Kshema) Horus (Hara) Orisis (Iswara) Sebek (Sivaka) Seb (Siva) Sarapis or Serophis (Sarvesa) or the same god under these different denominations, used to be worshipped 83 క్షేమ, హర, ఈశ్వర శివక, శివ, సర్వేశ మొదలగు నామములలో నదే దేవుడు ప్రాచీన ఈజిప్టుదేశమున వివిధప్రాంతముల నారాధింపబడుచుండెనని వాడు అని ఆచార్య భూదేవ్ ముఖర్జీ సవిమర్శక సిద్ధాంతము. సంస్కృత నామములు ఆ యా దేశీయ భాషా సంపర్కముచే భ్రష్టమైయుండి, క్రొత్త నామములవలె గోచరించుటయు నిందు స్పష్టము ఈజిప్టుదేశమునగల పిరమిడులమీద యింకను లింగ స్వరూపములు గలవట. ఈ విధముగ యూరపు దేశమునగూడ ప్రాచీన కాలమున లింగారాధనము వ్యాప్తముగ నుండెను., ఐర్లెండు

---

1. Prof. Bhudeb Mukerjee: Indian Culture and Its Antiquity, P 1.

దేశమునగల క్రైస్తవ మందిరములలో నీ ప్రాచీన లింగాకారముల గుప్తపరచియుంచిరి. These images are called Sheila-nagin (Sivalinga) by the local people. Phallism was prevalent in Itally for several centuries 83 ఈ రూపముల నా స్థానిక ప్రజలు షీలనాగిన్ (శివలింగ) అని పిలిచెదరు. ఇటలీ దేశమున అనేక శతాబ్దముల లింగపూజ వ్యాపించియుండెను, మరియు ప్రత్యక్షములలో నీ లింగస్వరూపములు ఇంగ్లండు, స్కాట్‌లెండు దేశములలో బహిర్గతమయ్యెనఁ. These were exactly the places where the Roman conquerers of England had built their castles and settlements 83 ఈ స్థానములన్నియు, ఇంగ్లండు దేశమును పాలించిన రోమను చక్రవర్తులు నిర్మించిన రాజభవన ప్రదేశములు. అందుచే నీ ఇంగ్లండు ప్రాంతముల నీ లింగారాధనమును రోమను దేశీయులు ప్రవేశపఱచిరనుట స్పష్టము. అటులే జర్మనీ, ప్రాన్సు దేశముల పూర్వకాలముల నీ లింగార్చనము గలదు. ఈ విధముగ లింగారాధనము ప్రాచీన యూరపు దేశముల సర్వాకర్షణీయమై వ్యాప్తముగనున్నట్లు ఆచార్య ముఖర్జీ నిరూపించియున్నాడు.

పూర్వోక్తప్రకారము ఈ లింగారాధనపద్ధతి రోము సామ్రాజ్యమునుండి యూరపునకు ప్రాకియుండ, నా రోము దేశమునకు గ్రీటి ద్వీపమును పాలించిన బక చక్రవర్తి ద్వారమున ప్రసరించె

83. Prof. Bhudeb Mukerjee : Indian Culture and Its Antiquity, P 1,

వమటయు స్పష్టము. గ్రీసు ప్రాంత చారిత్రములు నుగ్గడింపబడిన Bacchus బాకస్ అను నాతడే బకుడను భారతీయ భూపాలు డనియు, నాతడే ఆపస్తంబ మహర్షి ముఖ్య శిష్యుడనియు, నా మహర్షికి విధానము చతుర్ముఖబ్రహ్మ ఉపదేశించె ననియు బూర్వమే చూచియున్నారము. ప్రథమమున నీ క్రీటి ద్వీపమునకు గొంపోబడిన గ్రంథములు ప్రస్తుతము లభింపకున్నను, వానిని పారంపర్యముగ Siby lline 'శిబిలిన్' అని యందురనియు, అదియే శివలింగ శబ్ద భ్రష్టరూపమనియు విజ్ఞుల అభిప్రాయము.

ఈ విధముగ In days of yore, Phallic emblems were worshipped in several parts of America and especially in Mexico, Peru, the Hyti Islands ete 84 అతి ప్రాచీనకాలమున అమెరికా, ముఖ్యముగ మెక్సికో, పెరూ, హైటీద్వీపములలో లింగారాధనము గలదనియు, ఆచార్య ముఖర్జీ అభిభాషణము.

శుద్ధ నిరాకార నిర్గుణ బ్రహ్మము చిత్తమున కందనివాడై యుండుటచే, సామాన్య ముముక్షువులకు దూరమైపోయెను. సావయవ రూపమువమన్న బ్రహ్మ, విష్ణు, శివాదులు మరియితర అవతార పురుషులుమ మానషాకృతి ధరించి, మానవులవోలె ప్రవర్తించి యుండుటచే వారిలో జూపరులకు అనేక గుణదోషములు గోచరించి,

84. Prof. Bhudeb Mukerjee: Indian Culture and Its Antiquity, p. 1.

శక్తిని సంకుచితపరుప నవకాశముండుటచే, నీ రెండు తత్త్వములకు మధ్యమార్గముగ రూపమై, అరూపమై, శోభిల్లు యీ లింగస్వరూపము సర్వాకర్షణీయమై ప్రపంచవ్యాప్తి నొందియున్నదనుట సముచితము. ఆ విధానము భారతావని జనించి, వ్యాప్తినొంది యుండుటయు ప్రబల సత్యము.

లింగశబ్ద మీమాంస

కాని యింతటి సర్వాకర్షణీయ సర్వవ్యాప్తతత్త్వము కాలగతమున అసభ్యముగ రూపొందింపబడి అపార్థములకు దారితీయుట విచారకరము. అందులకు, అండాకృతినున్న లింగ స్వరూపములు గాక, స్తంభాకృతి దోచు లింగములును చిహ్నము నా శబ్దమున కస్పయముగ సంస్కృత భాషావాదు లుపయోగించిన లింగశబ్దము గూడ గారణమై యుండనోపు. అందుచే బరబ్రహ్మమునకు సాంకేతికముగ సర్వసృష్టి కాధారమూర్తిగ నున్న యీ అండాకారము, అపార్థములకు గురియై, సృష్టికాధారమైన లింగస్వరూపముగ నన్వయింపబడి, లిఁగ శబ్దముయొక్క సహజ నిజ తాత్పర్యమును గోల్పోయి, అసభ్యార్థములకు లోనయిపోయినది. ఈ ప్రభావమే పాశ్చాత్య ఖండములగూడ వ్యాపించి, ప్రథమతః బకునిచే నుపయోగింపబడిన సంస్కృత శబ్దము 'ఫలేశ' శబ్దము గ్రీకుభాషలో Phallus 'ఫాలస్' అను రూపాంతరమునొంది, ప్రారంభ దశలలో నెట్టి అర్థమున నుపయుక్తమైయుండెనోగాని, కాలాంతర జనితమైన ఆంగ్లభాషలో పురుషలింగమునకే అన్వయింపబడుచు, శివలింగమునకు

గూడ వదే అపార్థమును ఒసంగి, లింగార్చనమునందు గొప్ప పంక్షోభము రేకెత్తించినది. 85

లింగారాధన - అనార్యత్వము

లింగ శబ్దము అనాగరిక సూచికమని చిత్రించుచు, ఋగ్వేదమున ఒక స్థానములో Indra is prayed to, not to allow those whose god is Sisna to disturb the rites of the singers (7-24-5) 86 యజ్ఞాదికర్మల గిల్లోలబరచు శిశ్నదైవాను చరుల రానీయవలదని యింద్రుడు ప్రార్థింపబడ, మరియొకచోట he is represented to have conquered the riches of the city after killing those whose god is Sisna 86 శిశ్న దేవావలంబకుల నగరమును అందుగల సంపదము ఇంద్రుడు జయించి నట్లు గలదు. Here evidently those whose god was Sisna or phallus are meant as the enimies of the Vedic Aryas 86 ఇచ్చట యీ శిశ్నదైవారాధకులు వైదికార్యుల శత్రువులనుట స్పష్టము. Not-withstanding all that is said about the matter, my own belief is that persons here refered to were really some tribe of the aborigines of the country, who worshipped phallus 85 ఈ విషయమును గూర్చి తెలుపబడిన విషయము లెట్లున్నను, ఇచ్చట సూచితమైన వ్యక్తులు శిశ్నపూజ గల దేశీయఆటవికజాతివారై యుండవలయునని నా నమ్మకము.

---

85 Prof. Bhudeb Mukerjee : Indian Culture and Its Antiquity, p 17.

86. Sir R. G. Bhandarkar : Collected Works, Vol. iv. P 163-64

Just then, as the Rudra-Siva cult borrowed several elements from the dwellers in forests and stragglers in places out of the way, so it may have borrowed this element of phallic worship from the barbarian tribes with whom the Aryans came in contact కాని అట్టికాలమున, అరణ్యముల నివసించుచు గ్రుమ్మరునట్టివారినుండి రుద్ర శివమతావలంబకులు అనేక విషయముల గ్రహించినట్లు ఆర్యులు ప్రథమతః కలిసిన ఆటవిక జాతులనుండి యీ శిశ్నారాధమును స్వీకరించి యుండవచ్చును అని భాండార్కరు పండితుని సమర్థనము.

ఈ విధముగ భాండార్కరు పండితు డూహించినను ఈ లింగారాధనము మహాభారత అనుశాసనికపర్వకాలమునకు పూర్వము అగోచరమనియు, నా కాలమున నా పూజాపద్ధతి వ్రాత్య నిషాదాది అనార్య జాతులలో గలదనియు నా పండితుడు వచించి, రుద్రుని సర్వాభిమానమునుగూడ అనార్య జాతులనుండి సంక్రమించినది అని వ్రాసెను. పాణినీ సూత్రములకు భాష్యకర్త పతంజలికి తర్వాతనే యీ లింగార్చనము ప్రసిద్ధి చెందినదనియు నా పండితవర్యుని విశ్వాసము.

ఈ విషయమిట్లుండ, దక్షిణ భారతమువకు ప్రాచీనకాలమున యూదు మొదలైన సెమిటిక్ మతస్థులతో వ్యాపార సంబంధ మున్నదనియు, The sterner and more repulsive features

86. Sir R. G. Bhandarkar: Collected Works, Vol. iv P 163-64

of Siva as wel as the extremely realistic phallic emblems which represent him r mind us of the Jahve of the Hebrews 87 తీవ్రమును హేయమును అగు శైవవిధానములు ముఖ్యముగ ప్రత్యక్ష లింగ చిహ్న అర్చనము హీబ్రూజాతియొక్క-యహూవాను జ్ఞప్తికి దెచ్చుచున్నదని శ్రీనివాస అయ్యంగారు భావించి, లింగారాధనాది విధానము భారతీయముగాక, పాశ్చాత్య దేశములనుండి దక్షిణ భారతమున కేతెంచి, అంత ఉత్తర, దక్షిణ భారతములయం దంతటను వ్యాపించియుండునని విశ్వసించెను. కాని పూర్వగ్రంధమున నీ లింగారాధనము భారతమునుండియే యూరోప్ దేశముల కరుగుటను చూచియున్నాము. అది ప్రథమదశలలో అచ్చటనైన అసభ్యకర అర్థమునగాక 'ఫలేశ' శబ్దముగ వాడబడి, కాలాంతరమున అసూహ్య కారణములచే నీ అర్థాంతరమునొంది, అగౌరవము నొందియుండునని చూచియుంటిమి. అందుచే హీబ్రూ జాతినుండి లింగార్చనము భారతదేశము స్వీకరించె ననుట చరిత్రా కథనమునకు దూరము, అసంగతము.

అటులే భండార్కరు పండితుని భావజాలములు సమర్థనీయ ములు కావు. ఈ విషయమును చర్చించుచు, ఆచార్య నీలకంఠశాస్త్రి Is the Siva linga a phallus? శివలింగము శిశ్నమా? అని ప్రశ్నించి, చరిత్రకు పూర్వకాలముల గల ప్రాచీల జాతులలో నచ్చటచ్చట శిశ్నారాధన సూచనలజూచి, కొందరు శివలింగపూజ

87. Sri V. T. Srinivasa Iyangar: The Outlines of Hindu Philosophy, p 127.

తజ్జనితమని ఊహింపజొచ్చిరి. శక్తివిధానముల గొన్నింటివి దిలకించినవారి కీ యర్థము రూఢమనియు దోచును. But the linga may have been in origin no more than just a symbol of Siva, as the Salagrama is of Vishnu 88 కాని లింగము యొక్క పుట్టుక విష్ణువునకు సాలగ్రామమువలె శివునకు చిహ్నముగ నేర్పాటియున్నది. శివలింగారాధన ప్రారంభముతోడ, శివలింగ పూజాదుల మాహాత్మ్య కథన గాథలు ఎన్నియో కల్పింపబడియున్నవి. శివలింగమునుగూర్చి మహాభారత కథనమునుగూడ అట్టిదియే అగును. అయినను పురాణములలో ననేకములు శివలింగారాధనమును ప్రబల ముగ సమర్థించుచు, ప్రతిమారాధనము ఐహికసంపదనొసంగ, లింగ పూజము క్తినిడును నా నుడుటచే శక్తివంతమై శివారాధనము ప్రబలెను. మరియు The Linga purana's version of the origin of the linga as due to Siva becoming a pillar of fire whose top and bottom could not be seen by Brahma and Vishnu is also noteworthy 88 బ్రహ్మ విష్ణువులు అద్యంతముల గ్రహింపలేని జ్యోతిర్లింగాకృతిని శివుడు దాల్చిన లింగపురాణ కథనముగూడ నిందు గమనార్హమని పండిత నీలకంఠశాస్త్రి హెచ్చరిక.

మరల నీ లింగారాధనము అతి ప్రాచీనకాలముల నాటవిక జాతులలో ప్రబల వ్యాప్తముగనుండి కాలాంతర సంసర్గ విశేషమున,

88. Prof K. A. Nilakantha Sastri: The Cultural Heritage of India, Vol. 4, p 67-68.

ఆర్యులకు సంక్రమించినట్లు కొందరూహించుట గాంచియున్నాము. మరియు నా అర్చనము ఒక భారతదేశమున మాత్రమునగాక సర్వ ప్రపంచ ఆదిమ జాతులలో గలదనియు గొందరి యూహ. కాని పూర్వము వచింపబడిన ఆచార్య ముఖర్జీ వాదము ప్రకారము ఆ విధానము భారతజన్యమై క్రమగతముగ ప్రపంచవ్యాప్తి నొంది యుండుట కేవలమూహారూపముగాక చారిత్రక సత్యముగను, శబ్ద వ్యుత్పత్తివిషయిక శాస్త్రప్రకారముగూడ యథార్థముగనున్నది.

అంతియగాక నీ లింగారాధనము పురియొక విధముగగూడ జూడబడినది. Some scholars have gone a step further and assert that in the primitive uncivilized age, when power of thinking was still immature, man was incapable of comprehending that there could be any work of creation apart from sexual relations. That is the reason why these scholars think that phallism had its origin in the uncivilized state of society 89 కొందరు పండితులు ఒక అడుగు ముందునకు వైచి, ప్రాచీన అనాగరిక యుగమున, యోచనాత్మక బుద్ధి యింకను వికసింపకపూర్వము విషయసంబంధములు లేకయు, సృష్టికార్యము సంభవము నా తత్త్వమును గ్రహింప జాలని స్థితిలో మానవుడుండెను. ఈ కారణముచే నట్టి అనాగరిక సాంఘిక వ్యవస్థలో నీ లింగార్చనము జనించినదని యీ పండితుల కారణము, అందుచే In the opinion of these scholars, our

89 Prof. Bhudeb Mukerjee: Indian Culture anp Its Antiquity, p 9-11.

primitive ancesters, such as Brahma Manu Daksha etc., were mute and barbarous creatures like the Ourang outang 89 ఈ పండితుల అభిప్రాయమున, బ్రహ్మ, మనువు, దక్షాది మన ప్రాచీనులు ఒరాంగ్ ఒటూగు కోతివలె మూగవారై, అటవిక మూర్ఖ జీవులగుదురు అని ఆచార్య చూడవే ముఖర్జీ విస్మయము. అతడింకను యీ విషయమునే పరిశీలించి, if these theories stated above regarding the genesis of phallism were true, the phenomenon of phallic worship would have become more prevalent amongst the barbarous tribes of the modern world, a conclusion which is not at all warranted by facts 89 లింగార్చన జననకారణమును గూర్చిన యీ పై సిద్ధాంతములు సత్యములేయైనచో, నీ లింగారాధన పద్ధతి ఆధునిక ప్రపంచమున ఆటవికులలో నెక్కువగ నుండవలయును. కాని అది ప్రత్యక్ష ప్రమాణములకు దూరము అని వాదించి, హిందూదేశము అధికముగ లింగపూజా తత్పరము, and what do we find here? It is no exageration to say that phallism does not at all prevail among the uncivilized races of India, nor is there any evidence to indicate that it did so, in days of yore. Neither can it be said that it originated from the inordinate lust for sexual gratification of its uncivilized votaries 89 కాని మనమిట దిలకించినది ఏమి? భారతదేశమున లింగార్చనము అనాగరిక జాతుల వ్యాపించి యుండుటగాని, అది అతి ప్రాచీన

89. Prof. Bhndeb Mukerjee : .ndian Culture and Its Antiquity, p. 9.11.

కాలముల నట్లున్నదనుటకు నిదర్శనములుగాని కానరావనుట అతిశయోక్తి కానేరదు, ఆ అనాగరిక జాతుల అత్యంత విషయలోలత్వమెఱుంగుట అది జనించినట్లు వచింపజాలము. On the other hand, in the majority of causes, the real votaries of Siva are found to be characterised by a strict abstinence, and some times by a total renunciation of earthly pleasures 89 మీదు మిక్కిలి అధికసంఖ్యాక సమయముల శివభక్తులు బ్రహ్మచర్య దీక్షితులై యుండుటయు, మరి కొన్ని సందర్భములు, సంపూర్ణ సర్వసంగ పరిత్యాగులుగ మండుట పరిపాటి, అని అతని విశ్వాసము. ఈ విధముగ లింగ విధానమున అసభ్య అసందర్భమైన అన్వయముల గల్పించు వాదముల అపవాదములనుగ పండిత భూదేవ్ ముఖర్జీ మహాశయుడు గావించియున్నాడు.

అట్టి అసందర్భ అన్వయము is not only a serious mistake but a grave blunder 90 అతి ప్రమాదకరమైన దోషము మాత్రముగాక, క్షుద్ర పొరపాటు అని శివానంద సరస్వతీ స్వామి ఖండవము, ఈ విషయమున గవేషణము గావించియున్న పండిత బార్త్ మహాశయుడు these lingas are perhaps the least offensive to look at Anyhow they are the least materialistic 91 చూపరకు అసభ్యకరములుగావు. ఎట్లయినను

89. Prof. Bhudeb Mukerjee: Indian Culture and Its Antiquity, p 9-11.
90. Swami Sivananda Saraswati: Lord Siva and His Worship, p 202.
91. The Editor: The Vedanta Kesari, 1957, p 415.

అవి ప్రాపంచికములుగూడ కావు అని నిర్ణయించెను. అటులే, యతీశ్వరానంద స్వామియు, లింగజనకత్వము లెట్లున్నను, does not call in the minds of the worshippers of Siva any phallic association at all. To them, the linga is just a non-anthropomorphic, aniconic form or symbol of the supreme spirit, though manifest in forms, transcends them all 92 ఆది శివభక్తుల చిత్తములలో ఎట్టి లౌకిక లింగ సంబంధమును గలుగజేయదు. వారికి ఆ లింగము పరమాత్మ యొక్క అతిమానుష అభౌతిక రూపముగ చిహ్నముగ గోచరించును. పరమాత్మ, రూపముల వ్యక్తమైనను, అతీతముగనే యుండును అని ప్రస్ఫుటము జేసియున్నాడు. సోదరి నివేదితగూడ యీ విషయ పరిశీలనము గావించి, ఉత్తర హిందూస్థానమును జూచినవారు, వృక్షముల క్రింద, నదులదగ్గర, మార్గములచెంత పట్నములలో, గ్రామములలో, వనముల నింక ననేక స్థానముల నిలచియున్న నల్లని పాషాణములచూచి, వాని తాత్పర్యము నెరుంగగోరును. కాని They are said by Europeans to be of phallic origin; but if so Hindus are no more conscious of the fact than we of the similar origin of the May pole 93 యూరోపు దేశీయులు వాని మానవ లింగ జనితముగ తెలుపుదురు. అట్లయినచో, అట్టి సందర్భముల జనించిన మన 'మే' స్తంభము నెట్లు మనము స్మరించుచున్నామో అట్లె హిందువులు లింగోత్పత్తి విషయమును స్మరింపరు అని హాస్యము చేసినది.

---

92. Swami Yatiswarananda : The Cultural Heritage of India P 437.

93. Sister Nivedita : The Web of Indian Life, p 195.

ఈ విధముగ మీమాంసించినచో, లింగారాధనము అతి విగూఢ తాత్పర్యముగిలిగి, సగుణ నిర్గుణ బ్రహ్మోపాసనములకు మధ్యమార్గమై ఉపాసనావిధానమున ఒక సోపానముగ ప్రాహింప్ప వగునుగాని, అద్దాన నెట్టి అసభ్యతగాని హేయత్వముగాని అనూహ్యము అని నిర్ణయము. తద్విరుద్ధ తాత్పర్యము విచారకరము అనందర్భము అని పై విచారణాఫలితముగ గుర్తించెదముగాక.

లింగ స్వరూపము

స్థూలముగ లింగము ఒక విశిష్టరూపమునగాక వివిధాకృతులలో గోచరము. వీని ఆకారములు వివిధములు, అనేకములు. సాధారణముగ వీని ద్వివిధములుగ శాస్త్రజ్ఞులు విభజించిరి. సహజ లింగ, మానుషలింగములు నా ద్వివిధములలో, సహజముగ లభించినవి సహజ లింగములని తాత్పర్యము. మానుషములు మానవ నిర్మితములవి అర్థము. ఈ సహజలింగములు పునః పంచవిధములు, స్వాయంభువములు, దైవికములు, ఆర్షకములు, గాణాపత్యములు, బాణములని వాని నామములు, స్వాయంభువములు శుద్ధ లింగాకృతిలో లభించిన శిలలని గ్రాహ్యము. సహజముగ రూపొంది అంజలిపుట రూపమునన్న లింగములు దైవికములు. అండాకృతినుండి ప్రమథ గణములచే పూజితములై దొరికినవి గాణాపత్య లింగములు. పూర్వము ఋషివర్య ప్రతిష్ఠితములై లభించినవి ఆర్షకములు నాబడును. నర్మదానదీ గర్భమున జలప్రవాహమున పర్వతముల

నుండి దొరలిదొరలి, అండాకృతి లభించిన లింగములు బాణములు అనబడును.

అట్లుగాక మానుషలింగములు ప్రస్తుత మానుషనిర్మితములు, వీనికి బ్రహ్మసూత్రముగ నొక రేఖ ఉండును. మానుష లింగములు అష్టోత్తర శతములుగను, సహస్ర లింగములుగగూడ నిర్మితము. అనగా నొక బృహల్లింగమున చిన్న చిన్న లింగాకారములు అంతటను సంఖ్యాపద్ధతిని నిర్మింపబడును. కొన్నింటికి శివముఖ పద్మము గూడ గోచరించువిధానమున శిల్పులు నిర్మించెదరు. వాని ముఖలింగములందురు.

మరియు అండాకృతి, స్తంభాకృతిలో ముఖ్యముగ నీ మూర్తులుండును. అండాకృతినున్నవి. సాధారణముగ దేవతార్చనములలో నుండును. కొన్ని ఆలయములలో వీనిగూడ ప్రతిష్ఠించెదరు. కాని వీని ఆకృతి పెద్దదిగ నుండదు. కాని స్తంభాకృతినున్న లింగములు చాల బృహద్రూపముల గోచరము. అమరావతీలింగము సన్ననిదై దీర్ఘముగనుండ, ద్రాక్షారామలింగము అటులే రెండవ అంతస్థువరకు ఉండి, క్రింది అంతస్థులో పాదమును, పై అంతస్థులో శిరము గలిగియుండును. తంజావూరులోని బృహదీశ్వర లింగము దీర్ఘము కాకున్నను, అతి స్థూలాకృతిగలిగి చూపర కానందాశ్చర్యముల గలుగజేయును. అట్లుగాక హిమాలయములలో కేదారేశ్వరలింగము మానవనిర్మితముగాక, పై ద్వివిధ రూపములగాక, సహజిప్పదేశమున గల పిరమిడులబోలి. క్రింద విశాలముగనుండి శిరమున అగ్రముగ

కోణము గలిగియుండును. లింగములకుగల యీ వివిధాకృతుల విమర్శించి చూచిన లింగమునకు చిహ్నమను అర్థమే దోచునుగాని అన్యార్థము స్ఫురింపదు.

ఈ వివిధ లింగాకారములు ఎచ్చటెచ్చట భారతావని గలవో స్కాందపురాణాంతర్గత సూతసంహిత, శివమాహాత్మ్య ఖండమున శివస్థానవిచార ప్రకరణమున శ్రీ మహావిష్ణుని ప్రశ్నమునకు సమాధానముగ మహాదేవుడు వివరించెను. కైలాసపర్వతము, వారణాసీ, సోమనాథము, కేదారము, శ్రీపర్వతము, వృద్ధాచలము, గోపర్వతము, శ్రీహరతీర్థము, అధిగ్రామము, శ్వేతారణ్యము, దంతిస్థానము, త్రికోటి, గోపుటతీర్థము, మధ్యార్జునము, కుంభకోణము, సప్తోతరావర్తము, జప్యేశ్వరము, వల్మీకిము, గజారణ్యము, వేదారణ్యము, హలాస్యము, రామేశ్వరము, పుండరీకము, మొదలగు శివక్షేత్రములు అందు గోచరము.

ఈ స్థానము లన్నింటిలో అతి ప్రధానముగ. ద్వాదశ జ్యోతిర్లింగ స్థానములు ప్రఖ్యాతము, సౌరాష్ట్రమునగల సోమనాథ లింగము, ఆంధ్రరాష్ట్రమున శ్రీశైల మల్లికార్జునలింగము ఉజ్జయిని లోని మహాకాళలింగము, ఓంకారక్షేత్రమునగల అమరేశ్వరలింగము, ప్రజ్వల్యమునందుగల వైద్యనాథలింగము ఢాకినీయందుగల భీమశంకరలింగము, సేతువునగల రామేశ్వరలింగము, దారుకావనమున నాగేశ్వరలింగము, కాశీనగరమున విశ్వేశ్వరలింగము, నాశికాక్షేత్ర

మునగల త్ర్యంబకలింగము, హిమాలయములగల కేదారేశ్వరలింగము, విశాలపురిగల ఘుస్మేశ్వరలింగములును ద్వాదశ జ్యోతిర్లింగములని ప్రతీతి.

మానవదేహాంతర్గత అప్రత్యక్ష షట్చక్రముల కనుగుణముగ మూలాధారాది అజ్ఞాచక్రమువరకుగల చక్రస్థానముల కన్వయించుచు, కాశీ, కాలహస్తి, వృద్ధాచల, పుండరీక, వాల్మీక, కేదారణ్యముల సూతసంహితా గ్రంథము సూచించియున్నది.

ఈ లింగ స్వరూపాన్వయములలో అనేక రహస్యములు ద్యోతకము. అందు ఒకవిధానమున నీ లింగములు అండ, పిండ, సదాశివ, ఆత్మ, జ్ఞాన లింగములుగకూడ నన్వయింపబడును. అండాకృతినున్న విశ్వమునే లింగస్వరూపముగ విశ్వసించి, అర్చించుట ప్రథమము. జీవోత్పత్తి కారణమైన పిండాకృతిని లింగభావమున చలంచి అర్చించుట ద్వితీయము. ఈ రెండింటికి నాధారభూతుడైన సదాశివుని లింగ స్వరూపమున ఆరాధించుట తృతీయము. కాని వీని కాధారభూతమైన దహర పుండరీక మధ్యస్థ ఆత్మలింగరూపమును స్మరించి పూజించుట చతుర్థము. వీని కతీతముగనున్న పరబ్రహ్మమునే అవ్యయ అఖండ లింగాకృతి నర్చించుట పంచమముగ విజ్ఞులు వివరించెదరు. పైనుదాహరింపబడిన లింగ స్వరూప నిర్మాణము సదాఖ్యయైన సదాశివున కన్వయింప, కరచరణాద్యవయవోపేతమైన స్వరూపము శివ అనగా నీశ్వరతత్త్వమున కన్వయించునని తజ్ఞుల తాత్పర్యము.

శివలింగ నిర్మాణములో కొన్ని ప్రదేశముల నొక విశిష్టత గోచరించును. కాలహస్తీశ్వర లింగ నిర్మాణమున నధోభాగము గంధర్వ రూపముగను, మధ్యభాగము పరశురాముడుగను, శీర్షము శివస్వరూపముగ వన్వయించుచుందురు. పరియు విశిష్టముగ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను వంపూర్తిగ నొకేలింగమున నన్వయించుచు కొన్ని లింగములు గలవు. కన్యాకుమారి అగ్రమునకు దగ్గరగల నుచీంద్రమున గల శివలింగమునకు ఆధోభాగము బ్రహ్మపీఠము గను, మధ్యభాగము విష్ణుపీఠముగను, ఊర్ధ్వభాగము పరమేశ్వర పీఠముగను అన్వయించి, మూర్తిత్రయము నొకేస్థానమున మేళనము గావించి, ఏత్రాత్రేయ నామము నొసంగి అర్చించెదరు. భువనేశ్వర మున బృహదాలయమునగల లింగము అండ, స్తంభాకృతుల మండక, ఎత్తు తక్కువగ విశాలముగ చట్టురాయిగ నుండి, అగ్రమున మూడు కోణములు గోచరము ఆ కోణములు బ్రహ్మ, విష్ణు, శివపరములుగ వన్వయించి ఆరాధించెదరు.

ఈ విధముగ లింగము కేవలము శివపరముగ మాత్రమే అన్వయింపబడక, మూర్తిత్రయాత్మకముగగూడ నన్వయింపబడుచు, నవ్య నగుణబ్రహ్మ సాంకేతికముగ నుపయోగింపబడుట గమనార్హము. మరియు లింగాకారములుగూడ అత్యంత వివిన్నత్వము గలవిగ నుండుటయు విదితము.

పంచభూత లింగములు

పూర్వోక్తవిధాన లింగభావన క్రియ, జీవచరణాద్యవయవ విశిష్టమైన సగుణ దైవమునకును, విగ్రుణ నిరాకార నిర్వికార

నిర్విశేష బ్రహ్మమునకును మధ్యమార్గమై పంచభూతాత్మక ప్రపంచమున స్థూల విషయములనున్న స్థూల మనస్సును, సూక్ష్మ సూక్ష్మతరముగ క్రమన్యాయమున నిర్గుణ బ్రహ్మమునకు మార్గదర్శియగునని చూచియున్నాము, కరచరణాద్యవయవ విశిష్ట భగవంతునిలో ముముక్షువునకు సజాతీయతాదోషములు కానుపించి కొన్నివేళల భక్తి ప్రపత్తులకు లోపము వాటిల్లును. నిర్గుణము కేవల మూహాతీతము. అట్లుకాక, సాకారమై మరియు నిరాకారమైన లింగ చిహ్నము అద్వితీయ అద్భుత చిత్రణమై, సాధకలోకమున కత్యంతోపయుక్తమై రాజిల్లినది. ఒకవంక నది సర్వసృష్టికి బ్రథమరూపమైన అండాకృతిని సూచించు సృష్టికర్తయగు నీశ్వరుని చిహ్నముగను, రెండవ ప్రక్క తేజోస్తంభరూపమున సర్వ దేవతలకు ముఖస్వరూపుడై హవిర్భాగ స్వీకార సందర్భముల బ్రథముడై యున్న అగ్నిదేవుని సూచించి, ఆ యగ్ని కధినాథుడైన శివుని కన్యయము నొందుచు, నెల్లెడల బరమగోప్యమైన బ్రహ్మమునకు సర్వదా సర్వధా సాంకేతికమై యొప్పారుటయు గాంచియున్నాము.

ఈ లింగ భావన, సాధనములందు మరియొక అంతరార్థము గూడ వ్యక్తము. ప్రపంచమున కరచరణాద్యవయవములుగల జీవులకు ముఖ్యముగ బరస్పరము అనూహ్యప్రేమ సంబంధము గలిగియుండుట స్పష్టము. అటులే ఆ ప్రేమ ప్రవాహమును మానవుడు తన సహచర జీవులపై మాత్రమేగాక సర్వ సృష్టి స్థితిలయ కర్తయైన పరమేశ్వరునియందుగూడ గేంద్రీకరించి భక్తుడై,

క్రమముగ నిస్స్వార్థతా సమర్పార్జనమున నిర్మలభక్తిచే ప్రపన్నుడై ఈశ్వర సాక్షాత్కారాది అనుభూతుల బొందును. ఈ విధానమున పంచభావములమరీతి మానవుని ప్రేమతత్త్వము పంచవిధముల విభజింపబడి క్రమముగ నిర్మలత్వము నొందినది. దీనినే వైష్ణవ సిద్ధాంతమున శాంత, దాస్య, సఖ్య, వాత్సల్య, మధుర భావములని అనుట వైష్ణవ ఖండమున జూచియున్నాము. శాంతభావమున దూరముగనుండి, దానికే తృప్తిగాంచి, భగవంతుని సేవించి ఆనందించుభక్తుడు, దాస్యభావమున దగ్గరజేరి, శుశ్రూషాదికముచే బరమాత్ముని సంతోషపరచి ఆనందించును. సఖ్యభావమున అధికతర సన్నిహితతత్త్వమున దేవుని జేరి, సమానస్థాయిలో వ్యవహరించి ప్రేమించి, అరమరికలులేక చరించి, ఆనందించి, వాత్సల్యభావమున, భగవంతుని దన పుత్రునిగ భావించి, ప్రేమించి, లాలించి, భగవంతునికి నింకను సన్నిహితము కావగును. అంత బంచమమైన మధురభావమున, నీశ్వరు భర్తగ సంకల్పించి, సర్వార్పణ ప్రేమమున, శరణాగతి నొంది, అభిన్నత్వమున మెలంగి సంతోషించును.

కాని ఈ పద్ధతిలో మానవుడు దేవునిగూడ మానవాకృతిలో జూచి, ఐహికసంబంధ దృష్టిలోమాత్రమే వీక్షించి, ప్రేమించి, పరిశుద్ధత నొందునుగావి, యీ పాంచభౌతిక స్థూలశరీర అవధిని దాటనేరడు. అందుచే భక్తుడు ఎంత పవిత్రమైనను యింకను భౌతికదృష్టినుండి బహిర్గతము కానేరడు. మరియు నాని దృష్టి

భగవంతునిగూర్చియు మానవాకృతియు తత్సంబంధ భాంధవ్యముల మధ్య నిరికించి యుంచునుగాని అలౌకిక అభౌతిక, అవ్యయ ఆనందస్వరూప బ్రహ్మమునకు మార్గగామి కాజాలనిదయ్యెను.

అట్టి స్థూలదృష్టిని యీ బౌతిక విషయములనుండి సంపూర్తిగ ఉద్ధరించి, పరిపూర్ణ నిర్గుణ నిరాకార బ్రహ్మమునకు మార్గమును సూచించుటకై లింగ తాత్పర్యము మిగుల తోడ్పడగలదు. సర్వ సిద్ధాంతముల ననుసరించి యీ బౌతిక సృష్టియంతయు పంచ భూతాత్మకము. పంచీకరణ విధానమున నా పంచ మహాభూతములు పృథివ్యప్తేజోవాయురాకాశములుగ స్పష్టము. స్థూల సృష్టియేగాక మానవు శరీరేంద్రియములుగూడ పంచభూతములవలనను, వాని గుణములైన శబ్దస్పర్శ. రూప, రస, గంధములు నాదిడు తన్మాత్రల చేతనువిర్పడినవి. అనగా ఆకాశ గుణము శబ్దము అగుచుండ, దాని గ్రహించు జ్ఞానేంద్రియముకర్ణము సత్త్వాంశమువలనను. రజో అంశ మూలమున గర్మేంద్రియము వాక్కు జనిసెము. వాయుగుణ స్పర్శచేత త్వక్ నా జ్ఞానేంద్రియము సత్వాంశమున, పాణి రజోంశ మున గలుగును. తేజస్సుయొక్క రూపలక్షణము సత్వాంశమున నేత్రము నా జ్ఞానేంద్రియమును. పాదము నా కర్మేంద్రియము రజోంశమున జనించెను. జలముయొక్క రసన లక్షణములతో సత్వాంశమున జిహ్వయను జ్ఞానేంద్రియము. రజోంశమున కర్మేం ద్రియమగు ఉపస్థయు బుట్టొందెను. అటులే పృథివీ లక్షణము గంధముతో సత్వాంశమున ఘ్రాణమును, రజోంశమున గర్మేంద్రి

యము గుదము జనితము. అనగా నా యా భూతముల సత్వాంశముల నుండి జ్ఞానేంద్రియములును, రజోంశములనుండి కర్మేంద్రియములును జనితములనుట సర్వాంగీకారము.

అదేవిధముగ నీ పంచభూతముల సూచించుచు లింగ నిర్మాణముగూడ పంచవిధములై విరాజిల్లుచున్నది. ఈ లింగ నిర్మాణ రహస్యార్థముల, వాని సాధనారీతుల గ్రహించినచో, బూర్వోక్త పంచభావ పద్ధతిని స్వార్థ మమకారములనుండి నిస్స్వార్థ నిర్మల భక్తిప్రపత్తులచే శోభిల్లు సాధకచిత్తము, అట స్థూలత్వమునుండి సూక్ష్మతమ స్థితుల కరుదెంచి, నిర్గుణ నిరాకార ఆత్మజ్ఞానమునకు జేర్చు ఘనతరాద్భుత సాధనాక్రమము యిందు గోచరము.

ఎట్టులన? ఈ లింగములుగూడ పంచ మహాభూతములైన పృథివీ, జల, అగ్ని, వాయు, ఆకాశములవలె పంచవిధములు. పై పంచవిధ లింగారాధన, ఉపాసన జేయు సాధకుడు స్థూలములైన జ్ఞానేంద్రియ కర్మేంద్రియ ప్రవృత్తుల నియమించి పాలించి జయించుట అవసరము. పృథ్వీభూత లింగము కేవలము సైకత జనితమై, భూతముల స్థూలత్వమును సూచించుచు అది రామేశ్వరము నందును, కాంచీపుర ఏకామ్రేశ్వరాలయమునను గలదు. ఈ లింగారాధన మొనర్చు భక్తుడు పృథ్వీసంబంధ ఘ్రాణేంద్రియ, గుదముల స్వాధీనపరుచుకొనవలయును. ద్వితీయము జలలింగము. అది జంబుకేశ్వరాలయమున గలదు. దీని జేరు ఉపాసకుడు యిట జిహ్వా, ఉపస్థల ప్రవృత్తుల నియమించి, నిరోధించి జయింపవలయును.

తేజోలింగము అరుణాచలక్షేత్రమున గలదు. అద్దాని లక్షణము రూపము. తదారాధనా నిష్ణుడు, పూర్వార్జిత బ్రహ్మచర్యాది జయము లతో సహా జ్ఞానేంద్రియ కర్మేంద్రియములైన నేత్ర పాదముల జయింప సుద్యుక్తుడు కానగును. అనగా ప్రపంచ దృశ్యముల జూచు కాంక్ష, దేశముల గ్రుమ్మరు బుద్ధినరికట్టి, ఒక్కచో మండి సాధనకు గడంగవలయును. ఈతనికి తీర్థ యాత్రాదులుగూడ అన వసరము. ఈ స్థితికి అరుదెంచిన సాధకుడు మార్గమున అర్ధమును దాటినట్లు గదా! ఇక వాయు లింగము కాళహస్తిలో గలదు. దీని నుపాసించువాడు, తీవ్రసాధకుడుగ నుండుటచే నతడు త్వగిం ద్రియ గుణములైన స్పర్శను, కరములచే చేయు అనవసర కార్య ములను అరికట్టుచు, జీవనవిధానమునే రూపాంతర మొనరించుకొనును. అతని శీతోష్ణాదికబాధలు దరికి జేరవు. అవసర కర్మలమగూడ దూర మొనరించి, నిగ్రహించు వానికి నింక అనవసర ప్రమేయము లెచ్చట! అందుచే నీ ఉపాసకుడు పంపూర్ణముగ అంతర్ముఖుడు. అంత ఆకాశలింగము చిదంబర క్షేత్రమున నున్నది. అట లింగా కారము ఏమాత్రముగూడ కానరాదు. నల్ల నిరంగు గూడులో నిరా కార అంతరాళమునకు నువర్ణ బిల్వపత్రముల మాలాకృతిమాత్రము అచట దోచును. లింగము ఆకాశన్వరూపముగాన రూపరహితము, నర్వాంతర బహిఃన్వరూపము, అనగా నిరామయ తత్త్వము. అందు చేతనే గదా శాస్త్రములు ఆకాశం గగనం శూన్యం' అని వచిం చుచు, నాత్మనిర్వచనమున 'ఆకాశవత్ నర్వగతశ్చ నిత్యః' అనియు దెలిపియున్నవి. అందుచే నిత్యమై నర్వవ్యాప్తముగనున్న ఆ ఆత్మను సూచించుచు నిట లింగము నా చిహ్నముగూడ అదృశ్యమై గగన మున లయించినది. అటులే, ఇంద్రియ జయమున గడపటివగు

శ్రోత్ర వాక్కులు యీ చివరి సాధనయందు గలవు. పూర్వేం
ద్రియ జయము సులభసాధ్యముగాని, యీ ద్వయము కష్టసాధ్యము.
అందుచే వీని ప్రథమమున శ్రవణ, మనన, నిదిధ్యాసనలచే
శ్రోత్రప్రవృత్తిని పవిత్రమొనర్చి, అనంతరము జడభరతునిచందము
అజగరన్యాయమున నుండ మార్గదర్శకమగు నీ అంతిమ సాధన.
వాగింద్రియము గూడ ప్రథమతః మౌనాది వ్రతములచే నియమితమై,
అవసరములు ఈశ్వరార్పితమై, క్రమముగ నిత్య నిరంతర మౌన
దృష్టితో జడ నిర్వికల్పక సమాధికి మార్గగామి అగును. అందుచే
నాకాశలింగ తాత్పర్యమును గ్రహించి, తదనుగుణ సాధనకై
పూర్వసాధనల నుత్తీర్ణుడై, పూర్ణాధికారియై నుద్యుక్తుడైన ముము
క్షువు, సులభముగ బూర్ణానుభవ సంపన్నుడై, అద్వైతసిద్ధి పొంది,
సమాధుల జరించుచుండును.

ఈ విధముగ శివ ప్రతిమారాధనమునుండి, శివలింగార్చన
మును సాగించి, ప్రతిమనుండి ప్రతీకమునకు జేరి, అట నా ప్రతీ
కమునుండి సర్వాతీత నిత్య నిరంతర అద్వైతానుభూతిబొందు
మార్గము నీ లింగనిర్మాణమున రహస్యముగ నిమిడియుండుట దీన
గ్రాహ్యము. అందుచే నీ శైవసంప్రదాయమునగల యీ లింగారాధ
నము, కేవలము శైవమతావలంబికులకేగాక సర్వేతర సాధకులకు
అతిముఖ్యమై, చిత్త పరిణామ కార్యమున అత్యంతోపయుక్తమై,
ప్రాథమికమునుండి ప్రౌఢసాధనవరకుగల సోపానముల జూపి,
సాధకుని అందు నడిపించి, పర్యవసానమైన బ్రాహ్మీస్థితికి జేర్చు
మహోత్కృష్ట మార్గరాజమై వెలసియున్నది. అందుచే నిది ముముక్షు
లోకమునకు అనివార్యము, ఆవశ్యకము, ఆలంబనీయము.

—o—

శివుడు - వేదశాస్త్రములు

రుద్రుడు - ఋగ్వేదము

Saivism is one of the cardinal aspects of Hinduism. It is as old as India and perhaps even older 94 శైవము హిందూమతమున నొక ప్రధానమైన అంశము. అది భారతావని ప్రాయముగలిగి, బహుశః అంతకంటె ప్రాచీనమై యుండునని వచింపబడు శైవము ప్రస్తుత రూపమున గాకున్నను యితర రూపమునకైన వేదముల గలదా? ఆ వేదములు The first flowers of India's spirituality, హైందవ పారమార్థికతకు ప్రథమ కుసుమ సంచయమనియు, Composed at the dawn of Hindu civilization. హైందవ నాగరికతోదయ కాలమున నిర్మితములనియు నుతింపబడి యుండెనుగదా; బహ్వృ హెూషరు వాక్యములలో వేదవాక్యములు like the larks morning thrill of humanity awakening to the consciousness of its greatness. తన మహోత్కృష్టస్ఫురణమునకు భరద్వాజ పక్షి యొక్క ఉదయకాల జాగరణ రవమువలె నున్నదిగదా; అందుచే సర్వ భారతీయతకు వేదమే ఆధారము, ప్రమాణము. కావున వేదమున శివునకు, శైవమున కెట్టి అవకాశమున్నదియో చూచెదము గాక.

'శ్రేష్ఠో జాతస్య రుద్ర శ్రియాసి తవ స్తవసాం వజ్రబాహో।
పర్షి ణః పారమంహసః స్వస్తి విశ్వా అభీతీ రపసోయుయోధి।'

---

94. K. Vaidyanadhan : The Indian Express, 26-4-1964.

(ఋ. వే. 2 మం. 4 అ. 1-3) ఓ రుద్రా! నీ వెల్లజాతములలో శ్రేష్ఠుడవు. వజ్రాయుధధరుడవై నీవు బలిష్ఠులకు బలిష్ఠుడవు. పాపసంద్రమునుండి మమ్ము గదతేర్చుము. దోషాఘాతముల నన్నింటి బారద్రోలుము అని ఋగ్వేద మంత్రము రుద్రుని స్తుతించుచున్నది. ఈ సూక్తమున బదునైదు మంత్రములుగూడ నిదేవిధముగ రుద్రుని గొనియాడుచున్నవి. పై మంత్రము రుద్రు సర్వశ్రేష్ఠునిగ జిత్రించినది. ఆ సూత్రమున రుద్రుని సంబోధించుచు, 'క్వ స్య తే రుద్ర మృళయాకు ర్హస్తో యో అస్తి భేషజో జలాష। అపభర్తా రపసో దైవ్యస్యా భీ ను మా వృషభ చక్షమీథా।' (2.4.1.7) ఎల్లరకు ఔషధమై సంతోషము నొసంగు నీ ఆనంద ప్రదాత హస్తము ఎట నున్నది? దేవతాగణమయొక్క పాపముల నివృత్తి చేయువాడా! శీఘ్రముగ నాపై గరుణ జూపుము అని అతని ఆనంద ప్రదాతగ రూపొందించుటయే గాక దేవతలగూడ నుద్ధరించు ప్రముఖునిగ ప్రదర్శించినది. ఆట పై మంత్రమున నాతని 'ప్ర బభ్రవే వృషభాయ శ్వితీచే మహో మహీం సుష్టుతిమీరయామి। నమస్యా కల్మలీకినం నమోభి ర్గణీమసి త్వేషం రుద్రస్య నామ।' (2.4.1.) తెల్లని ముఖవర్ణముగలిగి, ఎల్లరకు వరముల నొసంగుచు పోషించువానిని, పాపహారిని నమస్కారములతో హృదయపూర్వక ప్రార్థనములతో నుతించెదము. అతని ప్రఖ్యాతనామమును కీర్తించెదము అని రుద్రుని అగ్రస్థానమున పదిష్ఠింపజేసి యున్నది. ఆతని 'ఈశానాదస్య భువనస్య భూరే' (2.4.1.4) భువనములకు ఈశానుని పాలకునిగ రూపొందించి, అతనికి శక్తివంతములైన అవయవములిమ్ము, వివిధ

రూపధారణమును ఉగ్రత్వము, కనకాభరణములును, కపిలవర్ణమును గలిగినట్లుగూడ మతించినది. ఆతని నధికతరస్థాయి గీర్తించుచు, విశ్వమునంతటిని బోషించువాడు రుద్రుడే యని సంబోధించి, 'న వా ఓజీయో రుద్ర త్వదస్తి' (2.4.1.10) నీ కంటె శక్తివంతుడు అన్యుడెవ్వడు లేడని నిర్ణయించె నా సూక్తరాజము. అతడు ధరించు శస్త్రాస్త్రములద్భుతములట; అతని కంఠహారముగూడ శోభాయమానమట; అతని ఉగ్రత్వము 'మృగం న భీమం' అని ఘోర మృగములకుకంటె నధికమట; అయినను అతడు 'యితవానం' (24.1.1.11) నిత్య యౌవనుడునుగూడ నైయున్నాడట; మరియు నా రుద్రుడు దివ్యమైన వాడును సర్వజ్ఞుడును నైయున్నాడు (1.4.1.16) ఈ విధముగ నీ ఋగ్వేదీయ సూక్తము రుద్రుని సామాన్య దేవతలలో బరిగణింపక, సర్వోత్తమ సర్వాధిపతిగ భావించి, స్తుతించి యుండుట గమనార్హము.

ఈ భావనముతో ఆతని శస్త్రాస్త్రముల నుతించుచు (7.3.13.1;8.6.13.4) కొన్ని మంత్రములును, 'కద రుద్రాయ ప్రచేతసే మీ హ్యష్టమాయ తవ్యసే వోచేమ శంతమం హృదే' (1.8.8.1) ప్రచేతసుడును, దయాపరుడును, బలవంతుడును మా హృదయాధిపసుడునై న రుద్రునకు మేము కృతాజ్ఞతా మంత్రముల బఠింతుముగాక అని రుద్రుని స్తుతించి, ఆతని గుణగణముల గొనియాడినని. ఆతడు యజ్ఞ రక్షకుడుగను (1.8.8.4; 1.16.9.4), యజ్ఞ దేవతగను (1.18.8.1; 2.4.1.5;) (4.1.3.7; 7.3.1.5),

వరప్రదాతగను (5.3.9.2; 7.3.2.6; 7.3.7.5), భువనస్య పితరం' (6.4.6.10), విశ్వజనకుడుగను, గౌరవనీయుడుగను (6.6.13.4), 'స హి ఋయేణ ఋమ్యస్య జన్మనః సామ్రాజ్యేన దివ్యస్య చేతతి' (7.3.13.2). మర్త్య దివ్యలోక సామ్రాజ్యములకు ప్రభువుగను (1.16.9.10), అన్నదాతగను (7.3.3.5; 2.4.1.9; 7.3.13.1), అనేక మంత్రములలో ఋగ్వేదము నిరూపించియున్నది. 'తద రుద్రాయ స్వయశసే' (1.19.3 3) అను మంత్రము అతని ప్రభుత్వ యశస్సును గొనియాడ, అతనికి సప్తరత్నములు (6. .13.1) మొదలగు సంపన్నత గలదని ఒక మంత్రము స్తుతించును.

'ఋగ్వేద ప్రథమ మండలమున నొక సూక్తము సంపూర్ణముగ రుద్రస్తుతికై వినియోగింపబడినది. అందు గొంతవరకు రుద్రుని ఆకారము చిత్రింపబడియున్నది. 'ఇమా రుద్రాయ తవసే కపర్దినే ఋయద్వీరాయ ప్రభరామహే మతీః, యథాశమసద్ ద్విపదే చతుష్పదే విశ్వం పుష్టం గ్రామే అస్మిన్ననాతరం' (1.16.9 1) జటధారియు, వీరులజయించువాడును ద్విపాద చతుష్పాదములును, యీ గ్రామమునగల సర్వజీవులును సురక్షితముగ రోగరహితముగ నుండుటకై ప్రతిభావంతుడైన రుద్రునకు యీ సంస్తుతుల నర్పించుచున్నాము అని రుద్రునికి జట ధారణము జూపినది. ఆ విషయము 'కపర్దినం' (1.16.9.5) అనుచు మరియొక సూక్తము సూచించును. అతడు తేజస్వి అవియు (1.16.9.5) ననేక విధముల ప్రార్థించి అందలి భక్తుడు 'ఉప తే స్తోమాన్ పశుపా ఇవాకరం' (1.16.9.9.)

పశువులను పశుపాలకునకు ఒప్పగించునట్లు నీకు యీ స్తుతుల నిచ్చుచున్నాడనని తన కర్తవ్యతా దృష్టిని వెలిబుచ్చెను. అతడు యువకుడు ఉగ్రుడు (2.4.1.11). 'స్థిరోభిరంగైః పురురూప ఉగ్రో' (2.4.1.9) స్థిరమైన అవయవములు వివిధాకృతుల గలిగి ఉగ్రుడనియు, తెల్లని ముఖముగలవాడు (2.4.1.8), 'ఋజూదరః సుహవో' (2.4.1.5), కపిలమై మృదువైన ఉదరమును, సుందరమైన చుబుకము గలవాడు అనియు నిట వర్ణనము.

పూర్వ మంత్రమున (1.16.9.1) రుద్రుడు, ద్విపాద చతుష్పాదాది సర్వ జీవరాసుల శ్రేయము ప్రసాదించువాడని చూచియున్నాము. ఈ విషయమునే ఋగ్వేదమున యథా నో అదితిః కరత్ పశ్వే నృభ్యో యథా గవే। యథా తోకాయ రుద్రియం' (1.8.8.2) మన పశు ప్రజ సంతానములకు రుద్రుని వరముల పృథివి మనకు అందజేయునుగాక అను మంత్రముల నాతడు పశువుల పోషించువాడని గ్రాహ్యము. కాని ఒక మంత్రమున 'అరే తే గోఘ్నముత పూరుషఘ్నం' (1.16.9.1) గోహత్య నరహత్య గావించు ఆయుధముల దూరముగ నుంపు మని రుద్రుని ఋషులు ప్రార్థించిరి. అనగా విధ్వంసుల, సంఘద్రోహుల బాధించు ఆయుధ ముల, దమపై ప్రయోగింప జనదని మంత్రకారుని అభిప్రాయమై యుండనోపును।

మరియు సతని జీవుల వ్యాధినివారణార్థమై అనేక దివ్యౌ షధములు గలిగి వాని నుపయోగించు భిషగ్వరేణ్యుని గూడ

మంత్రములు కొనియాడినవి 'భేషజా' (1.16.8.5), 'యచ్ఛం చ యోశ్చమయురాయేజే పితా తదశ్యామ తవ రుద్ర ప్రణీతిషు' (1.16.9.2) వ్యాధులనుండి విమోచనమును, ప్రమాదములనుండి రక్షణమును రుద్రుని పొందుటుగాక అను మంత్రమున వ్యాధి నివారణోపాయములు సూచింపబడినవి, అట్టులే 'భేషజం' (1 8 8.4; 8.4.9.5.) అను శబ్దము ఉపయోగింపబడినది. 'సోమా రుద్రా వి బృహతం విషూచీ మమీవా యా నో గయమా విపేశ' (8 6.13.2) సోమరుద్రులారా! మా నివాసముల ప్రవేశించి వ్యాపించిన విషూచీ వ్యాధిని పారద్రోలుడు, అనియు, ప్రార్థించి, రుద్రుడు యథార్థమున 'ఉవోచ్ఛ వీరాం ఆర్పయ భేషజేభిః భేషక్తమం త్వా భిషజాం శ్ణోమి' (2.4.1.4) రుద్రా! నీవు వైద్యులకే వైద్యుడవని వివియున్నవని రుద్రుని వైద్యప్రవృత్తిని ఉన్నతస్థాయిలో రూపించి స్తుతించిరి మహర్షులు.

రుద్రుని అగ్నితో పోల్చి అర్చించుటయు, లేక రుద్రాగ్ని అభిన్నత్వమున ఆరాధించుటయు వేదమున గాననగును. అగ్ని రుద్రుని కభేదమును వచించుచు 'త్వమగ్నే రుద్రో అసురో మహాదివి' (2.1.1.6) ఓ అగ్నీ! నీవు రుద్రుడవు. అసురుల వంతరిక్షమునుండి ద్రోహదవు అని కీర్తించుచు, 'ఆ రోదసీ బృహతీ వేవిదానాః ప్ర రుద్రాయా జిహ్వరే యజ్ఞియానః విదన్మర్తో యధితా చికిత్వా మగ్నిం హదే పరమే తస్థివాంసం॥' (1.12.8.4) పూజింప బడవలసిన దేవతలు, అగ్నికొరకై లూనథోంతరాళములం విచారించి,

రుద్రునికై సూక్తముల బఠించిరి అని అగ్నిదేవుని స్థానమునకాక అగ్నియే రుద్రుడను నత్యమున బై సూక్తములు వెలసినవి. ఈ సూక్తమునందు గొంచెముగ బ్రహ్మవిష్ణువుల స్వర్థనివారణార్థమై శివుడు అగ్ని స్తంభముగ నావిర్భవించుట సూచితమేమో అనిపించును. భూలోకాది ద్యులోకపర్యంత మాక్రమించిన అగ్నియే యిందు రుద్రుడను తాత్పర్యము గోచరమేమో ?

ఋగ్వేదమున ననేక మంత్రములలో రుద్రునికి, ఇంద్రునికి సహాయకులగు మరుద్గణము (5.5.1.1) పుత్రులని తెలుపబడియున్నది. (1.15 8.5, 1.15.7.5, 1.14.1.1, 1.11.7.12, 2.3.9.1, 5.3.10.15, 8.3.8.2) వీరు బహు ప్రతిజ్ఞాలులై ఇంద్రునికి యుద్ధకాలముల నండదండగ నిలుచుటయు వివరింపబడినది.

ఈ మరుద్గణము రుద్రునికి, వసువుల పుత్రికయు, ఆదిత్యుని సోదరియు (8.18.9.18), నగు పృశ్నివలన గలిగినట్లు ఋగ్వేద మంత్రముల కథనము. పృశ్ని శబ్దము కిరణమను అర్థము గలది కావున రుద్రుడు అగ్నినన్నిహితుడు అని దీనగూడ గోచరము. కాని ఋగ్వేదమున రుద్రునకు ఉమా, పార్వతీ మొదలగు నామ ముల వ్యవహరించు భార్యా ప్రస్తావనమే గానము. నాటి రుద్రుని అమె జేరలేదేమో ?

పై విషయముల పరీక్షించుచు, The name of Siva is unknown to the Vedas. Rudra is used in the Rig-Veda for Agni, and Maruts are his sons. He is lauded

as the lord of the sacrifices and songs, the best and the most bountiful of gods, the lord of nourishment, who grants prosperity, and welfare to cows horses, sheep, men and women, brives away diseases, disperses remmies and removes sin 95 వేదములలో శివ నామము అవిదితము అగ్నిస్థానమున రుద్రుడు ఋగ్వేదమున దెలుపబడెను. అనికి మరుద్గణము పుత్రులు. యజ్ఞ, మంత్రములకు ప్రభువనియు, పర్వేతర దేవతలకంటె నధికతర వరప్రదాత అనియు నుతింప బడెమ. సంపదల నొసంగువాడై గో అశ్వ మేష పురుష స్త్రీ గణములకు శ్రేయము నొసంగువాడై వ్యాధుల, క్రోలువాడును, శ్రమల నిడువాడును, పాపమును నిర్మూలించువాడనియు గలదు, ము వజ్రాయుధ ధరుడు, శస్త్రాస్త్రధారుడు ఉగ్రుడు అనియు ంపబడెనని మహామహోపాధ్యాయ ప్రసన్నకుమార ఆచార్య డితుడు చక్కగ సంక్షిప్తముగి దెలిపియున్నాడు. ఇందు పూర్వోక్త ందము ప్రత్యక్షముగ శివనామము కానరాకున్నను ఈతని ముఖ్య క్షణములమ, ఆకారముగూడ సువ్యక్తము.

సుప్రసిద్ధ విమర్శనాశీలుడైన భాండార్కరు పండితుడు తన వసిద్ధాంత గవేషణా గ్రంథమున రుద్ర - శివతత్త్వ పరిణామ మ వివరించుచు. బూర్వ గ్రంథస్థ విషయముల బ్రస్తావించి, ుని శరపరంపరలు పశు, పక్షి, ప్రజానీకముల దృటికాలమున

Mahamahopadhyaya Dr. Prasannakumar Acharya : Glories of India, P 160.

నశింపజేయు విధానమును బరిశీలించి, Here the distructive agency of lightning seems to have been clearly in view 95 ఈ మారణ కారణత్వమున విద్యుల్లత వారి దృక్పథమున విస్పష్ట గోచరము అని వ్రాయును. When, in consequence of the prayers or in the natural course of things, the cattle go unharmed, Rudra is represented to be Pasupa, or protector of the cattle 96 (ఉప తే స్తోమాన్ పశుపా ఇవాకం) (1. 16. 9. 9) ప్రార్థనములవలన గాని ప్రకృతి సిద్ధముగగాని పశువులు నిరపాయముగ నున్నచో, రుద్రుడు పశుపోషకుడుగ పశుపా అను శబ్దమున జూడబడెను. అటులే శిశువులను గ్రామస్థులను వ్యాధులనుండి నివారింపవలెననియు రుద్రుడు ప్రార్థింపబడుటచే, Rudra was thus believed to cause diseases. and when men recovered from them 96 రుద్రుడు వ్యాధులకు హేతువుగ విశ్వసింపబడెను. వ్యాధులనుండి ప్రజలు తేరుకొన, అద్దానికి రుద్రుడు కారణమని అతనిని భిషగ్వదేఱ్యునిగ వేదము చిత్రించినది. పై భావముల కన్నింటికి నాధారముగ భాండార్కరు పండితుడు, 'మా నస్తోకే తనయే మా న ఆయౌ మా నో గోషు మా నో అశ్వేషు రీరిషః। వీరాన్ మా నో రుద్ర భామితో వధీర్హవిష్మంతః సదమిత్ త్వా హవామహే॥' (1. 16. 9. 8) ఓ రుద్రా! నీ కోపముచే, మా బిడ్డలను వారసులను పశువులను గృహములను మా ప్రజానీకమును నశింపజేయకుము. నిన్ను సదా హవిస్సులతో ప్రార్థించెదము

96. Sir R. G. Bhandarkar: Collected Works, Vol iv p 146

అను మంత్రము నాధారముగ గొని, రుద్రుడు సహజముగ నుగ్రుడై, జీవరాసులకు ప్రమాదభూతుడై, ప్రార్థనములచే శాంతుడై, రక్షింప నను అభిప్రాయమును వ్యక్తపరచియున్నాడు. కాని Here even in the Rig-Veda, Rudra is raised to supreme power 96 ఇచట ఋగ్వేదములోగూడ రుద్రుడు అత్యంత ప్రధాన స్థానము నకు గొంపోబడెననియు నాతని వచనము. సహజముగ అపకారియై, ప్రార్థనలచే ఉపకారియగు రుద్రుడు అత్యంత పౌన్నత్యమునకు ఎట్లు రాగలడో యిందు అనూహ్యము. అధికసంఖ్యాకమైన మంత్ర ముల అతడు కృపామయుడుగ, యజ్ఞాధిపతిగ, పాలకుడుగ, చిత్రింప బడుట జూచియున్నాము. అతనియందు జనులకు అపార భక్తి గౌరవములు ఉన్నట్లు మంత్రములు వ్యక్తపరచుచున్నవి. అందుచే భాండార్కరు పండితుని భావములు వేద తాత్పర్యమునకు భిన్నము లని తోచును. కష్టకాలముల, నతని, కష్టములనుండి రక్షించు మహా దేవునిగ భిక్షసించి, నటి సంపదలు ప్రార్థించి యుండవచ్చును. అందుచేతనే ఆచార్య మహాదేవన్‌గూడ In the Rudra hymns of the Rig Veda, Rudra figures as the highest God who is appealed to for warding off evil and for benefaction 97 ఋగ్వేదీయ రుద్రసూక్తములలో కష్టనివారణము కొరకు, అనుగ్రహమునకొరకు ప్రార్థింపబడు సమున్నత దైవముగ రుద్రుడు గోచరించును అని వక్కాణించెను. అందుచే ఋగ్వేదమున

96. Sir R. G. Bhandarkar: Collected Works, Vol iv p 146
97. Prof. T. M. P. Mahadevan: Prabuddha Bharata, 1953, p 131.

రుద్రునకు అతి ప్రముఖస్థానము గలదనియు, అతడు ప్రజానీక భక్తి ప్రేమల జూరగొనిన అభిమాన దైవముగ నుండెననియు, అతనికి శివనామము అచట అన్వయింపబడకపోయినను, శివ గుణములు అతనిలో జాల అన్వయించుననియు దోచును.

రుద్రుడు - వేదములు

యజుర్వేదము నప్త స్కంద సంయుక్తము. రుద్రాధ్యాయము నా శతరుద్రీయము అందు మధ్య స్కందమున విలసితము. అందు సహస్రసంఖ్యలో రుద్రమంత్రములు గోచరము. దాని మధ్యస్థమున 'నమఃశివాయ' అను మంత్రరాజము గలదు. ఈ మంత్రరాజమే శైవులకు అత్యంత ప్రధానమై తారణోపాయమై విరాజిల్లినది. యజుర్వేదమున రుద్రునిగూర్చి ప్రస్తావించి, వివరించి, ఆరాధించి, రుద్రునకు అత్యంతోత్కృష్టతాస్థానమును దేవతాగణము లలో నొసంగిన దీ శతరుద్రీయము.

పండిత భాండార్కరు అభిప్రాయమున శతరుద్రీయమున రుద్రుడు appears in a much more developed form 98 అధికతర అభివృద్ధినొందిన రూపమున గోచరించును. అతని ఉగ్ర స్వరూపమునుండి, అతని శివత్వము ప్రత్యేకింపబడినది. ఇచటనే 'గిరీశ' పదము అతని కన్వయింపబడెను. వల్లని మేఘముల

98. Sir R. G. Bhandarkar: Collected Works, Vol iv, 146-150.

జుట్టుగల విద్యుల్లత అతని శరీరముగను, ఆ కృష్ణ మేఘములు అతని నీలకంఠముగిను రూపొందినవనియు ఆ పండిత మహాశయుని ఉద్దేశ్యము. ప్రకృతిలోని దుష్టశక్తుల కధినాయకుడై, ప్రజాబాహుళ్యమునకు దూరముగ నివసించుచు గాననముల గ్రుమ్మరు చోరులకు అధిపతిగ వర్ణింపబడెనని అతని కథనము. అగ్నిజ్వాల నన్వయించుచు సతని 'గపర్ది' అన జటాజూటధారి యని పచింపబడినట్లు. అనగా అగ్నియే రుద్రుడుగ భావింపబడియుండునని తాత్పర్యము. అతని సౌమ్యత త్వమును వ్యక్తపరచుచు, శంభు (వరదుడు), శివ (శుభకరుడు) అను నామములు శతరుద్రీయమునకు సమాప్తమున చెలుపబడినవి. ఈ విధముగ శతరుద్రీయమును గలిగిన యజుర్వేదము రుద్రునికి శివ, శంభు, భవాది సౌమ్య లక్షణముల నన్వయించి, అతని పరిణామకార్యమున నెక్కువగ దోడ్పడెనని భాండార్కరు మహాశయుని అభిప్రాయము.

శతపథ బ్రాహ్మణమున రుద్రుడు ఉషస్సునకు పుత్రుడుగ సూచింపబడి (7.1.3.7), జననకాలమున ప్రజాపతి అతనికి రుద్ర, శర్వ, ఉగ్ర, అశని, భవ, పశుపతి, మహాదేవ, ఈశాన అను ఎనిమిది నామముల పెట్టినట్లు గోచరమం. అందు ప్రథమ చతుష్టయము రుద్రుని వినాశకర శక్తిని, ద్వితీయ చతుష్టయము అతని సౌమ్య లక్షణముల వ్యక్తపరచును. అనగా ఆగ్రహానుగ్రహముల సమస్థానముల నుంచువాడని తాత్పర్యము. ఈ నామములు ప్రత్యేక దేవతలకు జెండియుండి కాలక్రమమున రుద్రుని కన్వయించి

యుండుననియు, లేక, వివిధ దృక్పథముల దోచు నా దేవుని కా నామములు విశేషణములై కాలక్రమమున నామములై యుండ నోపుననియు నా పండితవరుని భావము. ఇట రుద్రుడు ప్రకాశవంతుడగు ప్రభువుగను, సర్వభూతముల కధిపతిగను, తారకాచంద్రులకుగూడ నియంతగను, అంతరిక్షాది స్థానముల పాలకుడుగను, సర్వాంతర్యామిగను, సర్వ రక్షకుడుగను, సంపూర్ణముగ ఈశానుడుగను పూర్ణత్వమునొందెను. 98

అటులే అధర్వణవేదమున రుద్రుడు ఆధికతర స్థానము నధిష్ఠించెను. భవ, శర్వాది నామము లతని కన్వయింపబడెను. ఈ వేదమున భవ, శర్వులు వేరువేరు దేవతలై ద్విపాద చతుష్పాద జీవులపై పాలనముగలిగినవారు. వారికి శస్త్రాస్త్ర ప్రయోగ నైపుణ్యము, విశాల సామ్రాజ్యాధిపత్యము గలదు. వారు సహస్రాక్షులు. వజ్రాయుధధరులు. ఇందు శర్వుడు ఆయుధధరుడై యుండ, భవుడు పాలకుడు. కాలానుగతముగ వారిరువురు రుద్రునితో నేకత్వమునొందిరి. అగ్నియందును, జలములందును, మూలికలందును, రుద్రుడున్నట్లు యిట వర్ణింపబడినది. భవ, శర్వ, రుద్రులు అన్య దేవతలుగ నీ వేదమున (11. 6. 9) తెలుపబడెను. చంద్రసహ. త్రాదులు రుద్రుని నియామకమున జరించును (13. 4. 18). భవుడు ప్రాగ్దేశమును, శర్వుడు దక్షిణమును, పశుపతి పశ్చిమప్రాంతములను,

98. Sir R. G. Bhandarkar: Collected Works, Vol. iv, p 146-150.

ఉగ్రుడు ఉత్తరదిశను, రుద్రుడు అధోలోకమును, మహాదేవుడు ఊర్ధ్వలోకములను, ఈశానుడు మధ్యాంతరాళమును పాలించుచుందురు (15. 5. 1-7). ఈ విధముగ నధర్వణ వేదము కూడ రుద్రుని నామములనన్నింటిని గణించెనుగాని వారు వేరువేరు దేవతలనుగ చిత్రించినది. 98 యజుర్వేదీయ శతరుద్రీయమున నీ నామము లన్నియు రుద్రునకే అన్వయింపబడి రుద్రుడు అధికతమ ప్రాధాన్యమును పొందెను.

ఈ విషయముల నన్నింటి సాకల్యముగ జర్చించి, Thus the terrible and destructive God became, when he was propetiated by men in a variety of ways, a benignant God and attained to the whole majesty of the godhead by the time of the Yajur-Veda and Atharva Veda, and it is on this majestic form of god that the theosophic speculations of Swetaswatara Upanishad are based 98 ఈ విధముగ ఉగ్రుడై మారకుడైన దేవుడు, వివిధరీతుల ప్రార్థనముల ప్రజలచే పొంది, శుభప్రద భగవంతుడై, యజుర్వేద అథర్వణ వేదకాలములకు సంపూర్ణమైన తీవితో దైవత్వము నొందెను. ఈ విషయముపై నాధారముగ శ్వేతాశ్వతరోపనిషత్తు ఈ మహాదేవునిపైన మాత్రమే తాత్త్విక విచారణముల దృఢపరచియున్నది. పండిత భాండార్కరు మహాశయుడు ఎంతయో కృషిచేసి, రుద్ర-వేద మీమాంసను ముగించెను. ఈ పండితుని అభిప్రాయమున

98. Sir R. G. Bhandarkar : Collected Works, Vol iv, P 146-150

బర్యవసాన వాక్యముగ నాతడు యిట్లు క్రోడీకరించెను. ప్రకృతిలోని భయంకర వినాశకర శక్తులు రుద్రుని దేపునిగ జనులు రూపించు క్రొని, రుద్రులు, రుద్రీయులు అనుగణములచే నతని ప్రావృతుని జేసి, అతని ప్రార్థింప వతనినే శుభకరుడు [శివ] సుఖకరుడు [శంకర], వరదుడు [శంభువు] గను భావించుకొనుచు, క్రమముగ రుద్రునికి సంపూర్ణ దైవత్వమునకు అవకాశమొసంగిరి. అయినను ప్రథమతః అతడు ఉగ్రుడు, స్మశాన, కానన పర్వతనివాసి. అతడు పిశాచగణము లకు జోరులకు అధినాయకుడు. కాని కాలక్రమమున విశ్వమునకు దేవుడై సర్వ వ్యాపకత్వమునుండి సర్వపాలకుడయ్యెను. అంత నతడు ఉపనిషత్తులచే నాకర్షింపబడి, తాత్త్వికదృష్టి జూడబడి, అతడు ముముక్షువులకుగూడ ధ్యేయమై ముక్తిప్రదాతగగూడ నయ్యెను. ఈ విధముగ భాండార్కరు మహాశయుని నిర్ణయము 99. ఋగ్వేదీయ రుద్రుడు యితని తాత్పర్యమున దుష్టుడనియే తెలియుచున్నది. ఆ విషయము ఎంతవరకు సముచితమో ! ఆగ్రహానుగ్రహముల జూపు సర్వశక్తిమంతునకు అట్టి అపవాదు గలుగుటయు సత్య దూరముకాదు. అందుచే ఋగ్వేదమునగూడ రుద్రుడు శివనామధారి కాకపోయినను, శివలక్షణముల ననేకము గలిగి కాలాంతరమున శివనామమునుగూడ ధరించి. ఆ నామమున ప్రఖ్యాతు డయ్యెననుట ఉచితమనిపించును.

ఆచార్య మజుందారు మహాశయు డీవిషయమును గపేషించి, The God Rudra is mentioned as early as Rig-Veda

99. Sir. R G. Bhandarkar : Collected Works, Vol, iv, p 202

asaterrific god whose wrath had to be appeared by offerings. The idea is further developed in the Satarudriya where he is represented both as malevolent and as benevolent god. In the later aspect he was known as Siva 100 ఉగ్రుడై ప్రార్థనములచే దృప్తినొందు దేవుడుగ రుద్రుడు ఋగ్వేదకాలమున ప్రస్తావింపబడెను. శతరుద్రీయములో నీ భావము అధికముగ సభివృద్ధిగాంచి, అతడు అగ్రహారును గ్రహరూపుడుగ దెలుపబడెను. అనుగ్రహరూపుడై శివుడుగ దర్వాత ప్రఖ్యాతము అనియు రచించెను. ఈ విధముగ ఋగ్వేదీయ రుద్రుని లక్షణముల నిర్ణయమునై అభిప్రాయభిన్నత్వము కానవగును.

రుద్రుడు - రుద్రాధ్యాయము

'రుద్రాధ్యాయీ ముచ్యతే సర్వపాపై:' రుద్రాధ్యాయమును పఠించువాడు సర్వ పాపములనుండి విముక్తిగాంచునని కీర్తింపబడెను. 'శతం రుద్రా దేవతా అస్యేతి శతరుద్రీయ ముచ్యతే' శత రుద్ర దేవత లుండుటచే శతరుద్రీయ మని ప్రఖ్యాతిగాంచిన ఈ వేదభాగము పూర్వోక్తముగ యజుర్వేదమున నుండి రుద్ర స్తవమునే ప్రఖ్యాత మైనది. ఈ రుద్రాధ్యాయము నమక చమకములతోగూడి 'చమకం నమకం చైవ పౌరుషసూక్తం తథైవ చ। నిత్యం త్రయం ప్రయుంజానో బ్రహ్మలోకే మహీయతే॥' చమక, నమక, పురుష సూక్తములలో నెవడు హోమకార్యముల జేయునో వాడు బ్రహ్మ

100. Prof. R C. Mazumdar : The Cultural Heritage of India, Vol. 4. p 35.

లోకమును బొందును అను వాయుపురాణ వాక్యముచందము ప్రఖ్యాత మైన నీ రుద్రాధ్యాయమున రుద్ర-శివులకు ఎట్టి స్థాన మొసంగ బడినదియును చూచెదము గాక. గ్రంథనామమే రుద్రశబ్ద ప్రధాన ముగ నుండుటచే ఋగ్వేదీయ రుద్రునికే యిందు ప్రాధాన్యము గలదుగాని శివునకుగాదని దోచును. నమకము నమస్కారపూర్వక ముగ మండ చమకము హవిస్సురూపముగ నుండును. నమకము ద్వాదశానువాకములతో మొత్తమునకు 179 మంత్రములతో విరాజిల్లి, చమకము ముప్పదిరెండు మంత్రములతో గలదు.

ప్రథమతః రుద్రశబ్దము 'రుతిం శబ్దం రాతి దదాతీతి ప్రాణో రుద్ర ఇత్యుచ్యతే' శబ్దము నొసంగు ప్రాణరూపుడు రుద్రుడనబడును అనియు 'రుతిం శబ్దం వేదాత్మానం బ్రహ్మతే దదాతి కల్పాదావితి రుద్రః' కల్పాదియందు బ్రహ్మమను వేదరూప 'శబ్దము నొసంగువాడు రుద్రుడు అనియు, 'రుధం సంసారదుఃఖం ద్రావయతీతి రుద్రః' సంసార దుఃఖమును పోగొట్టువాడు రుద్రుడు అనియు, 'రోధికా బంధికా మోహికా వా శక్తి స్తద్వారిత స్తస్యా ద్రావయితా వా శక్తేభ్యో రుద్రః' నిరోధించు, బంధించు, మోహింప జేయు శక్తుల శక్తులనుండి పోగొట్టువాడు రుద్రుడు, అని వేద గ్రంథ వ్యాఖ్యాత భట్టభాస్కర వివరణము మరియు 'అశుభద్రావతో రుద్రో య జ్జహార పునర్భవం। తస్మాచ్ఛివ స్తతో రుద్ర శ్చేన్నామాభిధీయతే॥' అశుభముల పోగొట్టువాడు, పునర్జన్మను పోగొ

జేయువాడు గాన శివుడు రుద్రశబ్దముచే బిలువబడును అనియు నాతడు రుద్ర శివ శబ్దముల నన్వయించెను.

పూర్వ వేదభాగములందువలెగాక, రుద్రాధ్యాయమున రుద్ర శబ్దసహితోపహ శివ శబ్దము అసంఖ్యాక స్థానముల నుపయోగింప బడెను. 'నమః శివాయ చ శివతరాయ చ' [నమకం. 8.11] అను మంత్రమునగల 'నమఃశివాయ' అను మంత్రమే మహా మంత్రరాజమై, కాలాంతర శివోపాసనాశీలుర కాలంబనముగ నేర్పడి యున్నది. ఇటుగల శివశబ్దమునకు భాష్యకర్త సాయనాచార్యులు 'శివఃకళ్యాణరూపః' కళ్యాణమైన రూపము గలవాడు అని వచించి, 'స్వయం నిష్కల్మష ఇత్యర్థః' స్వయముగ నిష్కల్మషమైనవాడు అను అర్థమును వచించియున్నాడు. 'అతిశయేన శివఃశివతర' శివత్వము అధికముగ మండుట శివతరము నాబడును అనియు నాతని వ్యాఖ్య. ఈ పదమునకు భట్టభాస్కరాచార్యుడుగూడ 'శివోఽకల్మషో నిత్యైగుణ్యాః సర్వాత్మనా కళ్యాణః శివః సుప్రసన్నస్తస్మై నమః। అభ్యుదయ నిశ్రేయసాఖ్యా కళ్యాణకారిష్యపి శివ శబ్దో గుణవృత్త్యా వర్తతే। శివంకరత్వాచ్చ శివ ఇతి' అకల్మషుడై, త్రిగుణ రహితుడై సర్వవిధముల కళ్యాణప్రదుడైనవాడు శివుడు. అతడు సుప్రసన్నుడు. అతనికి నమస్కారము అని మంత్రార్థమును వివరించి, అభ్యుదయ నిశ్రేయసరూప కళ్యాణముల గలిగించుటచే శివ శబ్దము అన్వయించును. లేక శివంకరుడు కాన, సుఖప్రదాత కావున శివ శబ్ద ముపయుక్తము అని వ్యాఖ్యానించియున్నాడు.

అందుచే నీ మంత్రమున శివ శబ్దము రుద్రునకు నామాంతరముగ గాక, గుణవిశేషమున విశేషణరూపమున నన్వయించుచున్నది.

అచట మాత్రమేగాక యీ మహా మంత్రమునకు పూర్వోత్తరములగూడ నీ శబ్దము రుద్రునకు విశేషణపరముగ నుపయుక్తము. 'యా త ఇషుః శివతమా శివం బభూవ తే ధనుః శివ శరవ్యా యా తవ తయా నో రుద్ర మృడయ॥' [1.1] ఈ మంత్రమునకు సాయనాచార్యుడు భాష్యమున, 'శివతమ' పదమునకు 'శాంతతమా' అనియు 'శివం' అనగా 'శాంతం' అనియు అన్వయించెను. మరల తర్వాత మంత్రమున 'యా తే రుద్ర శివా తనూరఘోరాఽపాపకాశినీ....' [1.8] రుద్రునకు ఘోరమైనది యొకటి శివమైనది యొకటిగ శరీరద్వయము గలదని మంత్రము తెలుపుచున్నది. 'హింసికా ఘోరా, అనుగ్రహికా శివా' అని సాయనుడు వచించును. 'శివాం గిరిత్ర తాం కురు' [1.4] అని నాల్గవ మంత్రముగూడ శివత్వ ప్రస్తావనము చేసినది. 'శివాం అస్మాను శాంతాం కురు' అని దానికి సాయన భాష్య వివరణము. అయిదవ మంత్రమున 'శివేన వచసా త్వా గిరిశాచ్ఛావదామసి' [1.5] 'శివ' శబ్దమునే 'మంగళము' తెలుపబడి 'గిరి' పదమునకు కైలాసము వచింపబడెను. ఆ యనువాకమున నేకాదశ మంత్రముగూడ 'అవతత్య ధనుస్త్వం సహస్రాక్ష శతేషుధే, నిశీర్య శల్యానాం ముఖా శివో నః సుమనా భవ' (1.11) 'సుమనా అనుగ్రహయుక్తః సన్ శివః శాంతో భవ' (సా.భా) అని శివ శబ్దమునకు శాంత తాత్పర్యమును బోధించినది.

అంత దశమోనువాకమున, ద్వితీయ మంత్రమున 'యా తే రుద్ర శివా తనూ: శివా విశ్వాహభేషజీ। శివా రుద్రస్య భేషజీ తయా నో మృడజీవసే।' (10.2) ఓ రుద్రా: నీ శివాత్మకమైన అనగా శాంతస్వభావముగల తను వేదిగలదో అది విశ్వ దుఃఖ నివారణమునకు ఔషధము. ఆ శివత్వము ద్వివిధము. ప్రథమము సంసార సుఖదుఃఖ నివారణము మాత్రము జేయునది, ద్వితీయము అత్యంత దుఃఖనివృత్తి హేతువై నిశ్రేయసప్రాప్తి గలుగజేయునది అని పై మంత్రమును టీకాకారుడు భట్టభాస్కరాచార్యుడుగూడ వివరించి యున్నాడు. అట మీఢుష్టమ శివతమ శివోనః సుమనా భవ।' (10.10) 'శివతమాతిశయేన శాంతస్వరూప' మనియు నందందు రుద్రాధ్యాయమున నుపయోగింపబడిన శివ శబ్దము శాంత్యాది సద్గుణ సర్వమంగళకరత్వమును సూచించు విశేషణ పదముగ నున్నదిగాని నామవాచకముగ లేదు. అందుచే రుద్రునకు ఇచ్చట శివనామాన్వయము కాలేదని వచింపనగును.

ఈ విధముగ 'నమ: శర్వాయ చ పశుపతయే చ' (5.2) 'శృణాతి హినస్తి పాపమితి శర్వ, పశుసమానజ్ఞానానాం పురుషాన్ పాలయతీతి పశుపతి:' అని సాయన వివరణము. పాపముల వశింప జేయువాడు శర్వుడనియు, పశువువలె నజ్ఞానమునన్న పురుషుల పాలించువాడు పశుపతి అనియు తాత్పర్యము. 'నమో భవాయ చ రుద్రాయ చ' (5.1) 'భవంతి ప్రాణినోఽస్మాదితి భవ:। రుత్ రోదనహేతుభూతం దుఃఖం ద్రావయతీతి రుద్ర:' సర్వ ప్రాణుల

కంతర్యామిగ నుండుటచే భవుడు, దోచన కారణమైన దుఃఖమును నిర్మూలించువాడు రుద్రుడు అని భవ శబ్దముగూడ నిందుపయుక్తము. 'నమః కపర్దినే చ వ్యుప్తకేశాయ చ' (8.4) జటాజూటము గలవాడు కపర్ది, ముండితకేశములు గలవాడు వ్యుప్తకేశుడు. అర్ధముండిత కేశుడు వ్యుప్తకేశుడు అని భట్టభాస్కరుని అర్థము 'నమః సోమాయ చ రుద్రాయ చ' '(8.1) ఉమయాసహవర్తత ఇతి సోమః' అనగా ఋగ్వేదమున గానరాని ఉమ భార్యగ రుద్రునికి నిట అన్వయింప బడినట్లు గ్రాహ్యము. లేక సోమ శబ్దము చంద్రపరము గావించి నచో సోముని భూషణముగ గలవాడనిగాని, సోమ పదము సుఖ సంతోషముల గలవాడుగగాని, ఒనంగువాడుగగాని అన్వయించుటకు గూడ నవకాశము గలదు. 'నమః శంగాయ చ' (8.9) 'శం' సుఖం గమయతి ప్రాపయతీతి శంగః' సుఖమును ప్రాపకము జేయువాడు శంగుడు అటులే 'నమః శంభవే చ' (8.9) 'శం' సుఖం భావయ త్యుత్పాదయతీతి శంభుః' సుఖమును భావించి పుట్టించువాడు శంభువు అగుచున్నాడు. మరియు 'నమః శంకరాయ చ' (8.10) విషయసుఖము మోక్షసుఖము అని సుఖము ద్వివిధము. అందు 'పిత్రాదిరూపేణ 'శం' లౌకికసుఖం కరోతీతి శంకరః' జనకజనకాది రూపముగ లౌకిక సుఖము నొసంగువాడు శంకరుడు అని అవ్యయము. 'నమో నీలగ్రీవాయ చ శితికంఠాయ చ' (8.3) 'కాలకూటధారణేన నీలవర్ణో గ్రీవైకదేశో యస్యానే నీలగ్రీవః హాలాహల పానమున నది కంఠమున నుండుటచే నీలకంఠుడు అవియు నీల గ్రీవుడనియు అర్థము. మిగిలిన ప్రదేశముల కంఠము

శ్వేతవర్ణమున నుండుటచే శితికంఠుడుగ 'ప్రదేశాంతరే శ్వేతవర్ణం' (11.8) అనియు అన్వయము రుద్రాధ్యాయమున రుద్రునకు పూర్వము లేని 'భగవత్' శబ్దముగూడ 'నమస్తే అస్తు భగవతః' (16.11) అని ఉపయోగింపబడినది. 'భగ' శబ్దమునకు సాయనుడు 'ఐశ్వర్యస్య సమగ్రస్య ధర్మస్య యశసః శ్రియః। జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా॥' ఐశ్వర్యము, ధర్మము, యశస్సు, సంపద, జ్ఞానము, వైరాగ్యములు సంపూర్ణముగ గలవాడు భగవంతడనియు, 'ఉత్పత్తిం చ వినాశం చ భూతానాం ఆగతిం గతిం। వేత్తి విద్యామవిద్యాం చ స వాచ్యో భగవానితి॥' జీవుల ఉత్పత్తి వినాశమును, భూతముల ఆగమాపాయినములను, విద్యా అవిద్యల నెరింగినవాడు భగవానుడు అని వివరించెను. ఈ విధముగ గాలాంతరమున శైవమున శివునకు వ్యవహరింపబడియున్న నామములన్నియు, మరియు వనేకము రుద్రునకు అన్వయనామములుగ, గుణవిశిష్టముగ వాడబడియున్న వనుట గమనార్హము. వాని యన్నింట శివనామము ప్రధానమై, రుద్ర శబ్దము అప్రధానమై, శైవమతమున రూఢిందియున్నదని దీన స్పష్టము. శివతత్త్వ సుధానిధియు 'రుద్రా ఏవ శివశ్చైవ' (3.25) రుద్రుడే శివుడు అని సమన్వయించి, 'ఏక ఏవ హి రుద్రోసౌ న ద్వితీయోస్తి కశ్చన। రుద్రా ఏవ శివః ప్రోక్తః ఏక ఏవేతి తచ్ఛ్రుతేః॥' (3.88) రుద్రుడు అద్వితీయుడు ఏకుడు, అతడే శివుడు అని శ్రుతులచే చెప్పబడినదనియు అధ్యాయాంతమున స్పష్టపరచెను. 'రు చ్ఛబ్దేన చ సంసారదుఃఖం ద్రావయతి ప్రభుః। రుద్ర ఇత్యుచ్యతే వేదైః అపి వేదాంతవేదిభిః॥' (3.88) సంసార

దుఃఖమును నిర్మూలించువాడు రుద్రుడు అని వేదములు వేదాంత వేదులుగూడ వచించుచున్నారు అని యిచ్చట వేదాంతులనుగూడ సుధావిధి ముందునకు దోర్కిని రుద్రుని అధిక్యతను సమ్మతింపజేసినది. ఈ విధముగ వేదములగల రుద్రుడు, తపగుణముగ గీర్తింపబడిన శివత్వమునకు లొంగి, మరుగునపడి శివుడై, కాలాంతర తత్త్వ వ్యాపారణమునకు ప్రాతిపదిక అయినట్లు సువిస్పష్టము.

యజుర్వేదమున గల మహాన్యాసముగూడ 'తత్పురుషాయ విద్మహే, మహాదేవాయ ధీమహి, తన్నో రుద్ర ప్రచోదయాత్' అను గాయత్రీ మంత్రమునుగూడ రుద్రునిపై నిర్మించి, సంకల్పమున 'తస్మై రుద్రాయ నమో అస్తు తస్మై మన శివసంకల్పమస్తు' అని రుద్ర శివ శబ్దముల నుభయము నుపయోగించుచు, దర్పణము వచలు సందర్భమున 'భవం దేవం తర్పయామి, శర్వం దేవం తర్పయామి, ఈశానం దేవం తర్పయామి, పశుపతిం దేవం తర్పయామి, రుద్రం దేవం తర్పయామి, ఉగ్రం దేవం తర్పయామి, భీమం దేవం తర్పయామి, మహాంతం దేవం తర్పయామి,' అనుచు అష్ట నామముల ప్రస్తావించినది. అదేవిధముగ ధ్యానమున దశదిక్కుల నన్వయించుచు 'పూర్వం పశుపతిః పాతు, దక్షిణేపాతు శంకరః, పశ్చిమే పాతు విశ్వేశో, నీలకంఠ స్తథోత్తరే, ఈశాన్యం పాతు మే శర్వో, ఆగ్నేయాం పార్వతీపతిః, నైరృత్యాం పాతు మే రుద్రో, వాయువ్యాం నీలలోహితః, ఊర్ధ్వే త్రిలోచనః పాతు,

అథరాయాం మహేశ్వరః। ఏతాభ్యో దశదిగ్భ్యస్తు సర్వతః పాతు శంకరః॥' అనియు శివనామముల నన్నింటిని జేర్చి స్తుతించినది.

శివుడు - అనార్యసంబంధము

పూర్వ గ్రంథమున రుద్రునికి అనార్యజాతులతో సంబంధ ము ల జిత్తించి, అతని అనార్యునిగ గొందరు పండితులు చూచి, విమర్శించినట్లు జూచియున్నాము. పంజాబు దేశమున సింధూనది ప్రాంతముల బహిర్గతమైన మొహంజదరో హరప్ప మొదలగు పురాతన శిథిల నగరముల. పురాతత్త్వ శాస్త్రజ్ఞులు వేదకాల పూర్వ సంప్రదాయములకు జెందిన వానిగ దీర్మానించి. అందు బయటపడిన వస్తువుల ననుసరించి కాలనిర్ణయము గావించుటయు. దానిననుసరించి నాటి ప్రజల సంస్కృతీ నాగరికతలను నిర్ణయించుటయు జరిగినది. ఆ పట్టణ విధ్వంసకర కార్యములు వేదకాల పూర్వమున ఆర్య అనార్యజాతులకు జరిగిన సంఘర్షణములని తీర్మానించి. అందుచే, నవి అనార్యజాతి పురములని నిశ్చయించుటయు జరిగినది. కాని యీ విషయము అనిశ్చితము. ఆర్యులు భారతమునకు బశ్చిమోత్తర మధ్య ఆసియా ఖండములనుండి వలస వచ్చినవారను సిద్ధాంతమును బహుసంఖ్యాకులైన పండితులు సమ్మతింపరు. ఆర్యులకు భారత దేశమే జన్మస్థానము. ఇటనుండియే వారు యితర ప్రాంతముల కరిగిరను భావము రూఢము అందుచే నీ పురములలో లభించు నాగరికతా చిహ్నములు ఆర్యులవేగాని యితరులవి కాదనుట సమం జసము. అట్లుగాక వ్యతిరిక్త అభిప్రాయముగలవారు అచట లభించిన

శివచిహ్నముల గాంచి, రుద్ర శివ మతము అనార్య జాతులదైన దనియు, అనార్యుల నార్యులు జయించి, వారి సంప్రదాయముల గొన్నింటి నవలంబించిరనియు, నందు రుద్ర-శివ మత మొకటి యనియు ఉద్దేశించిరి. అందు భాండార్కరు పండితుడు ముఖ్యుడు, అతని భావముల ననుసరించి ఆచార్య మజుందారు మహాశయుడు, We may now assume, with a tolerable degree of certainty, that Rudra Siva was, or was assumed to be, identical with the great God of the pre-Aryan settlers of the Indus valley and that the absorption of those people into the Aryan society, he came to occupy a pre-eminent position 101 రుద్ర-శివుడు సింధూనదీప్రాంత అనార్యవాసుల దైవమే అనియు, ఆ జాతులు ఆర్యసంఘమున లయింప, నాతడు అత్యున్నత స్థానము నధిష్ఠించెననియు మనము చాలవరకు నిశ్చయించుటయో భావించుటయో సముచితమని వచించెను. జాన్ మార్షల్, సింధూ లోయ నాగరికతనుగూర్చి వ్రాయుచు, Saivism has a history going back to the Chalcolithic age or perhaps even further still, and that it takes it place as the most ancient living faiths in the world 102 శైవము అతి పూర్వమున, మరియు నింక నతి ప్రాచీనకాలమున దన చరిత్రను గలిగియున్నది. ప్రపంచమున అతి ప్రాచీన మతముల స్థానమున

101. Prof. R. C. Mazumdar : The Cultural Heritage of India, Vol. 4. p 36

102. Sir John Marshall : Mohenjadaro and the Indian Civilization, p vii

నిది అలంకరించును అని విదితపరచెను. అతని తాత్పర్యమున శైవసంప్రదాయము శాక్తేయములు వైదికములు కావు. ఇదే భావమునకు సమ్మతించుచు పండిత రాధాకృష్ణుడుగూడ These latter do not seem to be indigenous to the Vedic religion 103 ఈ తర్వాత విధానములు వైదిక మతమునకు సహజములుకావు అనియు వ్రాసెను. ఈ సిద్ధాంతమున కాధారముగ దక్షయజ్ఞ గాథను సూచించెదరు. వైదిక సంబంధమైన యజ్ఞమును జేయుచు దక్షుడు. వైదిక దేవతలతోబాటు శివుని ఆహ్వానింపకుండుటకు కారణము శివు డనార్యుడని యీ రచయితల తాత్పర్యము. ఆటులైన తన పుత్రిక నెట్లు శివునకు అతడిచ్చి వివాహము జేసి యుండెనో ; అటులే భాగవతమున శివమతదూషణ వాక్యమైన దక్షవచనములు స్వీకరించి. శివు డవైదికుడని పండితులు తీర్మానించుట విచిత్రము. 103 పురాణములలో శివ కేశవ విభేదము కల్పింపబడి, పరస్పర నిందా దూషణములతో నిండుట నెల్ల రెరింగినదియే. అందుచే నా రచనలందు ప్రమాణములు కాజాలవు.

అందుచేత, పిందూతీర నాగరికత ననుసరించి, రుద్ర శివ తత్త్వముల నవైదికముగ వనార్యముగ నిర్ణయించుట సాహసకార్యమే యగును. అనిశ్చయ ప్రాతిపదికపై సిద్ధాంత నిశ్చయము గావించుట హాస్యాస్పదము. అందుచే నా సిద్ధాంతము అనాదరణీయమని స్పష్టము.

---

103. Dr. S. Radhakrishnan : The Legacy of India : of G T. Garratt, p 257

ఈ విధముగ ఋగ్వేదమునందుగల రుద్రుడు, యజుర్వేద మున వనేఃవిశిష్టనామధారియై, సర్వాధిపతియై, విశ్వనాథుడై ఉమా పతియై, శివనామ ప్రాధాన్యమున శైవవాదమునకు ఆధారుడై పరిణమించినట్లు స్పష్టమగుచున్నది. అంత బూర్వోక్తరీతి వైదిక రుద్ర-శివుడు ఆగమ శాస్త్రమునకుగూడ నధినాథుడై, ప్రమాణ్యము న భారత సంస్కృతీరంగమున అతి ప్రధాన పాత్ర వహించి నట్లు సర్వ విదితము.

శివుడు - ఉపనిషత్తులు

Upanishads, the first flowers of awaking India's spirituality 104 భారతీయ పారమార్థిక తత్త్వోదయసూచిక ప్రథమ పుష్పములు ఉపనిషత్తులు అని ఋషి దరువాలా మహాశయునిచే గీర్తింపబడిన, Upanishads, where breathes the early and deep Hindu consciousness of God భారతీయ ప్రాచీన ప్రగాఢ పరమాత్మస్మరణ మెచట బహిర్గతమో అవి ఉపనిషత్తులు అని మజుందారు పండితునిచే స్తుతింపబడిన వేదభాగములై యున్నను విశిష్ట ప్రత్యేకత నార్జించి, వేదాంతమన్న యశస్సు గడించి, జీవ, జగ దీశ్వర పరస్పర సంబంధముల ప్రతిపాదించి, జీవునికి బర మాత్మను బొందు మార్గము నుపదేశించి, తారణోపాయమును జూపినవీ ఉపనిషత్తులు. వేదములగల నితర భాగములకంటె నీ యుపనిషత్తులే కాలాంతర జన్యములైన ద్వైతాద్వైత విశిష్టాద్వైతాది వివిధ

104. Sri Rusi J. Daruwala : The Indian Express, 30-9-1962.

తాత్త్విక సిద్ధాంతములకు మూలములై సహస్రాధిక భాష్యముల ఆచార్యకోటినుండి పొంది, మానవసమాజమునకు నిత్యజ్యోతులై వెలుగొందినవి. అవి శివునిగూర్చియు రుద్రునిగూర్చియు నేమి వచించి యున్నవో కొంచె మవలోకించెదముగాక వేదముల భాగము లైన ఉపనిషత్తులు అనేక రకములై యున్నను, అందు వ్యవహారమున ప్రసిద్ధములై యున్నవి, నూట ఎనిమిది మాత్రమని తజ్జుల వచనము. అందు శైవపరములు పదునైదు అని ప్రతీతి. యోగ ప్రధానములు ఱవది, వైష్ణవములు పదునాలుగు, శాక్తములు ఎనిమిది, సన్న్యాసపరములు పదునేడు, సామాన్య వేదాంతపరములు ఇరువది నాలుగు, ప్రసిద్ధ దశోపనిషత్తులను గలిసి మొత్తమునకు అష్టోత్తరశతము లగుచున్నవి.

ఇందు ప్రఖ్యాతములై ఆచార్యులచే ప్రస్థానత్రయమున జేర్చ బడి అనేక భాష్యముల పండితులనుండి పొందియున్న ఈశావాస్యాది దశోపనిషత్తులలో, రుద్ర-శివ ప్రస్తావనము అభావము. అట బ్రహ్మ విష్ణు మహేశ్వరరూప మూర్తత్రయమగూడ అగోచరము. సగుణ నిర్గుణ బ్రహ్మముల ప్రతిపాదనము గావించి, నిర్గుణమును వివరించి, దాని బొందు మార్గముల బోధించి, అటులే సగుణ బ్రహ్మమునకు సృష్టిస్థితి లయాది కార్యభారములను మోపి, తద్వివరణమును మాత్రము గావించి, అతని బొందు వివిధోపాయములగూడ దశోపనిషత్తుల గాంచగలము. నిర్గుణము బ్రహ్మము నా వ్యవహరింపబడ, సగుణము ఈశాన, ఈశ్వర, సర్వేశ్వర, ఈశ, మొదలుగాగల నామములచే రూపింపబడి యున్నది.

దశోపనిషత్తులలో ప్రథమమైన ఈశోపనిషత్తు తన ప్రథమ మంత్రమును 'ఈశావాస్య మిదం సర్వం యత్కించ జగత్యాం జగత్' (ఈశ.1) ఈ జగత్తులో నున్న సర్వము ఈశ్వరునిచే నావృతము అని ఈశ శబ్దముతో ప్రారంభించినది. కఠోపనిషత్తు 'అంగుష్ఠమాత్రః పురుషో మధ్య ఆత్మని తిష్ఠతి। ఈశానో భూత భవ్యస్య న తతో విజుగుప్సత ఏతద్వైతత్' (2.1.12) ఆత్మ అంగుష్ఠమాత్రుడై హృదయాకాశమున నుండి, త్రికాలములకు ప్రభువుడై యున్నాడు అనియు, మాండూక్యోపనిషత్తు 'ఏష సర్వేశ్వరః ఏష సర్వజ్ఞః' (6) అతడు సర్వమునకు ప్రభువు, అతడు సర్వజ్ఞుడు అని సగుణ బ్రహ్మమును సూచించినది. ఆయుపనిషత్తు 'ప్రపంచోప శమం శాంతం శివం అద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః' (7.12) అను మంత్రద్వయమున దుర్యమును అభి వర్ణించుచు, దాని సర్వలక్షణ విలక్షణత్వముల సూచించి, అంత్య మున, నిట్లు వచించెను. ఇందు శివశబ్దము గోచరము. కాని ఇది మంగళకరత్వ సూచికముగ నుపయుక్తమని విదితము. వైదిక రుద్రుడుగాని, శైవమున కాధారభూతుడైన గౌరీపల్లభుడు శంకరుడు గాని యిందు అభావమని స్పష్టము. కాని ప్రశ్నోపనిషత్తులో 'ఇంద్రస్త్వం ప్రాణతేజసా రుద్రోసి పరిరక్షితా' (2.9) ఈ మంత్ర ప్రకరణము నాలోచించిన, ప్రాణమునకు ఇంద్రియములకు జరిగిన పోరాటమున ఇంద్రియములు ప్రాణాధిక్యతను గుర్తించినపై అద్దాని గొనియాడుచు, సర్వదేవతలు నా ప్రాణమే అని అన్వయించుచు, వైదికమైన ఇంద్రాది దేవతలతో రుద్రుని స్మరించి, ఆ రుద్రుడు

గూడ ప్రాణమే అని ఇంద్రియములు గొనియాడియున్నవి. అందుచే నచట రుద్ర శబ్దమున కేప్రత్యేకతయు గానరాదు.

శైవ పరములు నాబడు ఉపనిషత్తులు రుద్ర-శివుని గూర్చి ఎట్లు వచించియున్నవో చూచెదముగాక: అందు ప్రధానమనదగు శ్వేతాశ్వతరోపనిష త్తాత్పర్యమును గాంచెదముగాక. Here, it is Siva or Rudra who not only is declared the creator, preserver and destroyer of religious belief, but is even identified with the Brahman or the Suprime Spirit of philosophy 105 ఇచట శివుడు సృష్టిస్థితి సంహారములకు గర్త యని ప్రకటింపబడుటయేగాక, తాత్విక విచారణమున బ్రహ్మముతో గూడ నేకత్వము చేయబడెను అని తెలియుచున్నది. ఈ యుపనిషత్తు సాంఖ్య వేదాంతముల సమన్వయపరుప మిగుల కృషిగావించి అందులకై శివ, శక్తుల నుపయోగించుకొనినట్లు పండితాభిప్రాయము. ప్రారంభమననే 'కిం కారణం బ్రహ్మ కుతః స్మ జాతా జీవామేకేన క్వ చ సంప్రతిష్ఠా' (1.1) బ్రహ్మ మెట్టి కారణము.? మన మెటనుండి జనితము.? ఎవనిచే మనము జీవించుచున్నాము? మన మెవనిపై నాధారపడియున్నాము? అని తత్త్వ మీమాంసయునే ప్రస్తావించినది. ఆ విషయముల జర్చించి, మూడవ అధ్యాయమున 'య ఏకో జాలవానీశత ఈశనీభిః సర్వాల్లోకా నీశత ఈశనీభిః య ఏవైక ఉద్భవే సంభవే చ య ఏత ద్విదురమృతాస్తే భవంతి'

105. Dr. E. Roer: The Twelve Principal Upanishads, Vol. 1, p 255.

(శి.1) ఎవడు ఒకడై యుండునో, మాయావియై తన ఈశత్వముచే పాలించునో, అతడు, తన పాలనశక్తులచే సర్వలోకముల నియమించునో, ప్రపంచోత్పత్తి సంభవములలో నెవడు ఏకమై యుండునో, అతని నెరింగినవారు అమృతత్వము నొందుదురు అని సర్వేశ్వరత్వమును ప్రతిపాదించి, 'ఏకో హి రుద్రో న ద్వితీయాయ' ఏకమైనవాడు రుద్రుడు అత డద్వితీయుడు అని పూర్వ శ్లోకార్థము నటని కన్వయించినది. ఇచట రుద్రుడు పరబ్రహ్మ స్థానమున కన్వయింప బడెను. అతడే సర్వచక్షువు సర్వతోముఖుడు (శి.3), మొదఁగు సర్వత్వము నన్వయించి, అతడే దేవతలగూడ సృజించి వారి కధికారముల ప్రసాదించినవాడని తెలిపి (శి.4), 'యాతే రుద్ర శివా తనూరఘోరాఽపాపకాశినీ' (శి.5) శివ ప్రదమైన అఘోరమైన నీ రూపముతో రుద్రా, అని శివ శబ్దముతో రుద్రుని శివ శబ్ద తాత్పర్యమున నన్వయించి చూపెను. గిరివాసి యనియు, శరచాప ధారి యనియు తెలిపి, మానవులకు ప్రపంచమునకు అపకారము చేయవలదని రుద్రుని ప్రార్థించి (శి.6) బ్రహ్మనిర్వచనము తర్వాత చేయబడెను. ఈ మంత్రము వైదిక రుద్రుని లక్షణముల సూచించుచున్నది. అతని వర్ణించుచు, 'సర్వాసనశిరోగ్రీవః....సర్వవ్యాపీ స భగవాన్ తస్మాత్సర్వగతః శివః' (శి.11) సర్వముఖములు సర్వ శిరములు, అన్నియు తానై, సర్వవ్యాపియై అతడు సర్వవ్యాపియు శివం కరుడునై యున్నాడు అని బ్రహ్మమునుగూర్చి తెలుపుచు శివ శబ్దము నుపయోగించినది.

చతుర్థాధ్యాయమున ప్రకృతి పురుషుల తత్త్వమును బోధించుచు, 'మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం' (4.10) మాయ అనగా ప్రకృతి అగును. అమ్మాయాశక్తిగలవాడు మహేశ్వరుడు. అతని శక్తులచే నీ జగత్తు అంతయు వ్యాప్తము అని ఉపనిషత్తు బోధించినది. తర్వాత మంత్రమున మరల రుద్ర ప్రస్తావనము గావించి, విశ్వాధిపుడు, సర్వజ్ఞుడు, దేవతాగణముల స్రష్ట, అని అసని నుతించుచు, సూక్ష్మాతిసూక్ష్మమైనవాడు, వ్యాపకుడు, స్రష్ట, అనేకరూపుడు అయిన వానిని, జ్ఞాత్వాశివం శాంతి మత్యంత మేతి' (4.14) శివంకరుని గ్రహించి, అత్యంతమైన శాంతిని జ్ఞానులు పొందుదురు అనియు, 'జ్ఞాత్వా శివం సర్వభూతేషు గూఢం' (4.16) సర్వభూతజాతముల నిగూఢముగ నంతర్యామిగ నున్న మంగళకరుని (శివుని) నెరింగి సర్వ పాపముల నుండి ముక్తి నొందెదరు అని వాకొనెను, ఉధ్యాయాంతమున 'రుద్ర యత్తే దక్షిణం ముఖం తేన మాం పాహి నిత్యం' (4.21) రుద్రా నీ శుభంకరమైన ముఖము నన్ను సదా కాపాడుగాక అని ప్రపంచ మునగల ఆర్తుల ద్వారమున ఉపనిషత్తు రుద్రునికి మాత్రమే పూర్వ మంత్రార్థముల సంపూర్తిగ నన్వయించి ప్రార్థించినది. మరల రుద్రుని ఋగ్వేదీయ రుద్రశ్యమును సంస్మరించియుండనోపు, ఉపని షత్తు 'మా న స్తోకే తనయే' (4.22) మా పుత్రుల, పౌత్రుల, మమ్ము, మా అశ్వముల మా వీరుల నీ కోపానలమునకు గురి కానీయకుము. నీకు మా హవిస్సుల నర్పించెదము అని భయానక హృదయముతో ప్రార్థించినది.

అంత పంచమాధ్యాయమున శ్వేతాశ్వతరోపనిషత్తు, మరల తత్త్వవిచారణమున మునింగి, కపిలుని స్మరించి (5.2), బ్రహ్మము వేదగుహ్యోపనిషత్తు అనగా వేదములలో గుప్తమై ఉపనిషత్తులచే బ్రతిపాదింపబడినట్లు విదితము జేసి (5.6), జీవునిలో నంగుష్ఠ మాత్ర పురుషుడై యున్నట్లు స్పష్టపరచి (5.7), అతని సర్వాకృతిని సుందరముగ 'నైవ స్త్రీ న పుమానేష న చైవాయం న పుంసకః। యద్యచ్ఛరీరమాదత్తే తేన తేన స యుజ్యతే॥' (5.10) బ్రహ్మము స్త్రీకాదు, పురుషుడు కాదు, నపుంసకుడునుగూడ కాదు. ఏ యే శరీరముల నాతడు ధరించునో అందత డుండును అని వివరించినదీ ఉపనిషత్తు. అంత మరల నధ్యాయాంతమున శివ స్మరణము గావింపనోపు, 'భావగ్రాహ్యమనీడాఖ్యం భావాభావకరం శివం। కళా సర్గకరం దేవం యే విదుస్తే జహుస్తనుం॥' [6.11] శుద్ధ భావనచే నెరుంగదగినవాని, అభౌతిక స్వరూపుని, సృష్టి సంహారముల కారకుని, గ్రహించిన జ్ఞానులు విదేహముక్తి నొందిరని అని స్పష్టము గావించియున్నది.

ఆరవ అధ్యాయమున బూర్వ విషయముల వివరించుచు, శ్వేతాశ్వతరము, 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దేవతానాం పరమం చ దైవతం।' [6.7] ఈశ్వరులకు మహేశ్వరుడును, దేవతలకు మహాదేవుడునైన పరమేశ్వరుని బ్రస్తావించి, అతని ఋషీశ్వరు లెరింగినట్లు వాకొనినది. అతనికి కార్యకరణములు, సమ అధికములు మొదలగునవి లేవనియు, [6.8], 'న తస్య కశ్చి

త్వరితి రప్తి లోకే స చేశితా నైవ చ తస్య లింగం' [6.9] అనినికి ప్రభువుగాని, పాలకుడుగాని, కారణముగాని లేదు అని అతని గుర్తించుటకు లింగము, చిహ్నముగూడ లేదని లింగశబ్దము గూడ నిట ఉపనిషత్తు సూచించినది. అతని గ్రహింప సాంఖ్య, యోగములచే సాధ్యము అని 'సాంఖ్యయోగాధిగమ్యం' (6.13) అనియు విశదపరచి, 'నాన్యః పంథా విద్యతేఽయనాయ' (6.15) జ్ఞానముచేత గాక నన్యముచే నతని గ్రహించుట నసాధ్య మనియు ప్రకటించి, 'వేదాంతే పరమం గుహ్యంపురాకల్పే ప్రచోదితం' (6 22) వేదాంతములం గోప్యమైనదియు, పూర్వ కల్పములలో నుపదేశింపబడినదియు నని తన బోధిత విషయ విశిష్టత్వమునుకూడ శ్వేతాశ్వతరోపనిషత్తు ప్రకటించుకొనినది.

ఇందు ఒక విశేషము గలదు. ఈ యుపనిషత్తు వేదప్రధాను డైన రుద్రుని పరబ్రహ్మముగ నన్వయించుచు, తర్వాత సంప్రదాయముల నధిక ప్రధానమైన శివ పదమును బలుమారుపయోగించుచు, విశేషణరూపముగాని నామవాచకముగాని యీ శివ పదమును అన్వయింప నవకాశ మొసంగియున్నది. అందుచే నిట శివపదము ద్వంద్వార్థముల కాలవాలమై శైవులకు నామవాచకముగను, అన్యులకు విశేషణముగను అర్థమును స్ఫురింపజేయుట నిందు కాననగును. ఈ విధముగ నీ యుపనిషత్తు does not appear to be composed in a sectarian spirit 106 ఎట్టి పాక్షికదృష్టితో

106. Sir R. G. Bhandarkar: Collected Works, Vol. iv, p 151

నిర్మింపబడలేదు. అయినను, We have here all the elements of Saivism and the further growth of the creed 107 అందు శైవమత లక్షణములన్నియు, పరల దాని అభివృద్ధి విషయములు గోచరము.

మరియు శ్వేతోపనిషత్తులలో నధర్వశిరముగూడ ముఖ్యముగ తజ్ఞుల అభిప్రాయము. ఈ యుపనిషత్తు రుద్రుని అసమాన అద్వితీయ తత్త్వము బోధించుటకై యుపయుక్తమైనట్లు ప్రథమ మంత్రముననే రుద్రత్వము నవగాహన మొనరించుకొన దేవతలే రుద్రలోకమున కరిగి, ఆతని తన తత్త్వము నుపదేశింపగోర, నాతడు 'అహ మేకః ప్రథమ మాన వర్తామి చ భవిష్యామి చ చాన్యః కశ్చి న్మత్తో వ్యతిరిక్తః ఇతి' (1.1) ప్రథమమున నేనొక్కడనే యుంటిని. వర్తమాన భవిష్యత్తులలోగూడ నటులే ఉన్నాడను, ఉండెదను. నా కన్యుడు ఎవడును లేడు, ఉండడు, అని దేవతల కుపదేశించెను. అంత నతడు సర్వవ్యాపియై రూపొంద, దేవత లతని ప్రార్థించిరి. అతడే భగవాన్. చతుర్ముఖుడు (2.1). విష్ణువు (2.2), మహేశ్వరుడు [2.3], మొదలగు సర్వదేవతలు, భూతములు, సూర్య చంద్రాదులు అని నంబోధించి దేవతలు అతని స్తుతించిరి. అతని విశ్వరూపునిగ స్మరించి, అతని ప్రణవ స్వరూపునిగను (3.4), దేవతలు ప్రార్థించిరి. రుద్రుని సర్వవ్యాపకత్వమును దలంచి,

107. Prof. K. A. Nilakantha Sastri : The Cultural Heritage of India, Vol. 4, p 64.

అతడే పరబ్రహ్మముగగూడ విశ్వసించి [1.2], 'స ఏక స్స ఏకో రుద్రః స ఈశాన స్స భగవాన్ స్స మహేశ్వరః స మహాదేవః' [4.2] అతడే ఏకమైనవాడు, అతడే రుద్రుడు, అతడే ఈశానుడు, భగవంతుడు, మహేశ్వరుడు, అతడే మహాదేవుడు అని శైవమున శివుని ముఖ్య నామముల నిట జిత్రించె నీ యుపనిషత్తు. పంచ మాధ్యాయమున పూర్వము రుద్రుని కన్వయింపబడియున్న నామముల వ్యుత్పత్యర్థముల ఆధర్వశిరము నిర్వచించినది. అందు 'ఏకో రుద్రః' అను పదమునకు అర్థమును వివరించుచు 'ఏకో రుద్రో న ద్వితీ యాయతస్థే తురీయ మిషం లోక మీశత ఈశనీయ రుజనీయః ప్రత్యఙ్ జనా స్తిష్ఠతి సంయగ స్యాన్తకాలే సంహృత్య విశ్వా భువనాని గోప్తాతస్మాదుచ్యత ఏకో రుద్రః' (5.2) భేదశూన్యడగు రుద్రుడే రెండవవానికొరకులేదు, యీ లోకమును అతడు పాలించు చున్నాడు. నియమించు శక్తిగలవాడతడు. సృష్టిశక్తి గలవాడు, సర్వాంతరుడై యుండును. యుగాంత కాలమున విశ్వములో భూత ముల నన్నింటిని ఉపసంహరించుకొని సంరక్షించును. అందుచేత నతడు రుద్రు డనబడునని ఉపనిషత్తు వివరించినది. అటులే ఈశాన శబ్దమును [5.3], భగవచ్ఛబ్దమును [5.4], మహేశ్వర పదమును [5.5], మహాదేవ నామమును [5.8], ని నిర్వచించి, 'త దేత ద్రుద్ర చరితం' [5.17] రుద్ర చరితమును ఉపనిషత్తు బోధించినది. అంత సమాప్తమున రుద్రధ్యానము నుపదేశించుచు, ఆ రుద్రుని బొందుడు అని ప్రబోధించుచు, నట్లు రుద్రు నుపాసించి అతని బొందుట 'వ్రతమేత త్పాశుపతం' పాశుపత వ్రతముగ విదితము

చేసినది. చివర భస్మధారణ ప్రాధాన్యతనుగూడ జిత్రించి, పాశుపత మతమునకు ప్రాతిపదికను ఏర్పాటు నీ యుపనిషత్తు గావించినట్లు దోచును. 'యో రుద్రో అగ్నౌ యో అప్స్వన్త ర్య ఓషధీర్వీరుధ ఆవివేశ, య ఇమా విశ్వాభూతాని చాక్లప్తే తస్మై రుద్రాయ నమో అస్తు' ఏ రుద్రుడు అగ్నియందును, జలమునందును, అభిమానియై యున్నాడో, ఏ రుద్రుడు. అంతరమున ఓషధులందును అంతటను వ్యాపించియున్నాడో, ఏ రుద్రుడు విశ్వభూతముల జక్కగ నిర్మించెనో, అట్టి రుద్రునకు నమస్కారము అని రుద్ర ప్రణామము లతో ఉపనిషత్తు సమాప్తమయ్యెను. ఈ విధముగ నీ యుపనిషత్తు పాశుపతవ్రత దీక్షాదులకు బునాదుల వైచి, శివనామముల నిర్వచించి, శైవోపనిషత్తులలో ప్రధాన స్థానము నలంకరించినది. కాని చిత్రముగ నిందు శివ శబ్దము అగోచరము.

శైవము లనబరగు యితర ఉపనిషత్తుల గొంత విచారించెదముగాక. అందు స్కందోపనిషత్తు శైవాద్వైతమును ప్రతిపాదించుచు, నా పరమాత్మయే 'జ్యోతిషాం జ్యోతిః స ఏవ పరమేశ్వరః' [4] అని వచించి, 'జీవశ్చివో శివో జీవః స జీవః కేవలః శివః' [5] అని నిశ్చయించి, వివరణములకై 'పాశబద్ధ స్తథా జీవః పాశముక్త స్సదాశివః' [7] పాశబద్ధుడు జీవుడు తద్విముక్తుడు సదాశివుడనియు, 'తుషేణ బద్ధో వ్రీహి స్యాత్ తుషాభావే తు తండులః, ఏవం బద్ధ స్తథా జీవః కర్మాభావే సదా శివః॥, [8] పొట్టుతో బద్ధమైనది ధాన్యముకాగ, పొట్టులేనిది

బియ్యమగురీతి, గర్మ బద్ధుడు జీవుడైయుండ, దన్నాశమున సదా శివు డగును అని జీవ, శివ అభేదత్వమును తెలిపినది. రుద్ర హృదయోపనిషత్తుగూడ మూర్వోపనిషత్తు భావములనే వివరించుచు, 'సర్వదేవాత్మకో రుద్రః సర్వే దేవాః శివాత్మకాః' (4) రుద్రుడు సర్వదేవతల సమష్టిస్వరూపము అని, సర్వదేవతలు శివాత్మకులు అని ప్రారంభించి, వ్యక్త ప్రపంచము ఉమారూపమనియు, అవ్యక్తము మహేశ్వరుడనియు [10], అంతరాత్మ బ్రహ్మమైయుండ, బరమాత్మ మహేశ్వరుడనియు, సర్వభూతములు విష్ణ్వాత్మకములనియు [13], 'కార్యం విష్ణుః క్రియా బ్రహ్మ కారణం తు మహేశ్వరః' [4] అని వచించి, రుద్రుడే యీ మూర్తిత్రయముగ దెలిపినది. విభిన్నత్వమున 'ధర్మో రుద్రో జగద్విష్ణుః సర్వజ్ఞానం పితామహః' [15] అని వాకొని, 'సర్వదేవాత్మకం రుద్రం నమస్కుర్యాత్ పృథక్ పృథక్' [24] సర్వదేవతా స్వరూపుడైన రుద్రునకు మరల మరల నమస్కారము చేయవలయునని ఆదేశించి, అవిద్యా గ్రంథుల నాశనముచే సనాతనరూపుడైన శివుని జెందగలమనియు, 'తదేతదమృతం సత్యం' అదియే అమృతపదము, అదియే సత్యమని నిశ్చయించి, ఘటాకాశ మఠాకాశములవలె జీవశివులకు అభేదమని తెలిపి, 'అద్వైతం పరమానందంశివం యాతి తు కేవలం' [47] అని పర్యవసానముగ బోధించి, అందుచే నిది 'బోద్ధవ్యం ముముక్షుభిః' (87) ముముక్షువులకు బోధింపదగినది అని శివాద్వైత వాదమును యీ యుపనిషత్తు సూచించినది. మైత్రేయ్యుపనిషత్తు

హృత్పుండరీక మధ్యమున పరమేశ్వరుని యునికి దెలిపి, అతడు పరమప్రేమ గోచరుడని వాకొని (1.8), మూఢమైన వర్ణాశ్రమా చారములచే నాతడు అసాధ్యము అనియు పలుకుచు (1.13), 'దేహో దేవాలయః ప్రోక్తః స జీవః కేవలః శివః' (2.1) దేహము దేవాలయ మనియు, అందున్న జీవుడు శివుడే అనియు అభిన్నత్వ మును ప్రతిపాదించి, అట్టి అభేదదర్శనమే జ్ఞానమనియు (2.2), అట్టి 'ద్వైతాద్వైతవిహీనోఽస్మి శివోఽన్యోఽహం' (3.4) ద్వైతాద్వైత వివర్జితమైనవాడను నేను శివుడను అను దృఢత్వమును అద్వైత స్ఫూర్తిని (3.8) న నెలకొల్పుటే యుపనిషత్తు. త్రిశిఖబ్రాహ్మ ణోపనిషత్తు 'సర్వమిదం శివ ఏవ విజానీః' (1) అని శివాద్వైత మును దెలిపి, 'సవికార స్తథా జీవో నిర్వికార స్తథా శివః' (12) అనియు, 'అహంకారాభి మానేన జీవః స్యాద్ధి సదాశివః' (16) అహంకారాభిమానము చేతనే సదాశివుడు జీవుడగును అనియు నీ యుపనిషత్తు అద్వైత ప్రతిపాదనము గావించినది.

పాశుపత బ్రహ్మోపనిషత్తు 'నమస్త యాగానాం రుద్రః పశుపతిః కర్తా' (1) అని సూచించి, రుద్రుడు తమోమాయాత్మకు డని, శివుడే పశుపతి యనియు, అతడే 'సాక్షిస్సర్వస్య సర్వదా' [7] సర్వకాలములు సర్వసాక్షి యని తెలిపినది. శరభోపనిషత్తు శివాధిక్యతను బోధించుచు, 'ఏక ఏవ శివో నిత్య స్తతోఽన్య త్సకలం మృషా। తస్మా త్పరిత్యజ్య ధ్యేయాన్ విష్ణ్వాదికాన్ సురాన్॥' [10] ఏకమైన శివుడే నిత్యుడు, అన్యములు మృష.

అందుచే విష్ణ్వాది దేవతల ద్యజించి ధ్యానింపనగును. 'స ఏకో రుద్రో ధ్యేయః సర్వేషాం సర్వసిద్ధయే' [7] సర్వసిద్ధి ఫల ప్రాప్తికై రుద్రుడే ఎల్లరకు ధ్యేయము అని నిశ్చయించినది. వరాహోపనిషత్తు 'నమో మహ్యం పరేశాయ నమస్తుభ్యం శివాయ చ' [2.35] అని నమస్కరించి, శివునకు, 'సత్యచిద్ఘన మఖండ మద్వయం సర్వదృశ్యరహితం నిరామయం యత్పదం విమల మద్వయం శివం తత్సదాహమితి మౌనమాశ్రయ (3.6) ఆ అద్వయ బ్రహ్మపదము శివంకరమని రూఢపరచి, అదియే జీవుడని దృఢ పరచినది. ఆ శివుడు 'శివో గురుః శివో వేదః శివో దేవః శివః ప్రభుః, శివోస్మ్యహం శివః సర్వం శివాద్యస్య న్నకించన॥' [4.32] సర్వము అని తీర్మానించినది. దత్తాత్రేయోపనిషత్తు 'ఓం నమః శివాయ' మంత్రమును ఉపదేశింప, బహ్వృచోపనిషత్తు శాంభవీవిద్యను బోధించినది.

బృహజ్జాబాలోపనిషత్తు శివశక్తుల ఐక్యము జెప్పి, 'శివశక్తి భ్యాం నాన్యత్ప మిహ కించన' (2.9) శివశక్తులచే వ్యాప్తము కాని దేవియు లేదని భస్మ రుద్రాక్షధారణ శ్రేష్ఠత్వమును, విధాన మును బోధించినది. భస్మజాబాలోపనిషత్తు బ్రహ్మ విష్ణు రుద్రుల ఏక స్వరూపముగ శివుని జిత్రించి, 'అద్వైతం నిష్కలం నిష్క్రియం శాంతం శివ మక్షర మవ్యయం, (2) అని అద్వైతము శివశంకరమని తెలిపి, అట్టి 'శివంనత్వా' అని శివునకు నమస్కరించినది. జాబాల్యుపనిషత్తు మహాదేవుడే దేవుడని నిశ్చయించి,

ఒకడు 'సర్వజ్ఞః సర్వేశ్వరః ఈశః పశుపతిః' అనియు దెల్పి, 'అహంకారావిష్టః సంసారీ జీవః స ఏవ పశుః' అని నిర్వచించి, 'తత్త్వమినిః ఇవ సర్వజ్ఞ ఈశ ఇపుపతిః' అని శైవమత కథావస్తుతమైన పశు, పాశ, పశుపతుల ప్రస్తావించినదీ యుపనిషత్తు జాబాలోపనిషత్తు పూర్వోక్త శతరుద్రీయాధ్యాయమును స్మరించి, దాని జపముచే నమృతత్వము గలుగునని (శ) చాగ్దాన మొసంగినది. రుద్రాక్ష జాబాలోపనిషత్తు రుద్రాక్ష మహాత్మ్యమును బోధించి, అద్దాని ధరింప నుద్బోధింప, 'సర్వసాక్షిస్వరూపాత్మైవ ఏవాస్మి కేవలః' (10.ం) సర్వసాక్షియు శివుడను నేనే అని ఆరూఢత్వమును జాబాలదర్శనోపనిషత్తు అందించినది. దక్షిణామూర్త్యుపనిషత్తు శివ ధ్యానము గావించి, అతని రూపమును వర్ణించి, ధ్యానించెను. ఈ విధముగ శైవవరములు నా యుపనిషత్తులు శైవమున దార్శనిక విచారణమునకు గొంచెముగ బునాదుల వైచినవి. ముఖ్యముగ పాశుపత సిద్ధాంతమునకు నివి మార్గదర్శికములైనట్లు స్పష్టము.

శివ, రుద్ర, ప్రస్తావనము యితర ఉపనిషత్తులలోగూడ నందందు గానబడును. కైవల్యోపనిషత్తు శతరుద్రీయమును స్మరించి, శుద్ధబ్రహ్మమును ధ్యానించుచు, 'అచింతమవ్యక్త మనంతరూపం శివం ప్రశాంతమమృతం బ్రహ్మయోనిం' (శ) అని అది శివ స్వరూపమైనదనియు వాకొని, చివరకు 'పురాత నోహం పురుషో హమీశం: హిరణ్మయోహం శివరూపమస్మి' (ం) జీవుడే శివుడుగ అద్వైతమును దెలిపియున్నది. అథర్వ శిఖోపనిషత్తు రుద్రుని

ప్రస్తావించి [1] 'త్రిమూర్తుల వర్ణముల వివరించుచు, రక్తపీత వర్ణము బ్రహ్మకును, విద్యుత్కాంతి విష్ణువునకును 'శుభాశుభా శుక్లా రుద్రదైవత్యా' [1] శుభా శుభమైన తెల్లనివర్ణము రుద్రునికి అని వచించినది. మహాదేవుడు సర్వవ్యాపియనియు [2], తన శ్రేయము నకై రుద్రుని ప్రార్థించినది (8). పైంగలోపనిషత్తు 'సర్వేశో మాయాలేశ సమన్వితో వ్యష్టిదేహం ప్రవిశ్య తయా మోహితో జీవత్వ మగమత్' [1] సర్వేశుడే మాయామోహితుడై జీవుడయ్యె నని వచించును. అంతయు ఈశ్వరాజ్ఞచే జరుగునని [2] ప్రపన్న తనుగూడ నీ యుపనిషత్తు చూపినది.

నారాయణోపనిషత్తు ప్రథమమంత్ర 'నారాయణాత్ రుద్రో జాయతే' [1] అని వాక్యమును, పురుషస్య విద్మహే మహాదేవస్య ధీమహి, తన్నో రుద్రః ప్రచోదయాత్, తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి, తన్నో రుద్రః ప్రచోదయాత్' [1.6] అను రుద్రగాయత్రీ మంత్రము నుపదేశించినది. అంత 'నిత్యో నారాయణః శివశ్చ నారాయణః' అని శివునిగూడ నారాయణునిగ వ్యక్తపరచి, దేవతలలో ప్రథముడు సర్వజ్ఞుడైన రుద్రుడని [3.3] బోధించి, 'శివాయ నమః, శివలింగాయ నమః, శర్వాయ నమః, శర్వలింగాయ నమః [3.16] అనురీతి శివస్మరణ, ధ్యానముల నా యుపనిషత్తు గావించినది. రుద్రునకు 'జ్యేష్ఠాయ నమః శ్రేష్ఠాయ నమః' (3.18) అని జ్యేష్ఠత్వ శ్రేష్ఠత్వములగూడ నన్వయించి 'నమో హిరణ్య బాహవే–పశుపతయే నమః' [3.22] అని రుద్రుని ధ్యానించినది.

'ఈశానః సర్వ విద్యానాం ఈశ్వరః సర్వభూతానాం–శివో మే అస్తు సదాశివోం' (3.21) అనియు శివత్వమును ఆ యుపనిషత్తు స్మరించినది. మరియు 'సర్వో వై రుద్రస్తస్మైరుద్రాయ నమో అస్తు' (3.24) 'నమోరుద్రాయ పశుపతయే స్వాహా' (3.37) 'ఈశః సర్వస్య జగతః ప్రభుః' (3.7) ఈశుడు, సర్వజగత్తునకు ప్రభువు అనియు స్తుతించి, నమస్కరించి, అంత్యమైన మరల 'నమో రుద్రాయ విష్ణవే మృత్యు ర్మే పాతు' (3.75) రుద్రునకు విష్ణువునకు నమస్కారము. నన్ను మృత్యువునుండి రక్షించెదరుగాక అని నారాయణోపనిషత్తు ప్రార్థించియున్నది.

మహోపనిషత్తు చిన్మాత్రమైన బ్రహ్మమును స్మరించి, అది 'శివం' [2.68] అని. అటులే 'శాశ్వతం శివం' (4.71) అనియు, 'సర్వం శాంతం నిరాలంబం వ్యోమస్థం శాశ్వతం శివం। అనామయ మనాభాస మనామక మకారణం॥' (5.45) అనియు, నా బ్రహ్మస్థితిని వివరించి, అందుగల 'శివ' పదమున కర్థమునకై 'శివ ఏవ న్వయం సాక్షిదయం బ్రహ్మ విదుత్తమం' [4.85] శివుడే ఆ బ్రహ్మము గ నిశ్చయించినది. ఈ యుపనిషత్తు శివునకు, మూర్తి త్రయమునకు విభిన్నత్వమును జూపుచు 'బ్రహ్మ విష్ణు రుద్రశ్చ సర్వా వా భూతజాతయః' [3.52] బ్రహవిష్ణురుద్రులు భూతముల నుండి జనించిరనియు, నభౌతిక మకారణుడు శివుడనియు పలంచి యున్నది. యోగతత్త్వోపనిషత్తు 'త్రియక్షం వరదం రుద్రం తరుణా దిత్య సన్నిభం' [82] అను మంత్రమున రుద్రుని ఉదయభాస్కరు

వర్ణమున రూపొందించి, 'బిందురూపం మహాదేవం వ్యోమాకారం సదాశివం। శుద్ధస్ఫటిక సంకాశం ధృత బాలేందుమౌళికం॥' [99] 'పంచవక్త్రాయుతం సౌమ్యం దశబాహుం త్రిలోచనం। సర్వాయుధ ధృతాకారం సర్వభూషణ భూషితం॥' [100] 'ఉమార్ధ దేహం వరదం సర్వకారణ కారణం॥' [101] అని మహాదేవుని రూప కల్పనమునుగూడ గావించి అనందించినది. యోగకుండలి ఉపనిషత్తు గూడ 'శివత్వమాప్నోతి నిర్ముక్తః సర్వ సంసృతేః' (20) అని వాగ్దాన మొసంగి, అట్టి శివు నారాయింపుమని 'శివం మత్వా సమారాధయేత్' [2.18] ప్రబోధించినది

నారద పరివ్రాజకోపనిషత్తు 'సర్వాంగమయః శివః' [8.2] అని నుతించి, పురాణమైనవాడును, పురుషోత్తముడును సర్వదేవత లకు నుపాస్యమైనవాడును, అవ్యయుడును 'శివాచ్యుత' [8.17] అని శివుని స్మరించి, 'పరాత్పరం యన్మహతో మహాంతం స్వరూప తేజోమయ శాశ్వతం శివం' [8.18] అని పరాత్పరునే శివునిగ విశ్వసించెను. నిరాలంబోపనిషత్తు 'అనాద్యనంతశుద్ధం శివం శాంతం నిర్గుణం ఇత్యాది వాచ్యం అవిద్యాచైతన్యం బ్రహ్మ' అని వచింప, ధ్యానబిందూపనిషత్తు 'సర్వవేదమయం శివః' [88] అనియు, నాద బిందూపనిషత్తు 'తతః పరతరం శుద్ధం వ్యాపకం నిర్మలం శివం। సదోదితం పరంబ్రహ్మ జ్యోతిషాముదయో యతః॥' (17) అంతట శుద్ధమును వ్యాపకమైనదియు, నిర్మలమైనదియు, శుభంకరమునై పరం బ్రహ్మము సర్వ జ్యోతుల కాధారమైయున్నది అనియు, అతీంద్రియం

గుణాతీతం మనోలీనం యదాభవేత్। అనూపమం శివం శాంతం యోగయుక్తం సదా విశేత్॥' (18) అనియు నా బ్రహ్మముయొక్క-శివత్వ శాంతత్వ లక్షణముల సూచించియున్నది. శుకరహస్యోపనిషత్తు మహేశ్వరుఁడు 'యో వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతే చ ప్రతిష్ఠితః। తస్య ప్రకృతిలీనస్య యః పరః స మహేశ్వరః॥' (2.18) వేదములకు ముందుండి, వేదాంతములచే బ్రతిష్ఠితుడై సర్వ లయానంతరముగూడ నున్నవాడు ఆని నిర్వచించినది. మంత్రికోపనిషత్తు 'కాలః ప్రాణశ్చభగవాన్ మృత్యుః శర్వో మహేశ్వరః। ఉగ్రో భవశ్చ రుద్రశ్చ .... (12) అనుచు రుద్ర నామముల మాత్రము క్రోడీకరించినది. నృసింహపూర్వతాపిన్యుపనిషత్తు 'ఋతం సత్యం పరంబ్రహ్మ పురుషం కృష్ణ పింగళం। ఊర్ధ్వరేతం విరూపాక్షం శంకరం నీలలోహితం। ఉమాపతిం పశుపతిం పినాకీ హ్యమితద్యుతిం। ఈశానం సర్వవిద్యానా మీశ్వరం సర్వభూతానాం....'(1.8) అను మంత్రమున శంకరు నామమును జూపి, ఆతని లక్షణముల వివరించినది. బ్రహ్మబిందూపనిషత్తు బ్రహ్మ నిర్వచనముపకై 'నిర్వికల్ప మనంతం చ హేతుదృష్టాంతవర్జితం। అప్రమేయ మనాద్యం చ జ్ఞాత్వా చ పరమం శివం॥' (9) ఆ లక్షణము లతో సహా శివత్వమును జూపియున్నది. ఋ విధముగ శాండిల్యోపనిషత్తు 'జ్ఞానం జ్ఞేయాత్మకం శివం' (1.7.34) 'ఆకాశ వత్సర్వగతం సుసూక్ష్మం. 'శివం ప్రశాంతం అమృతం తత్పరం చ బ్రహ్మ' (2) ఆని శివ శబ్దము నుపయోగించినది. 'నమస్తుభ్యం పరేశాయ

నమో మహ్యం శివాయ చ' (82) అని సన్న్యాసోపనిషత్తు వచింపఁ 'అథ శైవపదం యత్ర తద్బ్రహ్మ తత్పరం' (20) శైవపద మున్న ప్రదేశము బ్రహ్మపరముగ నవ్వయమని కుండికోపనిషత్తు వాదించును. ఆత్మోపనిషత్తు 'ఆత్మ సంజ్ఞః శివః శుద్ధ ఎక ఏవా ద్వయః సదా' (1) ఆత్మ సంజ్ఞికము శివుఁడు అని వాకొన, యతులచే యజ్ఞములచే యోగులచే, గామింపబడు ఏకో దేవః శివ రూపీ' (1) అనియు, నతడు నిరంజనుడు అనియు చెలిపి, శర్వుడే సర్వజగత్తునకు 'విధాతా ధర్తా హర్తా' (15) అనియు నన్వయించి, 'ఓం నమః శివాయేతి యాజుష మంత్రోపాసకో రుద్రత్వం ప్రాప్నోతి, కల్యాణం ప్రాప్నోతి' (4) యజుర్వేదాంతర్గతమైన 'ఓం నమః శివాయ' అను మంత్రము ఉపాసించువాడు రుద్రత్వమును పొందును. కళ్యాణమును అందుకొనును అని ప్రతిజ్ఞ జేసినది. పంచబ్రహ్మో పనిషత్తు 'శంభో ర్మహాదేవం జగద్గురుం' అని శంభుని కుపదేశ కర్తవ్యమును సూచించి, దహరాకాశ మధ్యమున మన్నవాడే 'స శివః సచ్చిదానందః సోన్వేష్టవ్యః ముముక్షుభిః' [35] సచ్చిదానందుడైన శివుడు. అతడే సర్వ ముముక్షువులకు అన్వేషింపదగినవాడు అని ప్రకటించెను. 'రుద్రారాధన తత్పరుడు' [2] బ్రహ్మలోకమును పొందునని అమృతనాదోపనిషత్తు వచించెను.

ఈ విధముగ సర్వోపనిషత్తులు రుద్ర-శివుని అనేక విధములుగ స్మరించి, వివరించి, వర్ణించి, ఆరాధించి, అందే లయించియుండుట గాంచియున్నాము. అతఃపూర్వము వేదభాగములలో నేర్పడని బ్రహ్మ

విష్ణు మహేశ్వరులు యిందు సుస్పష్టముగ మూర్తీభవించి యున్నారు. అందును, శివత్వమునకు మూర్తిత్రయమున గల రుద్రాది శబ్దము లకును విభిన్నత్వము విస్పష్టముగ గోచరము. సదాశివత్వము పర బ్రహ్మపరముగ సన్వయింపబడియుండుట గాననగును. కాని రుద్రుడు ఒక్కొక్క స్థానమున మూర్తిత్రయములో నొకవిగను, ఒక్కొక్క చోట సాక్షాత్ పరబ్రహ్మముగను సన్వయింపబడి యుండుటయు గాంచదగును.

ఋగ్వేదములో సభావమై యజురాది వేదముల సూచింపబడిన ఉమాశక్తి శివునకు అర్ధంగిగ నుపనిషత్తులు నిస్సంకోచముగ బ్రకటించినవి. కేనోపనిషత్తులో సూచింపబడిన ఉమా, శివసతి అని విదితము కాదు. కాని, కాలాంతరమున నైయుండనోపు. కొన్ని యుపనిషత్తులలో నుమ ప్రముఖ స్థానమును అధిష్ఠించి సృష్ట్యాదిక సర్వ కార్యములకు గర్భత్వముల దానే స్వీకరించి, అతని అవినా భావరూప శక్తియై విరాజిల్లియున్నది. రంగనాథానంద స్వామి వచనములలో In symbolic language of popular Hinduism, Sakti is the wife of Siva, and both are looked upon as the parents of the whole universe. This idea Siva and Sakti as the father and mother of the universe has inspired poets and philosophers, artists and mystics, saints and devotees in India for hundreds of years 108 సార్వజనీనమైన హిందూమతమున సాంకేతిక పరిభాషలో శక్తి

108. Swami Ranganadhananda : Prabuddha Bharata, 1959, p 109.

శివునకు భార్య అగును. వారిరువురు విశ్వమానకు జనకజనకులుగ బరిగణింప బడుదురు. ఈ భావము కవులను తత్త్వవేత్తలను, చిత్ర కారులను మౌనులను జ్ఞానులను భక్తులను అనేక వందల సంవత్స రములనుండి ఉత్సాహపరచుచున్నది. 'చాంపేయ గౌరార్ధ శరీరకాయై కర్పూర గౌరార్ధశరీరకాయ' ఆమె సువర్ణవర్ణమున నుండ, పతడు కర్పూర శుక్ల వర్ణమున ప్రకాశించును. 'అంభోధర శ్యామల కుంతలాయై తడిత్ప్రభాతామ్రజ జటాధరాయ' వినూత్న శ్యామల మేఘవర్ణమున నామె కుంతలములుండ, పతని జటాజూటము విద్యుల్లత వర్ణమున దేజరిల్లును అని అర్ధనారీ నటేశ్వర స్తోత్ర పాఠము. His Parasakti Uma lends veriety, colour, beauty, glory and grandeur to Siva's form and is the very core of His being, the very essence of His nature, the very basis of His existence 109 అతని పరాశక్తి ఉమాదేవి, అతని స్వరూపమునకు నానాత్వము, సౌందర్యము, తేజస్సు, కీర్తి, మహత్తుల నొసంగెను. ఆమె అతని యునికికే మూలాధారము. అతని స్వభావమునకు సారము, అతనికే ఆధారము, అని ఆగమ శాస్త్ర వచనముగ ఆచార్య రొమా చౌధురి వచనములు. ఈ విధ ముగ కాలాంతర జన్యమైన శైవమత సిద్ధాంతముల కాధారమైన శక్తియు బరిణమించి, శివునితో నీ యుపనిషత్తుల నైక్యమై, అవి గా భావ సంబంధమున నెలకొని, అయినను దన ప్రత్యేకతను విశిష్టత్వ మును బ్రదర్శించుచు నున్నదని గ్రాహ్యము.

109. Dr. Roma Chaudhuri: Prabuddha Bharata, 1960, p 418.

శివుడు - పురాణములు

'బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ వాయవీయం తథైవ చ। భాగవతం నారదీయం మార్కండేయం చ కీర్తితం॥ ఆగ్నేయం చ భవిష్యం చ బ్రహ్మవైవర్త లింగకే। వారాహం చ తథా స్కాందం వామనం కూర్మసంజ్ఞికం॥ మాత్స్యం తత్ గారుడం తద్వద్బ్రహ్మాండాఖ్యమితి త్రిషట్' అనునది భగవాన్ వ్యాస ప్రణీత మైన అష్టాదశ మహాపురాణములని ప్రతీతి. ప్రాచీన చారిత్రమును అభివ్యక్తము గావించు గ్రంథము పురాణమని నిర్వచనము. ఈ పదునెనిమిది మహాపురాణములలో 'కథ్యతే దశభిర్విప్రాః పురాణైః పరమేశ్వరః' (స్కాంద. 1.1శి) అనుచందము శైవ, వారాహ, మాత్స్య, భవిష్య, లింగ, బ్రహ్మాండ, మార్కండేయ, కౌర్మ, వామన, స్కాందములను పురాణదశకము శివపరములై యున్నవి. అనగా అష్టాదశ మహాపురాణములలో నధిక సంఖ్య శివపరముగ రూపొంది, సర్వదేవతాగణమునకు నితడే మహాదేవుడను అధిక్యతను జాటుచున్నవి. వైష్ణవ, భాగవత, నారదీయ గారుడములు అను పురాణ చతుష్టయము విష్ణుపరములు. బ్రాహ్మ పాద్మ పురాణము లుభయాత్మకములు. బ్రహ్మవైవర్తము ఆదిత్యపరము. ఆగ్నేయము అగ్నిపరముగ నిర్మింపబడినది. అందుచే పురాణకర్త యయిన వ్యాస భగవానుని దృష్టిలో శివుడే పరమాత్మ యనియు, నాతడే మహా దేవుడు, తారణోపాయమని విశదము. ఈ విషయము నిస్సందేహ ముగ నిర్వివాదముగ వ్యక్తము.

కాని పురాణములు బహువిధ సిద్ధాంతముల కాకరమై పరస్పర విరుద్ధములై, స్వపర విభేదమునకు లొంగి, ఆత్మస్తుతి పరనిందల కాలవాలములై యుండుటయు గాననగును. ఆ యా పురాణ తాత్పర్యమున నే దైవము ప్రధానమో ఆతని ఆకసమునకు ఎత్తి, అన్య దేవతల నాతని భక్తులుగను, సేవకులుగనుగూడ జిత్రించుట సామాన్యము. అట్టి దృక్పథము కాలక్రమమున ననేక వాదవివాదములకు గురియై, పరస్పర నిందాములకును బోరాటములకును గారణముగనై, కాలాంతర వీరశైవ, వీరవైష్ణవ, మతములకు అవకాశ మొసంగియుండుటయు గాంచదగును.

అంతియగాక, బరదైవములగూర్చి రచించిన పురాణగ్రంథ ములు దామసికములుగను, స్వదేవతా సంబంధ పురాణములను సాత్త్వికములుగను విభజించి దూషించుటయు గాన నగును. ఆ తామస పురాణ వచనముల బరవాదు లప్రమాణములుగ వాదించు టయు విచిత్రము. అటులైనచో 'ఇతిహాసపురాణాని పంచమం వేద మీశ్వరః సర్వేభ్య ఏవ వక్త్రేభ్యః స సృజే సర్వదర్శనః' (భాగ.3.12.39) పంచమ వేదమగు ఇతిహాస పురాణములను సర్వ ద్రష్టయగు పరమేశ్వరుడు సర్వముఖములనుండి సృజించెనని తెలియ బడుటచే, నీ పురాణములు అన్నియు సమానముగ ప్రామాణికములని గ్రాహ్యము. మరియు బరమర్షి భగవాన్ వ్యాసునిచే నిర్మితములై న అష్టాదశమహాపురాణములలో గొన్నిమాత్రము తామసికములై అప్ర మాణములు ఎట్లగును? ఈ భావమును సమర్థించుచు బద్మపురాణము

'బ్రాహ్మం మూర్ధా హరేరేవ హృదయం పద్మ సంజ్ఞితం। వైష్ణవం దక్షిణో బాహుశ్శైవం వామే మహేశితుః॥ ఊరు భాగవతం జ్ఞేయం నాభిస్థ్యా న్నారదీయకం। మార్కండేయం చ దక్షాంఘ్రిర్వామో హ్యాగ్నేయ ముచ్యతే॥ భవిష్యం దక్షిణే జానుర్విష్ణురేవ మహాత్మనః। బ్రహ్మవైవర్త సంజ్ఞాతం వామజాను రుదాహృతం॥ లైంగంతు గుల్ఫకం దక్షం వారాహం వామ గుల్ఫకం। స్కాందం పురాణం లోమాని త్వగస్థ వామనం శ్రుతం॥ కౌర్మం పృష్ఠం సమాఖ్యాతం మాత్స్యం మేదః ప్రకీర్త్యతే। మజ్జా తు గారుడం ప్రోక్తం బ్రహ్మాండం చాస్థిగీయతే॥' (పద్మ. 1.62) బ్రాహ్మము విష్ణుమూర్తికి శిరస్సనియు, పాద్మము హృదయమనియు, వైష్ణవము దక్షిణ బాహువు, శైవము వామబాహువు, భాగవతము ఊరువులు, నారదీయము నాభి, మార్కండేయము దక్షిణాంఘ్రి, ఆగ్నేయము వామ పాదము, భవిష్యము దక్షిణ జానువు, బ్రహ్మ వైవర్తము వామ జానువు, లైంగము దక్షిణ గుల్ఫము, వారాహము వామ గుల్ఫము, స్కాందము లోమములు, వామనము చర్మము, కూర్మము పృష్ఠ భాగము, మాత్స్యము మేధస్సు, గారుడము మజ్జ, బ్రహ్మాండము అస్థి యనియు నివ్విధముగ శ్రీహరి పురాణములనే అవయవములుగ గల వాడుగ నిష్పక్షపాతముగ జిజ్ఞాసించినది. అట్టిదో వీనిలో వేని ద్రోసిరాజనుట? కాన, అన్నియు సమ ప్రామాణ్యములే అని స్పష్టము. అందుచే 'సాత్వికా మోక్షదాః ప్రోక్తా రాజసా స్స్వర్గదా ఖ్యాః, తదైవ తామసా దేవి నిరయప్రాప్తి హేతవః॥' సాత్విక పురాణములు మోక్షదములు, రాజసములు స్వర్గప్రాప్తి హేతువులు, తామస

పురాణములు వరకమును బొందించును అను పద్మ పురాణవాక్యము కల్పితము అనియు బండితుల నిర్ణయము.

ఇంతదనుక శైవపురాణములు పదియు తామసము లనియు, వైష్ణవములు సాత్వికములనెడి వాదమును సమీక్షించి యున్నాము. అటులే 'దశ చైవ పురాణాని సాత్వికాని విదుర్బుధాః। తామసాని తు చత్వారి వైష్ణవాని ప్రచక్షతే॥' (స్కాంది) శివ పురాణ దశకము సాత్వికములై యొప్పు, వైష్ణవ పురాణ చతుష్టయము తామసములు అని స్కాందపురాణము పెల్లడించినది. కాని యీ వాదముగూడ పూర్వ వాదమువలె అసమంజసము, అనాదరణీయము. ఇదియు గల్పితవచనమై విష్ణుద్వేషులచే నందు ప్రక్షిప్తములుగ నిష్పక్షపాత పండితవర్గ సముచిత అభిప్రాయము. అష్టాదశ పురాణము లన్నియు ప్రామాణికములే యనియు సర్వాంగీకారము.

పురాణాంతర విషయముల పరిశీలించినచో స్వోత్కర్షయు పరనిందయు గోచరము శైవపరములు శివుని ప్రధాన దైవముగ నిర్మించి. విష్ణ్వాది అన్యదైవముల శివారాధకులనుగ చిత్రించును. అటులే వైష్ణవములు శివబ్రహ్మల నపధానమొనరించి, విష్ణుభక్తు లనుగ రూపొందించును. ఈ విధానము సామాన్య పఠితలకు గొంత గలవరమును, సంశయములను గలుగజేయును. అంతియగాక, గొన్ని సందర్భముల నసహ్యము గూడ గలుగును. కాని, అట స్వీయ దైవమునకు శ్రేష్ఠత్వముల గల్పించి, భక్తుల భక్తి నినుమడింపజేసి,

సంపూర్ణ ప్రపత్తికి మార్గగాములగుటకై నా రచన లుపయుక్తము లగుటకు మహర్షులు రచించిరని గ్రహించినచో నెట్టి బాధయు గానరాదు. రచనముల నతిశయోక్తులొక యలంకారముగాన శైవపర పురాణములు శివతత్పరతకు దోహదకారులనియే గ్రహింపవలయుగాని విష్ణు, బ్రహ్మ ద్వేషపూరితములని తీర్మానింపరాదు. అటులే వైష్ణవములు శివనిందాపూర్వకముగాక, విష్ణుభక్తి ప్రపూరితములు అని గైకొనుటుచితము. ఈ తాత్పర్యమున మాత్రమే యీ పురాణములలో ననేక గాధలు ఘట్టములు అల్లబడి, ఆ యా యిష్టదేవతల సంస్తుతించుచు. గ్రంథములు నిర్మింపబడినవి. ఆ యా దేవతల మాహాత్మ్య ప్రకటనార్థము అన్య దేవతాదుల రంగమున దింపి, యిష్టదైవ శ్రేష్ఠత్వమును బ్రతిపాదించుట జరుగుచున్నది. అందుచే నన్యదైవములు గించపరచినట్లు గోచరముగాని, అసలు ముఖ్య తాత్పర్యము అన్య దేవతాగణముల నవమానించుట కాదని విశాల హృదయముల, నా గాధల అంతరార్థముల గ్రహింపవలెను. భక్తుల చిత్త లక్ష్యము కారకుమాత్రమే అట్లు నిర్మితములని మరల నెరింగెదముగాక.

ఈ విషయమును దీర్ఘదృష్టి నమాలోచించి, శివానంద సర్వస్వతీ స్వామి, What is the inner meaning of all the Saiva allusions about Vishnu worshipping Siva and all the Vaisnava allusions about Siva worshipping Vishnu? 110 విష్ణువు శివుని ఆరాధించుట, శివుడు విష్ణువు నర్చించుట యను

110 Swami Sivananda Saraswati : Lord Siva and His Worship, p 106.

సూచనల కంతరార్థమేమి? అని ప్రశ్నించి, The lower Siva must take Narayana the Parapara or Paramjyoti as his superior. The lower Vishnu must take Siva, Paramjyoti or Parapara as his superior. The higher Vishnu and higher Siva are identical. They are inferior to Para the Highest 110 అపర శివుడు పరాపరుడని పరంజ్యోతి యనబడు నారాయణుని అధికునిగ బరిగణింపవలెను. అటులే అపర విష్ణువు పరాపరుడనియు పరంజ్యోతియనియు నాబడు శివుని అధికునిగ జూడవలెను. వర శివవిష్ణువు లేకమే యగుదురు. వీరిరువురను పరమునకు తక్కువవారే అని సమాధానమును చెప్పికొనెను. అనగా అంతస్థ భేదమున నిరువురు శివులు నిరువురు విష్ణువులు గలరనియు, నందు ప్రథమ అంతస్థున నున్నవాడు పై అంతస్థువాని నధికునిగ వ్యవహరింపవలయుననియు నిట గ్రాహ్యము.

అందుచే పురాణముల శైవపరములైన గాథలు అనేకములున్నను, వానిద్వారమున నే సిద్ధాంతము ద్యోతకము కాకుండుటచే నిట నాయా కథల నిందు ప్రస్తావించుట లేదు. పురాణములలో శివుడు భిన్న భిన్న సంఘటనములలో నిరికి, చలించి, నొక్కకచో తన వ్యక్తిత్వమును గోల్పోవ, గొన్ని ప్రదేశముల దన గొప్పదనమును గాపాడుకొనుటయేగాక నినుమడింపచేసికొనును. పూర్వ వేదోపనిషత్తుల సూచింపబడని అసంఖ్యాక సంశయాస్పద విషయములు అతనికి గల్పింపబడినవి అతడు అసురగణములతో

110. Swami Sivananda Saraswati : Lord Siva and His Worship, p 106.

యుద్ధముల గావించును, తనకు సహాయముగ షణ్ముఖ వీరభద్రాదుల సృజించును. ఉమాదేవినేగాక, వివిధ రూపముల విమోహితుడై వివాహముల గావించుకొనును. భక్తుల దపస్సునకు మెచ్చి, అనివార్య ప్రమాణకర వరములగూడ నొసంగునంతటి మంచితనమును ప్రకటించి, భోళాశంకరుడని కీర్తిగాంచును. ఒక్కొక్కచో మూర్తిత్రయములలో నొక్కడై విరాజిల్లి, వారిలో న్యూనాధిక్యతలకు బాలై, పరియొకచో బ్రిమూర్తుల కాధారభూతమైన పరమేశ్వరుడై వారినే నియమించి శాసించును. మరియు గొన్ని ఘట్టముల నా శివుడు సాక్షాత్పరబ్రహ్మమై ఎల్లరికందరానివాడై అనిర్వాచ్యుడై, శుద్ధ పారమార్థిక వ్యవస్థలో నుండిపోవును. కైలాసగిరిపై ఉమాసతితో సరస సల్లాపముల గడుపు శంకరుడు, ఆ ఉమాదేవిని తన శరీరములో నర్ధభాగమున లయిమొనర్చి, అంత నా దేవిని ప్రత్యేక వ్యక్తిత్వము లేని శక్తినిగ బరిణమింపజేసి, తనయందే అప్రత్యక్ష రూపముగ లీనము గావించుకొనును. అప్పుడాయమ ఎవ్విధముగమ ప్రత్యేకత లేక దన యునికిని సృష్టాయి కర్మలచే ననుమాన ప్రమాణము ననుసరించి స్పష్టపరుపగలుగుచుండును. ఆ సమయములు, పూర్వము యుద్ధములగూడ గావించిన శివుడు, సంపూర్ణ అసంగత్వమున, సర్వకార్యముల కతీతుడై, సర్వకారణత్వమునకుగూడ బరుడై, ఇంద్రియములకేగాక బుద్ధికిగూడ అగ్రాహ్యుడై సదాశివుడై యొప్పారును. ఈ విధముగ పురాణముల శంకరుడు అతి స్థూలము నాబడు ప్రాపంచిక విషయములనుండి అతి సూక్ష్మ పారమార్థిక సత్యమైన పరబ్రహ్మమువరకు వివిధ పరిణామముల ననుభవించి సర్వతోముఖ

సర్వవిధ ముముక్షుకోటికి, సాధకులకు, ఆ యా స్థానముల నాదర్శ ముగ, నారాధ్యముగ, సాధ్యముగ, ప్రదర్శించును. అట్టి సర్వోప యుక్త దైవము శివేతరముగ లేదనుట స్పష్టము. అట్టి మహాదా శయమును వ్యక్తపరచువా డితర దేవతలలో నభావము. అట్లు పురాణములలో రుద్ర-శివ పరికల్పనము సర్వతోముఖమై, సర్వా కర్షణీయమై, సర్వవిధ సాధకోపయుక్తమై పెలుగొందుట సుస్పష్టము. శైవమత సిద్ధాంతములకు ప్రాతిపదికలు పురాణముల నెక్కుడుగ నేర్పడినట్లు విదితము.

శివ నామావళి

మహాదేవ విరూపాక్ష గంగాధర మృడాఽ వ్యయ। ఇత్థం వదంతి యే విప్రా తే కృతార్థా న సంశయః॥' (14 అ) ఈ నామ ములనే ద్విజులు వచించెదరో వారు కృతార్థులనుటలో సందియము లేదని బృహన్నారదీయ పురాణ వాక్యము. 'భవాయ దేవాయ నమః। శర్వాయ దేవాయ నమః। ఈశానాయ దేవాయ నమః। పశుపతయే దేవాయ నమః। రుద్రాయ దేవాయ నమః। ఉగ్రాయ దేవాయ నమః। భీమాయ దేవాయ నమః।' అని మహన్యాసము శివనామములను స్మరింప, శివమహిమ్న స్తోత్రము, 'భవాయ క్షితిమూర్తయే నమః। శర్వాయ జలమూర్తయే నమః। ఉగ్రాయ తేజోమూర్తయే నమః। రుద్రాయ వాయుమూర్తయే నమః। భీమాయాకాశ మూర్తయే నమః। మహా దేవాయ సోమమూర్తయే నమః। పశుపతయే యజ్వమూర్తయే నమః। ఈశానాయ అర్కమూర్తయే నమః।' (28) అని ఎనమండుగురు శివులను స్తుతించి ఏకముగ ప్రార్థించియున్నది.

కాని యీ నామములన్నియు మూర్వోక్తముగ యజుర్వేదీయ శతరుద్రీయమున రూపొంది, కాలాంతర గ్రంథముల కాధారములై యున్నవి. భాష్యకర్త నీలకంఠాచార్య వచనములలో, 'భవ శర్వేశాన పశుపతి రుద్రోగ్ర భీమమహాదేవాభిధా నాష్టక స్యాధికరణం వాచ్యం బ్రహ్మ' (బ్ర.సూ.భా.1.1.2) భవ శర్వ ఈశాన, పశుపతి, రుద్ర ఉగ్ర, భీమ, మహాదేవ. అష్టనామములు బ్రహ్మవాచకములని భాష్యమున వచించి, 'భవ శివ శర్వ పశుపతి పరమేశ్వర మహాదేవ రుద్ర శంభు ప్రభృతి పర్యాయవాచక శబ్ద.... (బ్ర.సూ.భా.1.1.1) ఆ పద ములు బాహ్యమున కన్యార్థ గోచరములై యున్నను, అవి యొకే బ్రహ్మమునకు పర్యాయ పదములని వాకొని యున్నాడు.

అయినను ఆ యా శబ్దములకు ప్రత్యేక వ్యుత్పత్తి అర్థము లుండుటచే వాని అన్వయము నా యా మూర్తులకు ఉచితములగుటచే వాని గ్రహించుటయు సమంజసము. ఆ యా నామముల రుద్ర పరముగ అర్థాన్వయములతో నుపయోగించిన రుద్రాధ్యాయమునకు భాష్యకారుడైన సాయన మహాశయుడు ఆ యా పదములకు అన్వయార్థముల జూపియున్నాడు. 'శివతమా శివం' (1 అనువాక. 2. మం) 'శివతమా శాంతతమా శివం శాంతం' (సాయన భాష్య) 'నీలగ్రీవః' (1.8) 'రుద్రో నీలగ్రీవః కాలకూటధారణేన నీలవర్ణ గ్రీవ యస్యాసౌ నీలగ్రీవః' (సాయన) కాలకూటవిషమును ధరించు వలన నీలకంఠమేర్పడుటచే నీలగ్రీవుడు రుద్రుడు. 'భగవో' (1.10 భగవో భగవాన్ పూజావాన్ మహదైశ్వర్య సంపన్నరుద్ర

(పాయవ) పూజావంతుడై మహదైశ్వర్య వంతుడు రుద్రుడు భగ వంతుడు. 'కపుభాయ' (8.2) 'కపుభ సదృశాయ ప్రధానభూతాయ' అండమువలె ప్రధానభూతుడు రుద్రుడు 'నమో భవాయ చ రుద్రాయ చ' (5.1) 'భవంతి ప్రాణినోఽస్మాదితి భవ। రుత్ రోదన హేతుభూతం దుఃఖం ద్రావయతీతి రుద్ర।' ప్రాణులలో మండుటచే భవుడుమ, రోదన కారణమైన దుఃఖమును బోగొట్టువాడు రుద్రుడు. 'నమః శర్వాయ చ పశుపతయే చ' (5.2) 'శృణాతి హినస్తి పాపమితి శర్వ।' పశుసమానాజ్ఞానిన। పురుషాన్పాలయతీతి పశుపతి।' పాపములను హీనపరచువాడు శర్వుడు, పశుసమానులై అజ్ఞులైయున్న పురుషుల పాలించువాడు పశుపతి. 'శితికంఠాయ' (5.3) 'శితి' శ్వేత వర్ణోఽవశిష్ట। కంఠప్రదేశే' కంఠ ప్రదేశమున శ్వేతవర్ణము గలవాడు శితికంఠుడు. 'కపర్దినే చ వ్యుప్తకేశాయ' (5.4) 'జటా జూటోఽస్యాస్తీతి కపర్దీ। ముండితకేశ। వ్యుప్తకేశ।' జటాజూటధారి కపర్ది, కేశముల ఖండించుకొనినవాడు వ్యుప్తకేశుడు. 'సోమాయ చ' (8.1) 'ఉమయా సహవర్తత ఇతి సోమ।' ఉమాసహితుడై యుండుటచే సోముడు. 'శంగాయ చ పశుపతయే చ' (8.3) 'శం సుఖం గమయతి ప్రాపయతీతి శంగ।' పశూనాం పాలయితా పశుపతి।' సుఖమును ప్రాపకము చేయువాడు శంగుడు. పశుపాలకుడు పశుపతి. 'ఉగ్రాయ చ భీమాయ చ' (8.4) 'విరోధినో నాశయితుం క్రోధయుక్త। ఉగ్ర।' దర్శన మాత్రేణ విరోధినోభయహేతు భీమ।' విరోధి నాశనమునకై క్రోధయుక్తుడు ఉగ్రుడు. చూచినవెంటనే విరోధులు భయపడుటచే భీముడు. 'తారాయ చ' [8.8] 'తార।

ప్రణవప్రతి పాద్యః॥' ప్రణవస్వరూపుడై సంసారసాగరమునుండి తరింపజేయువాడు. 'శంభవే చ' [8 9] 'శం సుఖం భావయత్యుత్పా దయతీతి వా శంభుః' సుఖమును గలిగినవాడు లేక జనింపచేయు వాడు శంభువు 'శంకరాయ చ' [8 10] 'ప్రియాది రూపేణ శం లౌకికసుఖం కరోతీతి శంకరం:' లౌకికసుఖమును నిడువాడు శంకరుడు. 'శివాయ చ శివతరాయ చ' [8.11] 'శివః కల్యాణరూపః స్వయం నిష్కల్మషః అతిశయేన శివతరః' స్వయముగ నిష్కల్మషుడై కల్యాణరూపుడు శివుడు, అనుచందము అందందు ఉపయుక్త శబ్దము లకు భాష్యకారుడు సాయనాచార్యుడు నిర్వచనముల నొసంగియున్నాడు.

వానికే బ్రహ్మసూత్రభాష్యకర్త నీలకంఠాచార్యుడు నిర్వచన ముల నొసంగెను. 'సర్వత్ర సదా భవతీతి భవ శబ్దవాచ్యం' (బ్ర.సూ.భా. 1.1.2) సర్వత్ర సదా యుండుటచే భవుడు. 'శర్వ శబ్దేన శృ హింసాయా మితి ధాత్వర్థన కాశాత్ సకల సంహర్తృ బ్రహ్మ ప్రతిపాద్యతే' (1.1.2) సర్వ సంహారకుడు శర్వుడు. 'నిరుపాధిక పరమైశ్వర్య విశిష్టత్వా దీశానశబ్దవాచ్యం బ్రహ్మ (1.1.2) పరమేశ్వరత్వము గలుగుటచే ఈశానుడు. 'పరతేజోభి రసహిభవనీయ త్వాత్ ఉగ్రశబ్ద వాచత్వం బ్రహ్మణః' (1.1.2) పరప్రకాశముచే ప్రకాశింపబడనివాడు ఉగ్రుడు. 'నియామకత్వేన నిఖిల చేతనభయ హేతుతయా భీమ శబ్దాభిధేయం బ్రహ్మ' (1.1.2) నియంతయై సకల చేతనములకు భయహేతువుగాన భీముడు. 'మహత్వేన దీవ్య మానతయా మహాదేవ ఇత్యుచ్యతే శివః' (1.1.2) మహత్వముచే

ప్రకాశించువాడు మహాదేవుడు. 'ఈశ్వర స్యేశిత వ్యాపేక్షితయా పశుపతి శబ్దవాచ్యం బ్రహ్మ' (1.1.2) పాలకత్వమున పశుపతి. ('శివాభిధేయం పరబ్రహ్మ' (1.1.4) అని నీలకంఠా చార్యుడు తెలిపి, శివశబ్దవాచ్యం వస్తుకారణత్వేన సకల పూర్వభావి బ్రహ్మేతి విజ్ఞాయతే' (1.1.3) వస్తువుల కారణము కావుటచే సకలములకు ముందున్నవాడు బ్రహ్మము అని శివ శబ్దమునకు భావము అనియు నిర్వచించెను. నీలకంఠుడే 'నిరస్త సమస్త దోష కళంక నిరతిశయ మంగళాధారత్వం హి శివత్వం' (1.1.4) అనియు శివ నిర్వచనము గావించెను. పై విధముగ నీలకంఠాచార్యుడు ఆ నామములకు ప్రత్యేక ముగ అర్థముల జూపియున్నాడు.

వానికి మహాభారతము గూడ అర్థముల దెలిపియున్నది. (అను 181.4) సీ॥ 'ఉగ్రత్వమున బ్రతాపోన్నతి రుద్రనామము దాల్చె దేవసంఘములకెల్ల। మహతి నా బొలుపారు మహనీయ దేవత గావున విను మహాదేవుడయ్యె। నఖిల సత్కర్మ ఫలాకార శుభములు సేయు వేడుక కల్మి శివుడనంగ। జనియెస్థుర తేజమున వెలుగొందుట నంచిత స్థాణునమాఖ్యబరగె। ధూమ్రపుజాయ జటల, వలన ధూర్జటి యను పేరు వరలె హరుడు' (అను.5.398) భూతములెల్ల పశువులు దా బతి గావున పశుపతి నా వెలుంగు।' (అను.5.400) మరియు ఏటవాలు కన్నులు గలవాడు కావున విరూపాక్షుడు అనురీతి నా అర్థముల మహాభారత గ్రంధము వివరించినది.

'శివమిచ్ఛ న్మనుష్యాణాం తస్మాదేవ శివ: స్మృత:' మనుష్యులచే శివత్వము వాంఛింపబడుటచే నా శివత్వమను దేవుడే శివుడు అని మహాభారతము వచింప' 'సంసారవ్యాధి భేషజం ఆనంద దుఃఖశమనం: శివ ఇత్యక్షర ద్వయం' (18) అని శివతత్త్వ సుధానిధి వాక్యము. అదేవిధముగ 'బుద్ధీంద్రియ నియంతృత్వాదీశ్వర:' (2) బుద్ధీంద్రియముల నియమించుటచే నీశ్వరుడని నిరాలంబోపనిషత్తు వాకొన, 'ఈశ్వర: అనిర్వచనీయ ప్రేమస్వరూప:' అనియు ఈశ్వరుడు వర్ణింపబడియున్నాడు. ఈశ్వర శబ్దమునకు వివేకానంద స్వామియు జక్కని నిర్వచనముల నొసంగెను. Paramatman as ruling Maya is Iswara 111 మాయను పాలించు పరమాత్మయే ఈశ్వరుడనియు, Iswara is the highest posible reading of the Absalute by the human mind 112 మానవచిత్తముచే బరతత్త్వమునకు గల అత్యున్నత నిర్వచనమే ఈశ్వరుడు అనియు, Iswara is the Atman as seen or grasped by mind 113 మనస్సుచే జూడబడిన, లేక గ్రహింపబడిన ఆత్మయే ఈశ్వరుడు అని యా యతీశ్వరుని అన్వయార్థము. ఈ విధముగ శివనామము లకు సుప్రసిద్ధముగ ననేకరీతుల అన్వయములు చేయబడినవి.

---

111. Swami Vivekananda : The Complete Works, Vol. 7, p 64.

112. Swami Vivekananda : The Complete Works, Vol. 3, p 37.

113. Swami Vivekananda : The Complete Works, Vol. 7, p 60.

రుద్ర - శివుడు : గుణ, వర్ణములు

పూర్వగ్రంథమున పురాణతాత్పర్య ప్రసంగ సందర్భమున, నా పురాణములుగూడ సత్వరజస్తమో రూపముగ త్రివిధములై విరాజిల్లుటయు, నవియు, వైష్ణవులకు శైవపురాణములు తామసికములై నరకహేతువులగుచుండ, శైవులకు వైష్ణవ పురాణములు తామసికములై నరకప్రాప్తికారణము లగుచుండుటయు, నా విధాగ పటుల పాక్షిక దృక్పథ కల్పనమనియు గాంచియున్నాము. అదేవిధముగ నీట రుద్ర - శివునకు సత్త్వరజస్తమో గుణములును, తదనుకూల వర్ణములు చాల వరకు కల్పింపబడినట్లు తోచును.

మూర్తిత్రయమునకు నీ గుణ, వర్ణ, నిర్ణయము పూర్వగ్రంథముల జూడబడిన వారివారి కార్యస్థితుల ననుసరించి ఏర్పడినవి. ముఖ్యముగ సగుణ బ్రహ్మము సచ్చిదానంద లక్షణోపేతుడై, సృష్టి స్థితి లయ కారణముగ నీ జగజ్జీవులకు అగుచున్నాడు. కాని విభిన్నములు కాకపోయినను భిన్నకార్యములుగ దోచు నీ త్రివిధ కార్యములు ప్రత్యేక వ్యక్తులచే నిర్వహింపబడుచుండునటుల విశ్వసింపబడి, సృష్టి కార్య నిర్వాహకుడు చతుర్ముఖ బ్రహ్మయనియు, నా సృష్టికి పాలకుడై రక్షకుడై పోషకుడుగ విష్ణువు గలడనియు, గాలాంతరమున నా జీవజగత్తుల లయ మొనరించు కర్తృత్వము రుద్రునిదనియు నిర్ణయింపబడెను. ఆ మూర్తి త్రయమునకు నా యా కార్యములందు సహాయశక్తులుగ సరస్వతి లక్ష్మి పార్వతులు భార్యలుగగూడ రూపొందింపబడిరి.

ఇందు చతుర్ముఖునకు పూర్వచారిత్రమున నెవ్విధమైన సమన్వయములను లేక, అన్ని గ్రంథముల నత్తడు ఒకే మూర్తిగ నొకేవిధముగ నుండుటచే నతని గుణ, వర్ణముల నెట్టి విభిన్నత్వము గానరాదు. అదియునుగాక, అనూహ్యకారణమున శివవిష్ణువులకువలె నతనికి గుణ, రూప, వర్ణముల దమతమ కభిమతముగ జిత్రించుకొని, ఆతని నున్నతస్థాయిలో దేవదేవుడుగ రూపొందించుట కెట్టి అనుచరులు లేరు. కాని విష్ణుశివుల కట్లు కాదు. ఆయా మతావలంబకులు తమ ఇష్టదేవునకు ఉత్కృష్టగుణ, వర్ణముల జూచి ఆరాధించుకొనుట సహజమైయున్నది. అందుచే త్రిగుణ నిర్ణయమున, వర్ణ కల్పమున దారతమ్యములు ఈ మూర్తిద్వయమున మాత్రమే మిగుల గోచరము.

మూర్తిత్రయము – త్రిగుణములు

సృష్టి స్థితి లయముల గావించుటకు బ్రహ్మ విష్ణు శివులు అని నిర్ణయము. వారికి సత్త్వ రజ స్తమములను అన్వయింప వలెను. ఇందు పూర్వోక్తమురీతి బ్రహ్మదేవుని విషయమై వాదించు భక్తులు శూన్యము, విష్ణుపరముగ ననేకులు గలరు. అయినను, విష్ణుదేవుని పూర్వచారిత్రము విభిన్నతత్త్వములతో గూడనిదై యుండుటయు గాంచనగును. కాని శివుని విషయమున అటుల కాదు. పూర్వము గ్రహించియున్నట్లు, ఋగ్వేదమున రుద్రుడుగను, అందును విభిన్న వర్ణములతో విభిన్న తత్త్వములతో, బరస్పర విభేదముల నచ్చట అతడు ప్రత్యక్షముగదా. అంత, యజుర్వేదాదుల శివత్వము

నొంది, శివ నామమును స్థిరముగ నైకొని, యింకను ఈశాన మహేశ్వరాది అనేక నామాంతరములగూడ బొంది, ఒక్కొక్క నామమునకు కార్యవిభిన్నత్వముల గలిగి, పూర్వమువలె పరస్పర విభిన్నలక్షణముల శోభిల్లి, అనేక క్లిష్టత్వముల మన ముందుంచె నీ శివుడు. అంత బురాణముల సామాన్య మానవలక్షణములనుండి, పరబ్రహ్మమువరకు సర్వవిధ సోపానములలో గోచరించి, ఇదమిత్థ మని తీర్మానింప గష్టసాధ్యమైన మూర్తిత్వమును బ్రదర్శించి యున్నాడు.

శివుడు తామసికుడా ?

కావున నీ శివునికి, మూర్తిత్రయ స్థానమున రుద్రుడని శివుడని, ఈశ్వరుడని, పరమేశ్వరుడని, మహేశ్వరుడనియు మొదలగు వివిధ నామములు అన్వయింపబడుటచే, నాయా నామముల బూర్వ చారిత్రమునగూడ నా నామములతో నా మూర్తి నావరించి, ఆ యా గుణ, వర్ణముల జిత్రించెను. ఉదాహరణమునకు, రుద్రుడు, వేదమున ఉగ్రుడు, యుద్ధకౌశలుడు, ఒక్కొక్కచో దుష్టకార్య నిర్వాహకుడు. అట్టివా డెట్లుండును: తామసగుణ విశిష్టుడై యుండవలెను. రౌద్ర మున నుండుటచే భయంకరుడై యుండవలెను. అందుచే నాతనికి సృష్టి స్థితి లయములలో లయమునకు సంహారమను పద విభేదమున సంహారకార్యము ఒసంగబడెను. అందుచే బ్రహ్మ సృజింప, విష్ణువు పోషింప, రుద్రుడు సంహరించును. రుద్రునకు దామసము నన్న యింప, పోషకుడైన విష్ణువునకు సత్త్వ మీయబడెను. బ్రహ్మకు

రజస్సు మిగిలెను. 'తమోమాయాత్మకో రుద్రః। సాత్త్వికమాయాత్మకో విష్ణుః। రాజసమాయాత్మకో బ్రహ్మా।' (పాశుపతబ్రహ్మ.1) అని ఉపనిషత్తు వచనము. 'త ఏవ సర్వజ్ఞా స్తస్యా స్త్రైగుణ్యైర్మూర్తయో భవన్। రజోగుణో రక్తవర్ణో శుక్లవర్ణస్తు సాత్వికః। తమోగుణః కృష్ణవర్ణ స్త్రైగుణ్యైర్మూర్తయ స్తథా॥ బ్రహ్మాశ్చ విష్ణుశ్చ రుద్రశ్చ దేవా స్తద్గుణ సంశ్రితాః।....' (4) అను సుధానిధి శ్లోకముల జక్కగ త్రిమూర్తులు, వారి గుణములు, వారి వర్ణములు, స్పష్టపరుపబడినవి. తదనుసారముగ బ్రహ్మ రజో గుణవిశిష్టుడై రక్తవర్ణముగనాడగుచుండ, విష్ణువు సత్త్వగుణమున ధవళవర్ణము గలిగియుండును. అంత రుద్రుడు తమోగుణముతో కృష్ణవర్ణమున భాసించును. 'అకారః పీతవర్ణః స్యాద్రజోగుణ ఉదీరితః' (12) 'ఉకారః సాత్వికః శుక్లో మకారః కృష్ణతామసః' (ధ్యానబిందు. 13) మూర్తి త్రయమును ప్రణవమునకు అన్వయించిన ఉపనిషత్తులుకూడ పై విధముగ గుణ, వర్ణముల నిర్మించినవి.

సత్త్వము – శివుడు

అట్లుగాక సంహారకర్త అనుటకు బదులు ఉపసంహారకర్త అనియు, లయకర్తయనియు శివు నన్వయించుచో రుద్రునిలోగల ఉగ్రత్వ మదృశ్యమై, శాంతత్వము గోచరించి, కృష్ణత్వమభావమై, శుక్లత్వము ముందుకు వచ్చును. 'ప్రథమా రక్తపీతా మహద్బ్రహ్మ దైవత్యా। ద్వితీయా విద్యుమతీ విష్ణు దైవత్యా। తృతీయా శుభా శుభా శుక్లా రుద్రదైవత్యా' (అథర్వశిఖ.1) ఇచ్చట బ్రహ్మదేవునికి

రక్తపీతవర్ణము, విష్ణువునకు విద్యుద్వర్ణము, రుద్రునికి శుక్లవర్ణము తెలుపబడినది. మాండూక్యోది యుపనిషత్తులు ఈ మూర్తిత్రయమును అ ఉ మ అర్ధమాత్రాత్మక ప్రణవమునకును, అంతజాగ్రత్స్వప్న సుషుప్తి తురీయములకును సమన్వయించుచు, అ కార జాగ్రత్తులు చతుర్ముఖునకు, ఉకార స్వప్నములు మాధవునకును, మకార నిద్రలు ఈశ్వరునకు జూపియున్నవి. అందు అకార ఉకారముల కంటె మకారము తురీయమైన అర్ధమాత్రకు సన్నిహితము. మకార రూపమైన సుషుప్తియు తురీయమునకు దగ్గరయై, యనేక విషయముల దాని బోలుచు మిగుల జేరువగ నున్నది. త్రిగుణాతీతమైన తురీయ ప్రాప్తికి, తమస్సు చాలదూరమైయుండ, సత్వము చాల సన్నిహితమై 'సత్త్వాత్ సంజాయతే జ్ఞానం' అను కీర్తి నార్జించినది. తాత్త్వికముగగూడ సుషుప్తి ఆవరణ మాయారూపమై ఆత్మకు దగ్గరనుండ, స్వప్న జాగ్రత్తులు విక్షేపమాయారూపములై దూర దూర స్థానముల నొందియున్నవి. మరియు నిద్ర అజ్ఞానస్థితియై యుండ, స్వప్నజాగ్రత్తులు అన్యథాజ్ఞానరూపములై జీవునకు అతి ప్రమాదభరితములై వెలుగొందును. అందుచే బాహ్య దృష్టికి సుప్తావస్థ అజ్ఞానకారణమున తమోగుణమని కీర్తిగాంచినను, యథార్థమున నదియే సత్త్వాంశమై యున్నది. అందుచేత నిటనున్న ప్రాజ్ఞుడు శుద్ధమాయావిష్టుడైన ఈశ్వరునితో బోల్పబడెను. శుద్ధమాయయే అవరణమాయ యనబడును. అది సాత్త్వికమని వేరుగ వచింప ననావశ్యకము. అంత స్వప్నములోని తైజసుడు కొంచెము అన్యథా జ్ఞానమున మునిగి, ప్రాపంచిక సంబంధములగలిగి, మనస్సులోనే

ఊహించి ఇంద్రియ సాహాయ్యము లేకయే ప్రవృత్తులపై నాధారపడి, రజస్సులో సుఖదుఃఖముల ననుభవింప, జాగ్రత్తలో విశ్వుడు, విశ్వరూపమును ధరించెనో యవగ స్థూలమైన సర్వ విశ్వముతో స్థూలేంద్రియముల ద్వారమున సంబంధ బాంధవ్యముల నెలకొల్పి, 'స్థూలభుక్' అనబడి, తీవ్రతర సుఖదుఃఖాదుల నిరికి యున్నాడు. కాని ప్రాజ్ఞుని కేవిషయ సంబంధములేక, హాయిగ, ప్రశాంతస్థితిలో 'ఆనందభుక్' అయి యున్నాడు. అట్టి ప్రాజ్ఞు డెట్లు తమోగుణ విశిష్టుడగును? అతని రూపాంతరమైన ఈశ్వరుడు ఎట్లు తమోగుణ రూపు దనజెల్లును? జాగ్రత్ దృష్టికి సుషుప్తి అయోమయత్వ మున అంధకారబంధురమైనట్లు గోచరించి, తమస్సు నాబరగును గాని అట్లనుట యుక్తిబాహ్యము, అనుభవ దూరము. ఈ దృష్టితో శాస్త్రవాక్యముల నన్వయించుకొన జెల్లుగాని, తదన్యార్థములు అనుచిత ముయి అని దీని నిశ్చితార్థము.

ఈ అభిప్రాయము ప్రకారము బ్రహ్మ విష్ణు మహేశ్వరుల వరుసవలె, జాగ్రత్ స్వప్న సుషుప్తులవలె, సత్త్వ రజస్తమములు, కొంచెము తలక్రిందులై తమో రజ స్సత్త్వములుగ మారి, ఆ యా మూర్తులకు అన్వయించును. అనగా, బ్రహ్మదేవునికి దమస్సు బన్వయము. అవును, సృష్టికార్యము అన్యధాజ్ఞానపరమై, విక్షేప మాయా కారణమై, సర్వ వికారాకార భూయిష్ఠమై యుండునుగదా: అటులే పోషణ కార్యమునకు సత్త్వతమములకంటె రజోగుణమే అధికముగ నవసరము. రజోగుణము క్రియాత్మకముగదా: ఆ రజో

గుణ మాహాత్మ్యము చేతనేగదా విష్ణువు పోషణ, రక్షణ కార్యముల, కాటంకిదాయక అసురశక్తుల వడంప, పెక్కవతారముల నెత్తి వారి దునుమాడుట: అందుచే విష్ణువునకు రజోగుణ మన్వయము. అంత, ప్రపంచమున సుఖదుఃఖ ద్వందములు నిరికి, విసివి వేసారిన జీవునికి, గొలది హాయి నొసంగు ముద్దేశ్యమున, తల్లి శిశువును లాలించి, జోలపాటల దేల్చి నిద్ర బుచ్చువిధాన, మహేశ్వరుడు, జీవుని ఇంద్రియ ప్రవృత్తుల నియమించి, శాంతమున లయింప జేసి, జీవునికి గొంతకాలము ఆనందము నొసంగుచున్నాడు. ఆ యానందము సుషుప్తులు బ్రాహ్మీస్థితితో అనగా బ్రహ్మానంద స్థితితో బోల్చి యున్నవి. అట్టి హాయి, ఆనందము తమస్సులో గలుగునా: అత్యుత్తమ సత్త్వాంశ జనితమే అది.

అందుచే ప్రణవమున మకారాక్షరమే మహేశ్వరున కన్వ యించినచో, అవస్థాత్రయమున సుషుప్తియే శివునకు గలిపినచో, శివుని సత్త్వలక్షణముచే నలంకరించి, అతని మూర్తిత్రయమున ఉత్తమస్థాయి మంచుట సముచితము. ఇందు జ్యేష్ఠత్వ శ్రేష్ఠత్వ నిర్ణయము లెట్లున్నను శివుడు యీ విధానమున శివంకరుడై, శంకరుడై, శంగుడై, శంభువై, ఈశ్వరుడై, పూర్వాపూర్వ వ్యుత్పత్యర్థములకు సంపూర్ణ అన్వయార్థమున ప్రకాశించును. అట్లు కాదేని శాస్త్ర తాత్పర్యమునకు విరుద్ధత్వము వాటిల్లును.

బ్రహ్మవిద్యోపనిషత్తు 'మకార స్త్వగ్ని సంకాశో విధూమో విద్యుతోపమః' (శ) మకారము ధూమరహిత అగ్నిచందము విద్యు

త్కాంతి నుండును అని వచించి, 'ఈశ్వరః పరమో దేవో మకారః పరికీర్తితః' (8) ఈశ్వరుని బరమ దైవముగ బోధించినది. 'ఈశ్వరస్య విజానీయా దంతస్సర్వో బహిస్తమః' (4) బాహ్యమునకు తమోగుణమున దోచి, అంతరమున సత్త్వ గుణాధికుడు ఈశ్వరుడు అని శివ తత్త్వ సుధానిధి అంతరార్థమును వెలిబుచ్చును. కృష్ణోపనిషత్తు 'ప్రోక్తా చ సాత్వికీ రుద్రే భక్తే బ్రహ్మణి రాజసీ, తామసీ దైత్యపక్షేతు....' (8) నంపూర్తిగ రుద్రునికి సత్త్వము నొసంగి, అసురసంహారకుడైన విష్ణువునకు దామసగుణము సన్వయించినది. శివగీతయు 'ప్రథమా రక్తవర్ణా స్యా ద్ద్వితీయా భాస్వరా మతా, తృతీయా విద్యుదాభాసా చతుర్థీ శుక్లవర్ణినీ' (15.22) ప్రథమమాత్ర రక్తవర్ణముగలది, రెండవది భాస్వర వర్ణమును, మూడవది మెరుపు కాంతిని, నాల్గవది శుక్లవర్ణము గలది అనియు వాకొనియున్నది.

రుద్ర వర్ణము

అయినను వివిధ శాస్త్రములు రుద్రుని ఎట్లెట్లు యీ విషయమున జిత్రించినచో యిసుమంత చూచెదముగాక: 'రోహితాయ' (2.8) ఎఱ్ఱని వర్ణముగ రుద్రాధ్యాయము, (8.63) ముక్తిఖండమున సూతసంహితయు, నదేపదమున వచించెను. 'రుద్రం తరుణాదిత్య సన్నిభం' (8) ఉదయభాస్కర వర్ణము అని యోగతత్త్వోపనిషత్తు తెలుప, తామో అరుణ ఉత బభ్రుః' (1,7) ఉదయకాల సూర్యునివలె రక్త వర్ణము శివునకు అని నమకము వాకొను

చున్నది. 'కదళీ పుష్ప సంకాశం సర్వవేదమయం శివం' (33) అరటిపువ్వువలె ఎఱ్ఱని వర్ణముగలవాడు వేదమయుడైన శివుడని ధ్యానబిందూపనిషత్తుకూడ వచించుచున్నది. 'జ్వల త్పావకసంకాశం' (5.18) రుద్రాధ్యాయము, 'అనలస్కంద వపుషః' (10) అని శివ మహిమ్న స్తోత్రము, 'జ్యోతిర్మయోయం లింగ' అను వివిధరీతుల నా శివ స్వరూపము ఎఱ్ఱనికాంతితో ఆ వర్ణముతో గూడియున్నట్లు శాస్త్ర వచనములు గలవు.

మరియు గొన్ని గ్రంథములు 'క్షీరగౌరి స్త్రీనేత్ర, పాలవలె దెల్లని కాంతి గలవాడు త్రినేత్రుడు అని దక్షిణా మూర్త్యుపనిషత్తు, 'నీలగ్రీవాయ చ శితికంఠాయ చ' (5.3) నీలకంఠునకు, ధవళ వర్ణునకు అనియు, 'నీలగ్రీవః' (11.3) అని రుద్రాధ్యాయము తెలుప, నందు వ్యాఖ్యాత సాయనుడు 'ప్రదేశాంతరే శ్వేతవర్ణః' అని దేహము శ్వేతవర్ణము అనియు, 'విలోహిత' (10.11) 'లోహిత రహితం శ్వేత ఇత్యర్థః' అనియు అర్థమును తెలిపి యున్నాడు. శివతత్వ సుధానిధియు, 'అంతస్సత్వగుణోద్భాసి శుద్ధస్ఫటిక సన్నిభం' (12) అనియు, దాని వ్యాఖ్యానమో అను రీతి 'ధవళాయ వపుషి నిశిలే' (14) చర్మమంతయు ధవళవర్ణము గలవాడు అని స్పష్టపరచినది. అటులే శుద్ధస్ఫటిక సంకాశం త్రినేత్రం' అని మహాన్యాసము ప్రార్థింప, 'గోక్షీర ధవళాకారః' (8.20) సూతసంహిత తెలుపుచున్నది. 'హిరణ్యవర్ణాయ' (8.22) అని నారాయణోపనిషత్తు, 'శరచ్చంద్ర ప్రకాశేన వపుషా శీతం

ద్యుతిం' అనియు, 'పూర్ణశశాంకమండలనిభం' అనియు, 'ప్రాలేం దూచల కుందకుందధవళం' అనియు మహాన్యాసము కొనియాడ, కర్పూర గౌరార్ధ శరీరాయ' (1) కర్పూరమువలె ధవళవర్ణముగల వానికి అని అర్ధనారీ నటేశ్వర స్తోత్రము పఠించుచున్నది. 'కోటి సూర్య ప్రతీకాశం' (4.7) 'కోటిమధ్యాహ్న సూర్యాభతి' (12.38) అని మహాదేవుని సూర్యప్రకాశముతో బోల్చుటయేగాక, 'శుద్ధ స్ఫటిక విగ్రహం' 4.2.), 'శుద్ధ స్ఫటికసంకాశః త్రినేత్రః చంద్రశేఖరః' (8.1), 'శుద్ధ స్ఫటిక సంకాశం....' (12.28) అను శ్లోకముల స్ఫటిక వర్ణముగల వానిగ శివగీతా గ్రంథము చిత్రించియున్నది. ఈ విధముగ నా మూర్తిని ధవళవర్ణము గలవానిగ నీ గ్రంధములు రూపించుట గాంచియున్నాము.

రుద్రాధ్యాయ పాఠమున రుద్ర శివ శబ్దము లుభయము లుపయోగింపబడిన (1.8) మంత్రమునకు భాష్యకర్త సాయనా చార్యుడు, రుద్రునకు 'తనువౌ ఘోరాఽన్యా శివాన్యా ఇతి' ఘోర శివరూపములు రెండు గలవనియు, నందు 'హింసికా ఘోరా అనుగ్రహికా శివా' అని వివరించెను. అందు ఘోరము తామసిక రజోగుణ భూయిష్ఠత్వమున బూర్వోక్త కృష్ణ, రక్తవర్ణముల గలిగి యుండ, శివ పరము సాత్త్వికమై ధవళ వర్ణమును బొందియుండ నగునేమో ! ఈ రెండు రుద్రరూపములు కాలాంతర గుణ, వర్ణ, విపరణమున నింతగ విభిన్నత్వమున గలుగజేసి యుండును.

శైవమున మరియొక విధానముగూడ గలదు. శివుడు మూర్తి త్రయములో నొక్కడుగ బరిగణింపబడక, నీ మువ్వుర కాధార

భూతమైన పరమేశ్వరుడుగ విశ్వసింపబడును. పద్మ పురాణము 'మహేశః పరంబ్రహ్మ శాంత సూక్ష్మ పరాత్పరః। తస్యచేచ్ఛా భవత్పూర్వం జగత్త్రితికారిణీ। వామాంగాదభవం తస్య సోహం విష్ణుతి స్మృతః। జనయామాస ధాతారం దక్షిణాం త్వదాభవః। మధ్యతో రుద్ర మీశానం కాలాత్మ పరమేశ్వరః' మహేశ్వరుడు పరబ్రహ్మము పరాత్పరుడు. అతని యిచ్ఛాశక్తియే జగత్సృష్ట్యంత కారిణి. అతని వామాంగమువలన విష్ణుమూర్తినైన నేనుస్పృంచితిని. దక్షిణాంగమువలన బ్రహ్మయు, మధ్యభాగమునుండి రుద్రుడుద్భవించిరి అని మహేశ్వరుడైన శివుడే, మూర్తిత్రయమునకు కారణముగ నుడివినది. పరమేశ్వరుడే యీ మూర్తుల సృజించెనని శివ కర్ణామృతమున (47) అప్పయ దీక్షితుల వాదము. ఈ విషయము మహాభారతము అనుశాసనిక పర్వమునగూడ బ్రస్తావితము. శివ పురాణమున విశ్వేశ్వర సంహితలోగూడ నిటులే శివుడే మూర్తి త్రయమును గల్పించి, ఆ యా కార్యముల వారి కొసంగినట్లు తెలుపుచున్నది. శివ రహస్యములో ఉపదేశకాండమున నిదే విషయము వివరింపబడినది. శివుడు సమస్త భువనములకు కర్తయై, గుణ త్రయాత్మకముగ మూర్తిత్రయమును సృజించి, సృష్టిస్థితి లయ కార్యనిర్వహణమును, వారిచే గావించెను. ఇటుల మూర్తిత్రయములో జేరని మహేశ్వరుడు బ్రహ్మవిద్యోపనిషత్ప్రకారము 'బ్రహ్మణో హృదయస్థానం కంఠే విష్ణుః సమాశ్రితః। తాలుమధ్యే స్థితో రుద్రో లలాటస్థో మహేశ్వరః॥' (41) బ్రహ్మ విష్ణు రుద్రుల స్థానముల

గాక ప్రత్యేక స్థానాధిపతిగ రూపొందెను. అందు చేతనే మాండూక్యాది యుపనిషత్తులు అతని 'శాంతం శివ మద్వైత్వం చతుర్థం మన్యంతే న ఆత్మా' (7) అని శివుని నాలుగవవానిగ ప్రత్యేకత జూపించియున్నవని శైవమతావలంబికుల వాదము. ఇచట శివ శబ్దము బరబ్రహ్మవాచకముగ వారి వాదము. అప్పయ దీక్షితులు శివకర్ణామృతములో 'యః పరః స మహేశ్వరః' అని రచించెను. శివాత్మకమైన మహేశ్వరుడే జగత్సృష్ట్యాదుల నిర్వహింప త్రిగుణ ములు ధరించి, బ్రహ్మ విష్ణు రుద్రాది మూర్తుల దాల్చినట్లు సూత సంహితా వాక్యములు. అనగా శివుడు 'ఏక ఏవ' ఒక్కడై యున్నను, మూర్తి త్రయముగ నావిర్భవించి, నా యా విహిత కార్యముల నిర్వహించెనని విదితము.

కావున శైవుల శివుడు is not one of the Trinity, Brahma Vishnu and Rudra; he is the Supreme Lord, Parameswara, the Self of all beings, immutable and ever perfect. Even when Siva is identified with Rudra, the destroyer of the world, say the Saivas, he is superior to the other two, because at the time o pralaya he alone stands uneffected and exists eternally as the Supreme Being 114 బ్రహ్మ విష్ణు రుద్రులతో మూర్తి త్రయమున నుండడు. అతడు పరమేశ్వరుడై, నిర్వాత్మ స్వరూపుడై, అవ్యయుడై, నిత్య నిర్మలుడై యొప్పారును. ఆట్లుగాక, శివుని,

114. Prof. T. M. P. Mahadevan: Prabuddha Bharata, 1953, p 132.

సంహార కర్తయగు రుద్రునితో నేకము గావించినను, శైవమత ప్రకారము, బ్రహ్మ విష్ణువులకత డధికుడు. మహాప్రళయకాలమున నత డొక్కడు మాత్రమే నిత్యుడై, పరబ్రహ్మమై యుండునుగదా! శైవ మతావలంబికులలో ముఖ్యుడైన అప్పారు అను నాయనారుని భావమున శివుడు త్రివిధము. ప్రథముడు ప్రళయకర్తయై, జీవుల పాశత్రయమునుగూడ నుద్ధరించును. ద్వితీయుడు పరాపర దనబడును. ఇట నతడు అర్ధనారీశ్వర మూర్తియై, పరం జ్యోతియై, చతుర్ముఖ మాధవుల కర్తముకాని ఆకారమున వెలుగొందెను. తృతీయుడు యీ రెండు మూర్తులకుగూడ నతీతుడై, పరముడని ప్రఖ్యాతితో బ్రహ్మ విష్ణు రుద్రులకు కారణుడై, పరిశుద్ధ శివరూపుడై యుండును. శైవ సిద్ధాంతమున శివ మనగా నీ తత్త్వమే యగును. ఇదియే బొపని షదమైన పరబ్రహ్మతత్త్వము.

శివునిలో గల పరాపరత్వ ద్వివిధ విభాగము, వైష్ణవమున గూడ గలదనియు, నందుచే బరశివుని అపర విష్ణువు గొలువ, బరవిష్ణుని అపరశివుడు గొల్చునట్లు ఆ యా పురాణములు బోధించు నని శివానంద సరస్వతీస్వామి సమన్వయింప యత్నించెను. 115 ఎటులైన శివునకు విభిన్న తత్త్వములతో ఆనేక రూపకల్పనము గలదని స్పష్టము.

అందుచే నీ శివునకు గేవల సత్త్వగుణము నన్వయించుట సముచితమే యగును. 'సత్త్వానాం పతయే నమ.' (2.13) అని

115. Swami Sivananda Saraswati : Lord Siva and His Worship. P 106.

రుద్రాధ్యాయము కీర్తించినను, 'శాంతత్వా చ్ఛివః' అని అర్థము జూపినను, 'పరబ్రహ్మణః శివస్య పదం తు నిరతిశయ సుఖరూప మనావృత్తి లక్షణమేవ' (బ్ర. సూ. భా. 1.3.25) పరబ్రహ్మమే యొక్క శివపదము నిరతిశయ సుఖరూపమని నీలకంఠాచార్యుడు నిర్వచించినను సమంజసమే అగుచున్నది.

ఈ విధముగ శైవ రహస్యమును గ్రహించిన శివభక్తుడగు సుదర్శనాచార్యుడు 'బ్రహ్మసి విష్ణురసి సర్వమసీతి యస్త్యా, మాస్తాం ఉపాసనవిధా కథయంతి మూఢాః, తద్దేవతాంతర నికర్షని గుహనాయ, మోహాయ వా భజతి జల్పిత మల్పవాదః' ఓపరశివా! నీవే చతుర్భుజుడవు. విష్ణుదేవతవు. ఇతర దేవతలును నీవే అని మూఢులు కొందరు యూహించెదరు. కాని ఇది తుచ్ఛవాదము. ఆ దేవతలకు నీతో సామ్య మెన్నటికిని చేకూరనేరదు అని ప్రగాఢ విశ్వాసమున శివస్తుతి జేయుటయు సామాన్యమే యగు చున్నది. పరావర విభాగమున స్థూలమునుండి అతి సూక్ష్మమువరకు గల సర్వ స్వరూపముల దా నధిష్ఠించి, సర్వము తానెయై, సర్వ విధ సాధకకోటి కాదర్శమై, ప్రేష్ఠమై, ఆరాధ్యదైవమై, గమ్యమై విరాజిలు నా పరమశివునకు శతకోటి ప్రణామములు. ఆ మూర్తి భారతీయ సంస్కృతీ గగనమున మహాప్రకాశము. ఆ మూర్తి దీప్తిపుంజములచే ననేక ముముక్షుహృదయ కారాగారములు ప్రకాశవంతములై యొప్పారినవి. ఆ అసమాన అద్భుత అగోచర శివత్వమును సదా హృదయ పీఠముల నధిష్ఠింపజేసి అనుభవించెదము గాక!



శైవాచార్య సంప్రదాయము

గురు పరంపర

శ్లో॥ సురాసురేంద్రార్చిత పాదపద్మం
సమస్త కళ్యాణనిధాస మీశం।
త్రిశూల పాశాంకుశ చాపహస్తం
శ్రీ నీలకంఠం ప్రణమామి నిత్యం॥

శివతత్త్వ సుధానిధి

దేవదానవులచే నారాధింపబడు పాదపద్మములు గలవాని, సకల శివంకర లక్షణ సంపదగల పరమేశ్వరుని, త్రిశూల పాశ అంకుశ చాపాది ఆయుధ హస్తుని, శ్రీ నీలకంఠుడగు మహాదేవునికి సదా ప్రణామ మొసంగెదను. అట్టి పరమ కృపానిధియైన శివుని తత్త్వ ముమ గ్రహించి, అనుభవించి, అజ్ఞ జనోద్ధరణ కార్యదీక్షదక్షులై అనేక కష్ట నిష్ఠురముల కోర్చి, జగతి నా పరమ తత్త్వమును ప్రసాదించిన ఆచార్యవర్యులగూర్చి గ్రహించెదముగాక: 'రేవణో మరుల శ్చైకోరామ స్సిద్ధాత్రయ స్మృతాః। శ్వేతాచార్యో లాకు లేశో నీలకంఠో జగద్గురుః॥ ఉద్భటః కోటిపల్లిశ్చ పేమారాధ్యః ప్రకీర్తితః॥ శ్రీపతీ ర్మంచనశ్చైవ మల్లికార్జున పండితః॥ రేవణ మరుల ఏకోరామ శ్వేతాచార్య లకులేశ నీలకంఠ ఉద్భట విశ్వా

రాధ్య వేమన శ్రీపతి మంచన మల్లికార్జునులు అసంఖ్యాక శైవా చార్యులలో ద్వాదశాచార్యులై ఆ యా కాలములందు భక్తుల ముద్ధ రించు సంకల్పమున శివాంశమున జనించి శివమత ప్రచారము గావించిరి. మరియొక పరిగణమున వై శ్వేతాచార్య లకులేశుల స్థానముల హరదత్త భాస్కర భట్టులు అలంకరించిరి. ఇందు నీ ద్వాదశాచార్యులు మువ్వురు మువ్వురుగ వర్గీకరింపబడి, సిద్ధత్రయము : రేవణ, మరుల, ఏకోరామ సిద్ధులును, ఆరాధ్యత్రయము : ఉద్భట, వేమన, విశ్వారాధ్యులును, పండితత్రయము : శ్రీపతి, మల్లికార్జున, మంచన పండితులును, ఆచార్యత్రయము : శ్రీకంఠ హరదత్త భాస్కరభట్టాచార్యులు అనబడిరి. ద్వాదశాచార్యవర్యుల కొన్ని గ్రంథములు కాలగర్భమున సదృశ్యము లయినవి. కాని శ్రీనీలకంఠా చార్యులను పరనామముగల శ్రీకంఠ కృత ప్రస్థానత్రయ భాష్యములు మాత్రము గలవు.

గురుపరంపరా స్తోత్రమున 'సదాశివ సమారంభాం నీల కంఠాఖ్య మధ్యమాం। అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరం పరాం॥' అనియు 'నీలకంఠారాధ్య' అని గాని, శివాది నిజగురు పర్యంతము స్మరింపబడుచున్నారు. కాని కొంతవరకు పరిమితము. కాని 'సదాశివం శివం స్కందం కేశవం పద్మ సంభవం। నందీశ్వరం కుంభయోనిం భరద్వాజాత్రి గౌతమాన్॥ దధీచి ముప మన్యుం చ మార్కండేయం పరాశరం। శ్వేతం చ లకులేశం చ నీలకంఠ శివాహ్వయం॥ రేవణకం మరుళం చైకోరామ ముద్భట

దేశికం। శ్రీపతిం మంచనం చైవ మల్లికార్జున పండితం॥ విశ్వారాధ్యం చేమనం చ ప్రణమామ్యభి మతార్థదే।' అను కళ్యాణదేశ సంప్రదాయ గురుపరంపరాస్తుతి సమగ్రముగ నున్నది. దక్షిణదేశ శైవసంప్రదాయము, కళ్యాణదేశీయము, స్కంద గురుపరంపర, నందికేశ గురుపరంపర మొదలగు ననేక సంప్రదాయము లిందు గోచరము.

శ్రీరామానుజ, మధ్వ, నింబార్క, వల్లభ, చైతన్యులను వైష్ణవ పంచాచార్యులవలె శైవమునకుగూడ శ్రీ నీలకంఠ, శంకర, పండితారాధ్య, త్ర్యంబకారాధ్య, అప్పయదీక్షితులు శైవపంచాచార్యులై శైవమును ప్రచారమున జేసిరి అనియు గొందరు శైవుల విశ్వాసము. ప్రసిద్ధ అద్వైత సిద్ధాంత ఉపదేశకాచార్యుడు శ్రీశంకరుని గూడ పీరు తమ శైవాచార్యులలో లీనమొనర్చుకొనుట యిందు గమనార్హము.

కాని యీ పరంపరలలో ప్రఖ్యాతులైన దక్షిణదేశ నాయనారులుగాని, కాశ్మీర సంప్రదాయమునకు జెందిన వసుగుప్త అభినవ గుప్తాదులు గాని లేకుండుట చిత్రము. అందుచే నందు సదాశివుని మంది బ్రహ్మ విష్ణువులను, అనేక మహర్షులను కాలాంతర ఆచార్యంవరకు జేర్చియున్నను అసంపూర్ణముగ ఆ గురుపరంపర యుండుట స్పష్టము. నాయనారులనుండియే దాక్షిణాత్య శైవమైన విశిష్ట శివాద్వైతము జనించి, విజృంభించిన దవగతము. అటులే కాశ్మీర ఆచార్యులమంది శైవాద్వైతము ప్రచారము కాబడినదని

స్పష్టము. అటులే మహారాష్ట్రమున ప్రచారమునగల పాశుపతము నకు లకులేశుడు ముఖ్య ప్రవక్త. అతని తర్వాత గురుపరంపర గానబడదు. అంత ఆంధ్ర కర్ణాటకముల లింగాయత సిద్ధాంతమును ప్రతిపాదించి, వీరశైవము నుద్ధరించిన బసవేశ్వరుడుగూడ నింమ ప్రస్తావింపబడలేదు. అందుచే మరల నీ గురుపరంపర సంకుచిత మనుట నిస్పష్టము. ప్రప్రథమమున, శివ విశిష్టాద్వైతమును ప్రచారము గావించుచు, దమ అపార భక్తి పారవశ్యమున నమూల్య గ్రంథరచనముల గావించి, దక్షిణాపథమును సంపూర్తిగ శైవపరము నొనరించి, మించి, శివ తదాత్మ్యమునొందియున్న నాయనారుల గురించి క్లుప్తముగ జూచెదముగాక.

నాయనారులు

The songs of Jnaneswar in the Maratha country, the hymns of the Alwars and the Saivite saints in the South, the songs of Kabir, Mirabai, and more than all, the work of Tulsidas, have created the popular religion of India. Even today it is in those that modern India finds its mental nourishment 116 మహారాష్ట్ర దేశమున జ్ఞానేశ్వరుని అభంగములు, దక్షిణమున అళ్వారుల, శైవ నాయనారుల పాశురములు, కబీరు మీరాబాయిల యొక్కయు, అన్నింటి కంటె నధికతరముగ తులసీదాసుని రామాయణము, హిందూ

116. Dr. K. M. Panikkar: Religious Movements, Triveni, P 12.

దేశమున సాక్షజనీన మతమును నిర్మించినవి. నేటికిగూడ వాని నుండియే ఆధునిక భరతఖండము, మానసిక ఆహారమును పొందు చున్నది అని ఆచార్య పనిక్కరుని సముచిత వాక్యములు. భారతీయ సంస్కృతీ గగన మండలమున బూర్వోక్త రచనములు మహా జ్యోతులు, అజ్ఞానాంధ విచ్ఛేదక ప్రకాశశక్తులు. ఈ దక్షిణ శైవమత రచనములన్నియు belong to the period from the fifth to the nineth centuries 117 అయిదునుండి తొమ్మిదవ శతాబ్దమువరకుగల కాలమునకు జెందినవని రాష్ట్రపతి రాధాకృష్ణని నిర్ణయము.

సాంప్రదాయికముగ అరువది ముగ్గురు నాయనారుల జీవిత ప్రభావములు గోచరము. వారి ప్రభావము జనసామాన్యముపై అసమానము, అద్భుతము. ఆళ్వారుల జీవిత విశేషముల వర్ణించు గ్రంథము పవిత్రమై 'దివ్య ప్రబంధము'గ గీర్తిగాంచి, పారాయణ యోగ్యమైనట్లు ఈ నాయనారుల జీవిత చరిత్రల నుపదేశించు గ్రంథముగూడ నతి పవిత్రస్థానము నలంకరించి, ప్రఖ్యాతమై, 'పెరియ పురాణ' మనుపేర సుప్రసిద్ధి నార్జించియున్నది. ఈ నాయనారులు వివిధ వర్ణములకు జెందినవారై, జాతి వర్ణ వ్యవస్థల కతీతముగ నుండుట గమనార్హము. వారిలో ఆదిశైవులు, బ్రాహ్మణులు, రాజులు, వర్తకులు, కృషీవలులు, అటవికులు, పల్లెవాసు,

117. Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p 723.

పంచముఖులు, త్రిశూలం, సర్వజ్ఞాతులుండుట ముఖ్యము. సర్వసమత్వము యిట్టి బ్రహ్మవిద్యక్రియ దోచును.

అరువైవులు నల్వురు : సుందరమూర్తి నాయనారు, పుకళ్తలై నాయనారు (ఖ్యాతిసహాయ నాయనారు), శడైయ నాయనారు, ఇళై జ్ఞానియమ్మలు.

బ్రాహ్మణులు పండ్రెండుగురు : కుంగిలియకలయ (గుగ్గుల కలశనాయనారు), మురుగ, రుద్రపశుపతి, చండేశ్వర, అప్పూది యడిగళ్, తిరుజ్ఞానసంబంధమూర్తి (శ్రీజ్ఞానసంబంధమూర్తి), పోమా నిమార, చిరప్పులి, గణనాథ, పూజలార్ నాయనారులు.

మహాముద్ర బ్రాహ్మణుడు : చిరుతొండనాయనారు [బాలభక్త నాయనారు].

క్షత్రియులు పదునొక్కండుగురు : చేరమాన్ పెరుమాళ్, పుకళ్చోళ (కీర్తిచోళ), నెడుమార, ఇడంగళి, మంగయర్‌కరశిఅమ్మ (మహిళానాయకి), కోచ్చెంగచోళ (వీరార్యుడురాజ్యపాలకులు), పెయ్ పొరుళ్ (సద్వస్తు నాయనార్), కూత్తువ, నరసింగమునై య్రైయ, అయ్యడికళ్ కాడవర్‌కోన్, కళర్‌సింగ నాయనారులు.

వైశ్యులు అయిదుగురు : ఇయర్పగై, అమర్నీతి, మూర్తి, కారక్కాలమ్మ, కలికంబనాయనారులు

వెలమలు పదముగ్గురు : ఇళయాన్‌కుడిమార, విరనిర్మండ, మానక్కంజార, అరివాట్టాయ, తిరునావుక్కరసు [శ్రీవాగీశ

నాయనారు], ఏయర్‌కోన్‌కలికామ, మూర్ఖ, శాక్య (శ్లాఘ్య నాయనారు), శక్తి, వాయిలార్ (మౌననాయనార్), మునైయడువార్, చేరుత్తుణై, కోల్పులి నాయనారులు.

గొల్లవా రిర్వురు: తిరుమూల, ఆనాయనాయనారులు; పుళిందు లొకరు: తిరునీలకంఠనాయనారు; మాతంగులొకరు; తిరునీ కంఠ యప్పాణనాయనారు; భరతు లొకరు: అతిభక్త నాయనారు; శబరు లొకరు: కణ్ణప్పనాయనారు; శౌండు లొకరు: ఏనాదినాయనారు; తంతువాయకు లొకరు; నేశనాయనారు (మిత్రనాయనారు); తైలకారు లొకరు; కలియ నాయనారు; రజకు లొకరు; తిరుక్కురిప్పుతొండ నాయనారు (చిన్నభక్త నాయనారు); పంచము లొకరు: తిరునాళై ప్పోవార్‌నాయనారు (అపరవార గమ్యనాయనారు); సంశయ వర్ణ స్థులాడుగురు: ఎరిభక్తనాయనారు, కులచ్చిరై, పెరుమిళ పైకురుంబ, దండియడిగళ్, కణంపుల్ల, కారినాయనారులు.

ఈ అరువదిమువ్వురు నాయనారులలో న్యూనాధిక్యతలు అంత రంగికముగ లేకున్నను, వారివారి సంస్కారముల ననుసరించియు, వారి జీవిత విశేషములనుబట్టియు, వారి ఉద్దీపనములైన రచనముల వలనను, బాహ్యముపకు గొంత తారతమ్యములు అవశ్యగోచరము. దాని ననుసరించి, వారిలో గొందరికి ప్రముఖ స్థానమును సంఘము ఒసంగి గౌరవించినది. అందుచే ఇతరుల ననాదర దృష్టి సంఘము జూచుట కాదు అని తెలియవలయును. నాయనారు లెల్లరు అసా ధారణ శివసేవా తత్పరతయు, ద్యాగశీలతయు జూపిరి. They even

prepared to stake everything they had, including their lives; to please Siva and obtain His Grace 118 శివుని మెప్పించి, ఆతని యనుగ్రహప్రాప్తి నొందుటకు వారు, తమ ప్రాణములనైన వర్పించ నంసిద్ధులై యుండిరి. అందనేక నాయనారులు తమ భక్తి జనితములైన మహత్తులనుగూడ ప్రకటించి, భక్తిని జనులలో నెలకొల్పిరి.

ఈ విభజనము ననుసరించి, నల్వురు నాయనారులు అతి ముఖ్యము అని సంప్రదాయము. అప్పార్, సుందరార్, తిరుజ్ఞాన సంబంధార్, మనిక్కవాచగార్ అను నల్వురును సుప్రసిద్ధులు. వారి జీవితములు నాలుగు భక్తితత్త్వములపై నాధారపడియుండెను. అప్పార్ అనుడు తిరునవక్కరను నాయనారు దాస్యమార్గము ననుస రింప, సుందరార్ సఖ్యమార్గమున బోవును. తిరుజ్ఞాన సంబంధుని అవలంబనము సత్పుత్రమార్గము అనగా వాత్సల్య మార్గమున గమనింప, మాణిక్కవాచగార్ మార్గము జ్ఞానమార్గము అనగా జీవేశ్వరైక్య విధానము నవలంబించెను అని వైద్యనాథ మహాశయుని నిర్ణయము. మరియు నాయనారుల రచనములు సుప్రసిద్ధములై, ద్వాదశకముగ గీర్తిగాంచినవి. తిరుజ్ఞానసంబంధునివి మొదటి మూడు గ్రంథములును, తిరునవుక్కరసార్ (వాగీశ అప్పార్) గ్రంధములు నాల్గవ అయిదవ గ్రంథముల స్థానము నలంకరించెను. అంత సుంద రార్ రచనము ఏడవది అగుచుండ, నీ ఏడు ముఖ్య గ్రంథములు

118. Sri K. Vaidyanadhan : The Indian Express, 26-4-1964

'తేవారం' శివస్తోత్రములుగ ప్రఖ్యాతములైనవి. మాణిక్కవాచగార్ (తిరువాచకము, తిరుకోవయార్) ఎనిమిదవదిగాక, సెందనార్ యింక నెనిమిదిమంది కర్తల గ్రంథములు (తిరుఈశయప్ప, పల్లాండు) తొమ్మిదవ స్థానము నొందెను. తిరుమూలార్ [తిరుమందిరం] దశమము కాగ, నక్కీరార్, కదైకల్అమ్మార్, పట్టినాథార్, మొదలగు వారి రచనములు పదునొకండవదిగ వ్యవహారము. సెక్కిళార్ [పెరియ పురాణము] పండ్రెండవదిగ బరిగణితము.

అందుచే నిందు ప్రముఖుల దివ్యచారిత్రములను, వితరుల గూర్చియు నిసుమంత గ్రహింప యత్నించెదము గాక!

తిరుజ్ఞానసంబంధ నాయనారు

చోళదేశమున శియ్యాలి అను గ్రామమున శివపాద హృదయుడు నా బ్రాహ్మణుడు కలడు. భగవతి ఆతని ధర్మపత్ని. పుత్ర సంతానమునకై ఆ బ్రాహ్మణ దంపతులు నందు గల ద్రోణేశ్వరుని ప్రార్థింప, క్రీ.శ. 629 వ సంవత్సరమున వారికి పుత్రోత్పత్తి గలిగెను. ఆ శిశువు చిన్నప్రాయంబున నుండి శివభక్తియుక్తుడై, శివ సాక్షాత్కార కాంక్ష విలపించువాడు. ఆ బిడ్డనికి తిరుజ్ఞాన సంబంధార్ అని నామకరణ మొసంగి, ఆ దంపతు లల్లారుముద్దుగ పెంచుకొనుచుండిరి.

ఒక దినమున శివపాదుడు స్నానమాడుటకై తటాకమున కరుగుచు, శిశువునుగూడ వెంటగొని చని, ఆ శిశువును తటాకపు

బొడ్డున గూర్చుండ జేసి, తా స్నానార్థము వెడలెను. అంత నా బిడ్డడు విలపింపజూచి. కరుణామయులైన పార్వతీ పరమేశ్వరులు తగల ఆలయమునుంచి అదృశ్యంచి, బాలునకు గిరిజ స్తన్యము నొసంగి అనుగ్రహించి వెడలిపోయిరి. ఈ విషయమును నాకర్ణించి నవా రెల్లరు విస్మయానంద సంభరితులైరి. అప్పుడే ఆ బాల చంద్రుడు శివపార్వతుల స్తుతించుచు గొన్ని వృత్తముల జెప్పెనట.

బాలత్వమున మున్న జ్ఞానసంబంధుడు, తీర్థయాత్రార్థియై కొన్ని శివక్షేత్రముల దర్శించి, ఆయా మూర్తులపై ననేక వృత్తముల రచించెను. ఈతని వృత్తములు లయయుక్తములై యొప్పారుటచే నీలకంఠయాప్పాణుడను గాయకుడు వీణావాద్యమునకు వాని మను సంధించి, ప్రజానీకమున కానందదాయకముగ నందించెను. చిదంబరాది క్షేత్రముల దర్శించి, అచ్చటగల శివమూర్తుల సేవించి, స్తుతించి, మరల జ్ఞానసంబంధుడు స్వస్థానమును జేరెను.

యుక్తకాలమున శివపాదుడు కుమారునికి ఉపనయనాదికము గావించి, సద్గురు సాన్నిధ్యమున విద్యాభ్యాసమునకై పంప, నచిర కాలమున వేదవేదాంగవిద్యల నన్నిటిని సాధించి సంపూర్ణ విద్యా స్వరూపుడుగ జ్ఞానసంబంధుడయ్యెను. ఈతని కీర్తి నాలకించిన వాగీశనాయనారు యీతని దర్శించి, స్తుతించెను.

మరల తీర్థయాత్రా సంకల్పము గలిగి, సబాంధవముగ జ్ఞాన సంబంధుడు బయలుదేరెను. ఒకచో నొక రాజకన్యకకు ఆవహించిన

పిశాచముమ శివ ప్రార్థనములచే బ్రోదోలెను. చోళదేశమున ప్రవేశించి, తిరుచినాపల్లి జంబుకేశ్వరముల దర్శించి, ఒకచో దంద్రి శివ పాదునిచే యాగమును జేయించెను. మార్గమున నీలకంఠయాప్పాణుని తల్లి స్వగ్రామము ధర్మపురమునకును, నంత జిరుతొండనాయనారుని వాసమైన తిరుచ్చెంగాట్టంగుడిని పెదలి, అందు నా నాయనారుని యింట విందారగించి, అతని కీర్తనముల స్తుతించెను. తిరుపుంగళ గ్రామమున సర్వగ్రస్థుడైన పైళ్యుని ప్రతికించి, తిరుప్పుగలూరున మురుగనాయనారునుగూడ జ్ఞానసంబంధుడు దర్శించెను. తిరువాలూరున వాగీశనాయనారుతో గలిసి, యుండ, నటకు నీలక్కనాయనారు, చిరుతొండర నాయనారుగూడ వచ్చి చేరిరి. అయిదుగురు నాయనారులు మహానందమున గొంతకాల మచట నుండిరి.

అంత వాగీశ నాయనారుతో గలిసి జ్ఞానసంబంధుడు తిరువ రట్టానమునకు గుగ్గులు కలశనాయనారు కోర వెళ్ళిరి. వీరిరువురు తిరుపీళిమిళల గ్రామమున నుండ, దేశమున ఘోర క్షామము గలిగెను. వీరిరువురు ప్రత్యేక మఠముల నెలకొల్పి, అందు శివ ప్రసాదముగ లభించిన ధనముతో నిరన్నదానము గావింపదొడగిరి. క్షామ నివారణానంతర మిరువురు వేదారణ్యమునకు జని, అచట చిరకాలమునుండి మూతబడియున్న ముఖ్య ద్వారమును దెరిపించిరి.

ఇట్లు చోళరాజ్యమున వీరిరువురు రుండ, ప్రక్కగల పాండ్య దేశరాజు జైనమతమును స్వీకరించుటయు, ప్రజానీకముగూడ నా

మతాంతరు లగుటయు విని, రాజపత్నియు, సుతయు, శైవము నవలంబించువారై జ్ఞానసంబంధుని ఆహ్వానింప, యువకుడైయుండియు ధైర్యమున నతడు జైనుల నెదుర్కొని వాదింప నందరిగెను. వాగీశుడుమాత్రము తగు హెచ్చరికలు జ్ఞానసంబందునికి జేసి తా చోళరాజ్యమున వేదారణ్యమున నుండిపోయెను. రాణియగు మహిళా నాయకి ఘన సన్మానమున జ్ఞానసంబంధుని ఆహ్వానించెను. అచట గౌరవ మర్యాదలతో మధుర సుందరేశ్వరస్వామిని దర్శించి, జ్ఞాన సంబంధుడు తనకు ప్రత్యేకింపబడిన మఠమున విడిదిజేసెను. శిష్యాళినుండి యీ బాలబ్రహ్మణు రాక అటగల జైనులకు భయ భ్రాంతుల కలుగ జేయ, వారు సంబంధుడుండు మఠమునకు అగ్ని పుట్టించిరి. కాని వారి సంకల్పము విఫలమయ్యెను. ఆ ప్రభువునకు గల వ్యాధినిగూడ సంబంధుడు నివారణము గావించుటచే నా రాజు నకు అతనిపై భక్తి కుదిరెను. అంత అటగల జైనులతోసహా రాజు శైవమత స్వీకారము గావించెను.

అట తిరునెల్వేలి రామేశ్వరము మొదలగు క్షేత్రముల దర్శించి, పాండ్యరాజును అతని భార్యను మధురకు సాగనంపి, జ్ఞానసంబంధుడు స్వస్థానము జేర బయలుదేరెను. మధ్య, నదుల పర్వతముల దాటుచు, బౌద్ధుల నివాసమగు బోధిమంగళ గ్రామ ముప కత డరుదెంచెను. అట నా బౌద్ధుల నోడించి, శైవమతాప లంబకులనుగ నీ బాలప్రజ్ఞుడు గావించెను.

తిరుప్పూదురు త్తి గ్రామమునగల వాగీశనాయనారును మరల గలిసికొని పాండ్యదేశమున జరిగిన వృత్తాంతముల జెప్పికొని అసందించిరి. వాగీశుడు పాండ్య మండలమునకై వెడల జ్ఞాన సంబంధుడు శియ్యాలిని జేరుకొనెను.

కొంతకాలము తలిదండ్రులతోనుండి, మరల దొండమండల మును దర్శింప. తిరుప్పాదిపులియూరు మొదలగు క్షేత్రముల దాటి, తిరువణ్ణామలను దర్శించి, తిరువొత్తూరు జేరెను. అట జైనుల బౌద్ధుల శైవమున జేర్పించి, కంచీపురముమీదుగ కారక్కాలమ్మ గ్రామమైన తిరుప్పాచూరును దర్శించి కాళహస్తికి జేరెను. అట నుండి తిరువట్టూరు జేరి అట నుండెను. మైలాపూరులో శివమిత్రుని కుమార్తె పుష్పవతి సర్పగ్రస్థ యగుట గాంచి ఆమెను బ్రతికించెను. ఆమె మరణింప నామె శరీరమును దహన మొనర్చి, ఆ యస్థికల జూప, నందుండి తన శక్తిచే నామె నుజ్జీవింపజేసినట్లు చారిత్రము. ఆమెను జ్ఞానసంబంధుని కొనగి వివాహముసేయ శివమిత్రుడు సంకల్పింప నామెను పుత్రికా దృష్టిగాంచు సంబంధుడు సమ్మతింప జాలడయ్యెను. మరల పక్షితీర్థము, చిదంబరము మొదలగు క్షేత్ర ముల దర్శించి సంబంధుడు శియ్యాళి చేరుకొనెను.

నాటికి జ్ఞానసంబంధునకు పదునాలుగు సంవత్సరములు మాత్రము వయస్సు. శివపాదుడు పుత్రుని అపార విద్యా వైచిత్ర్య మునకు, దేశవ్యాప్త కీర్తికిని వేదములు సంతోషించి, తన కర్తవ్యమైన వివాహమునుగూడ జేయ సంకల్పించెను. తిరునల్లూరు

గ్రామవాసియగు నంచాండారునంబి కుమార్తె నొసంగి అతి వైభవముగ బరిణయము వారిరువురికి గావించిరి.

వివాహానంతర మా జ్ఞానసంబంధుడు శివుని ప్రార్థింప, శంకరుడు మహాజ్యోతివలె నా విర్భవించి, అందు నెల్లర ప్రవేశింప నాజ్ఞ యిడెననియు, నంత నూత్నవధూవరులు, బంధువులు ఇతరు లందరు ఆ మహాజ్యోతి ప్రవేశించి అదృశ్యమైనట్లు గాథ. వివాహానంతర మీ మహాత్ముని చరిత్ర అకస్మాత్తుగ నిట్లదృశ్యమగుట కేమి హేతువో!

వాగీశ నాయనారు

తిరుజ్ఞానసంబంధ నాయనారుచే 'అప్పార్' అని పిలవబడిన వాగీశనాయనారు జ్ఞానసంబంధునికి నినుమంత జ్యేష్టుడై సుమారు క్రీ.శ. 600 సంవత్సరమున నొక గొప్ప ధనిక వెల్లాల కుటుంబమున దక్షిణ ఆర్కాటుజిల్లా తిరువామారిలో జనించెను. వుశగనారు తండ్రియు మాదిని తల్లి, తిలకవతి యను పుత్రికను వారు ప్రథమతః బొంది, అంత నీ బాలుని గాంచిరి. 'మరుణీక్కుయసు' అను నామ మాతని కుంచిరి. ఈతడు బాల్యమునంచే తన అతి మానుష బుద్ధిబలమున గురుసన్నిధానమున సకల విద్యల నార్జించి, జనని జనకుల కెంతయో ఆనందమును గూర్చుచుండెను.

కాలవంశమున నతని సోదరి 'తిలకవతి' యుక్తవయస్కురాలగుటచే, నామెకు వివాహ ప్రయత్నముల దలిదండ్రులు గావించుచుండ, 'కలప్పగయారు' అను సైన్యాధిపతి ఆమెను దన కొసంగ

గోరెను. కాని వివాహప్రయత్నముల నన్నింటి నేర్పాటుగావించిన తర్వాత అత్యవసరముచే నా సైన్యాధిపతి యుద్ధరంగమున కరిగెను. ఈ మధ్యకాలమున వృద్ధుడైన 'పుళగనారు' కాలధర్మము నొంద, నాతని భార్య మాదినియు నా సుత సుతుల నేకాకుల జేసి సహగమనము జేసెను. అటులే కాలవశమున నా సైన్యాధిపతియు రణమున గూలెను. అంత నా 'తిలకవతి' సహగమనార్థము సంసిద్ధము కాగ, సోదరుడు చింతించి, సోదరిని ప్రతిమలాడి నివారింపజేసెను. అంత ఆ సహోదరులు అట నుండుచు, వైరాగ్యమున ధనమును వెచ్చించుచు, సత్ర తటాక, వనముల నిర్మించుచు నుండిరి.

అయినను దనకు జ్ఞానము సంప్రాప్తించి, శాంతి ప్రాప్తిల కుండుటచే జ్ఞాన సముపార్జనముకొరకు నతడు ఆసేతు హిమగిరి పర్యంత తీర్థయాత్ర గావింప నిశ్చయించి. బయల్వెడలి, పాటలీపుత్ర నగరమునకు నేగెను. అచటగల జైనమతాచార్యుల జూచి, ఆ మత ముత్కృష్టమని నిశ్చయించి. జైనమతావలంబకుడై, ఆ శాస్త్రముల జదించి, ప్రజ్ఞాశీలుడై ధర్మసేను డను నామమున ఆచార్యస్థానమును గూడ నతడలంకరించెను.

తిలకవతియు దమ్మునికై స్వగ్రామమున నిరీక్షించి, విసివి, తిరుపీడి యను పీరట్టాన క్షేత్రమునకు, జని అందుండు శివమూర్తికి సేవల జేయుచునుండెను. క్రమముగ దమ్ముని మతాంతరస్వీకార వార్తయు దెలిసి, ఆమె మిగుల గుంది, శివుని ప్రార్థించుచుండెను. పాటలీపుత్రమున గల ధర్మసేనునకు ఆకస్మాత్తుగ శూలవ్యాధి

సంప్రాప్తింప, నటగల జైనాచార్యు లెంతయో కృషి నల్పినను ఆ వ్యాధి అతనికి నివారణము కాజాలదయ్యెను. అపు డతనికి దన యక్క మనసా దోచి, ఆమె జేర బుద్ధి కలిగి, జైనమతమును దూరమందుంచి 'తిలకవతిని' అతడు జేరెను. ఆమెయు దమ్ముని కొరకు శివుని ప్రార్థింప, నచిరకాలమున నా వ్యాధి నివారింప, నాతనికి అనర్గళ కవితా శక్తియు ఉదయించెను. వెంటనే అనేక వృత్తములలో నా శివమూర్తిని వర్ణించి, ఆతడు స్తుతింప, సంతసించిన సాంబశివు డాతనికి 'వాగీశుడని' నామకరణము జేసెను.

పాటలీపుత్రమున గల జైనాచార్యులీ విషయముల విని, ఈతని హింసింప బగ బూని, జైనరాజగు పల్లవ పాలకుని జెంతకేగి, వాగీశునిపై అనేక నిందలతో నభియోగము జేసిరి. జైనవాదులకు లొంగియున్న ఆ రాజు వెంటనే వాగీశుని బంధించి, కారాగారమున నుంచెను. అయినను అతడు చలింపక శివధ్యానమున సంతోషముగ నుండ నాతని నెట్టులైన సాధింపబూని రాజు అనేక విధముల నాతని జంపజూచెను. కాని అ ప్రయత్నములన్నియు నిష్ఫలము లయ్యెను. చిట్టచివరకు నతని సముద్రమున బడద్రోయ, శివ మాహాత్మ్యమున నిరపాయముగ నా భక్తాగ్రగణ్యుడు తిరుప్పాదిరిప్పులియూరు క్షేత్రమున ఒడ్డునకు జేరెను.

మార్గమునగల ననేక శివ క్షేత్రముల దర్శించుచు నాతడు మరల తిరువీధిగల సోదరిని జేరెను. ఈ విషయమును సాకల్యముగ

నాలకించిన ఆ పల్లవరాజు పశ్చాత్తప్తుడై, వాగీశు నాశ్రయించి, శైవ మతమును స్వీకరించి, జైనుల బరిమార్చెను.

పిమ్మట, వాగీశుడు ఆనేక శివక్షేత్రముల దర్శించుచు చిదంబరాదుల జూచి, కీర్తించి, తిరునల్లూరున శివకృపా పాత్రుడయ్యెను. తాగళూరు గ్రామమున నొక సర్ప ద్రష్టుని బ్రతికించి, జ్ఞాన సంబంధనాయనారును గలిసికొనెను. వారిరువురు అనేక స్థలముల గలసి దిరిగి, అనేక అద్భుత కార్యముల గావించిరి. వడదళి అను స్థలమున నా యీరిపాలకుల సహాయముతో నొక శివాలయమును నిర్మించి, జైనాచార్యులు గోప్యముగ దాచి ఉంచిన లింగమును అట బ్రతిష్ఠింపజేసిరి. మరల నతడు, యాత్రల గావించుచు, జంబుకేశ్వరాదులను అరుణాచల, కాంచీపుర, పక్షితీర్థము, కాళహస్తి మొదలగు అనేక క్షేత్రముల దర్శించి గానము జేసెను. ఉత్తరకాశీక్షేత్రదర్శనార్థము సంకల్పించి, కాశీక్షేత్రమునుగాంచి, అంత ప్రయాసతో నుత్తరకాశికై ప్రయాణమును వాగీశుడు సాగింప నెంచెను. కాని అసాధ్యముగ నుండుట అలసి ఒక్కచో నుండ, శంకరుడు సాక్షాత్కరించి, పంచవద క్షేత్రమునకు బొమ్మని ఆదేశించెను. వాగీశుడు లంత నట జేరి, జ్ఞానసంబంధునితో శివమత ప్రచారము జేసెను.

ధనరాసులు ఎదుట నిలచినను, సుందర యువతులు ఆకర్షింప నెంచినను, జలింపని వైరాగ్య జ్ఞాననిష్ఠుడై, వాగీశనాయనారు జ్ఞాన తేజమున శివప్రసన్నుడై వెలుగొందెను.

సుందరమూర్తి నాయనారు

దక్షిణదేశమున దిరునావలూరు అను దివ్యక్షేత్రమున శడయి నాయనారు అను ఆదిశైవుడు ఇశేజ్ఞానమ్మ అను భార్యతో నుండెను. ఆతనికి క్రీ. శ. ఎనిమిదవ శతాబ్దమున 'సుందరమూర్తి' జనించెను. 'నంబియారూరివారు' అనియు నితనికి నామాంతరము గలదు. ఆ బాలుని సౌందర్యమునకు ముగ్ధుడైన నా ప్రాంతపు రాజు నరసింగము నాయనారు, ఆతని తలిదండ్రుల సమ్మతింపజేసి, తన నగరమునకు గోంపోయి పెంచుచుండెను. సహజ పాండిత్య సంపన్నుడైన సుందరుడు అచిరకాలమున విద్యాబుద్ధుల నార్జించి శోభాయమానముగ నుండెను.

తండ్రి శడయనాయనారు పుత్రుని వివాహ యోగ్య ప్రాయ మును దిలకించి, పుత్తూరు గ్రామవాసి యగు నొక కన్యకను స్థిర పరచెను. వివాహకాలమున కెల్లరట కరిగి, ముహూర్తమునకై సకల సన్నాహములతో వేచియుండ, నొక వృద్ధ బ్రాహ్మణు డట కరుదెంచి, సుందరుని పితామహుడు వంశపారంపర్యముగ నతని సేవించుచున్నట్లు పత్రము వ్రాసి యిచ్చుటను దెలిపి, వాదమునకు దిగెను. వివాహ ప్రయత్నములనన్నింటిని నిలిపి, వృద్ధుని వాద మును విచారింప, సుందరమూర్తి ఆతని గ్రామమైన తిరువల్లె నల్లూరున కరిగెను. ఆ వృద్ధుడు అటగల శివాలయమున కరిగి అందదృశ్యమగుటచే నాతడు ఈశ్వరుడని గ్రహించి, సుందరమూర్తి ఆ శివశంకరు సేవలో జీవితమును గడుప దీర్మానించికొనెను.

ఆ ప్రాంతములగల శివక్షేత్రముల జూడ నాతడు వెడలి, సిద్ధవటము నా క్షేత్రమున దర్శనాదిమైన పిమ్మట విశ్రాంతికై శయనించెను. అచటికొక వృద్ధుడేతెంచి. సుందరుని శిరముపై పాదములనుంచి పరుండెను. సుందరుడు మేల్కాంచి, ప్రశ్నింప నా వృద్ధునకు నేత్రరోగ మున్నదని విని, మరియొకచో బవళింప, మరల నా వృద్ధు డటగూడ బ్రత్యక్షమగుచుండె మరల సుందరు డాతని బ్రశ్నింప, నా వృద్ధు డదృశ్యమయ్యెను. ఈశ్వరుడే తనను బరీక్షింప నేతెంచెనని యెరింగి, అతని అనేక వృత్తములతో స్తుతించెను. మరల శివక్షేత్ర దర్శనార్థమై బయలుదేరి దక్షిణమున గల కమలాలయమునకు శివునాజ్ఞచే చేరెను. అందలి పౌరులాతని మిగుల గౌరవముతో నారాధించిరి.

ఇట్లుండ నాయూర నా ఆలయమున బరిచారికమగనుండి మాలల నిర్మించు 'పరవ' అను వేశ్య యువతిని ఆత డొకచో జూచి, ఆమెను వివాహమాడ సంకల్పించెను. అటులే ఆమెయు గోర వారిరువురకు అచ్చటనే పరిణయమాయెను. అందుచే నతడు అచటనే పరవతో గాలక్షేపము జేయుచుండెను. వారి పోషణార్థమై గండయలూరు గ్రామవాసి నర్వము నొనంగుచుండెను.

కొంతకాలమునకు ఆతనికి మరల దీర్థక్షేత్రదర్శన లాలసత్వ ముదయింప బయలుదేరి, అందందు క్షేత్రనాథుల పద్యములచే గీర్తించుచు, పక్షితీర్థమును జేరెను. అచట సాంబశివుడే అతనికి అన్నపానముల నేర్పాటు గావించెను. అంత నుత్తర భారతమునగల

క్షేత్రములగూడ దర్శించి సుందరుడు తిరువట్టూరునకు జేరెను. ఈ గ్రామమున 'సంకిలి' అను కన్య శివభక్తునే వివాహమాడ నిశ్చయించి, యిట శివ సేవాపరుగ్నమై యుండ, నామెను సుందరమూర్తి జూచుటయు, వచ్చే అమె యితని గాంచుటయు జరిగెను. పరస్పర ప్రేమ పాశబద్ధులై, వారిరువురు వివాహమాడిరి. వివాహసమయమున వకుళ వృక్షచ్ఛాయలో బరస్పర మొండొరులు ఎడబాటు కాగూడదను ప్రతిజ్ఞల వారు గైకొనిరి.

కాని కొంతకాలమైన పిమ్మట గమలాలయమున గల వల్మీక నాథుని సేవించు బుద్ధి వొడమ నాతడు పయనమయ్యెను. సంకిలి కిడిన వాగ్దానము భంగమగుటచే నతడు వెంటనే అందుడయ్యెనట. కాంచీనగరమునకు పరసాయమున వరుగుదెంచి ఏకామ్రేశ్వరుని నేత్రభిక్ష నిడ ప్రార్థింప, నా మహాదేవు డనుగ్రహించి వామనేత్రము నొసంగెనట. అంత గమలాలయమునకు జేరి, వల్మీకనాథుని ప్రార్థింప కుడికన్నుగూడ వచ్చెనట. అట నా దేవదేవుని అనేక వృత్తములతో గీర్తించి, ప్రథమ భార్యయగు పరవను జేరబోవ, నామె యాతని దిరస్కరించెను. ఎట్టకేలకు శివానుగ్రహముచే వారిరువురికి మరల బొత్తు కలిసెను.

తనతో భేదాభిప్రాయములుగల కలికామనాయనారుని వ్యాధిని నిర్మూలింపజేసి, అతని స్నేహము నార్జించె సుందరమూర్తి. మరల దక్షిణక్షేత్రములకేగి రామేశ్వరాదుల దర్శించి ఆ యా మూర్తుల స్తుతించి, కమలాలయమునకు నాయనారుచేరెను. అప్పుడాతనిపెంట

చేర దేశాధీశుడు సపరివారముగ నుండెను. ఆ భూపాలకుని కోర్కిపై వానితో బయలుదేరి, మార్గమధ్యమున పంచనద క్షేత్రమును జూచి, పిమ్మట చేర పెరుమాళ్ళని నగరమునకు సుందరమూర్తి ఏగెను. కొంతకాలమట నుండి, రాజలాంఛనములతో బూజాగౌరవముల స్వీకరించి, తిరుగుప్రయాణమగుచుండ నా రాజు, నా రాజగురువును అనేక ధనకనక వస్తువులతో సన్మానించి, సైనికులనిచ్చి పంపెను. కాని మార్గమధ్యమున దోరులు ధనమునంతటిని అపహరించిరి. అయినను పరమేశ్వరానుగ్రహమున నవి లభింప 'పరవ'ను చేరి, సుందరమూర్తి నాయనారు సుఖముగ నుండెను.

ఇట్లుండ, సుందరమూర్తి ఆ భూపాలునిజూడ కొంత కాలమట మండి మహోదయమను గ్రామమున మహేశ్వరుని ప్రార్థించెను. అటనుండి సుందరమూర్తి నాయనారు కైలాసమున శివసాన్నిధ్యమును జేరెను.

మాణిక్కవాచకనాయనారు

సంప్రదాయము ననుసరించి మాణిక్కవాచకనాయనారు బ్రాహ్మణ శైవ కుటుంబమున వడవూరు గ్రామమున మధుర ప్రాంతముల క్రీ. శ. తొమ్మిదవ శతాబ్దమున జనించెను. అతని, గ్రామనామమున వడమీరార్ అనియు నందురు. అతని సర్వాకర్షణ స్వరూపము, విద్యావైదుష్యము సర్వజన సమ్మోదకరముగ నుండెను. అందుచే పుధురాధీశ్వరు ఆస్థానమున ఇరువది వత్సరములు పూర్తి కాక పూర్వమే మంత్రి పదవి అతనికి ప్రాప్తించెను.

పై విధముగ సకలైశ్వర్య సుఖసంపదల నుయ్యలలూగు చుండినను, ఆతనికి మనశ్శాంతి లేదయ్యెను. ఇట్లుండ నా రాజు అశ్వముల గొన్నింటి గొన వతని నుద్యోగించి, తిరుప్పుండురై పురమునకు బంపెను. ఆట అతని అదృష్టవశమున మార్గమధ్యమున గల పెరుందురై గ్రామమున నున్న ఆలయమున కత డరుగ, నచట నొక నిమ్మచెట్టుక్రింద శిష్యుల కుపదేశించుచున్న సద్గురువు అతనికి ప్రత్యక్షమయ్యెను. సద్గురువు దర్శనముచ వతనికి హృదయ ముబ్బొంగ నాతడట నిలిచిపోయి, రాజకార్య నిర్వహణమునే విస్మరించెను. మరియు నా ఆలయోద్ధరణమునకై ఆ ధనమును వెచ్చించెను.

క్రమముగ నీ విషయము నాలకించిన ప్రభువు అతని బంధితుని గావించెను. కాని అశ్వములు నాయనారు వచనముల ప్రకారము మధురను జేరగ, రాజు సంతోషించెను. కాని విశేసమ యమున నవి నక్కల రూపముల దాల్చి ఆ నగరమున సంక్షోభము జేసెనట ఇంతలో మధురా నగరమునకు ప్రక్కనగల పైఘనది పొంగి పురముపై బడియెను. అందులకు నా భూపాలకుడు భక్తుడై అతని జెరసాలనుండి విడిపించెను.

అంత నాయనారు సర్వ ప్రపంచ బాధ్యతలనుండి విముక్తుడై, విశ్వేశ్వరు పద్య కీర్తనములచే గీర్తించుచు, దేశమున బర్యటింప జొచ్చెను. ఆతని రచనము లాబాలగోపాలమునకు మత్తేజకరములై భక్తిజ్ఞాన ప్రబోధకములై యొప్పారెను. మాణిక్కవాచకుడు క్రమ

ముగ జిదంబరమునకు జేరి, తన రచనముల బాడుచుండ, నా రచనములన్నియు లిఖితము లయ్యెను. ఈ గ్రంథమే 'తిరువాచకము' నా ప్రఖ్యాతి నొంది, యింటింట నుపయుక్తము నొందియున్నది. కాలాంతరమున నాతడు చిదంబరేశ్వరునియం దైక్యము నొందెను.

తిరుమూల నాయనారు

తిరువావడుదుర యను పురమునకు దగ్గరగల చాత్తగ్రామమున మూలుడను గొల్లవా డొకడుండెను. అతడు నిత్యము గ్రామపశువుల కావేరిప్రాంత కాననములకు గొనిపోయి, మేపి, సాయంకాలమునకు నితర కాపరులతోబాటు స్వగ్రామమునకు దిరిగి జేరుచుండెను. కాల వశమున నొక దినమున నతడా అరణ్యమున మరణింప, తన తోడికాపరులు దుఃఖించుచుండిరి. ఆ సమయమున నా మార్గమున జనుచున్న ఒక శివయోగి జూచి, కరుణజనింప, నొకచో తన దేహమును దించి, ఆ బాలుని దేహమున ప్రవేశించెను. పశుకాపరుల కానందముగ మూలుడు నిద్రనుండి లేచినట్లు లేచి, కూరుచుండ, వారు పశువులతో గ్రామమునకు వెడలిరి. ఈ క్రొత్త మూలుడును మౌనముద్రతో నూరును జేరి, పశువులు నిజ గృహముల కేగినను, దనకు అంతయు గ్రొత్త యగుటచే నొక్కచో నుండిపోయెను. భార్యా బంధు మిత్రులు ప్రతిమలాడినను, వారిని గుర్తింపలేక పోయెను.

అంత వారు అతని దఃజింప, నా మూలుడు తిరువావడుదురై క్షేత్రమునకు జేరి, ఒక అశ్వత్థ వృక్షముక్రింద నివసించుచు, అట,

దవ అసమాన ధీవిశేషమున గామికాది శైవాగమ సందోహముల మూడువేల వృత్తములలో ద్రావిడమున విరచించెను. ఈ గ్రంథము 'తిరుమంత్ర' మని ప్రఖ్యాతి నొందెను.

కారక్కాలమ్మ

చోళరాజ్యమున గారక్కాలు అను గ్రామమున ధన దత్తుడను వైశ్యుని కుమార్తెగ పుణ్యవతి జనించెను. ఆ పుత్రికను ఆతడు పరమదత్తు డను వాని కొసంగి పరిణయము గావించి, పుణ్యవతి ఏకైక పుత్రిక అగుటచే నల్లునిగూడ నింటివద్ద నుంచుకొని, వ్యాపారమునకై అల్లునికి విశేషధనము నొసంగెను. పరమదత్తుడును వ్యాపారమునుజేసి, ధనము నార్జించి సుఖముగ నుండెను.

ఇట్లుండ నొకదినమున పరమదత్తుడు రెండు మామిడి పండ్లను పుణ్యవతికి బంపెను. కాని అత డింటికి జేరులోపల నొక శివ భక్తుడు ఆకటిగొని అర్థింప, పుణ్యవతి అతని కొక ఫలము నొసంగెను. అంత భర్త అరుదెంచి, ఒక పండును భుజించి, రెండవదాని విషయము నడుగ, నామె చింతించి, లోనికరిగి, శివుని ప్రార్థింప నామెకు పరమేశ్వరుడొక ఫలము నిడెనట. దానిని భుజించిన భర్త ఆశ్చర్యచకితుడై విషయము నారసి, భార్యయొక్క అసాధారణ భక్తిశక్తులకు విస్మయము జెంది, ఆమెను భార్యగ జూచుట దోషభూయిష్ఠముగ నిర్ణయించుకొని, తదనుగుణముగ వ్యవహరించుచుండెను.

కొంతకాలమునకు వ్యాపారవ్యాజమున పాండ్య దేశమున కేగి, అచట నొక వైశ్యకన్యకను వివాహమాడి, అందే అతడుండెను. ఈ విషయమున నాలకించిన పుణ్యవతి బంధువుల సహాయమున నాతని చెంతకు అరుగ, నాతడు సతీసుత సమేతముగ పుణ్యవతికి పదస్కరించి, ఆమె తన భార్యకాక దనకు దేవత యని పలికెను.

అంతట పుణ్యవతి పుణ్యక్షేత్ర దర్శన లాలసయై కైలాస మువ కరుగ నిశ్చయించెను. అచట కైలాస పర్వతమును పాదము లతో క్రొక్కరాదని నిశ్చయించి, ఆమె తన శిరోభాగముచే గైలాసగిరి నెక్కెను. శివాజ్ఞ ననుసరించి, ఆమె తిరువాలంగుడులో నివసించుచు, శివసేవల గావించుచు నుండెడిది. ఆమె శివస్తోత్ర ముల ననేకము రచించి ధన్య యయ్యెను.

నీలకంఠ నాయనారు

చిదంబరక్షేత్రమున గుమ్మరి వర్ణమునకు జెందిన, సత్యధర్మ శీలపరుడై, గృహస్థ ధర్మమును నడుపుకొనుచు శివ సేవారతి నొక డుండెను. శివుడు క్షీరాబ్ధి మథనకాలమున హాలాహలము క్రింగి, నీలకంఠుడైన శివునిగూర్చి ఎక్కువగ జెప్పుచుండువాడుగాన నితనికి నీలకంఠుడని పర్యాయనామ మేర్పడెను.

కాలవశమున నొక నాడతడు ఒక వేశ్యగృహమున కరిగి, స్వగృహమున కరుదెంచుట గనిన భార్య, అతని నిందింపక, నిక తవ శరీరమును దాకుట కతనికి అధికారము పోయినదని వచించెను.

అందులకు వగచి, నాటనుండి స్వీయ భార్యా శరీరమేగాక, సకల స్త్రీ శరీరములును పవిత్రములని, పూజ్యమని, అతడు విశ్వసించి, అట్లు అవలోకింప ప్రతిజ్ఞ గొనెను.

కొంతకాలమున కతని గృహమునకు శివయోగి యొకడు వీతెంచి, తనయొద్దనున్న యొక భిక్షాపాత్రమును, జాగ్రత్తపరుప నీలకంఠున కొసంగి, యాత్రార్థమై వెడలిపోయెను. కొంతకాలమునకు తిరిగివచ్చిన యోగి తన పాత్రనర్థింప, నీలకంఠుడు పాత్రకొరకై వెదకి, యింట గానరాకుంటచే వగచి, శివయోగికి జరిత్రను మనవి జేసి క్షమింప గోరెను. కాని శివయోగి నమ్మతింపక నా దంపతులిర్వురు జేతుల వట్టుకొని కొలనిలో స్నానమాచరించి, పాత్రను అపహరింపలేదని వచించినచో నమ్మతించెదనని వాకొనెను. కాని స్త్రీ శరీరమును దాకనను ప్రతిజ్ఞ ఎట్లు? అందుచే నొక దండమును గొని దంపతులు చెరియొక చివర బట్టుకొని స్నానమాచరించుచుండ గాంచి, అతని దీక్షాపాలనమునకు సంతసించి, శివయోగి రూపమున మున్న మహేశ్వరుడు వారికి వృద్ధత్వమును నివారించి, అదృశ్య మయ్యెను. జితేంద్రియులు కావున వారికి నిత్య యౌవనత్వమును ప్రసాదించి, తన సన్నిధానవాసమునుగూడ బరమశివు డొసంగెను.

ఇయర్పగై నాయనారు

చోళదేశమున కావేరి సముద్ర సంగమస్థానమున గావేరీ పట్టణమున ఇయర్పగై నాయనారుండెను. అతడు వైశ్యకులజుడై

శివైకైంకర్య దీక్షాపరుడై యుండెను. శివభక్తులెప్పు డేది యడిగినను దానమిచ్చుటయే అతని మహిమ. అతని కీర్తి నల్దడల ప్రసరించెను.

అతని పరీక్ష సేయుటకై శివు డొక బ్రాహ్మణ రూపమున నేతెంచి, నాయనారుతో, అతని భార్యను దన కిమ్మని గోరెను. అందుల కానందము నొంది, భార్యచే నమ్మతింపజేసి, ఆ బ్రాహ్మణు నెవరును హింసింపకుండుటకై, తానే ఆయుధహస్తుడై నిలచెను. బ్రాహ్మణుడు ఆ సతిని గొని ముందడుగుచుండ ఆయుధ హస్తుడగు నాయనారు వెనుక జనుచుండెను. అలతిదూరమననే ఆ యూరివారు యీ సంఘటనమునకు వగచి, ఆ సతీమణిని రక్షింప, బ్రాహ్మణు నాటంకపరచిరి. కాని నాయనారు వారి నెదుర్కొని పారద్రోలెను.

అందుల కానందము జెందిన బ్రాహ్మణరూప శంకరుడు వారిరువురికి సాక్షాత్కరించి, వారికి శివసాయుజ్యమును ప్రసాదించెను.

నేత్రేశ (కన్నప్ప) నాయనారు

పొత్తప్పనాడునందు ఉడుప్పూరిలో బోయల రాజైన నాదదనువా డుండెను. అతనికి భార్య దత్త. వారికి షణ్ముఖ వరప్రసాద బలమున నొక సుతు డుద్భవింప వానికి దిన్నడు అను నామకరణ మొసంగిరి. బాల్యమునసే తిన్నడు విలువిద్యయం దారితేరి బాలకులలో నగ్రగణ్యుడై యొప్పారెను.

ఒకనాడు అతడు మిత్రులతో వేటకొరకు అరణ్యమున కరిగి, యొక అడవిపందిని వెంటాడి, పర్వేత్తి, అతిదూరము వెడలి,

ఎట్టకేలకు దాని జంపెను. శ్రమదీర్చుకొని, కొంచెము నీరమును త్రావ బ్రక్కనున్న సువర్ణముఖి నదికి బోయి, అటనున్న ఆలయ మును, అందు నేకాంతముగనున్న శివలింగ స్వరూపమును గాంచి ముగ్ధుడై, భక్తుడై, యిట కాననముల నొక్కడుగ నున్న యీ ఈశ్వరునకు ఆహారపానీయము లెట్లు అని చింతించి, శంకరునకు ఆకలి యున్నదేమో అను విశ్వాసమున దన యాకలిదప్పుల మరచి, ఏకాగ్రచిత్తుడై చింతించి, ప్రథమతః శివునకు ఆహారమును నివేదింప దిన్నడు ఎంచెను.

ఒక్క శివుని ఆట వదలి చనలేక, పలు పర్యాయములు వెనుదిరుగుచు, నెట్టకేలకు నా వరాహ శవమున్న చోటునుజేరి, దాని మాంసమును పచనము గావించి, ఆ మాంసమును జేత బట్టుకొని, ఒక చేత బుష్పముల ధరించి, నోట జలమును గైకొని, తిరిగి శివుని చేరెను. నోటనున్న జలముల లింగమునకు స్నాన మూచ రింపజేసి, పుష్పములతో బూజించి, మాంసమును నివేదించెను. ఆతని భక్తి కపరిమితానందము నొందిన పరమ శివుడు స్థూల శరీరముతో ప్రత్యక్షమై, యాతని నివేదిత పదార్థముల స్వీకరించెను.

నాడు మధ్యాహ్నము శివార్చనమునకై వేంచేసిన శివార్చకుడు, ఆలయమునగల మాంసఖండములను, ఎముకలను జూచి, ఆలయమును శివుని గళంకమొనర్చినవా డెవడని సంశయించి, చింతించి, అంతయు శుద్ధిచేసి, యథాశాస్త్రముగ శివుని బూజించి, నై వేద్యమునుంచి, జరిగిన అపచారమునకై కైలాసనాథుని ప్రార్థింప, నా గిరీశుడు

తిన్నని భక్తి ప్రపత్తిని నిరూపింప నా శివార్చకుని మరునటిదినము ముందుగ ఆలయమున కేతెంచి, దాగి, జరుగు విషయముల దర్శింప నాన నిడెను.

యథాపూర్వకముగ దిన్నడు ఆలయమున కరిగి, పుక్కిట జలముతో లింగాభిషేకము జేసి, తన శిరమునన్నున్న పుష్పములతో పూజించి, మాంసమును శివునకు బెట్ట మధ్యుక్తుడయ్యెను. కాని శివుడు ప్రత్యక్షము కాకుగదా! అందులకు వగచి, కారణముగానక, అతి దుఃఖమున నతడుండ, నంతలో శివనేత్రము ఒకటి నీరు గ్రక్కుచుండెను. అందుల కాశ్చర్యమున దిన్నడు నేత్రమును దుడిచినను, నది నివారింప, రక్తము గారజొచ్చెను. శివుని కెంత బాధగనున్నదో యీ కన్నువలన అని తిన్నడు మిగుల చింతాక్రాంతుడై, బాధానివారణమునకై ఎంత యత్నించినను రక్తము నిలువదయ్యెను. పరమ భక్తాగ్రగణ్యు డగుటచే నతని కుపాయము దొరికెను శివ నేత్రమునకు దన నేత్రము నపర్చుట సమంజసమని విశ్వసించి, తన ఖడ్గమున దననేత్రము నొకదానిని దీసి, మహేశ్వరున కర్పించెను. కాని వెంటనే శివ ద్వితీయ నేత్రము గూడ జల, రక్తముల వదలజొచ్చెను. అయినను భయము జెందని తిన్నడు, తన రెండవ కన్నునుగూడ శంభువున కర్పింప సంసిద్ధుడై, ఆ నేత్రమునుగూడ దీసిన తా గ్రుడ్డి యగుగాన, నీ నేత్రము నెట నుంపవలయ నో గానరాదు కావున, ఉమాపతి ద్వితీయ నేత్రస్థాన మున దన పాదమును గుర్తుగనుంచి, ఖడ్గముచే దన నేత్రమును

దెరుక సుద్యుక్తుడయ్యెను. అప్పుడు గౌరీపతి అతని అపార భక్తి విశేషమునకు సంతుష్టుడై సాక్షాత్కరించి, రక్షించెను. దాగియున్న అర్చకుడు అచ్చెరువంది, తన భక్తి లేమికి సిగ్గుజెందెను.

ఈ విధముగ శివునకై స్వీయ నేత్రముల నర్పించిన మహా భక్తుడగుటచే నతడు 'కన్నప్ప' అనియు, 'నేత్రేశు' డనియు ప్రఖ్యాతుడయ్యెను. అతని భక్తియు, దానికిమించిన త్యాగము అపారము, అసామాన్యములుగదా!

మూర్తి నాయనారు

పాండ్యదేశమున సుధురానగరమున సుందరేశ్వర సేవాకైంకర మున మునింగి, నిత్యము గంధలేపనము నొసంగు శివ మహాభక్తుడు మూర్తినాయనారు. జైనమతమును స్వీకరించిన కర్ణాటక రాజు మదు రనుగూడ బాలించుచు, సుందరేశ్వర కైంకర్యములకు నాటంకముల గొలుగజేయుచుండెను. ముఖ్యముగ మూర్తినాయనారుకు చందన కాష్ఠములు అలభ్యమయ్యెను. అందుచే శివభక్తులు, అందును మూర్తి నాయనారు మిగుల వంత నొందెను.

ఇంతలో నా రాజు అకస్మాత్తుగ మరణింప, నతని రాజ్యాధి పత్యమునకై పుత్రులు లేకుండుటచే మంత్రులు సంప్రదాయవిధాన మును నిరూపించి, పట్టపుటేనుగునకు పూలమాల నొసంగి నగరములోనికి బంపిరి. అదియు పురవీధుల దిరిగి, ఆలయముదగ్గరనున్న మూర్తి నాయనునకా హారమును వైచి, తనపై గూరుచుండ చేసికొనెను.

అందులకు హర్షించి, మంత్రులు ఆతనికి బట్టాభిషేకము చేయగ, నా మూర్తినాయనారు రాజలాంఛనముల ద్రోసి వైచి, విభూతియే పట్టాభిషేకద్రవ్యముగను, రుద్రాక్షలే ఆభరణములుగను, జటయే కిరీటముగను మంచుకొని, రాజ్యపాలనమునకు గడంగెను. ఆతని శివభక్తి మహాత్మ్యమున జైనమతము నిర్మూలింపబడి, శైవము సుస్థిరత నొందెను. ప్రభువై యుండియు, శివభక్తుని చిహ్నములనే యుపయోగించుచు నానందించిన అదర్శవంతుడైన మూర్తినాయనారు గొప్పదన మెంతటి దనవలయును.

అపరవీరగమ్య నాయనారు

నందనారు అను పంచముడు చోళదేశమున ఆదనూరు గ్రామమున నుండెను. అతడు మిగుల శివభక్తియుతుడై శివధ్యానపరుడై యుండెను. చర్మవాద్యములకు చర్మమును పేయుట కుంపృత్తిగ నుండె నాతనికి. కాని శివుని ప్రత్యక్షముగ దర్శింప నలవికాకుండుటచే, దేవాలయ ముఖద్వారమునకు ఎదుట నిలువబడి, మహేశ్వరుని అనేకరీతుల ప్రార్థించి అతడు తృప్తి పడెడువాడు.

ఒకపర్యాయము ప్రక్కనగల తిరుప్పంగూరునకు జని, అట నున్న పరమేశ్వరు దర్శింప నతి ప్రేమభక్తి పూరితుడై ద్వారమునకు నెదుటగ నిలచియుండుటగాంచి, ప్రేమమూర్తి యగు శంకరుడు భక్తుని అనుగ్రహించి, దర్శనమునకు అడ్డముగ నున్న నందీశ్వరుని ప్రక్కకు జరుగ నాజ్ఞాపించెనట. అంత నా నందీశ్వరుడు ప్రక్కకు తొలగి, నందనారునకు శివ దర్శనమగునట్లు గావించెను.

నందనారు భక్తియుక్తుడై అనేక శివక్షేత్రముల దర్శించుచు, నందందు తటాకాదుల నిర్మించుచు, శివభక్తులసేవయు జేసికొను చుండెను. అటులే చిదంబర క్షేత్రమున నటరాజ దర్శనలాలసుడై అచటెంచి, ప్రపత్తితో నటరాజును ప్రార్థించుచు, దన నీచ జన్మ మును నిందించుకొనుచు, నెల్లరవలె లోనికరిగి, కనకసభను గాంచు అదృష్టము లేమికై మిక్కిలిగ దుఃఖించుచుండెను. అట నటరాజ స్వామి అతని వనుగ్రహింపనెంచి అచ్చటగల బ్రాహ్మణ సభాపతికి స్వప్నమున దోచి, నందనారుచే అగ్నిప్రవేశము చేయించిన, సద్బ్రాహ్మణు డగునని తెలిపి, అట్లు గావించి, అతనిని ఆలయము లోనికి దీసికొని రండని ఆజ్ఞాపించెను. అటులే నందనారునకుగూడ శివుడాజ్ఞాపించుటతో, నా బ్రాహ్మణసంఘ సహాయమున నేర్పడిన అగ్నిగుండమున బ్రవేశించి, ప్రపూతుడై వెలుపలకు రాగ, గాంచి, సద్బ్రాహ్మణు లాతని ఆనందముతో ఆలయములోనికి గొంపోయిరి. అటగం సర్వానందమయ కనకసభను, అందు అధిష్ఠించియున్న సమ్మోహనరూపుని నటరాజస్వామిని దర్శించి, అవ్యయానందమున మునింగి నందనారు శివ సాయుజ్యమును పొందెను.

నమినందియడిగళ్ నాయనారు

చోళమండలమున ఎమంపేరూరు గ్రామమున నమినంది యడిగళ్ నాయనారు అను బ్రాహ్మణుడు శివభక్తి అతిశయింప, నిత్య పంచాక్షరీ జపమున మునిగియుండెను. అప్పుడప్పుడతడు తిరువాలూరున కరిగి, అందుండు వల్మీకనాథుని సేవించుకొనుచుండెను.

ఒక దినమున యథాప్రకార మతడటకేగి దీపారాధనమున ఘృతము లేకుండుటచే, నొక గృహమున కరిగి ఘృతమునకై అర్థించెను. కాని ఆ గృహస్థుడు జైనమతావలంబకుడగుటచే హేళనముగ, శివ పాలమున నగ్నియుండునుగదా యింక దీపారాధన ఏల అని వచించెను. అందులకు జింతించి, నాయనారు అలయమునకు వచ్చి, మనోవ్యాకులమున నుండ, నశరీరవాణి ప్రక్క కొలనులోని ఉదక ముతో దీపమును వెలిగింప నాజ్ఞ నిడెను. ఆతడటులే జేయ జ్వాజ్వల్యమానముగ నా దీపిక వెలుగ జొచ్చెను.

అదే విధముగ నతడు నిత్యము గావించుచు ఆనందమున నుండెను. ఇల్లుండ జైనరాజుల నోడించి, దండియడిగళ్ నాయనారు రాజ్యము నధిష్ఠించి, తిరువాలూరి ఆలయాధికారిగ నుండ, నతని ప్రార్థించి నియమించెను. దాని నిర్వహించుచు నొక దినమున మహోత్సవమును జరిపి, అందు అనేకజాతులు గలసియుండుటచే దా మైలపడినట్లు భావించి, స్నానాదికముచే ప్రాయశ్చిత్తాది కర్మల బరిశుద్ధత నొంద నుద్యుక్తుడగుట, బరమశివుడు స్వప్నమున దోచి, నా యూరనున్నవారెల్లరు శివస్వరూపులని దెలియబరచెను. అట్లు తన అజ్ఞానమును బారద్రోలి. తిరువాలూరు కమలాలయముల శివసేవారతి నుండి ఆతడు శివసాయుజ్యము నొందెను.

మూర్ఖ నాయనారు

తొండమండలమున దిరుపేర్కాడు గ్రామమున నొక వెలమ శివభక్తుడుండెను. అతడు శివభక్తులకు విరివిగ నిత్య సమారాధనము

గావించుచుండెను. కాని కాలగతమున నతని సంపదయంతయు నశ్యమగుటచే, గుంభకోణమున జూదముచే ధనము నార్జించుచు, యథాపూర్వకముగ సమారాధనముల నిర్వహించుచు. కాని తన ధనార్జనాపద్ధతి దూష్యమని వచించువారిని అతడు కడు మూర్ఖుడై హింసించుటయు, జంపుటయు జరిగెడిది. అందుచే నతనికి మూర్ఖ నాయనారని ప్రఖ్యాతి గలిగెను.

ఈ విధముగ పర శివభక్తితో సేవారతి జంగమసేవాకార్యమున, శివాలయ స్థాపన విధానమున, శివ కైంకర్య లాలసత్వమున, సర్వత్యాగ మహాత్మ్యమున, భక్త్యేకమున, దక్షిణాపథమున దమ అపార శివభక్తి పారవశ్యమున అత్యుత్తమ అభౌతిక వృత్తగా నోన్మత్తత దేశము నల్లడల మించెత్తి, దక్షిణ దేశము సంపూర్తిగ శైవతత్పరము నా ప్రసిద్ధి నార్జించి, నాయన్మారులు నాయనారులు అని ఖ్యాతిగాంచిన శివభక్తుల మధుర చారిత్రముల గొన్నింటి గాంచియున్నారము. పరమశివుపై భక్తి అతిమానుష అమానుష కార్యముల గావించి, ఒక్కొక్కచో బాహ్యదత్వమునుగూడ ప్రదర్శించి, తమకు ఎదురాడు నెల్లర, చివరకు భార్యాసుతులనైన సంహరింప వెనుకంజ వేయని వీరి శివభక్తి లాలసత్వము అనమానము. శివకైంకర్యమునకై ఎట్టి దారుణ కార్యమునైనను, ఎట్టి హేయ కార్యమునైనను జేయుటకు వెనుకాడని వీరి భక్తితత్పరతయు ససాధారణము. దక్షిణ దేశమున ప్రబలిన శైవ మతమునకు వీరసమాన ప్రాతిపదిక లనదగును. వీరి శైవసిద్ధాంత మగ్నతయే, నా యా కాలములి

విజృంభించిన జైన, బౌద్ధమతముల, దక్షిణ భారతమున క్షీణ మొనరించి, రూపుమాపిపై చనడమున అతిశయోక్తి గానేరదు.

ఈ అరువది ముప్పురు నాయనారుల చరిత్రమును పైక్కి యారు అను నాతడు రచింప, నది 'పెరియపురాణము' నా ప్రఖ్యాతి నార్జించి, సర్వవ్యాప్తమై, నిత్యపారాయణ యోగ్యమై, సర్వ శైవుల హృదయస్థానముల నలంకరించెను. ఈ గ్రంథకర్త మద్రాసుదగ్గర కున్నత్తూరు గ్రామమున నివసించెడివాడు అని ప్రతీతి. అట్టి రచన మును దక్షిణాపథమునకు ప్రసాదించి, అతడు ధన్యత గాంచెనుగదా!

ద్వాదశాచార్యులు

'రేవణోమరుల శ్చైకోరామస్సిద్ధాత్రయ స్స్మృతాః। శ్వేతా చార్యో లాకులీశో నీలకంఠో జగద్గురుః॥ ఉద్భటః కోటిపల్లిశ్చ వేమారాధ్యః ప్రకీర్తితః। శ్రీపతి ర్మంచనశ్చైవ మల్లికార్జున పండితః॥' అను శ్లోకార్ధమున దోచు ద్వాదశాచార్యులు శైవ ప్రచారమున ప్రముఖులుగ పరిగణింపబడియున్నారు. ముఖ్యముగ వీరి జీవిత విశేషములగూర్చి యిసుమంత జూచెదముగాక.

రేవణారాధ్యుడు: ఇతడు కుల్యాపాకపురమున సోమేశ్వరలింగ సముద్భవుడని సంప్రదాయము. శివాద్వైత సిద్ధాంత ప్రచార మాతడు గావించెను. అధికంకరుని ప్రజ్ఞావిశేషములకు సంతోషించి, చంద్ర మౌళీశ్వర లింగమును బహూకరించెను. కైలాసాది యాత్రల నన్నింటిని దర్శించెను. ఆతని భార్య దుర్గాదేవి. ఆమెవలన త్ర్యంబకేశ్వరాది పుత్రులు ఆయనకు కలిగిరి.

పరులారాధ్యుడు: ఈతడు భారద్వాజస గోత్రమున నదా శివాంశమున జనించి, శైవసిద్ధాంత ప్రచారము జేసెను. గోకర్ణ క్షేత్రమున దపస్సుగావించెను. అతని భార్య శివ జ్ఞానాంబిక ఆమె నామము గలది.

ఏకోరామారాధ్యుడు: ఇతడు రామనాథపుర లింగ జాతుడై అప్రాకృత దేహధారి అని ప్రతీతి. ఇతనికి ఘంటాకర్ణుడనియు నామాంతరము గలదు. హిమవత్పర్వతప్రాంతవాసి యితడు. ఎక్కువగ కేదార క్షేత్రమున మండును, అచట తటాకాదులగూడ నిర్మించెను. అచట కరాయుధ ప్రహుడను నా దటాక మొండు గలదట. ఆ ప్రాంతమున వీనికి అనేక శిష్యగణములు గలరు. కాశిక్షేత్రవాసియైన హరీతపుత్రుడగు విశ్వేశ్వరునికి నితడు జనించెను. ఇతనికి బల్లినాథుడను పుత్రుడుండెను.

శ్వేతాచార్యుడు: సర్వ వేదాంత తత్త్వదర్శియు, పదవాక్య ప్రమాణజ్ఞుడును అయిన శ్వేతాచార్యుడు అనేక మంది శిష్యులు గలవాడై శివాద్వైత సిద్ధాంత ప్రచారమును విరివిగ సాగించెను.

లకులీశాచార్యుడు: ఇతనికి లకులీశుడు అనికూడ నామాంతరము గలదు వామహస్తమున దండపండును, దక్షిణ హస్తమున లకులీ దండమును ధరించి యుండువాడు లకులీశుడు. ఆతనికి కుశిక, గర్గ, మిత్ర, కౌరుష్య, నామకులైన శిష్యులు వల్వురు గలరు.

నీలకంఠశివాచార్యుడు: పాశుపతవ్రత దీక్షాపరుడై, శివాద్వైత సిద్ధాంతానుసారముగ బ్రహ్మ సూత్రములకు భాష్యము నతడు

రచించెను. ఇతడు భారద్వాజ గోత్రీకుడు. ఈతని విషయము ముందు గ్రంథమున జూచెదముగాక.

ఉద్భటారాధ్యుడు: ఇతడు కాశీవిశ్వేశ్వరలింగ సముద్భవుడని శైవుల విశ్వాసము. అన్నపూర్ణా విశ్వేశ్వరులు జనకజనకులు. వల్లకపురాధినాథుడైన భోజరాజునకు గురువు. ఇతని భార్య లీలావతీ నామధారి సుందరి యనియు నామెకు నామాంతరము గలదు. ఈతడు చాతుర్వర్ణములకుగూడ గురువుగ నుండెను. శివాద్వైత మతప్రచార మను జేసెను. ఘూర్జర దేశమున భారద్వాజ గోత్రమున జనించెను. అనేక భూపాలురకు గురుదేవుడై విరాజిల్లెను. క్రీ.శ. ఎనిమిదవ శతాబ్దమువాడని యందురు. జయపీడ మహారాజాస్థానమున సభాపతి పదవిని నిర్వర్తించెడివాడు.

విశ్వారాధ్యుడు: కోటిపల్లి క్షేత్రమున నివశించెడివాడు విశ్వా రాధ్యుడు. అందుచే కోటిపల్యారాధ్యుడనియు నతనికి పేరు. భవానీ సోమేశ్వరులు తలిదండ్రులు. క్రీ.శ. పండ్రెండవ శతాబ్దమున నితడుండెను. కాశ్యపగోత్ర సంభూతుడు. చతుర్వేదసార, వృషభాధిప శతక, బసవరాజీయము మొదలగు గ్రంథముల నితడు రచించెను. శైవధర్మముల ప్రచారము గావించెను. అనేక శిష్యప్రశిష్య లితనికి గలరు. పాలం క్షేత్రమున నుండువాడు. అతడుండెడు గ్రామమును పాలకుర్తి యని అందురు.

వేమనారాధ్యుడు: బేలదేవి గ్రామనివాసి వేమనారాధ్యుడు. అతని తండ్రి మల్లికార్జునుడు, త్రిపురాంత కేశ్వరుడు అతనికి

గురువు. శ్రీశైలమల్లికార్జున లింగ సంభవుడుగ శైవుల సమ్మతము. విష్ణుదేవ భూపాలుడు యితనికి బేలదేవి గ్రామమును అగ్రహారముగ సమర్పించెను. ఇతడు అనేక యజ్ఞములు నాచరించెను. అతని భార్య శర్వాణి. అతనికి జ్యోతిర్నాథ, భీమనారాధ్య, ఘంటానాథ లనబడు అనేక శిష్యులు గలరు. వీరి యింటిపేరు [illegible] గోత్రము. భీమనారాధ్యుడని వ్యవహారము. సంస్కృత భాషలో వ్యోమారాధ్యుడని యందురు. మల్లికార్జున పండితారాధ్యునిచే గురుపీఠమున నధిష్ఠింపబడి [illegible] ప్రవచనము పాఠించెను. క్రీ. శ. పండ్రెండవ శతాబ్దమునకు ఇతడు చెందును.

శ్రీపతిపండితారాధ్యులు. ఇతడు శ్రీకరభాష్యమునకు కర్త యందురు. ఇతని తండ్రి మల్లికార్జునుడు. భ్రమరాంబాదేవి తల్లి. శ్రీశైల మహాక్షేత్రమున అతని వివాహము. జగద్గురు పీఠమున నానేక శిష్యకోటిని గలిగి యుండెను. క్రీ. శ. పదునొండవ శతాబ్దమునకు జెందినవాడు.

మంచన పండితారాధ్యుడు: ఇతడు సాంఖ్యాయన గోత్రజుడు. ఇతని పితామహుడు సోమశంభువు. సోమశంభువు గౌడదేశమున నానేక శైవమఠములకు ఆధిపత్యము వహించెను. మంచనారాధ్యుని గృహనామము శివలెంకయని. ఇతడు కాళహస్తి క్షేత్రమున గొంత కాలము వసించెను. శ్రీశైలమున దప మాచరించెను. క్రీ. శ. పదునొకండవ శతాబ్దమున మండెడివాడు. బౌద్ధ జైన మతములు ఖండించెడివాడు. కాశీనగరాది క్షేత్రముల దర్శించె నాతడు.

మల్లికార్జున పండితారాధ్యుడు : ఇతడు ద్రాక్షారామ క్షేత్రమున నుండెడువాడు. గౌరాంబా, భీమనపండితుల పుత్ర రత్నము, గౌతమ గోత్రజుడు. చాతుర్వర్ణ్యములకు గురుపీఠము నలంకరించి, త్రిలోక గురువను బిరుదముచే నలంకృతుడయ్యెను. శివతత్త్వసార, లింగోద్భవ దేవగద్య, అమరాష్టకము మొదలగు గ్రంథముల రచించెను. క్రీ. శ. పండ్రెండవ శతాబ్దమునకు నతడు జెందును. గుంటూరు మండల మునగల చందవోలు గ్రామమున మల్లికార్జున పండితారాధ్యుని సంబంధమైన శాసనము గలదట.

—o—

శైవ మత సిద్ధాంతము

సామాన్య శైవము

అప్యేక దివసం భక్త్యా యః
పూజయతి శంకరం।
సోపి యాతి శివస్థానం
కిం పునః సతతార్చయన్॥

భక్తిచే నెవడు [illegible] బూజించునో వాడు శివస్థానమును బొందును.

జెప్పునది ఏమిరా అని వద్మపురాణం [illegible]
అద్వితీయ ఆనందభాగ్య గరిమను వర్ణింపజాలి
వహించెను. అట్టి పరమశివునిగూర్చి అతని గుణ గణములు
అతని మహిమా విశేషములగూర్చి, వేదోపనిషత్పురాణములలో గల
యనేక విషయముల సమీక్షించియున్నాము. రుద్రునకు శివుని కెట్టి
తారతమ్యము గానరాదనియు, రుద్రుడే కాలాంతర శివలక్షణముల
నన్నింటిచే నంతరముగ శోభిల్లి, యజుర్వేదీయ శతరుద్రీయముతో
శివత్వమును బొంది, యట పురాణముల నేపింపబడి, పరిపూర్ణ
శివత్వమును బొందియున్నట్లు గాంచియున్నాము. ఈ రుద్ర-శివ
పరిణామ చారిత్రమున నెట్టి ఆర్యానార్యా విభేదముగాని, అర్య

ద్రావిడ ప్రసక్తిగాని లేదనియు చీర్మానించి యున్నాము. రుద్రుడు వైదిక దేవుడై, శివుడు ద్రావిడ దైవమనెడు సిద్ధాంతములు నమ్మి చీనముగాదనియు ద్రోసిపుచ్చియున్నాము. కొందరు దాక్షిణాత్యులు నేటికిని అట్లు భావించి శివుడు వైదిక వాఙ్మయమున గానరాడనియు, నందుచే God Siva is a Tamilian contribution to Aryan literature of the Post-Vedic period 119 వేదకాలానంతర ఆర్య వాఙ్మయమునకు శివుడు తమిళులకు ప్రదానమనియు గొందరి భావము. సంపూర్ణముగ నీ భావమునకు సమ్మతింపకున్నను రుద్ర-శివ విషయమునగాక శైవసిద్ధాంత ప్రస్తావనమున రామస్వామిశాస్త్రి మహాశయుడు Saiva-Siddhanta is one of the choicest products of the South Indian ie, Dravidian genius. But this doesnot mean that the Aryans and the Dravidians belonged to different ethnic stocks or that either of both came into India from outside. Both were autoct-honous in India — Aryans in the North and Dravidians in the south. They were one people and developed an interfused and interblended culture which is the Indian culture. Saiva-Siddhanta and Vedanta are but branches from a single stem 120 శైవసిద్ధాంతము దక్షిణ భారతము అనగా ద్రావిడుల పారమార్థిక ప్రజ్ఞావైదుష్యము యొక్క అపూర్వ ఫలము. అట్లనుటచే ఆర్యులు ద్రావిడులు ప్రత్యేకజాతులకు జెందిన

119. Sri K. C. Varadachasi: Prabuddha Bharata, 1954, p 394.

120. Sri K. S. Ramaswami sastri: Prabuddha Bharata, 1955, p 430.

వారనిగాని, వారు భారత దేశమునకు బరదేశములనుండి వలస వచ్చినవారనిగాని అర్థము గాదు. వారిరువును భారత దేశమునకు జెంది, ఆర్యులుత్తర భారతమున, ద్రావిడులు దక్షిణ దేశమున నివసించిరి. వా రొక జాతివారై సంయుక్తిక సమ్మిశ్రిత హైందవ సంస్కృతిని అభివృద్ధి నొందించిరి. శైవసిద్ధాంత వేదాంత ఒకే వృక్ష మూలమునకు జెందియున్నవి అని నమన్వ నెంచెను. కాని యిదియు చరిత్రా విమర్శవశీకర సమ్మతమో, అయినను శివునకుగాక శైవ సిద్ధాంతమున సంస్కృతి యాధారమనుట్లో వెక్కువ ప్రమాదము కావి శైవసిద్ధాంతముగూడ తొల్లి శైవమునుండి జని విషయమును ముందు గానబోలుట కొల్లారశైవమునకుగూ పాశుపత మాధారమని దోచక తప్పదు.

ఏదెట్లున్నను, ప్రథమతః శైవము పరిశుద్ధమై విభేదములులేక, నెట్టి సిద్ధాంత ప్రతిపాదనములు నిడక, పరమశివుని పూజార్చనావిధానమును బోధించు చుండును. భాండార్కరు మహాశయుని అభిప్రాయమున, గృహ్య సూత్రము రుద్రుని వివిధ కాలముల వివిధరీతుల నుపాసించు విధానముల నుపదేశించి యున్నను, అటగూడ నెట్టి మత మతాంతర భావములు గానరావు 121 పతంజలి కాలమునగూడ నెట్టి శైవమతశాఖలు ఉత్పన్నము కాలే దనియే అతని తాత్పర్యము. కాని కాలాంతర పరిణామమున శైవము

121. Sir R. G. Bhandarkar : Collected Works, Vol, iv p 164

It is not a single cult, but a federation of allied cults whose practices range from the serenest form of personal life in the faith to the most repulsive excesses 122 ఒక మతముగాక, అనేక శాఖల కూటీకరమై వ్యక్తిగత తీవ్రసాధనల నుండి హేయకర సాధనల వరకు గలిగి యొప్పారినది. ఈ శాఖలకు ముఖ్యముగ శివగీత, శివసంహిత, శివరహస్యము, రుద్రయామల తంత్రములును. 28 ఆగమశాస్త్రములును, శ్రీనీలకంఠాచార్యుని బ్రహ్మసూత్ర భాష్యమును, ఆ యా ఆచార్యులు నిర్మించిన కాలాంతర గ్రంథావళియు ప్రమాణములై శైవ శాస్త్రమును బహుశ మొనరించెను. వీని కాధారముగ పురాణములు, వేదోపనిషత్తులును, ఆధారభూతములై యొప్పారుచున్నవి.

అయినను శైవము శ్రౌతాశ్రౌత విభేదమున ద్వివిధముగ నున్నది. శ్రౌతము బాహ్యోక్తచందము శ్రుత్యాగమస్మృతిపురాణేతిహాస సమ్మతమై సకలప్రమాణ సమ్మతముగ నున్నది. అన్యము అశ్రౌతము. దీనికి గ్రంథప్రామాణ్యము లేక, దేశాచారము ననుసరించి వివిధరూపముల యలరారి యున్నది. అందును శ్రౌతము ననుసరించి శివారాధన తత్పరులై, భస్మ, రుద్రాక్ష, లింగ, శివదీక్షను గైకొనియున్న బ్రాహ్మణులను, దక్షిణమున ముఖ్యముగ ఆంధ్ర కర్నాటక దేశముల ఆరాధ్యులని యందురు. వీరు చాతుర్వర్ణములకు గురుస్థానము నలంకరించి యుందురు.

---

122. Prof. K. A. Nilakantha Sastri: The Cultural Heritage of India, Vol 4, P 63.

అటులే ఉత్తర దక్షిణ విభేదములచే నీ శైవము రెండు విధములు అందు ముఖ్యముగ గుజరాత దేశ ప్రాంతముల ప్రచారమునన్న పాశుపతము, కాశ్మీర ప్రాంతములగల ప్రతిభ సిద్ధాంతములు ఉత్తరదేశీయములు. ద్రవిడ దేశమున వనేక వాయనారుల ప్రబోధముచే వర్ధిల్లి అనేక భక్తకోటికి ముఖ్యకారణమై వెలిసిన శైవసిద్ధాంతము, ఆంధ్ర కర్నాటక దేశములు బసవేశ్వరుని ఆర్ద్ర తీయ తీవ్ర ప్రచారముచే విజృంభించి, విస్తరించి, వీరశైవమనియు, లింగాయతము అనియు పేర్కొనబడి వీరశైవము రెండను రూపాంతరములు. వీనిమధ్య కొలదిమ్యూనతాభేదము కలదని శ్రీనివాస అయ్యంగారు వ్రాసియున్నారు. "The Saiva System became divided into three different schools in regard to the question how far causal efficiency belong to the will of Siva and how far to the actions of the beings [123] సృష్టికి నిమిత్తకారణము శివసంకల్పమువకు ఎంతవరకు చెందియున్నది, ఎంతవరకు జీవుల కర్మమువకు చెందును, అను ప్రశ్నలపై శైవమతము మూడు విభాగములు పొందియున్నది.

అగమ శైవము దక్షిణదేశమున మరి, పాశుపతము గుజరాతు రాష్ట్రమునను, ప్రత్యభిజ్ఞ యనబడు ప్రతిభ సిద్ధాంతము కాశ్మీరాది ఉత్తరదేశ ప్రాంతముల వ్యాపించియున్నవి. ఈ కాలాముఖ, కాపాలిక, కాలముఖ, మల్లార, అఘోరి, వాత, లకీశ్వర

123. Sri V. T. Srinivasa Iyangar: Outlines of Hindu Philosophy, P 147

మొదలగు సంప్రదాయములు శైవమతమున గలవుగాని, అందు బెక్కు అప్రౌత విభాగమునకు చెందియున్నవి.

రాష్ట్రపతి రాధాకృష్ణ పండితుని అభిప్రాయమున ముఖ్యము లైన దాక్షిణాత్య శైవ సిద్ధాంతమునకును, కాశ్మీర ప్రత్యభిజ్ఞ సిద్ధాంతమునకు అనేకములైన పోలికలు గోచరించినను, We cannot say that the former owes its general structure or essentital doctrines to the latter 124 శైవ సిద్ధాంతము తన మూలసూత్ర నిర్మాణమునకు ప్రత్యభిజ్ఞపై నాధారపడెను అని వచింప జాలము అని వాకొనెను. అటులే యీ శాఖల తారతమ్యమును ప్రస్తావించి భాండార్కరు పండితుడుగూడ The doctrines of the Saiva School are more moderate and rational than the Pasupata School 125 పాశుపత మతము కంటె శైవసిద్ధాంతము సహేతుకమై, మధ్యమమార్గమున నున్నదని వచించును. కాపాల కాలముఖ విధానములవలె పాశుపతము అతిమార్గికముగ అతని అభిప్రాయము.

విల్సన్ ఉద్దేశ్యమున దండి దశనామ సన్న్యాసులు, జోగులు, జంగములు, పరమహంసలు, ఊర్ధ్వబాహులు, ఆకాశముఖులు, నఖులు, గుడారులు, రుఖరులు, సుఖరులు, ఉఖరులు, కారాలింగులు, సన్న్యాసులు మొదలగువా రందరును శైవ సంప్రదాయమునకు జెందిన

124. Dr. S. Radhakrishnan : Indian philosophy, Vol 2 p 922.

125. Sir R. G. Bhandarkar : Collected Works, Vol. iv, p 180.

వారు. అయినను అతని అభిప్రాయమున ఉత్తరదేశమున శైవము జనసామాన్యము పై నెక్కువ ప్రభావమును జూపింపలేదు. కాశీ మొదలగు శివ క్షేత్రముల చాల ప్రఖ్యాతములై యున్నను వాని ప్రభావము వైష్ణవమువలె ఉత్తరమున లేదని అ పండితుని తాత్పర్యము. శైవులలో వేషభాషలలో విమతాంత విభిన్నత్వము గాన పించినను, సిద్ధాంతములో మిగుల కలిసిపోయినట్లు విల్సను మహాశయుని భావము. శైవులు కరవీరమాలకు లింగాకారణము గావింప, రుద్రులు త్రిశూలాకారమైన [illegible] ఉత్తులు ధమరుకము మొవి, ముఖమున లింగ [illegible] లింగములు లింగముల శిరమున మంచు [illegible] పై లింగాకృతిని మ్రుదించుకొందురు అని విల్సను చూడవచ్చు పరిశీలనము. కాని వీరికి ప్రత్యేక సంఘములు లేకుండుటచే వెల్లరు కలిసిపోయి యుందురట. 126

ఈ శైవ సంప్రదాయములు ఎక్కువగ ఆగమ శాస్త్ర బద్ధములై యుండినను, కొన్ని విషయములలో విభిన్న భావముల ప్రకటించియున్నవి. పాశుపతమున, జీవుని కర్మమునకు స్వతంత్ర ముగ సృష్టికి నిమిత్త కారణమైయుండ, నా కర్మరూప క్రియాశక్తి ఈశ్వరేచ్ఛపై నాధారపడి యుండును. శైవసిద్ధాంతమున శివుడు సర్వకారణమైయున్నాడు. అందుచే జీవుని కర్మఫలితము లాతని నెట్లును అంటరావు. అతని కలుషితము జేయజాలవు. ప్రత్యభిజ్ఞ

126. H. H. Wilson: Hindu Religions, P 124.

విధానమున మహేశ్వరుడు సర్వస్వతంత్రుడుగాక, తన సత్య సంకల్పశక్తిచే సృష్టి గావించును. అందుచే వీరి సిద్ధాంతమున నిమిత్తకారణ మితరమున కెట్లును అన్వయింపదు. ఈ విధముగ గొన్ని విషయముల అభిప్రాయభేదములు గోచరము. ఆ యా విషయముల ముందు గ్రంథమున జూచెదముగాక.

పాశుపతము

'తథా పశుపతి మతం పాశుపతం శాస్త్రం భగవతా పశుపతినా పశుపాశ విమోక్షణాయ అథాతః పాశుపతయోగ విధి వ్యాఖ్యాస్యామః' (7) ఈ విధముగ పశుపతి మతము నాబడు పాశుపత శాస్త్రము పశుతుల్యులైన అజ్ఞ పాశ విమోక్షణమునకై భగవంతుడైన పశుపతిచే వచింపబడినది. ఆ పశుపతి యోగవిధానమును వ్యాఖ్యానించెదము అను వుప్పవంతుని శివమహిమ్న స్తోత్రమునకు వ్యాఖ్య రచించిన మధుసూదన సరస్వతీ స్వామి వచించెను. సాక్షాత్ పరమశివుడే జీవోద్ధరణ సంకల్పమున నతి కరుణామయ చిత్తుడై, యీ శాస్త్రమును ప్రతిపాదించియున్నట్లు విదితము.

ఇదే విధముగ మహాభారతముగూడ 'సాంఖ్యం యోగః పాంచరాత్రం వేదాః పాశుపతం తథా। జ్ఞానాన్యేతాని రాజర్షే విద్ధి నానా మతాని వై॥' సాంఖ్య యోగ పాంచరాత్ర వేద పాశుపత మతములు జ్ఞాన సాధనములు గల్గియున్నవని తెలిపి, 'ఉమాపతి ర్భూపతిః శ్రీకంఠో బ్రహ్మణః సుతః। ఉక్తవానిదమవ్యగ్రో జ్ఞానం

పాశుపతం శివః॥' (శాంతి 349-67) ఉమాపతియు, భూపతియు, బ్రహ్మదేవుని సుతుడును అయిన శ్రీకంఠుడైన శివుడు పాశుపత జ్ఞానమును దెలిపెను అని పాశుపతమునకు గర్త పరమశివుడుగనే వచించినది. కాని Whether this statement is to be understood in the sense that its founder was a human being, afterwards recognis d as an incarnation of Siva, or whether it is a mere general statement, ... without any special individual being concerned with it, is a question somewhat difficult to answer difinitely 127 దీని ప్రవక్త మానవుడైయుండి తర్వాత శివావతారముగ దీసికొన బడివాడను అర్థమువవో, లేక, నే వ్యక్తితో సంబంధము లేదము లకు సామాన్య అర్థమును బోధించు వాక్యముగ నీ వచనముల గైకొనవలయునో అను ప్రశ్నమువకు సునిస్పష్ట సమాధానము కష్ట తరము అని భాండార్కరు పండితుడు నందేహించెను. అవును, సామాన్య రచనములగూడ ప్రతిపాదికారకై దేవతలకు మహర్షులకు అన్వయింపజేయుట సామాన్యముగదా!

కాని ఈ సిద్ధాంతమును స్థాపించిన వ్యక్తి కాలాంతరమున శివునితో నేకత్వమున గ్రంథముల నుపయోగింపబడినట్లు ఆధారములు గలవని భాండార్కరు పండితుని నిశ్చయము. దీని కాధారముగ నా మహాశయునికి వాయుపురాణ (22 అ), లింగపురాణ (24 అ)

---

127. Sir R. G. Bhandarkar: Collected Works, Vol. iv, p 165-66.

ములలో గొన్ని గాథలు కనుపించెను. కృష్ణద్వైపాయనుని కాలమున, యదూత్తముడైన వసుదేవునికి వాసుదేవుడుగ జనించినప్పుడు, ఆ బ్రహ్మచారిగ లకులీనుడును నామమున స్మశానమున బారవేసిన శవమున ప్రవేశించి అవతరించెననియు, అది కాయావతారము, కాయావరోహణము నాబడునఁనియు, నప్పుడు తనకు కుశిక, గర్గ, మిత్ర, కౌరుష్యులను నల్వురు శిష్యు లుండెదరనియు, వీరు పాశుపతులై భస్మధారులై, మహేశ్వర యోగము నవలంబించెద రనియు, సమాప్తమున వారు రుద్ర లోకము నొందెదరనియు, మహేశ్వరుడు బ్రహ్మదేవునితో జెప్పెను. ఈ గాథ నాధారముగ నైకొని యుండనోపు, రాజపుత్రస్థానమున ఉదయపురమునకు పదునాల్లు మైళ్ళ దూరమునగల 'ఏకలింగిలీ' అను నాథసాంప్ర దాయిక ఆలయమున, నొక శాసనము గలదట. భృగుకచ్ఛ దేశమున 'లకుల' యను దండమును ధరించి, శివుడు మానవుడుగ నవతరించె ననియు, నందుకు భృగు ప్రార్థనములు కారణమనియు తెలిపి, అందు కుశికాది పాశుపతయోగులగూడ నా శాసనము ప్రస్తావించిన దట. అదేవిధముగ, 'చింత్రప్రశస్తి' అను శాసనమున, శివుడు భట్టారక శ్రీ లకులేశుడుగ నవతరించెననియు గలదట. లతాదేశమున కారోహణమున నత డుండెను. అతనికి కుశిక, గార్గ్య, కౌరుష్య, మైత్రేయ అను శిష్య చతుష్టయము పాశుపత పాలనమునకై యుండెడివారు. చతుర్విధముల పాశుపతమును ప్రచార మొనర్చిరని యీ శాసన విషయము. ఈ శాసనముల కాలము క్రీ. శ. 971 వ సంవత్సరము మొదటిదానికి, క్రీ. శ. 1274–1298 సంవత్సర ప్రాంత

ములు రెండవదానికి భాండార్కరు మహాశయుడు
మరల మైసూరు రాష్ట్రమున శిర తాలూకాలో లకులీ
శుల్లకుడుగ జనించెనని క్రీ. శ. 1143 వ సంవత్సరమునాటి
గూడ గలదట. 127

నర్వ దర్శన సం
పతమునకు లకులీశ పా
సందర్భముల ననుసరిం
of the name Lakul
who founded a Pas
అను ఒక వ్యక్తి యొ
పాదించుటయు, తథ్యమ
యము. లకులీశుడే వకులీమతమును
లేకుడు పూర్వ పురాణ ప్రమాణములరీతిగ కృష్ణద్వై
కాలమున, అనగా కృష్ణ వాసుదేవుని కాలమున మండివల్లుడు
సువిస్పష్టము.

అందుచే నీ పాశుపతము కలియుగారంభమున సాత్వత, భాగవత, పాంచరాత్రాది వైష్ణవ సిద్ధాంతములతో సహా శ్రీకృష్ణుని కాలమున జనించిన లకులీశునిచే ప్రబోధింపబడి, నలుగురు శిష్యులచే వ్యాప్తి నొందినట్లు నిస్సందేహము. గురువరంపరా స్తోత్రమున

127. Sir R. G. Bhandarkar: Collected Works, Vol. iv, p 165-66.

గూడ 'సదాశివం శివం స్కందం కేశవం పద్మసంభవం' అను దేవతాగణముల తర్వాత 'నందీశ్వరం కుంభయోనిం భరద్వాజ అత్రి గౌతమాన్, దధీచి ముపమన్యుం చమార్కండేయం చ పరాశరం॥' అని మహర్షి సందోహముల స్మరించి, 'శ్వేతం లకులేశం చ నీలకంఠ శివాహ్వయం' అని లకులేశుని సూచించి యున్నది. ఆతని తర్వాత ప్రఖ్యాతులైన శివాచార్యులు తెలుపబడి యున్నారు. కాన నీ నిర్ణయము సముచితమని దోచును.

పాశుపత తాత్పర్యము

'తస్మాత్ పురుషార్థకామైః పురుషధౌరేయైః పంచార్థ ప్రతి పాదనపరం పాశుపతశాస్త్ర మాశ్రయణీయం' అందుచే పురుషార్థముల గోరువారికి, పురుషనాయకులకు, పంచార్థ ప్రతిపాదనపరమైన పాశుపత శాస్త్రము ఆశ్రయణీయమైనది అని మాధవాచార్యుడు తన సర్వ దర్శన సంగ్రహములో లకులేశ పాశుపత ప్రకరణము ముగించి యున్నాడు. ఎందుచేత నీ శాస్త్రము ముముక్షుకోటికి అవలంబనీయము అను విషయమును నిరూపంత జూచెదముగాక.

పండితాభిప్రాయమున నీ పాశుపత మతమే ప్రథమ శైవ సిద్ధాంతమై సర్వేతర శాఖలకు ప్రాతిపదిక యైనది. అందుచే దీనిని ప్రత్యేక శైవశాఖగ గైకొనుట అనుచితమనియు బండిత భావము. దీనినుండియే కాలాంతరమున వివిధ శైవశాఖ లుత్పన్నమగుట స్పష్టము.

మాధవాచార్య వాక్యముల 'పంచార్థ ప్రతిపాదనపరం పాశుపత శాస్త్రం' అని వచింపబడియున్న దీ శాస్త్రము. ఈ శాస్త్ర ప్రబోధితములగు పంచార్థము లెవ్వి? వీనిని సులభముగ క్లుప్తముగ మధుసూదన సరస్వతీస్వామి తన శివమహిమ్న స్తోత్ర వ్యాఖ్యలో ఇట్లు వచించెను. 'తత్రాధ్యాయ పంచకేనాపి, కార్యరూపో జీవః పశుః, కారణం పశుపతి రీశ్వరః, యోగః పశుపతౌ చిత్త సమాధానం, విధిర్భస్మనా త్రిషవణ స్నానాది ర్నిరూపితః, దుఃఖాంత సంజ్ఞకో మోక్షశ్చాస్య ప్రయోజనం। ఏతే ఏవ కార్యకారణ యోగ విధి దుఃఖాంతా ఇత్యాఖ్యాయంతే' అట కార్యరూపుడు జీవుడు పశువనబడును, కారణము ఈశ్వరుడైన పశుపతి. పశుపతిపై జిత్తమును నిల్పుటయే యోగము. భస్మముచే త్రిషవణ స్నానము. దుఃఖాంత మనగా మోక్షము నా ప్రయోజనము. ఈ విధముగ కార్య, కారణ, యోగ, విధి దుఃఖాంతములే యీ పంచార్థములు. వీని వివరములను గొంచెము గొంచెదముగాక.

1. కార్యము : 'పశు శబ్దేన కార్యస్య పరతంత్ర వచన త్వాత్' పశు శబ్దము కార్యమున కన్వయము. అది పరతంత్రము అని మాధవాచార్య నిర్వచనము. కార్యము సదా అస్వతంత్రము. అది విద్యా, కళా, పశు రూపమున ద్రివిధము. అందు విద్య పశువు నాశ్రయించి బాహ్యాభ్యంతర రూపమున ద్వివిధము. మరల బాహ్యవిద్య బోధ అబోధకము అని రెండు రూపములు. అందు అబోధ విద్య తదన్య ప్రమాణ జన్యము. బోధవిద్య మరల

వివేకావివేక ప్రవృత్తి రూపమున ద్వివిధము. అట వివేక ప్రవృత్తి ప్రమాణమాత్రమున జిత్తము నాబడును. ఈ చిత్తముచేతనే సర్వప్రాణుల బాహ్యవిషయ గ్రహణము గలుగును. ఈ చిత్తమునకు ఇంద్రియాది యుపకరణము లవసరము. ఇవి కార్యాకారణ రూపముగ ద్వివిధము అనబడును. అందు గార్యేంద్రియములు పృథివ్యాది పంచభూతము లును, శబ్దాది పంచ తన్మాత్రలును పదియు అగును. అట గార ణేంద్రియములు జ్ఞానేంద్రియ పంచకము, కర్మేంద్రియ పంచకము బుద్ధ్యహంకారమనస్సులును గలసి పదమూడు అగును.

అంత 'పశుత్వసంబంధీ పశుః' అనురీతి పశుత్వముగలవాడు పశువు. వాడే జీవుడు. ఈ పశుత్వము మరల 'సాంజనో నిరంజన శ్చేతి' అశుద్ధ శుద్ధములుగ రెండు విధములు. శరీరేంద్రియ సంబంధము గలిగినది సాంజనమగుచుండ, రుద్ర హితమైనది నిరంజనము. ఇట్లు ప్రథమమైన కార్యరూప పశు లక్షణము అనగా జీవునిగూర్చి తెలుపబడినది.

2. కారణము : సమస్త సృష్టి స్థితి సంహార అను గ్రహకారి కారణము. అది ఏకమై యున్నను, గుణ కర్మ విభేదముల వసుం రించి విభాగమై నానాత్వమై పతి సాధ్యాది రూపముల బొంది యున్నది. పతిత్వము అనగా నిరతిశయ దృక్క్రియా శక్తిమత్వము యుండవలెను. అందుచే పతడు నిత్యపాలకుడు. సాధ్యత్వమును గలిగియుండుటకు ఆగంతుకము కాని స్వాభావిక ఐశ్వర్యత్వము

గలిగి యుండవలయును. అట్టి పశుపతియే యిట కారణము నాబడు ద్వితీయార్థము.

3. యోగము : 'చిత్తద్వారేణాత్మైశ్వర్య సంబంధో యోగః' అని మాధవ నిర్వచనము అది ద్వివిధము. క్రియా లక్షణము, క్రియోపరమలక్షణమనియు నా విభాగము. అనగా క్రియాపరత్వము మొదటిది, క్రియారాహిత్యము రెండవది. అందు జపధ్యానాది రూపమైనది క్రియాలక్షణ యోగము. రెండవదానిలో నీ సాధనా సంబంధము లేక, కేవలము సంవిత్ సంబంధము. అనగా హృదయతః ఆ స్థితికై భావనా నిమగ్నత నొందుట.

4. విధి : ధర్మాధర్మ సాధక వ్యాపారము విధి. అది మరల ప్రధానభూతమనియు, గుణభూతమనియు ద్వివిధము. సాక్షాత్ ధర్మ ప్రవృత్తిహేతుక చర్య ప్రధానభూతము నాబడును. మరల నిదియు వ్రతము, ద్వారములు అని ద్వివిధము. దేహమునకు భస్మాను లేపనము గావించి భస్మముపై శయనించుట, జపప్రదక్షిణాదికమైన ఉపాహారము కలిగినది వ్రతము నాబరగును. భస్మస్నానానంతరము భస్మశయనమును దినమునకు మూడుపర్యాయములు జేయవలయునని నకులేశుడు తెలిపియున్నాడని మాధవుని ప్రమాణము. మరల నుపాహారము నియమాదిరూపమున షడ్విధము. హసనము, గీతము, వృత్యము, హుదుక్కారశబ్దము, నమస్కారము, జపములు నియమము. వీనితో నర్చనము గావింపవలయునని సూత్రకార తాత్పర్యము. హసనము అనగా ఆనందమున నవ్వుట. సంగీతశాస్త్రానుసారముగ

మహేశ్వర గుణధర్మాదిక చింతనమే గీతము. నాట్యశాస్త్రానుగుణ్య ముగ ఆర్ద్రహృదయముతో హావభావములతో నాడుట నృత్యము. వృషభనాదమువలె జిహ్వా తాలు, సంయోగముచే నాదమును గలుగ జేయుట హుదుక్కారము. హుదుక్ శబ్దము వషట్ శబ్దమువలె అక్షరహితము.

ఇక వ్రతమునకు బిమ్మటగల ద్వారములు షడ్విధములు. క్రాథన, స్పందన, మందన, శృంగారణ, అవి తత్కారణ, అవిత ద్భాషణములు అగు. మేల్కొనియుండి నిద్రించుచున్నట్లు నటించుట క్రాథనము. శరీరావయవముల వాయుభూతములవలె గంపింపజేయుట స్పందనము. అశక్తునివలె నడచుట మందనము. ప్రేమలాలసత్వమును బ్రదర్శించుట శృంగారణము. కార్యాకార్యా వివేక విహీనునివలె లోకనిందిత కర్మ నాచరించుట అవితత్కారణము. అనందర్భ అనుచిత సంభాషణము అవితద్భాషణము.

ఈ విధిలో ద్వితీయమైన గుణభూతము చర్య అనబడినది. పూజానంతరము భస్మధారణము, భిక్షటన, దుష్కలిత నివారణార్థము భస్మ నిర్మాల్య ధారణము గుణభూతము నా చర్య యగును.

5. దుఃఖాంతము : 'దుఃఖనివృత్తిరేవ దుఃఖాంతః' దుఃఖ నివృత్తియే దుఃఖాంతము. అది దుఃఖమునొక్క అత్యంత నివృత్తియు, పారమైశ్వర్యప్రాప్తియు నని ద్వివిధము. భావికార్య జ్ఞానమునుగలిగి కార్య నిర్వహణము గావించు శక్తి కలిగియుండుట

ఐశ్వర్యము అట్టి ప్రగహణము పంచవిధములు. (1) దర్శనము : అనగా అణుపరిమాణ వస్తువుల, గుప్త విషయముల, దూరస్థ పదార్థముల గూడ దర్శించి, స్పృశించుట యగును (2) శ్రవణము : సర్వ శబ్దముల వినగల్గుట. (3) మననము : భావనావిషయప్రగహణము. (4) విజ్ఞానము : సర్వశాస్త్ర సర్వవ్యాఖ్యానజ్ఞానము. (5) సర్వజ్ఞత్వము: వ్యక్తావ్యక్తశాస్త్ర మూల సూత్ర పరిజ్ఞానము. అన్యసిద్ధాంతమున గేవలము దుఃఖాంతముతో బూర్తియగుచుండ నీ శాస్త్రమున దుఃఖ నివృత్త్యనంతరము మహదైశ్వర్యప్రాప్తి పై పంచవిధములుగ రూపొందింపబడియున్నది.

ఈ విధముగ ప్రాచీన శైవము పాశుపత రూపముగ లకులేశ తదనంతర గురువులచే ప్రతిపాదింపబడి ప్రచారములోని కేతెంచినది. కాని లకులేశుని గ్రంథ మెద్దియు ప్రస్తుత మలభ్యమగుట విచార కరము. మాధవా చార్యునికాలమున నేదేని ప్రమాణము గోచరమేమో: కొన్ని లకులేశ వాక్యములుగ నాతడు తన సర్వ దర్శన సంగ్రహ ములో దెలిపియున్నాడు. అదియు అసమగ్ర గ్రంథమే అగుచున్నది.

కాశ్మీర శైవాద్వైతము

A more important and a much earlier development was a school of monistic Saivism in Kashmir, of which the literature dating from the nineth century came down to us. How much older it may have been in its origin it is not easy to determine. There are elements in

common between the dogmatics of Kashmir Saivism and those of South Indian Saivism. Yet in their philosophy, they differ Perceptibly, the Kashmir School being idealist and the South Indian pluralist in its metaphysic 128 అతి ముఖ్యమును ప్రాచీనతర పరిణామమును అయిన కాశ్మీరశైవాద్వైత సిద్ధాంతము శైవమునకు గలదు. దాని గ్రంథములు మాత్రము క్రీ.శ. తొమ్మిదవ శతాబ్దమునకు చెంది యున్నవి. దాని ఉత్పత్తి ఎంత పురాతనమో నిర్ణయించుట సులభము కాదు. కాశ్మీర శైవమునకును, దక్షిణ హిందూస్థాన శైవమునకును సామాన్య సిద్ధాంతములు గలవు. కాని వాని తాత్త్వికదృష్టి ప్రస్ఫుట ముగ విభిన్నము. కాశ్మీర సంప్రదాయము అద్వైతపరమైయుండ, దాక్షిణాత్యము ద్వైత పరముగ దాత్త్వికముగ నుండును అని నీలకంఠ శాస్త్రి పండితుని భావము. ఈ విషయమును నింకను వివరించుచు, ఈ రెండు శాఖలకుగల చారిత్రక సంబంధమును నిర్ణయించుట కష్టము అని వచించుచు. కాశ్మీర బ్రాహ్మణులు దక్షిణ దేశమునకు వచ్చుటను గూర్చి దక్షిణమున గొన్ని శాసనములు గలవనియు, వాని తాత్పర్యము ననుసరించిచూడ, may lead one to infer that South Indian Saivism is also ultimately derived from Kashmir Literary and epigrapcic evidence from Scuth India and Java and other Indian colonies of the East, also connects the origin and the spread of Saivism with the march of Agastya from the North to the South and

128. Prof. K. A. Nilakantha Sastri : The Cultural Heritage of India, Vol. 4, p 77-78.

his further progress towards the Eastern Lands, 128 దక్షిణదేశీయ శైవము పర్యవసానముగ కాశ్మీరమునుండి అరుదెంచి నట్లు తీర్మానింప నవకాశ మొనంగును. దక్షిణభారతము, జావా, భారతదేశముయొక్క తూర్పు వలనస్థానములగిం గ్రంథ, శాసన ప్రమాణములుగూడ, శైవ జవనాభివృద్ధులకు. ఉత్తరమునుండి దక్షిణమునకు, అంత తూర్పుతీర దేశములకు అగస్త్యమహర్షి యొక్క యాత్రకును సంబంధమున్నది అని పండిత నీలకంఠశాస్త్రి తెలిపెను.

శివానంద నరస్వతి ప్రాచీ యీ విషయమువే అగమములు కాశ్మీర శైవముచకు [illegible] మీ యిరువది ఎనిమిదగ సంస్కృత భాషా రచనమున్నవే కాశ్మీరమువే ప్రచితములయ్యు, అవి అంత దక్షిణమువకు ప్రవరించెనియు, ఈ యాగమములు కాశ్మీరమున ప్రత్యభిజ్ఞ దర్శనముగను, బిచ్చిమ భారతమ్మున మహేశ్వర దర్శనముగను. దక్షిణమున శుద్ధశైవ దర్శనముగమ పేకొందిన వనియు ప్రకటించెను. 129

కాశ్మీర సంప్రదాయ శైవము త్రిక శాసనము, త్రికశాస్త్రము, సామాన్యముగ 'త్రిక' అనియు బిలువబడును. మరియు దీనికి రహస్యసంప్రదాయము అనియు, త్ర్యంబకసంప్రదాయ మనియును

128. Prof. K. A. Nilakantha Sastri: The Cultural Heritage of India, Vol. 4, p 77-78.

129. Swami Sivananda Saraswati: Lord Siva and His Worship, p 163.

నామములు గలవు. మొత్తము తొంబది రెండు ఆగమశాస్త్రములలో సిద్ధ, నామక, మాలిని ఆగమములమాత్రము ప్రమాణముగ గైకొనుట చేతగాని, శివశక్తి ఐక్యులగూర్చి అనగా శివ శక్తి నరులగూర్చి ప్రస్తావించుటచేతగాని, పరా, ఆపరా, పరాపరా శక్తుల ప్రతిపాదించుటచేగాని, అభేద, భేదాభేద భేదముల బరమార్థమునుగూర్చి తెలుపుటచేగాని ఇది త్రికసంప్రదాయము అని ప్రసిద్ధిగాంచినది 130 ఈత్రికవాదము స్వాతంత్ర్యవాదము, స్వాతంత్ర్య, స్పంద అనియు, అభాసవాదమనియు, కాశ్మీరీయులచే ప్రాచుర్యము నొందియుండుట కాశ్మీర శైవమనియు. ప్రఖ్యాతము.

The Trika is a spiritual philosophy, because its doctrines regarding Reality the world and man are derived. from a wealth of spiritual experiences, and are not constructions based upon an analysis of the ordinary experiences of man 130 పరమార్థ ప్రపంచ, మానవులగూర్చిన దాని భావములు సామాన్య మానవానుభవ విమర్శనములపై నాధారపడక పారమార్థిక అనుభవసంపదనుండి వచ్చినవిగాన త్రికవిధానము పారమార్థికతత్త్వ విచారణముగ ఆచార్య అరవింద పాసుని అభిప్రాయము. వానిని గూర్చి మహాత్ములైన అరవింద ఘోషుకూడ అనుభవ సిద్ధాంతములు (experience-concepts) అని వచించెనట. Its greatest exponants were yogis of high stature. 130 దాని సుప్రసిద్ధ ప్రవక్తలు ఉన్నతస్థానము నొందిన

130. Prof. Arabinda Basu : The Cultural Heritage of India, Vol 4, p 79-80.

యోగివరేణ్యులు అనియు ఆచార్య బాసు మహాశయుని విశ్వాసము. అందుచే The Trika, in short, is a rational exposition of a view of Reality obtained primarily through more-than-normal experience 130 త్రికము, ఒక్కమాటలో, ముఖ్యముగ అలౌకికానుభూతిచే పరమార్థమునుగూర్చిన సహేతుక వివరణ ముగ ఆతని గాఢతర విశ్వాసము. ఈ కాశ్మీర శైవమునుగూర్చి పండిత భాండార్కరుగూడ a system of Saivism more human and rational 131 సయుక్తిక దయాపరమైన శైవవిధానముగ నభివర్ణించెను.

కాశ్మీర శివసంప్రదాయము స్పందశాస్త్రము ప్రత్యభిజ్ఞా శాస్త్ర ములపై నాధారపడుచు, ద్వివిధ శాఖలను బొందియున్నది. స్పంద ప్రత్యభిజ్ఞా శబ్దములు రెండు శాఖలయందును సామాన్యముగ వాడబడియుండినను, నవి ప్రత్యేకముగనే వెలసియున్నవి.

ఈ శైవమునకు ప్రమాణములుగ పరా, అపరా, పరాపరా రూపమున, అధిభౌతికము, క్రియాదికము, తాత్త్వికము నాబరగును. అయినను ప్రముఖముగ నీ శాస్త్రము ఆగమశాస్త్ర, స్పందశాస్త్ర, ప్రత్యభిజ్ఞశాస్త్ర రూపమునగూడ త్రివిధముగ నున్నది. అందు నీ శైవాగమములు నిత్యములనియు, నవి శ్రీ నీలకంఠ రూపమున శివునిచే దుర్వాస మహర్షికి బూర్వ ముపదేశింపబడినవనియు, నా

130. Prof. Arabinda Basu : The Cultural Heritage of India, Vol 4, p 79-80.

131. Sir R. G. Bhandarkar : Collected Works, Vol. iv, p 183.

మహర్షి తన మానస పుత్రులైన త్ర్యంబక, అమర్దక, శ్రీకంఠ లకు అభేద, భేద, భేదాభేదాత్మకమైన యీ శాస్త్రమును బ్రజానీక మున బోధింప నాజ్ఞ నిడెననియు, పురాణ వచనములు. ఆగమము లలో ప్రధానమైన మాలినీ విజయ, స్వచ్ఛంద, విజ్ఞానభైరవ, ఉచ్ఛుష్మభైరవ, ఆనందభైరవ, మృగేంద్ర, మాతంగ, నేత్ర, నైవాస, స్వాయంభువ, రుద్రయామలములు ప్రమాణములు. కాని యివి ద్వైతపరములుగ నుండుటచే దొమ్మిదవ శతాబ్దమునకు జెందిన, వసుగుప్త నాబడు శివయోగికి అద్వైతపరమైన శివసూత్ర గ్రంథము వెలువరింపబడెను. ఈ శివసూత్రము, శివోప నిషత్సంగ్రహ మనియు, శివరహస్యాగమశాస్త్ర సంగ్రహమనియు ప్రతీతి. ఈ సూత్రములకు వృత్తి, భాస్కరాచార్యుని వార్తికము, క్షేమరాజుని విమర్శినీ గ్రంథములు సుప్రసిద్ధములు. సూత్రవృత్తి వసుగుప్తయే నిర్మించినట్లు గొందరి నమ్మకము కొన్ని ఆగమములకు అద్వైత పర వ్యాఖ్యానములు గొన్ని గలవు.

స్పందకారిక నాబడు స్పందశాస్త్రము అనగా స్పందశాస్త్రము పూర్వ శివసూత్రములగల విషయములనే వివరించుచుండును. దీనికి గర్త వసుగుప్తయే యని యందురు. దానికి 'సంగ్రహ గ్రంథ'మ నా నామము. వసుగుప్తని శిష్యుడు కల్లటుడు యీ సూత్రములపై వృత్తిని నిర్మించెను. సంగ్రహ గ్రంథము, వృత్తియు జేరి 'స్పంద సర్వస్వము' నాబడును. స్పంద సూత్రములకు క్షేమరాజు స్పంద నిర్ణయము, స్పంద సందోహము లనెడు వ్యాఖ్యల రచించెను. మరియు

రామకృష్ణునిచే వృత్తియు, ఉత్పల వైష్ణవునిచే ప్రదీపకము అను వృత్తులు వీనికి గలవు.

ప్రత్యభిజ్ఞాశాస్త్రము యథార్థమున త్రికసిద్ధాంతమునకు దార్శనిక గ్రంథమని తజ్ఞుల నుడి. వసుగుప్తుని శిష్యుడనబడు సిద్ధసోమానందుడు పూర్వపక్ష సిద్ధాంతములతో 'శివదృష్టి' అను గ్రంథమును వసుగుప్తుని భావములపై నాధారపడుచు రచించెను. సోమానంద సిద్ధుడు తొమ్మిదవ శతాబ్దమునకు జెందినవాడని యందురు 'శివదృష్టి'కి అతడే 'వృత్తి'ని నిర్మించెనట. కాని నేడు అది అలభ్యము. అతని శిష్యుడై క్రీ. శ. 980 వ సంవత్సరమునకు జెందిన. ఉత్పలుని 'ఈశ్వర-ప్రత్యభిజ్ఞ' అను గ్రంథము సోమానందుని తార్శనిక విచారణమును గ్రోడీకరించును. దాని 'ప్రత్యభిజ్ఞా సూత్ర' మనియు నందురు. ఈ గ్రంథము అతిప్రాధాన్యము జెంది యీ శైవ సంప్రదాయమునకు 'ప్రత్యభిజ్ఞ' అను ప్రసిద్ధిని సంపాదించినది. 'ప్రత్యభిజ్ఞాసూత్రము'నకు ఉత్పలుడే యొక వృత్తిని రచింప, క్రీ. శ. 993-1015 వ సంవత్సరములమధ్య అభినవగుప్తుడు, 'ప్రత్యభిజ్ఞా విమర్శినీ' (లఘ్వి వృత్తి) 'ప్రత్యభిజ్ఞావృత్తి విమర్శినీ' (బృహత్ వృత్తియు) అనియు రెండు గ్రంథముల నిర్మించెను. అభినవగుప్తుని గ్రంథముపై 'భాస్కరీ' అనునది సవివరణ గ్రంథము. అభినవగుప్తుని 'పరమార్థసార' 'తంత్ర సార' అను గ్రంథములు క్రీ. శ 1030 వ సంవత్సరమునకు జెందిన క్షేమరాజుయొక్క 'ప్రత్యభిజ్ఞా హృదయ' ములు మూడును ఈ సిద్ధాంతమున ముఖ్య

గ్రంథములు. అభినవగుప్తుని 'తంత్రాలోక'ము, దానిపై జయరథుని వ్యాఖ్యానము యీ సిద్ధాంతమున సర్వస్వముగ విజ్ఞుల తాత్పర్యము.

ప్రత్యభిజ్ఞా సిద్ధాంతమున అద్వైతాచార్య శంకరప్రభావము అధికముగ దోచి, రాష్ట్రపతి రాధాకృష్ణాది పండితవర్గ భావమున అద్వైత వాదము దిక్కునకు దిరిగినది. 132 అంతియగాక ప్రత్యభిజ్ఞము శాక్త శైవాగమమూలము గలిగి యుండినటుల శంకరుడును, అతని గురువు గౌడపాదాచార్యుడును, తమ అద్వైత సిద్ధాంతమును ఆగమములనుండియే గైకొనినట్లును వారి వాదము. 133 ముఖ్యముగ సోమానందుని 'శివదృష్టి' ఉత్పలుని 'ప్రత్యభిజ్ఞాసూత్రము' అభినవ గుప్తుని గ్రంథములు, అద్వైతవాదము నభిమానించునని శివానంద సరస్వతీ వచనము. మాధవాచార్యుని అభిప్రాయమున అభినవ గుప్తుని గ్రంథములు ప్రధానములై పూర్వ గ్రంథములు ప్రాథమికములు అని తెలియబడును.

'ప్రత్యభిజ్ఞత్వ'ము అనగా యథార్థమును ఎరుంగుటయే అత్యవసరమని గట్టిగా వక్కాణించుచుండుటచే దీని 'ప్రత్యభిజ్ఞ' యందురు. పశురూపమున గల జీవుడు, తన యథార్థ స్వరూపమును గుర్తించుటయే ప్రత్యభిజ్ఞ నాబడును. ఈ భావము అద్వైత తాత్పర్యమును సూచించును. Pratyabhijna is the discipline

132. Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p 731.

133. Sri V. T. Srinivasa Iyangar : The Outlines of Hindu Philosophy, p 173

prescribed by the school, which consists in the unbroken recognition of man's essential identity with Siva and the falsity of everything else 134 ప్రత్యభిజ్ఞ అను సాధన పద్ధతిని యీ శాఖ ప్రతిపాదించినది. మానవునికి శివునితో నేకత్వ మవిచ్ఛిన్నత్వము, అన్యమయొక్క అయథార్థత్వ స్ఫురణముల నిది తెలుపును అని శ్రీనివాస అయ్యంగారు స్పష్టము జేసెను. ఆ విధముగ కాశ్మీర శైవము కొంచెము అద్వైతపరముగ నున్నను, సృష్టి మాయాకల్పితమైన భ్రాంతిరూపముగాక, బింబ ప్రతిబింబ న్యాయమున, అభాసమాత్రమని వచించి, దానికి భ్రాంతిత్వమును ఖండించి, సత్యత్వమును యీ వాదము సమర్థించును. ఈ నిషయముల నొకించుక జూచెదము గాక.

ప్రతిక సిద్ధాంతమునకు ప్రమాణ శాస్త్రము ఆగమ గ్రంథములు. కాని శాస్త్రము అన కేవలము గ్రంథ రూపముగాక, అది జ్ఞాన రూపమై నిత్యమై యున్నది. అది, పరా, పశ్యంతి, మధ్యమా, వైఖరీ రూప చతుర్విధ శబ్దములలో ప్రథమమైన పరా శబ్దరూప మున నుండి. పశ్యంతి శబ్దముగ రూపాంతరము నొంది, అంత మధ్యమా శబ్దరూపమున ఋషీశ్వరులకు గోచరించును.

ప్రస్తుతము ఆగమశాస్త్రము పంచానన స్వరూపుడైన పరమ శివుని పంచ ముఖముల ద్వారమున మధ్యమా శబ్దరూపమున

---

134. Sri V. T. Srinivasa Iyangar: The Outlines of Hindu Philosophy, p 169.

ఋషివర్యులకు గోచరించెను. చిత్, ఆనంద, ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తుల కనుగుణముగ నీశాన, తత్పురుష, సద్యోజాత, అఘోర, వామ, నామక పంచముఖములు శివున కలంకారినవి. ఈ విధముగ ప్రాథమిక సాంప్రదాయిక శాస్త్రము లుత్పన్నములు. ఈ జ్ఞానము స్వయంప్రకాశము గావ ఋషీశ్వరులు తమ తపశ్శక్తిచే గ్రహించి శిష్యకోటికి బోధించెదరు.

ప్రాథమిక సిద్ధాంతమున పరతత్త్వము అణుత్తర, చిత్తు, చైతన్య, పూర్ణ, పరా సంవిత్తు, శివ, పరమశివ, పరమేశ్వర, ఆత్మ యను నామముల బరగుచు, బరిమై, అనిర్వాచ్యమై, శుద్ధచైతన్యమై, సద్రూపమై, శివమై, ఆనందమై, పరమాత్మ సర్వాంతరాత్మయై, నిరాకారమై యుండి సాకారాంతరమై నిరవధికమై విరాజిల్లును.

కాని సృష్టికి ఆధారమై కారణమగుటచే నా పరశివుడు, సర్వాతీతమై యుండియు సర్వాంతరమై యున్నాడు. అతీత స్థితిలో శివుడనియు, వ్యక్త స్థితిలో శక్తి యనియు నది అనబడును. శివ శక్తులు రెండు అన్య తత్త్వములుగాక, నొకే తత్త్వము రెండు విభిన్న స్థితులలో గోచరము. శక్తి నదాశివునితో అభిన్నత్వమున నలరారును. అగ్ని దాహక శక్తులవలె శివశక్తులు వ్యవహారమున అన్యము లనిపించునుగాని ఒక్కటిమాత్రమే యగును. శక్తిలేని శివుడు శవతుల్యముగాన, శివ శక్తులు సామరస్యమున నొకే తత్త్వముగ నుందురు. ఆ సంయుక్త రూపమే పరమ శివుడు. శక్తి హృదయమనియు, శివుడు పారమవియు బరిభాషా పదములు.

శుద్ధ చిత్తు జ్ఞానమై ప్రకాశమై, స్వయంప్రకాశమునై యున్నది. చిత్తు చైతన్యమే యగును. ఆ చైతన్యమే శక్తిరూపము. దీనిని చిచ్ఛక్తి అందురు. ఇదియే సర్వ సృష్టికారణము. ఈ శక్తియే చిత్, ఆనంద, ఇచ్ఛా, జ్ఞాన, క్రియా, రూపమున పంచ విధము. చిత్తు స్వయంప్రకాశమై యుండ, ఆనందము నిరపేక్షి కానందము. ఇచ్ఛ శివుని సృష్టి సంకల్ప శక్తియై యుండ, జ్ఞానము వ్యక్తావ్యక్తజీవుల పరస్పర సంబంధ జ్ఞాన మనబడును. క్రియా శక్తి అన నెల్లరూపముల ధరించుట నాబడును. ఈ పంచశక్తులు గూడ నొకే శక్తియొక్క వివిధ రూపములు. శక్తి, స్వాతంత్య మనియు విమర్శ అనియు నామాంతరముల గలిగియున్నది. శివుడు శక్తిలో ప్రతిబింబింప నాతనికి 'అహం విమర్శ' జనించును. ఈ ప్రతిబింబమునకు ప్రతిబింబరూపములే జగత్సృష్టి. దీనినే అభాస అనియు ననదగును. ఈ 'అహం విమర్శ' యందు 'ఇదం' రూప బాహ్య ప్రపంచము అంతర్గతము. నేను అనుటకు అన్యమొకటి 'నేను'కు గ్రాహ్యముగ నుండవలయునుగదా. ఆ గ్రాహ్యమే ప్రపంచము. ఈ ప్రపంచమే శక్తియొక్క స్థూలరూపము. బాహ్య ప్రపంచ రూప శక్తి, విమర్శ యగుచుండ, దాని కాధారమైన ప్రకాశము శివుడు మరియు 'అహం'కారమున్ననే విమర్శయగును. అది లేనిచో బదార్థమగును. పదార్థముతో సంబంధించిన విమర్శా రూప 'అహం' కారాత్మక జీవుడు, తన ప్రకాశ స్వరూపమును గుర్తించుటయే యీ సిద్ధాంతమున సాధన.

శక్తియొక్క పంచతత్త్వములే సృష్టికి కారణము. 'చిత్' స్వయం ప్రజ్ఞత్వము నొంద నానందము జనించును. ఆనందము సృష్టి కార్యమునకై యిచ్ఛ జనింపజేయును. దీని నెట్లు సృజింప వలెనో ఆ జ్ఞానముండినగాని సృష్టి జరుగనేరదు. అంత సృష్టి క్రియాశక్తిచే జరుగును. చిదానందముల వేరుగ నుంచి, సృష్టి కార్యమునకు ఇచ్ఛా, జ్ఞాన, క్రియా, శక్తులే కారణమనియు నందురు. విశ్వము శివునిలో వ్యక్త అవ్యక్తరూపమున నంతర్గతము. అవ్యక్త రూపము శక్తి యగుచున్నది. అదియే విశ్వముయొక్క స్థూల రూపము. అహంకారముతో సృష్టి ప్రారంభము. అందుచే నీ సృష్టి శివునకు బాహ్యముకాక, అన్యమునుగాక, శివాత్మకమై యున్నది. ఈ సృష్టి నాటకు శివ స్వయంవ్యక్తిత్వము ఉన్మేషముగను, ప్రళయము నిమేషముగను నందురు. ఉన్మేష నిమేషరూప సృష్టి, ప్రళయములు అవిచ్ఛిన్నముగ నిరంతరము జరుగును.

శివునకు తిరోధాన సృష్టి స్థితి లయ అనుగ్రహము లనబడు పంచ నిత్యకృత్యములు గలవు. శివుడు తిరోధానరూప సంకుచిత తత్త్వమును బొందినగాని సృష్టి జరుగదు. ఈ తిరోధాన ప్రభావముచే అఖండ శివుడు అణుత్వమును బొంది, సృష్టిరూపు దగుచున్నాడు. దీనినే సంకోచమనియు నందురు.

ఈ విధముగ అణుత్వము నాటకు సంకోచము నొందిన శివుడు మాయాశక్తి సహాయమున మరియొక అవధికత్వము నొందును. అట్లేర్పడినవాడే పురుషుడు అనగా జీవుడు. ఇతడు దేశ కాల జ్ఞాన

కర్తృత్వ ఆనంద బద్ధుడై యొప్పారును. పంచాత్మకమైన యీ అవధికత్వము మాయా ప్రాబల్యమున నేర్పడ అతనికి విశ్వము గ్రాహ్యముగ నుండును. పురుష విశ్వముల మూలముగ బూర్వము ఈశ్వరునిలో పూర్వముఁలేని భోక్తృత్వ భోగత్వ ద్వంద్వము రూపొందును. అవియే పూర్వోక్త 'అహం' 'ఇదం' రూపములు.

అశుద్ధమాయా ప్రావృతుడైన శివునకు అనగా పురుషునకు కళ, విద్యా, రాగ, కాల, నియతి, నాబడు పంచ కంచుకములు అనగా మాయావరణములు గలుగును. శుద్ధ మాయ పురుషునితో సహోత్పన్నము. కాని యీ అశుద్ధ మాయ నానాత్వజ్ఞానమై కాలాంతర జన్యము. పాంచభౌతిక మువ గల నిరవదియొందు తత్త్వములు. పంచ కంచుకములు, మాయ, గలిపి ముప్పదియొక్క తత్త్వములుగ్ నీ ప్రాతిక సిద్ధాంతమున ప్రతిపాదితము. వీనికి పంచ శుద్ధమాయా తత్త్వములుగూడ జేరి, ముప్పదియారు తత్త్వములు యీ సిద్ధాంత ప్రతిపాదితములు.

పురుషుని అణుత్వమే ఆణవమలము నాబడి, పురుషుని నిజ స్థితి విస్మరింపజేయు అఖ్యాతిరూప మగును. శివుడు పరిమితుడై 'పశు' రూపము దాల్చెను. అంత నాతడు సర్వముగాక, స్వేతర భావ ముత్పన్నమై, యితరముతో నేకత్వముబొంద భ్రాంతిచే యత్నించును. ఆణవమలమునకు మాయాయిమలము కర్మమలములు తోడ్పడును. మాయాయి మలము ముప్పదియారు తత్త్వముల సూచికము. కర్మమలముచే పురుషుడు కర్తయై, పుణ్యాపాపకర్మ బద్ధుడై,

జనన మరణముల మునుంగును. సర్వజీవులు యీ మలత్రయములో తరతమ భాగములచే ననుభవించుచుందురు.

త్రికసిద్ధాంతమున జీవుడు త్రివిధము. ఒక ఆణవమల విశిష్ట మైన జీవుడు విజ్ఞానకళ అనియు, ఆణవ, కర్మ మలముల గల్గి యున్నచో ప్రళయాకళ అనియు, మలత్రయ విశిష్టత్వమునో సకళ అనియు వ్యవహారము. సకళ జీవులు దేవమానవులలో నుందురు. వీరికి శరీరములు మాయాధికములో అనగా 'మాయాండ'మున నుండును.

మహాప్రళయకాలమున నీ జీవులు, విశ్వము అంతయు మాయలో విలీనమగును. జీవుల కర్మమలము సంస్కార రూపమున నుండుటచే, వారికి పునర్జన్మ గలుగును. కర్మ, మాయాయి మలముల నతీతించినవారు అశుద్ధ మాయను అతీతించెదరుగాని శివతాదాత్మ్యము నొందరు. వారికింకను ఆణవమలముండును, వారికి ద్వంద్వత్వ ముండదు, కాని శివైక్యము సిద్ధింపదు. ఆణవ మలమునుండి విముక్తులైనవారు శివైకత్వమును పొందెదరు.

ఆణవమలము నాటిడు అల్పసంకోచము పురుషప్రయత్నమున గాక శివానుగ్రహముచే నడంగును. శివానుగ్రహముచే మాయా విముక్తినొంది, పురుషుడు ద్వంద్వముల నతీతించి, దృగ్దృశ్యత్వమును బాసి, శివైక్యమును బొందును. 'ఇదం'త్వము 'అహం'త్వములో నైక్యమగుట అవసరము.

అణుత్వ నిరాసమునకు శుద్ధమాయా తత్త్వములని తెలుపబడు శుద్ధవిద్యా, ఈశ్వర, సదాఖ్య, శక్తి, శివులు సోపానములు. ఈ స్థితికి వచ్చిన పురుషుడు 'ఇదం'రూప జగత్తును, బాహ్యమున అశుద్ధ మాయాబలమున బూర్వము గాంచినట్లు జూడక, దనయందే పీక్షించును. విషయము గోచరముగాని అది బాహ్యము కాదు. కాని వానిలో దాదాత్మ్యమభావము. శుద్ధవిద్యా స్థితిలో 'ఇదం' 'అహం'లు అనన్యములైనను 'ఇదం'త్వము ప్రధానము. అనగా ప్రస్ఫుటము. ఇట 'అహం అహం' అనియు 'ఇదమిదం' అను స్ఫురణము మాత్రముండును. ఈశ్వర తత్త్వస్థితిలో 'అహం' 'ఇదం' తత్త్వ ములు సామ్యావస్థలోనుండి పురుషునికి 'అహమిదం' అను ప్రజ్ఞ గోచరము. సదాశివస్థితిలో అహంత్వము ప్రధానమై 'అహమిదం' అను ప్రజ్ఞ స్థిరముగ నుండును. శక్తితత్త్వస్థితిలో 'అహం' అను ప్రత్యయము మాత్రము ఉండును. 'ఇదం' అందు లయ మగును. కాని 'ఇదం' బీజాకృతి యిందు నిమిడి యుండును. అందుచేతనే శక్తిస్థితిని 'బీజభూమి' అని అందురు. ఈ అవస్థలో వ్యక్తము అవ్యక్తముగ నుండుటచే 'శూన్య' మనియు మహాశూన్యమనియు నందురు. అచట నే సృష్టియు లేదు. అందుచేతనే 'నిషేధవ్యాపార రూప'మనియు నందురు.

పంచ శుద్ధ తత్త్వములలో బూర్వోక్త చిదానంద ఇచ్ఛా, జ్ఞాన, క్రియా, శక్తులంతరములు. శివునిలో 'అహం' రూప ప్రథమ స్పందనము చిదంశము, చిచ్ఛక్తి. 'అహం' భావమున

నానందముండును. అనగా శక్తితత్త్వములో ఆనందము ప్రధానము, సదాశివతత్త్వమున ఇచ్ఛాశక్తియు, ఈశ్వర తత్త్వమున జ్ఞానశక్తియు, శుద్ధవిద్యాతత్త్వమున క్రియా శక్తియు ప్రధానములు. ఆ యా స్థితులనున్న పురుషులకు వివిధ నామములు తెలుపబడినవి. శుద్ధ మాయనుండి శివునివరకు, మంత్ర, మంత్రేశ్వర, మంత్రమహేశ్వర, శాక్త్య, శాంభవ అని క్రమముగ వారి నామములు.

ఈ విధముగ సృష్టి శివాత్మకము. శివ సుప్తావస్థలో సృష్టి కార్యము జరుగ, శివజాగరణమున విశ్వ లయము ఏర్పడును. విశ్వ అన్యత్వ స్ఫురణము అట అభావము. ఈ శివారోహణ అవరోహణ కార్యము శివునిక్రీడగ వచించెదరు. అది స్వాభావికము.

శివుడు అవరోహణ ఫలితముగ బద్ధుడై నట్లు చూచియున్నాము. అతడే జీవుడు సంసారియుగూడ నగుచున్నాడు. ఆత్మానాత్మ ఏకతా భావము పరిమిత జ్ఞానాది శక్తులు యీ పశు లక్షణములు, సర్వా వధికముల నిరాసమొనరించి, అపరిమితాత్మత్వజ్ఞానమే, అనగా 'శివోహం' అను జ్ఞానమే పర్యవసానము.

జీవునికి బౌద్ధ రూప ద్వివిధ అజ్ఞానములున్నవి. అందు బౌద్ధ అజ్ఞానము ఆణవమల అంతరము. ఇది శివ సంకల్ప రూపము అందుచే జీవయత్నమున అనివార్యము, కాని శివానుగ్రహ ముచే రూపుమాయును. అనగా 'శివ శక్తిపాత' బలమున బౌద్ధ అజ్ఞానము మాయమగును. తత్ఫలితముగ బాశక్షయము శివయోజనము

గలుగును. శివయోజనముచే నణుత్వభంగము గలుగును. కాని 'దృఢ శక్తిపాతవిద్ధ'ముగాక అ స్థితి జీవుని కేర్పడదు. శివత్వమును బొంది నను అనగా శివయోజన స్థితి లభించినను, తత్స్ఫురణ ముండదు. అణుత్వ నిర్మూలనమున నది ఘటిల్లును. పూర్వముగల అహం కారము అనగా కర్తృత్వమును బ్రోదోలి, 'అహంత' స్థితికి అరుదెంచినగాని శివత్వము పురుషునికి సంప్రాప్తింపదు.

శివానుగ్రహరూప శక్తిపాత ప్రభావముచే బురుషుడు నద్గురు సన్నిధానమునకు జేరును. సద్గురు సన్నిధిని బొందిన దీక్షచే క్రియా శక్తి జాగరణమగును. క్రియాశక్తిచే 'ఇదం' విశ్వము 'అహం' రూపముగ గ్రహింపబడి, 'పూర్ణాహంత'చే ఆనందము గలుగును. శాస్త్ర విచారములచే బరిశుద్ధమైన బుద్ధిచేగాని యిది గ్రహింపబడ నేరదు. అనగా కేవలము పాండిత్యముగాక, నది అంతర గ్రహణము. అట బుద్ధిలో ముక్తిస్థితి బోధపడును. ఇట్టి స్థితిని జీవన్ముక్తి అందురు.

పౌరుష అజ్ఞానముతోడ పౌరుషజ్ఞాన ముదయించును. జీవుని లోని జ్ఞానముచే నిది పరిణమించును. ఇట శివ శక్తులకు సమానత్వము గోచరము. దీనినే యామలము అందురు. ప్రకాశ, విమర్శల సామ్యావస్థ అది. పరమశివత్వప్రాప్తి యన శక్తి, చక్రము నాబరగు శక్తుల బొందుట యందురు.

ఈ స్థితిని సాధింప ఉపాయములు నాబడు చతుర్విధ మార్గములు బోధింపబడినవి. అనుపాయ, శాంభవ, శాక్త, ఆణవ,

ఉపాయము వాని నామములు. అందు బ్రథమము ఉపాయమే కాదు. శక్తిపాత ప్రభావమున సాధకుడు ఎట్టి సాధనగూడ లేకయే నిర్గురు బోధతో 'జీవేశ్వరైక్య పరమార్థ'మును బొందును. అతడు తన నిజ స్వరూపమును గ్రహించును. శాంభవ ఉపాయమున, దీక్ష సహాయ మున సాధకుడు నిర్వికల్పక జ్ఞానమును బొందును. అందు అహం కారము అహంతలో లీనమైపోవును. 'ఇదం' విశ్వము 'అహం'తలో మగ్నమగును. ఇచట జీవుని ఇచ్ఛారూప సంకల్పము ప్రధానము గాన దీని ఇచ్ఛోపాయమనియు నందురు. శక్త్యోపాయమున, నిర్వి కల్పక స్థితి నొందుటకు వికల్పములు పరిశుద్ధము గావింపబడవలెను. దీనికొరకు సత్తర్క, సదాగమ, సద్గురువు లవసరము. గురు సన్నిధి ఆగమశాస్త్ర శ్రవణము సత్తర్క మనబడును. ఇది నిర్వికల్ప పరామర్శమునకు మార్గము. జపధ్యానములు సంనిత్ జాగరణమునకు మార్గములు గావని యిచట సిద్ధాంతము. సత్తర్కమే దీనికి మార్గము. కాని అందులకు యాగ, హోమ, వ్రత. జప, యోగ ములు సహకారములు. ఆణవ ఉపాయమున వికల్ప పారిశుద్ధ త్వమునకై పురుషకార మవసరము. దానికై ధ్యాన, ఉచ్చార, వర్ణ, బాహ్యవిధుల రూపముగ నిది యుండును. హృదయాకాశమున సర్వతత్త్వాంతరమైన పరమార్థమును సంకల్పించి, అందు వాహని, అర్క, సోమము లనబడు జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయములను లయింప జేయుటయే ధ్యానము. దీనిచే జ్ఞేయము జ్ఞాత యందు మగ్నమగును. ఉచ్చారమన ప్రాణశక్తిని ఊర్ధ్వముఖము గావించుట. వర్ణమున సూక్ష్మ ప్రాణము సాధన రూపమగును. ఉచ్చారమున కించిన్మాత్ర

శబ్దము గోచరముగాని వర్ణమున వది శూన్యము. వర్ణమున బీజాక్షరములు ప్రధానము.

జీవుడు సర్వకాల సర్వావస్థల శివునే అనుభవించుచున్నను, పరిమితత్వముచే గ్రహింపజాలకుండును. ఆత్మస్ఫురణముపై బుద్ధి ప్రసరింప, నది శివుడేకావున, దానే సర్వమనియు, నతీతుడనియు దృఢమ్మూర్తి దోచును. దానినే ప్రత్యభిజ్ఞ అందురు. ఆ పరమ శివత్వమున విశ్వముయొక్క సంకోచ వికాసములు లేవు. ఆ స్థితియే జీవుని గమ్యము.

త్రిక సిద్ధాంతమున భక్తి, జ్ఞానములు సమన్వయింపబడెను. సాంఖ్యమున ప్రధానమునకు స్వాతంత్ర్యము గలదు గాని యిచట బరమశివ పరిణామమున వది యొక సోపానము. అద్వైతమువలె నది భ్రాంతిరూపము కాదు. ఇందు నిమిత్తోపాదాన కారణములు సృష్టికి శివుడే అగుచున్నాడు. కాని సృష్టి ఛాయామాత్రము. అందుచే నతడు సదా అతీతుడై, యీ పరిణామములోని సుఖదుఃఖాది ద్వంద్వముల కతీతుడై యుండును. అట్లు పరమశివుడు సర్వమై, సర్వాతీతమైన స్థితి నుండునని త్రిక సిద్ధాంతము.

త్రిక సిద్ధాంతమున జీవుడే శివుడను అద్వైత భావము లున్నను, మాయాశక్తి అజ్ఞానమనియు, భ్రాంతి యనియు గాక, శివశక్తియై, పరిణామావస్థలో ప్రపంచ మగుటచే, నీ విశ్వముగాని, భువనబడు జీవుని జీవత్వముగాని, భ్రాంతి రూపములుగాక, శక్తి

యొక్క పరిణామరూపములే యగుట యిందు సువిస్పష్ట గోచరము వివర్తవాదము ఇచట అంగీకార్యము కాదు. కేవల శివుడే జీవ, జగత్తులుగ బరిణమించుటయు కాదు. శివుడు నిర్వికారి. బింబ ప్రతిబింబవాదమున బింబము నిర్వికారమై యుండుట యిట సూచితము.

ఈ విధముగ నీ త్రిక సిద్ధాంతము శైవమత పరిణామమున నొక అతి ప్రధానపాత్రను వహించి, భారతీయ సంస్కృతి కొక అలంకారముగ నున్నదనియు విదితము, ఇట్టి పారమార్థిక సిద్ధాంత మును ప్రతిపాదించియున్న త్రిక సిద్ధాంత ఆచార్యులు పూజనీయులు వారికెల్లరకు భారతీయులు సదా కృతజ్ఞులు.

శైవ సిద్ధాంతము

శ్లో॥ నమ సోమాయ రుద్రాయ శంకరాయ మహాత్మనే,
బ్రహ్మవిష్ణు సురేంద్రాణాం ధ్యానగమ్యాయ శూలినే॥
భక్తిగమ్యాయ భక్తానాం విదుషా మాత్మరూపిణే,
స్వానుభూతి ప్రసిద్ధాయ నమస్తే సర్వసాక్షిణే॥
స్కాంద-సూతసంహిత-శివమహాత్మ్యఖండ. (1-58)

ఉమాసహితుండును రుద్రరూపియు శంకరుడగు మహాత్ముండును, బ్రహ్మ, విష్ణు దేవేంద్రాది దేవతల కెల్ల ధ్యాన గమ్యమును, త్రిశూలధారియు, భక్తులకు భక్తి గమ్యమును, విద్వాంసులకు ఆత్మ రూపియు, స్వానుభూతి ప్రసిద్ధుండును సర్వసాక్షియునై వెలయు మహాదేవునకు నిరంతర మసంఖ్యాక నతులొనర్చెదను.

The Saiva Siddhanta system is the distilled essence of Vedanta 135 వేదాంతముయొక్క సారమే శైవసిద్ధాంతము అని శివానందునిచే నుతింపబడిన శైవసిద్ధాంతము పండిత వరదాచారి వాక్యములలో The attempt to call this system 'Siddhanta' could perhaps be referred to the intention that it is the conclusive truth of which the other schools of religion and thought are but Purvapaksha 136 అన్యమతములు, అభిప్రాయములు, పూర్వపక్షములుమాత్రము అయి యిది పర్యవసాన పరమార్థము అను భావమును వ్యక్తపరచుటకే యీ శైవము సిద్ధాంతము నాబడినది. అనగా ఇది యథార్థ శైవ సిద్ధాంతమై styles itself so in contrast to the other schools of Saivism like Sivadvaita, Pasupata, Mahavrata, Kapala Bhairava and the rest 137 శివాద్వైత పాశుపత, మహావ్రత, కాపాల, భైరవాది శైవమత వాదములతో బోల్చి, ప్రత్యేకించు కొనుటకై అట్లు పేరు పెట్టుట అని తపస్యానంద స్వామియు వచించెను. ఆతని అభిప్రాయమున నది stands for all that is more sublime in the Saiva cult 137 శైవవాదములోని ఉత్కృష్టతా స్వరూపము On the religious side it is a lofty monotheistic cult which elevates Siva in to the Supreme Godhead, who is all-pervading and immanent 137

135. Swami Sivananda Saraswati: Lord Siva and His Worship, p 98.
136. Sri K. C. Varadachari: Prabuddha Bharata, 1954, p 394.
137. Swami Tapasyananda: The Vedanta Kesari, 1956, p 225.

మత పద్ధతిని అది ఒక మహత్తర ఏకేశ్వర సిద్ధాంతవాదమై సర్వవ్యాపక, సర్వాంతరుడైన పరబ్రహ్మస్థానమువకు శివుని గొంపోవును. Philosophically it is uncompromising realism, taking up a position that is midway between monism and pluralism 137 తాత్త్వికముగ ద్వైతాద్వైతములకు మధ్యమ మార్గము అనియు తపస్యానందుని ధృడ నమ్మకము.

కాని శైవ సిద్ధాంతము మహత్తర ప్రాశస్త్యము నార్జించి, దక్షిణాపథమున వ్యాప్తమై, దాక్షిణాత్యమే అని కీర్తినార్జించి యున్నను, అది has richly affileated itself with the great stream of Indian philosophy expressed in Sanskrit language. The main tenets of this school are traced to the great body of literature known as the Agamas 138 సంస్కృత భాషలో సభివ్యక్తమైయున్న భారతీయ తాత్త్వవిచారణా ప్రవాహములో నధికతర విధానమున ననుసంధించుకొని యున్నదనియు, అయినను అది తన వ్యక్తిత్వమును బెంపొందించుకొని, దక్షిణా పథమున నసంఖ్యాక భక్తాగ్రగణ్యుల, తత్త్వవేత్తల రచనములచే, భక్తితత్త్వముచే బోషింపబడి, అభివృద్ధి గాంచినది. దాని భక్తి ప్రపూరిత రచనములగూర్చి సర్ చార్లెస్ ఇలియట్ In no literature with which I am acquainted has the individual religious life-received a delineation more frank and

137. Swami Tapasyananda: The Vedanta Kesari, 1956, p 225.

138. Sri K. C. Varadachari: Prabuddha Bharata, 1954, p 394.

more profound 139 నేను ఎరిగియున్న యే యితర వాఙ్మయ ములో వ్యక్తిగత మత జీవన విధానము యింత విస్పష్ట అద్భుత వివరణము నొందియుండలేదని వ్రాక్కుచ్చెను.

ఉత్తర హిందూస్థానమున జైన, బౌద్ధములకు వ్యతిరేక శక్తులు ప్రబలిన కాలములో, ననగా క్రీ. శ. నాలుగైదు శతాబ్దము లలో బౌద్ధ, జైవములు దక్షిణము నాక్రమించి యుండగ, మరల నా మత ద్వయమును నివారించుటకై దక్షిణమున శైవ, వైష్ణవ ప్రచార మవసరమై యుండెను. ఆ కాలమున నీ రెండును ప్రత్యక్ష సగుణ దైవారాధన ప్రార్థన సేవాదులతో ప్రజానీకము నాకర్షించి, బహుళ ప్రచారమున వ్యాప్తిజెందెను. ఈ కాలమునకు బూర్వమే శైవము దక్షిణమునకు జేరెను లేదో తీర్మానించుట కెట్టి ఆధారములు లేవని భాండార్కరు పండితుని అభిప్రాయము. 140 ఈ భావమునే శ్రీనివాస అయ్యంగారు వెలిబుచ్చుచు These monotheistic movements, the Vaishnava and Saiva inspired by the need of a single, supreme personal God felt by those who couldnot rise to the high levels of meditation on the absolute, spread to South India, when they received a great accession of strength, especially when opposed to Buddhism 141 పరబ్రహ్మముపై ధ్యానము జేయగల అత్యు

139. Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p 727.

140. Sri R. G. Bhandarkar : Collected Works, Vol. iv, p 202.

141. Sri V. T. Srinivasa Iyangar : The Outlines of Hindu Philosophy, p 126.

న్నత స్థాయికి బోజాలని సామాన్యుల కవసరమైన ఒక సగుణ దైవముయొక్క అవశ్యకతచే ప్రోత్సాహము నొందిన వైష్ణవ, శైవసగుణదైవారాధన మత శాఖలు దిక్షిణాపథమున వ్యాపించి, ముఖ్యముగ వ్యతిరేఖ శక్తిగగూడ శక్తినార్జించినవి అని అతడు వాకొనెను. ఆ విధముగ నీ శైవసిద్ధాంతము జైన బౌద్ధముల నెదుర్కొని తానొక మహత్తర శక్తిరూపమును దాల్చినది.

అట్లు జైన బౌద్ధముల కెదురై నిలచి జయించిన శైవము అధిక ప్రాబల్యమును సంపాదించిఱు, దీనితో సమాన బలమును గడించి, జైనబౌద్ధముల నడంచిన వైష్ణవమునుగూడ నెదుర్కొన వలసి వచ్చెను. శైవవైష్ణవములు రెండింటికి ఆగమ శాస్త్రములు ప్రమాణములై యుండ, వైష్ణవులకు విష్ణువు. శైవులకు పరమేశ్వరుడు అధిష్ఠాన దైవములుగ స్వీకరింపబడిరి. వైష్ణవుల ఆళ్వారుల గ్రంథములు దివ్య ప్రబంధమై వారికి ప్రమాణభూతము కాగ, శైవులకు నాయనారులు రచించిన గ్రంథములు ప్రమాణములై యొప్పారినవి. అంతియగాక వీని తాత్వికదృష్టియు నొకే మార్గమున నడచి, విశిష్టాద్వైత సిద్ధాంతమును ప్రతిపదికిగ బొందియుండుట గమనార్హము. అందుచే నది సులభగ్రాహ్యమై సగుణ దైవారాధన తత్పరమై, డాక్టరు పోవు వచించుచందము the most elaborate, influential, and undoubtedly, the most intrinsically valuable of all the religions of India 142

142. Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p 722.

అది మిగుల సవివరణమై, ప్రభావవంతమై, నిస్సందేహముగ భారతీయ మతముల నన్నింటిలో అత్యధికసారభూతమైనదిగ వెలుగొందినది. అది ప్రత్యేకముగ శైవ సిద్ధాంతము నా ప్రఖ్యాతి నొందినది. దీనినే, శంకరాద్వైతమున ప్రబలముగ నున్న భ్రాంతి రూప మాయను దొలగించి, దాని శివశక్తిగ నిది రూపొందించి యుండుటచే, శుద్ధాద్వైతవాద మనియు నందురు.

శైవ సిద్ధాంతము దక్షిణభారతము నంతటను వ్యాపించి, తిరునల్వేలి, మధుర, మాయావరములలో ముఖ్య కేంద్రముల నెలకొల్పుకొని, స్వీయ సిద్ధాంత ప్రచారము సాగించుచున్నది. మాయావరములో గల ధర్మపురము, ఆధినామ్ యిందు ముఖ్యము. తంజావూరు మండలమున దిరువనండార్‌లో కాశీమఠము, తిరువవదుతురై అధినామ్, ఉత్తర అర్కాటు మండలములోని తిరువన్నామలైలో గల శైవసిద్ధాంత మఠములు ప్రధానములుగ వ్యవహరించుచున్నది.

ఇతఃపూర్వము వచింపబడినట్లు శైవ సిద్ధాంతమునకుగూడ శైవాగమములు ప్రమాణములు. 'సిద్ధాంతో వేదసారవత్' సిద్ధాంతమన వేదసారమనియు, 'వేదాంతార్థం ఇదం జ్ఞానం సిద్ధాంతం పరం శుభం' సిద్ధాంతమనెడి యీ జ్ఞానము వేదాంతార్థమై, పరమై, శుభప్రదమైనది అనియును ప్రభేద, సుటాగమములు వచించుచుండము నీ శాస్త్రము వైదికమైయున్నను, ఔపనిషదమైన పరబ్రహ్మమును సగుణ సాకారముగ నొనరించి, పారమార్థికతను సులభతరము గావించినది. అందులకై

యిరువది ఎనిమిది ఆగమముల నాధారముగ గొని, వాని సంపూర్తిగ గ్రహించి, అసమానక్రియ దమిళములోనికి అనువదించి. సామాన్య ప్రజానీకమునకు అందించి, శైవ సిద్ధాంతము ప్రాబల్యమును గడించినది. పూర్వమే మనము గాంచియున్నట్లు యీ శైవము శివప్రోక్తము. దీని ప్రస్తావనము బ్రహ్మసూత్రములగూడ (2 2. 35-38) బాదరాయణ మహర్షి చంద్రునిచే గావింపబడియున్నది.

ఇట్లు వేద, ఆగమ శాస్త్రములేగాక, శ్వేతాశ్వతరాది యుపనిషత్తులు, నాయనారుల రచనములును, శైవసిద్ధాంత నిర్మాణమునకు మిక్కిలి సహాయకారులైనవి. ముఖ్యముగ దిరుమూల నాయనారు రచించిన తిరుమంత్ర గ్రంథము, తర్వాత శైవ సిద్ధాంత నిర్వచనమున కెక్కువ కారణమై యున్నదని తజ్జుల భావము. ఈతడు ప్రత్యభిజ్ఞ స్థానమునుండి, అనగా గాశ్మీరమునుండి శివయోగిగ నరుదెంచినట్లు పూర్వము చూచియున్నాము. అతని గ్రంథమును తిరుమందిరము అనియు నందురు. తమిళదేశమున శైవమును ప్రథమతః బోధించినవా డితడని కొందరందురు. ఇతడు క్రీ. శ. మొమ్మిదవ శతాబ్దమునకు జెందినవాడని నుడి. తమిళదేశీయ శైవ గ్రంథముల నొక పద్ధతిపై గ్రోడీకరించినవాడు నంబి ఆండార్ నంబి. ఇతడు పదునొల్లవ శతాబ్దమునకు జెందును. ఆ సాహిత్యమును పది గ్రంథములుగ రూపొందించెను.

అందు మొదటి మూడు గ్రంథములు తిరుజ్ఞాన సంబంధుని 384 పదిగములును, నాలుగునుండి ఆరువరకు గల మూడు గ్రంథ

ములు తిరునావుక్కరసుయొక్క 307 పదిగములును, సుందరమూర్తి యొక్క 100 పదిగములు నేడవ గ్రంథముగను, మాణిక్క వాచగారుని 'తిరువాచకం' ఎనిమిదవ గ్రంథముగను, తర్వాత తొమ్మిది రచయితల తిరుశైప్పములు తొమ్మిదవ గ్రంథముగను, తిరుమూలారుని తిరుమందిరము పదియవ గ్రంథముగను అతడు విభజించెను. అంత నా నంబి, యితర రచనముల జేర్చి పదునొకండవ గ్రంథమును నిర్మింప, నాయనారుల చరిత్రలతోగూడిన 'పెరియ పురాణము'ను పండ్రెండవ గ్రంథముగ శైవులు స్వీకరించిరి. ఈ క్రోడీకరణము కాలసూచికము కాదనుట స్పష్టము.

శైవమునొక సిద్ధాంతరూపమున దీర్చిదిద్దుటకు 'శివజ్ఞానబోధ' అని మైకండార్ పదమూడవ శతాబ్దమున కృషిజేసెను. ద్వాదశ సూత్రములతోడను, వృత్తులతోడనున్న యీ గ్రంథమున బశు, పాశ, పతుల వివరించి, శైవసిద్ధాంత మూలమును జిత్రించిన యీ రచయిత మైకండార్, వేదము గోవుగను, ఆగమము దాని క్షీరముగను, అప్పార్, తిరుజ్ఞాన సంబంధార్, సుందరమూర్తి, మాణిక్క వాచకారు గానముచేసిన పద్యములు అందలి ఘృతముగను, దాని నతడు రుచిచూచినట్లు రచించికొనియున్నాడు.

ఈ విధముగ నీ తమిళ గ్రంథ వ్యాపకము జరుగగ, నీ శైవ సిద్ధాంతమునకు బరమాధారముగ నీలకంఠాచార్యుని బ్రహ్మసూత్ర భాష్యము ప్రధానముగ నున్నది. ఈతడు ఆ భాష్యమును శివపరముగ నిర్మించెను. కాని నీలకంఠుని కాలనిర్ణయమున అభిప్రాయ భేదములు

గలవు. కొందరు యాతని క్రీ. శ. పదునాల్గవ శతాబ్దమునకు జెందిన వాడని అభిప్రాయమును వెలువరింప, నతడు అద్వైతాచార్యుడైన శంకర భగవత్పాదునకు బ్రాచీనుడని నీలకంఠభాష్య పీఠికా రచయిత ముదిగొండ వీరేశలింగారాధ్యుని అభిప్రాయము. భారద్వాజస గోత్రీకుడైన నీలకంఠుడు, హైదరాబాదు రాష్ట్రమున గల కాళేశ్వరక్షేత్ర వాసి యని కొందరును, కాళహస్తి క్షేత్రవాసి యని కొందరును, భావించెదరు. గౌరీదేవి విశ్వారాధ్యులు అతని జననీ జనకులు. శ్వేతాచార్యునినుండి శాంభవీ దీక్ష గైకొని, శైవమత ప్రచారమును నీలకంఠుడు కావించెను. అతనికి సర్వమంగళాదేవి భార్యగ నుండెను. వారికి సోమేశ్వర, అఘోరనాథ, కాళేశ్వర, శ్రీగిరి అను నల్వురు పుత్రులు జనించిరి. నీలకంఠాచార్యుడు వేదవేదాంగ పాండిత్యము నార్జించిన పిమ్మట శ్వేతాచార్యుడు తన గురుపీఠమునకు బట్టాభిషేకము గావించెను. అంతట హరదత్త, సోమశేఖర, భవదేవ, భీమేశ్వరులను నల్గురు శిష్యులు ప్రధానముగ నేర్పడిరి. నీలకంఠాచార్యుడు బ్రహ్మసూత్రములకేగాక, శివపరముగ ఉపనిషద్గీతలకుగూడ భాష్యముల రచించి, ప్రస్థాన త్రయముల బూర్తిజేసెను. వేదాగమముల సమస్థాయినుంచి, రెండింటి సమన్వయింప నెంచి, శివాద్వైతమును బూర్తి సనాతన మొనరింప నీలకంఠాచార్యుడు భాష్యత్రయ రచనమునకు బూనెను. అతనికే శ్రీ కంఠుడనియు నామాంతరము కలదు. నీలకంఠాచార్య నామధేయులు పెక్కురు చరిత్రలో

143. Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p 723.

గానుపించుటచే, నీ భాష్యకర్త నీలకంఠు డెవరు అను సంశయము విమర్శకులలో గోచరము. కాని విద్యారణ్య విరచిత శ్రీ శంకర విజయమున, బ్రహ్మసూత్ర భాష్య కర్త నీలకంఠాచార్య్ డొకడు శంకరాచార్యునితో వివాదము సల్పి, పరాజితుడైనట్లు తెలుపబడి యున్నది. ఇచట నీలకంఠుని శంకర కాలమువానిగ గావించి, శంకరోత్కర్షముకై నీలకంఠుడోడినట్లు విద్యారణ్యుడు రచించెను గాని, భాష్యకర్తయగు నీలకంఠుడు శంకరునకు బ్రాచీనుడని వీరేశ లింగారాధ్య అభిప్రాయము. 144 అంతియగాక నీలకంఠ భాష్యమును బింబముగ నుంచుకొని శంకరాదులు భాష్యముల చిత్రించినట్లుగూడ ఈతని తాత్పర్యము. ఇతడు రామానుజుని కాలీనుడనియు నందురు. అప్పయదీక్షితుని ఉద్దేశ్యమున నీలకంఠుడు రామానుజ పూర్వమువాడై యుండుటచే, నీలకంఠ భాష్యము ననుసరించి రామానుజుడు తన భాష్యముల నిర్మించెనట.

నీలకంఠ తాత్పర్యము జూచినచో నది కేవల వైదిక శివాద్వైతముగ గొందరి నమ్మకము. శివాద్వైత మనగా శంకరాద్వైతమువలెగాక, శివ విశిష్టాద్వైతమనియు, అది రామానుజీయ విశిష్టాద్వైతమువంటిదే యగుననియు దోచును. విష్ణుపదమునకు శివపద ముపయోగింపబడినట్లు కనుపించును. కాని శివ విశిష్టాద్వైత మనిగాక, విశిష్ట శివాద్వైతముగ దీనికి నామాంతరము గలదు.

144. శ్రీ ముదిగొండ వీరేశలింగారాధ్య పీఠిక : శ్రీ నీలకంఠ భాష్యము, 7.

రామానుజీయ విశిష్టాద్వైతముతో గొన్ని విషయముల భేదించును, దన ప్రత్యేకతను శివాద్వైతము కాపాడుకొనెను. నీలకంఠునకు అద్వైతము ప్రధానమై, శివుడు చేతనాచేతనాత్మకుడే విశిష్టుడు అని వచించును. కాని అతడు అత్యంత భేదాభేద, అత్యంతాభేదాభేద, అభేదభేదాభేద వాదముల నంగీకరింపడు. బ్రహ్మ జగత్తులకు అత్యంత భేదమునుగాని, అత్యంత అభేదమునుగాని నీలకంఠాచార్యుడు గైకొనడు. ప్రపంచ మిథ్యాత్వము అంగీకార్యముకాదు. కాని అప్పయ దీక్షితుని తాత్పర్యమున నీలకంఠుడు సంపూర్ణ అద్వైతవాదియై యుండి, సామాన్యులకొరకు విశిష్ట శివాద్వైతమును ప్రతిపాదించెను. రామానుజునివలె నద్వైత వాదమును నీలకంఠుడు ఖండింపలేదనియు అప్పయ దీక్షితుని సమర్థనము. సామాన్యులకొరకై అతడు సగుణా రాధనమును బోధించెనట.

నీలకంఠుడు శైవసిద్ధాంతమునుండియు గొన్ని విషయముల భేదించును. ఈతని భావమున జీవుడు అణువుగనుండ, సిద్ధాంతమున నతడు విభువు. అటులే ఈశ్వరుడు కేవలము నిమిత్తకారణము మాత్రమని సిద్ధాంతము బోధింప, నీలకంఠుడు ఉపాదాన కారణత్వ మునుగూడ శివుని కొనంగును. నీలకంఠునికి శివుడు జ్ఞానస్వరూప డగుటయేకాక, జ్ఞాతయునై యున్నాడు. పరమ శివునకు అభౌతిక కాయమున్నట్లు అతని విశ్వాసము. ప్రపంచము సత్యమై, నిత్యమై, శివుని శక్తిరూపముగ నున్నది. అది పరమశివుని పరిణామ స్వరూపము. అయినను అత డతీతుడని స్పష్టపరచును. ఈ విధముగ

నతని ముఖ్య సిద్ధాంతము లెవ్వియో తీర్మానింప గష్టసాధ్యము. అయినను అతనిని శైవసిద్ధాంత ఆచార్యులలో నొకనిగ వారు గైకొనిరి.

ఈ విధముగ నీలకంఠాచార్యుడు వేదాగమములకు, సంస్కృత ద్రావిడములకు, ప్రాచీనార్వాచీనములకు సమన్వయాచార్యుడై, దాక్షిణాత్య శైవ సంప్రదాయమున ద్రుముఖస్థానము నలంకరించెను.

శైవ సిద్ధాంత తాత్పర్యము

సామాన్య శైవమునకువలె శైవసిద్ధాంతమునకు ఆధారము పతి, పశు, పాశము లనబడు తత్త్వత్రయము. సిద్ధాంత వివరణమున నీ తత్త్వత్రయ వివరణమును ద్రథమ భాగముగ నేర్పరచి, దానికి విద్యాపాదముగ నామకరణ మొనర్చినది. అంత క్రియా, యోగ, చర్య లనబరగు మూడు పాదముల జేర్చి, శైవసిద్ధాంతము మొత్తమునకు పాద చతుష్టయముతో నలంకృతము.

ప్రథమపాదమున తత్త్వత్రయ విచారము సల్పి, మంత్ర ప్రాముఖ్యతను బోధించి, మంత్రాధిష్ఠాన దైవమును నిర్ణయించుచు, అనుష్ఠానమునకై దీక్షాక్రమము నుపదేశించును. శైవసిద్ధాంతము ద్వితీయ పాదము దీక్షావిధిని బోధించును. తృతీయ పాదము ధ్యానాదిక్రమ వివరముల వ్యక్తపరచును. సాధన మనబడు చతుర్థ పాదము అవసరానవసర అనుష్ఠానముల వెలిబుచ్చును.

శైవ సిద్ధాంతమునకుగూడ పతి శివుడే యగుచున్నాడు. అతడు జీవుని పుణ్యపాప కర్మానుసారముగ ప్రవృత్తు డగు చుండును. అందుచే నతని సృష్టి కార్యము జీవ కర్మాధీనముగ నుండును. అతడు పర్వజ్ఞుడు. అభౌతిక శక్తిస్వరూపుడు. అతనికి సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానుడను మంత్రరూప శరీర ములు గలవు. ఇవియే అతనికి బంచ ముఖములుగూడ నగును. ఇవి శివునకు వివిధావయవములనియు నందురు. వానిని పంచ భూతములకుగూడ నన్వయించెదరు. ఈ ముఖముల ద్వారమున బరమ శివుడు, సృష్టి స్థితి లయ తిరోధాన అనుగ్రహముల నిర్వ హించును. 'సర్గస్సంసార సంరంభ స్తత్ప్రతిష్ఠా స్థితి ర్మతా। సంహారో మర్దనం తస్య తిరోభావ స్తమగ్రహ్యమః। తన్మోక్షోఽను గ్రహ స్తన్మే కృత్యమేవం హి పంచకం।' సంసారారంభము సర్గము అనగా సృష్టి అనియు, సంసారవృద్ధి స్థితి యనియు, సంసార నాశనము సంహారమనియు, సంసారము నుద్ధరించుటయే తిరోభావ మనియు, ముక్తి నొసంగుటయే అనుగ్రహమనియు బంచ కృత్య ములు తెలుపబడునని శివపురాణ వాక్యము. పృథివి యందు సృష్టి, జలములందు స్థితి, అగ్నియందు సంహారము, వాయువునందు తిరో ధానము, ఆకాశమునందు అనుగ్రహము గోచరము అనియు శివ పురాణమున విశ్వేశ్వరసంహిత (10.8) తెలుపుచున్నది. మంత్ర, మంత్రేశ్వర, మహేశ్వర, ముక్తులు పరమశివుని స్వభావములుగ పరిగణింపబడును.

జీవుడు పశు వనబడును. అతడు క్షేత్రజ్ఞ నామకుడై అణు రూపమున నుండును. కాని అతడు నిత్యుడు, సర్వవ్యాప్తుడు. జీవు లసంఖ్యాకములు. ముక్తదశలో జీవుడు నిత్య జ్ఞాన క్రియా శక్తులతో శివుడే యగును. భవత్వము నొందియున్నను ముక్తులు, శివునిపై నాధారపడుచు అస్వతంత్రులై విరాజిల్లెదరు. విజ్ఞానకళ, ప్రళయాకళ, సకళ రూపముగ జీవులు త్రివిధము. విజ్ఞాన, యోగ, నన్యాపము లచే కర్మ సంస్కార నాశ మొనరించి మలశేషము గలిగియున్న వారు ప్రథములు. మహాప్రళయమున ఇంద్రియాది యుపకరణముల బాసి, సంస్కారమలముల గలిగియున్నవారు ద్వితీయులు. మల కర్మ మాయ లనబడు పాశత్రయమును గలిగినవారు సకళులు. విజ్ఞానకళ జీవులు, సమూప్తకలుష అసమూప్త కలుష రూపమున ద్వివిధము. అనంత, సూక్ష్మ, శివోత్తమ, ఏకనేత్ర, ఏకరుద్ర, త్రిమూర్తిక, శ్రీకంఠ, శిఖండిసను విద్యేశ్వరాష్టక రూప సాధనముల సమూప్త కలుషులు పొందెదరు. అసమూప్తకలుషులు నప్తకోటి పరిమిత మంత్రస్థానములను శివునిచే అధిష్ఠించెదరు. ప్రళయాకళ జీవులును, పక్వపాశద్వయులు, తద్విలక్షణులు అని ద్వివిధము. అందు ప్రథములు మోక్షము నొంద, ద్వితీయులు పుర్యష్టక బద్ధులై జననమరణ పరంపరలో మునిగియుందురు. పుర్యష్టకము సూక్ష్మ శరీరమునకు నామాంతరము. అంతఃకరణ ధీ, కర్మ కారణములు పుర్యష్టకము నాబడు సూక్ష్మ శరీరము. శబ్ద స్పర్శ రూపరస గంధ పంచకము, బుద్ధి మనస్సు అహంకారములు అష్ట పురులనియు నందురట. ఈ విధముగ బుర్యష్టకము గలిగి పుణ్యనంపన్నులైన

వారు మహేశ్వరునానందముచే భువనపతిత్వమును బొందుదురు. సకళజీవులుగూడ పక్వకలుష అపక్వకలుష విభేదమున ద్వివిధము. పక్వకలుషుడు అష్టోత్తరశత మంత్రములకు మంత్రేశ్వరత్వమును బొందును. అతనికి బరమేశ్వరుడే గురువై మోక్షమును కలుగ జేయును. సూక్ష్మరూపులై అపక్వ కలుషులుగ నున్న జీవులు కర్మానుసారము సుఖదుఃఖ ద్వంద్వముల భోగభాజనులగుదురు.

పాశము, మల కర్మ మాయా రోధశక్తి రీతిగ చతుర్విధము. పురుషుని, దృక్ క్రియాశక్తులచే, ధాన్యముపై పొట్టువలె నావరించు నది మలము. ధర్మాధర్మరూపమై ఫలాభిలిషితమై, బీజాంకురన్యాయ మున ప్రవాహరూపమై, అనాదియై యున్న కర్మసంస్కారము కర్మ యందురు. 'భాత్యస్యాం శక్త్యాత్మనా ప్రళయే సర్వం జగత్, సృష్టౌ వ్యక్తిం యాతీతి మాయా' ప్రళయకాలమున సృష్టి ఎందు లయించునో, ఎందుండి ఆవిర్భవించునో, అది మాయా అని నిర్వ చనము. రోధశక్తి శివశక్తియై ముందుగల పాశ త్రయమును గ్రమపరచి, పురుషుని నైజమును మరుగుపరచుటచే నదియు పాశమైనది.

ద్వితీయ పాదము క్రియాపాదము నాబడును. ఇందు మంత్ర సిద్ధి, సంధ్యావందన, అర్చన, జప, హోమ, నైమిత్తిక కర్మ, పాశుపత వ్రతము, శాంభవీ వ్రతము, శిరోవ్రతము నాబడు దీక్ష, మొదలగు విషయములు బోధితము. వీనివలన నుపాసకునకు శివ

యోగము, శివోపాస్తి, శివధ్యానము, శివ జ్ఞానము, శివభక్తి యనెడి సమాధి నిష్ఠ సుకరమగును.

తృతీయమైన యోగపాదము షట్‌త్రింశతి (ముప్పదియారు) తత్త్వములు, తదధిష్ఠాన దేవతలు, లోకాధిపతులు, జీవుడు, పాలకులు, శక్తి, విశ్వకారణమైన మాయ, మహామాయ, అష్టసిద్ధులు, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధి, ఆసనముల గూర్చి వివరించును.

చర్యాపాదమైన చతుర్థము, తపస్సు, పవిత్రీకరణము, ప్రాతి పదికలు, శివలింగ తత్త్వములు, ఉమామహేశ్వరులు, నందీ నందీశ్వరాది గణపతులు, రుద్రాక్షమాల అంత్యక్రియలు మొదలు గాగల విషయముల బోధించును.

పాశుపత సిద్ధాంత శాఖలు ద్వైతములై, శివజీవ విభేదమును దెలుపును. ముక్తదశలో జీవుడు అజ్ఞానశక్తుల బాసి, సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వముల నొందునని పాశుపతము వచింప, శివాద్వైతము సృష్టిశక్తిలేని శివుడుగ ముక్తుడగునని బోధించును.

ఇంచు బ్రహ్మచర్య గార్హస్థ్యములు మాత్రము నియమితములై, వానప్రస్థ సన్న్యాసములు ఐచ్ఛికములుగ నున్నవి. అందును హంస, పరమహంస, సన్న్యాసములు కలియుగమున నిషిద్ధములని వీరి తాత్పర్యము. కుటీచక, బహూదక, సన్న్యాసములు గ్రాహ్యములని

వీరి నమ్మకము. ఇవియు నైచ్ఛికములు మాత్రమే యగును. జ్ఞానము ప్రత్యేకముగ లేనిదై, ఉపాసనమే జ్ఞానము నాబడును. ఇదియే భక్తియనియు అభిప్రాయము. పాశుపతులకు శిఖా యజ్ఞోపవీత లింగధారణ సహితమై త్రిదండధారణాత్మకమైన బహూదక సన్న్యాసము అంగీకార్యము. అదియే త్రిదండి సన్న్యాసము.

ఇట్లు కొన్ని విషయముల నన్యమతములతో విభిన్న భావముల గలిగియు, నీ శైవ సిద్ధాంతము దక్షిణాపథమును సంపూర్తిగ నాక్ర మించి, దక్షిణ భారతమున శైవముగాక అన్యము లేదేమో అని యనిపించు విధానమున సర్వవ్యాప్తి నొందినది.

వీర శైవము

శుద్ధశైవమితి ప్రోక్తం వీరశైవ మతః పరమ్।
సర్వేషామపి శైవానాం విరశైవం మహత్తరం॥

వీరశైవము శుద్ధశైవమని చెప్పబడును. సర్వ శైవములలో వీరశైవము మహత్తరమైనదనియు నుతింపబడిన నీ వీరశైవము, పూర్వోక్త శైవమత శాఖలలో నొక ప్రముఖవిధానమై, ఆంధ్ర కర్నాటక మహారాష్ట్రీయుల నధికఅవలంబకుల గలిగియున్నది. ఇది పంగాయత మతమనిగూడ ప్రఖ్యాతము. పండ్రెండవ శతాబ్దమున వీరశైవమును దక్షిణాపథమున ప్రబల మతముగ నొనరించిన బసవేశ్వరునివలన పూర్వ వీరశైవమునకు లింగాయత మతమని నామాంతరము గలిగినట్లు కొందరి అభిప్రాయము. అది కేవలము

పారమార్థిక సంస్థ యగుటయేగాక It was spiritual as well as social institution, organised by Basava and presided over by Allama Prabhu, a great saint 145 అది యొక సాంఘిక సంస్థయై, బసవదేవునిచే నిర్మింపబడి, అల్లమప్రభు అధ్వర్యమున మండెను.

పండ్రెండవ శతాబ్దమున శైవము దక్షిణమున క్షీణించి, జైన వైష్ణవములు విజృంభించిన కాలమున వాని నిరోధించి, శైవము నుద్ధరింప అదనుకాల మానన్నమయ్యెను. ఆట్టి అవకాశము అతిమానుష ఘటికుడైన బసవునకు లభించినది. కాని ప్రాచీనత ఒక ప్రమాణ హేతువుగ విశ్వసించి, కొందరు లింగాయతులు వీరశైవ ప్రారంభమును బసవునకు అన్వయింపక, పంచాచార్యులవలెగు రేవణారాధ్య, మురళీధరారాధ్య, ఏకోరామారాధ్య, పండితారాధ్య, విశ్వారాధ్యులను వారు దీని స్థాపించినట్లును, ఆ ఆరాధ్య పంచకము, మైసూరులోని బలిహళ్ళి, బళ్లారిజిల్లాలోని ఉజ్జయిని, హిమాలయములోని కేదారము, ఆంధ్ర ప్రదేశములోని శ్రీశైలము, ఉత్తరరాష్ట్రమునగల వారణాశి ప్రదేశములగల లింగములనుండి జనించిరనియు విశ్వసించెదరు. వారు వివిధ కాలముల వివిధ స్థితులలో జనించిరట. కాని అది సత్యదూరమని విజ్ఞుల వాదము. అందు కొందరు బసవదేవుని సమకాలికులును, గొందరు అతని తర్వాతవారును అని గ్రాహ్యము. అందుచే వీరశైవ మతి ప్రాచీనము

145. Sri Kumaraswami : The Cultural Heritage of India, Vol. 4, p 99.

గాక, That this institution, so important in the religious history of India was founded by Basava about A.D. 1160 145 భారతీయ మతచారిత్రమున నతి ప్రాధాన్యమైన యీ సంస్థ క్రీ. శ. 1160 వ సంవత్సరమున బసవేశ్వరునిచే సంస్థాపిత మని, ఆచార్య కుమారస్వామి నిశ్చయము.

అట్లుగాక వీరశైవము పండ్రెండవ శతాబ్దమున బసవదేవుని చేత ప్రగమబద్ధమైనదని కొందరి అభిప్రాయము. 146 అతడు వీర శైవ సంస్థాపకుడుకాక, తన అధికార ప్రాభవమున దాని అభివృద్ధి గావించెనని భాండార్కరు మొదలైన పండితవర్గము యొక్క నిశ్చయము. 147 ఈ శాఖకు ముఖ్య తాత్పర్యముగ బ్రాహ్మణ ధిక్కారమును, వర్ణవ్యవస్థ వినాశము నుంచుకొని ప్రచారము సాగించుటచేతను, ఆగమాదిశాస్త్రములు సంస్కృతభాష నుండుటచే వాని సర్వజన గ్రహణముకొరకు స్థానికమైన కన్నడభాషలో రచించుటచేతను, వర్ణవిచక్షణలేక నెల్లర సమానత్వమును బోధించుట చేతను నీ వీరశైవము సుకరమై తక్షణ వ్యాప్తి నార్జించినది. తాత్త్వికముగ దోచు శుద్ధ సంఘసంస్కరణోద్యమము లింగాయత మనియు, నందుచే నది త్వరితముగ బ్రాహ్మణేతర సంఘముల వ్యాపించెననియు గొందరి అభిప్రాయము. మరియు ఆచార్య కుమార

145. Sri Kumaraswami: The Cultural Heritage of India, Vol, 4, p 99.
146. Sri Prabhu Shankar: The Vedanta Kesari, 1957, p 155
140. Sri R. G. Bhandarkar: Collected Works, Vol. iv, p 189.

స్వామి అభిప్రాయమున నీ సంస్థకు అసాధారణ ప్రజ్ఞ ప్రదర్శించు కన్నడ వచన సారస్వతము కర్నాటకులకు గర్వకారణముగ గల దగుటచేగూడ నీ లింగాయత మతము బహుళ జనాదరణమును పొందినది. 148 బసవేశ్వరుని 'వచనములు' నా కన్నడ గ్రంథములు are full of life and wisdom and full of a burning devotion, which they embody. Indeed, the Vachanas of Basava, Mahadevi and Allama are some of the most luminous utterances of the human spirit 149 సంపూర్ణగ సజీవనములై వివేక, జ్ఞానపూర్ణములై, తీవ్ర భక్తియుక్తములై యున్నవి. యథార్థమున బసవ, మహాదేవి, అల్లమల వచనములు మానవత్వమయొక్క అత్యంత ప్రకాశమాన వచనములు అనియు పండిత వీతారామయ్య వచించుము. అంతియగాక, లింగాయత మతమునకు ముఖ్య ప్రవక్త బసవేశ్వరుడు, నాటి భూపాలకునికి ముఖ్య అమాత్యస్థానము అధిష్ఠించియుండి, తన అధికారమునుగూడ సుపయోగించుటయు ముఖ్యహేతువు కానగును. బ్రాహ్మణాధిక్యతను నిరసించు నీ వీరశైవమునకు జాలవరకు సంస్థాపకాచార్యుడైన బసవేశ్వరుడు బ్రాహ్మణ జాతివాడై యుండుట గమనార్హము. ఆతని తర్వాత ఆచార్యుడు చిన్న బసవుడు, తన సోదరి నాగలాంబిక పుత్రుడు.

---

148. Sri Kumaraswami: The Cultural Heritage of India, Vol. 4, 99.

149. Sri V. Seetharamaiah: The Hindu, 26-10-1958

కాలాంతరమున శ్రీకరు డుద్భవించి, లింగాయతమును సనాతన మొనరింప, బ్రహ్మ సూత్రములకు నీ మతానుసారముగ భాష్యమును సంస్కృతమున రచించెను. అటులే మరల లింగాయతమున వర్ణ వ్యవస్థ పూర్వస్థితి నొంది, బ్రాహ్మణాది విభాగముల నుద్ధరించుకొని యుండుట విచిత్రము. అయినను, తన కాలమున అచంచల సంస్కరణ దీక్ష గలిగి, ఆచార్య రాఘవ వచించినట్లు Basava was a good reformer, a resolute and an independent thinker. He had a rare combination of a powerful will and a powerful intellect. He was an idealist in philosophy and a realist in his out look upon life 150 గొప్ప సంస్కర్తయై, విశ్చిత స్వతంత్ర ధీకుశలుడు. శక్తివంత మైన సంకల్పము, ప్రబలమైన బుద్ధియు, నతనిలో అసాధారణముగ గలసియున్నవి. తాత్త్వికముగ యోచనాపరుడు, జీవన వ్యవస్థా దృష్టికి అనుష్ఠానపరుడుగ బసవుడు రూపొందుటచే, నాటి సంఘము నెదుర్కొని, జైన, బౌద్ధ, వైష్ణవాదుల నరికట్టి, అసంఖ్యాక ప్రజానీకమునకు దన విశాల దృక్పథముతో దోడు నీడయై, అండ దండయై నిలచి, ఉద్ధరించియున్నాడు. యథార్థమున నత డొక శక్తి స్వరూపు డన్నను అతిశయోక్తి కానేరదు. అతని నామము ఆంధ్ర కర్నాటక మహారాష్ట్రములలో నింటింట వెలసి, కాలక్రమమున నాతడే ఆరాధ్య దేవుడై, జంగమ నామము వహించిన శైవుకుల సందీశ్వరుని అవతారమై, సుస్థిర యశోవిరాజితుడు కాగలిగెను. అది అతని అపార అద్వితీయ ప్రతిభాయుత జీవిత విశేషమేగదా!

---

150. Prof. T. S. Raghavan: The Vedanta Kesari, 1958, p 155.

బసవ, బస్వ, బస్వన, బస్వప్ప, బసవన్న, బసవదేవ, బసవేశ్వరాది నామాంతరములతో విరాజిల్లు నీ ప్రవక్త శ్రీశైల మహాక్షేత్రమునకు బశ్చిమముగనున్న హింగుళేశ్వర పార్వతీ అగ్ర హారమున, మాధవీ మాదిగరాయ లను బ్రాహ్మణ దంపతులకు జనించెను. ఆ భక్తదంపతుల భక్తి ప్రభావమున నానందమొందిన శివుడు, నందీశ్వరుని అట జనింప నాదేశించినట్లు బసవపురాణ వచనము. ఉపనయన కాలము ఆసన్నముకాగ, నతడు శివునే గురువుగ భావించి, విశ్వసించి యుండుటచే, సామాన్య మానవుడు తనకుపదేశింప నియ్యకొనడయ్యెను. అట్లు అచంచల శివభక్తితో విద్యా బుద్ధుల నార్జించి, జన గ్రామమునుండి, కళ్యాణ పట్టణమునకు వలసపోయి, అట నా దేశమును పాలించుచున్న బిజ్జలరాయని ఆస్థానమున గల ఒక దండనాయకుని కుమార్తెను వివాహమాడెను. ఆ ప్రభువు క్రీ.శ. 1157 నుండి 1167 వరకు పాలించెను. బసవ దేవుని సోదరిని ఆ బిజ్జలరాయనికిచ్చి పరిణయము జేసినట్లు కొందరు వచించెదరు.

కాని బసవదేవుడు బారమార్థిక తృష్ణచే సంగమేశ్వర క్షేత్రమున కేగి, అట సంగమేశ్వర స్వామిచే వీరశైవమును నుపదేశముగ బొందెను. మరల బసవుడు తన మాట మరణించుటచే బిజ్జలరాయనిచే నాహ్వానింపబడి, దండనాయక పదవి నలంకరించెను. ఈ కాలమున దన సోదరి చెన్నబసవుని గనెను. ఈతడే తన మాతులుని మరపించు శక్తిసామర్థ్యముల, విద్వాద్వైదుష్యముల గడించి, లింగాయత ప్రచార కార్యక్రమమున గాలాంతరమున బ్రబల శక్తుడై రూపొందెను.

కళ్యాణ నగర ప్రభువైన బిజ్జలరాయుడు జైనమతావలంబకుడై యుండ, దన పరిసరములుగూడ జైనులచే ప్రావృతము. కాని బసవుడు వీరశైవమునకు జెందినవాడై, తన ప్రభావ శక్తుల దాని అభివృద్ధికై యుపయోగించుచుండెను. మరియు, జంగములు నాబడు వీరశైవులకు నితడు అనేక విధముల దోడ్పడుచు, నందులకై ప్రభుత్వ ధనమునుగూడ విరివిగ నుపయోగింపజొచ్చెను. ఇంత ప్రతిభాసంపన్నుడై యుండియు బసవేశ్వరుడు మాత్రము, ప్రభువును దన శైవమునకు ద్రిప్పుకొనలేకపోయెను. అటులే నిసవురిమధ్య నంతరము లేర్పడెను. బసవునికి బిజ్జలరాయనికి మధ్య అభిప్రాయ భేదములు పెరిగి, యుద్ధములుగూడ స్వల్పముగ జరిగినట్లు చరిత్ర.

అంత బసవేశ్వరుడు కళ్యాణ పురమును వదలి, సంగమేశ్వర మును గేంద్రముగ నుంచుకొని, తన వీరశైవ ప్రచారము నుద్ధృ తముగ సాగించుచుండెను. శైవుల బాధించుచున్నాడని వీరశైవుడైన జగద్దేవుడు, కొందరి సహాయమున రాజా స్థానమును జొచ్చి, సభా మధ్యమున బిజ్జలి ప్రభువును జంపెను. అంత నా పురమున నరాచకము ప్రబలి పట్టణ మంతయు నశించెను. దీనికంతటికి కారణము బసవుడే యని కొందరందురు.

బసవుడు సంగమేశ్వరుననే యుండుచు, దన శివారాధన ప్రచారముల జేయుచుండెను. తన అసాధారణ వ్యక్తిత్వమున నా వీరశైవమును దక్షిణమున నొక శక్తివంతమైన మతరూపముగ నొనర్చి, ఆ మహానుభావుడు, సంగమేశ్వరమున శివసాయుజ్యము

నొందెను. ఇతడు పూర్వాచార్యులచే నెలకొల్పబడిన వీరశైవమును తన అసమాన శక్తిసామర్థ్యములచే మహాసంస్థగ రూపొందించి, అతడే దాని సంస్థాపకుడు అను సంశయము నెల్లరకు జనించు నంతటి ప్రాధాన్యము నందు సాధించి, దానికి లింగాయత మతముగ గూడ నొక ప్రత్యేక నామము నొసంగి కన్నుమూసెను. కాని అతని దివ్య తేజము లింగాయత హృదయముల నేటికిని నిండి, వారికి దగు ప్రోత్సాహ శక్తుల నొసంగుచు, నా మతమును ఉజ్జీవింప జేయుచున్నది. బసవేశ్వరుని మహత్కార్యములలో శివానుభవ మండప స్థాపనము చాలముఖ్యము. ఆదియే వీరశైవమునకు మూల కేంద్రము. దానికి అల్లమ ప్రభువును అధ్యక్షునిగ నేర్పాటుజేసెను. దాని క్రీ.శ. 1160 వ సంవత్సరమున స్థాపించెనట. దీనిమూలముగ వీరశైవము నజీవరూపము నొందినది. దీనిని రాజులు, పౌరులు, వ్యాపారులు సామాన్యులు మొదలగు వారెల్లరు ఆశ్రయించి, తా మభివృద్ధి జెంది, సంస్థను బుష్టి గలిగించిరి. అట మూడువందలకు బైగ పండితులుండి సిద్ధాంత చర్చలు సాగించుచుండెడివారట. అందు అరువదిమంది స్త్రీ విదుషీమణులుగూడ నుండెడివారట. వారిలో ప్రముఖురాలు అక్కమహాదేవి కన్నడభాషకు భూషణముగ ప్రసిద్ధి గాంచిన వచన గ్రంథములు యీ కేంద్రస్థానమునుండియే వెలువడి నవి. అనుష్ఠానముల జేయుట, జేయించుటయందుగూడ నీ సంస్థ ముఖ్య కేంద్రముగ నుండెడిది. సాంఘిక సమస్యల నిర్ణయించుట, స్త్రీ జనోద్ధరణము, వర్ణ వ్యవస్థా నిర్మూలనము, అస్పృశ్యతా నివారణము, కార్మికజీవిత గౌరవము, నిరాడంబర జీవనములు !

కేంద్రము ముఖ్య కార్యములుగ నుండుకొనెను. కేదార, శ్రీశైల, బళెహోన్నూరు, ఉజ్జని, కాశీలలో వీరికి సుప్రసిద్ధ పంచ మఠములు గలవు. కర్ణాటకమున వీరికి శతాధిక మఠములున్నవి. ఈ మతము నకు ప్రవక్తలు, ప్రచారకులు, రచనములు, సర్వము కర్ణాటక ఆంధ్రముల మాత్రమే యుండుటచే, నిది అన్యరాష్ట్రముల వ్యాపించి యుండలేదు. ఈ సిద్ధాంతముయొక్క ముఖ్యవిషయము గమనించెదము గాక.

లింగాయత తాత్పర్యము

వీరశైవము పూర్వోక్త పంచాచార్యులచే ప్రతిపాదింపబడినదను విశ్వాసము వీరశైవులలో ప్రబలము. శైవమువలె వీరశైవమునకు గూడ శివలింగము ప్రధానమై యున్నది. కాని లింగమును శరీరముపై ధరించుటయు, నది యొక తేజోరూపముగాన సాధకునిలో గల అజ్ఞానాంధకారము విచ్ఛేదమై పరిశుద్ధత గలుగుననియు, నది దేవతా స్వరూపమగుటచే, లింగధారణమున ముముక్షువు సర్వదా దేవతన్ని ధాన మహాభాగ్యమున జీవించుననియు బోధించి, అనుష్ఠించుచుండుటచే దానికి లింగాయతమనియు నామాంతరము.

ఆణవమల ప్రభావమున జీవుడు అల్పజ్ఞు డయ్యెగాని, యథార్థమున నతడు సర్వజ్ఞుడే. ఈ మల మహిమచే నతడు దృక్ దృశ్య ద్వంద్వమునకు జారును. అది మాయామలము. ఈ మాయా మలశక్తిచే బాహ్యాభ్యంతర సృష్టియంతయు జరుగును. ఇందుచే

ధర్మాధర్మ ప్రవృత్తుడై సంసార చక్రమున జీవుడు పడిపోవును. ఇది కర్మమల మనబడును. కర్మమల జనితములు జాతి, ఆయు, భోగములు. ఈ మలత్రయ పాశబద్ధుడై జీవుడు పశువనబడును. శివుడు పతి నాబడును. జీవుడు పశుత్వమును బాసి అనంతత్వముతో సనుసంధింపవలెను.

అందులకై వీరశైవము దీక్షను గైకొన బోధించును. దీక్షతో లింగధారణము జేయవలయును. దీక్షాకాలమున గురువు శిష్యునికి శక్తిపాతము నొసంగును. దీక్ష, క్రియా మంత్ర వేధా రూపముల త్రివిధము. క్రియాదీక్షలో లింగధారణము జరుగును. మంత్రదీక్షలో మంత్ర ముపదేశింపబడును. వేధాదీక్షలో ఆ గురువు జ్ఞానమును శిష్యునికి బోధించును.

లింగాయతుల అనుష్ఠానము పంచాచార అష్టావరణములతో గూడియుండును. లింగాచార, సదాచార, శివాచార, భృత్యాచార, గణాచారములు పంచాచారము లనబడును. నిత్య లింగార్చనము లింగాచారమైయుండ, ధార్మిక ప్రవృత్తితో జీవించుట సదాచారము నాబడును. జంగమ పోషణముగూడ నిందంతర్గతము. వివిధ వృత్తులలో నున్నను లింగాయతులు వర్ణవిచక్షణలేక సపంక్తి భోజన, వివాహముల గావించుకొనుట శివాచారమగును. శివునియందును గౌరవమున భృత్యునిచందము వ్యవహరించుట భృత్యాచారము. సంఘ నిందా ద్వేషముల సహింపకుండుట గణాచారము అగును.

అష్టావరణములచే అల్పత్వమునుండి విమోక్షమునొంద సాధకు నకు సాధ్యమగును. ప్రాపంచిక విషయాభూతముల నుండియు నాతని నివి రక్షించును. గురు, లింగ, జంగమ, పాదోదక, ప్రసాద, భస్మ, రుద్రాక్ష, మంత్రములు అవరణాష్టకము. ఈ ఆవరణములే శైవేతరులనుండి వీరశైవుల వేరు పరచుచున్నవి. ఈ విధముగ లింగాయతుడు శివయోగి అనియు, శివశరణుడనియు ప్రసిద్ధి.

వీరశైవమున 'స్థల' పదము ప్రత్యేక ప్రాధాన్యతనొంది యున్నది. పరమార్థమును నిట 'స్థల' మందురు. 'స్థ' అనగా సృష్టి, స్థితుల సూచింప, 'ల' ఉపసంహారమును దెలియబరచి, సంపూర్ణ పరమాత్మను 'స్థల' శబ్దము బోధించును. అదియే పర బ్రహ్మము పరమశివుడు. విమర్శాశక్తి సహాయమున సృష్టి స్థితి లయ కార్యములు పరబ్రహ్మమున జరుగును పరమాత్మయొక్క ఆత్మ విమర్శయే పరామర్శముగ నాబడి శక్తి అగుచున్నది. అది శివునితో సామరస్యమున శక్తి శాక్తులవలె నవినాభావ సంబంధమున నుండును. ఈ శక్తి ప్రాబల్యమున శివునిలో లింగి, అంగ, ద్వంద్వము, శక్తిలో శక్తి భక్తియునేర్పడును. భక్తి యనగ నిట ఉపాసనమగును. లింగముపాస్యమై యుండ, అంగ ముపాసకుడై యుండును. లింగాంగముల మధ్య అనగా ఉపాస్య ఉపాసకుల మధ్య అంతరము నశించి, సామస్యమును బొందుటయే సత్ స్థలముగ వీరశైవము వచించును.

'స్థలము' లింగ అంగములుగ ద్వివిధమై మరల నొక్కొక్కటి త్రివిధముగ మారును. అంగము, త్యాగాంగ భోగాంగ

యోగాంగములగుచుండ, లింగము, యిష్ట ప్రాణ భావ లింగములుగ రూపొందెను. జీవునికి జాగ్రత్ స్వప్న సుప్తావస్థలలో, విశ్వ తైజస ప్రాజ్ఞులని నామములు గలవు. విశ్వుడు స్థూల ప్రపంచము పై మమకారమును బోనాడి, త్యాగాంగు డగును. అతనికి ఇష్ట లింగ మారాధ్యమగును. అటులే తైజసుడు సూక్ష్మ శరీరమున ప్రవర్తించు చుండుటచే నావిషయ ప్రవృత్తులపైగూడ బుద్ధి పోవకుండనుండు పరిశుద్ధ డగుటచే నతడు భోగాంగు డగును. అతనికి ప్రాణలింగము పూజ్యము. అంత ప్రాజ్ఞుడు కారణశరీర విశిష్టుడై, వాసనాచయమున శివేతరముగ నుండును. కాని మనో ప్రవృత్తులు తమ సహజ ధర్మముల బాసియుండుటచే శాంతి నొందియుండును. అతనికి పూర్వ శరీరము నశించి, నూతన కారణశరీరము పరిశుద్ధముగ గల్గును. అతడు యోగాంగుడై యుండ ఇచట లింగాంగ మేళనము జరుగును. ఈ యోగాంగునికి భావలింగము అర్చామూర్తి. ఈ విధముగ ఇష్ట ప్రాణ భోగ లింగములు పరమాత్మ యొక్క తత్త్వములు. ఇష్ట లింగము వ్యష్టిరూపమునను, ప్రాణలింగము సమష్టిరూపమునను, భావలింగము అనంతరూపమునను నా పరమాత్మ తత్త్వమును బోధించును.

మరల ఇష్టలింగము ఆచార, గురు లింగములుగ ద్వివిధము. ప్రాణలింగము శివ, చర లింగములుగ రెండు విధములు. అటులే భావలింగము, ప్రసాద, మహాలింగములై యొప్పారును. అదేవిధముగ త్యాగాంగుడు భక్తుడుగ 'శ్రద్ధాభక్తు'ల గలిగియుండ, నాతనికి ఆచార

లింగము పూజనీయమైయుండ, వతని స్థితిని 'భక్తిస్థల' మందురు. గురులింగముపై నిష్ఠాభక్తి గలిగి, మహేశుడై, అతడు 'మహేశస్థల' మనబడును. అంత భోగాంగుడు, శివలింగమందు 'అవధానభక్తి' గలిగి 'ప్రసాది' అయి 'ప్రసాదస్థల'ము నాబడును. చరలింగమున అతడు 'అనుభవభక్తి' గలిగి, ప్రాణలింగమై, 'ప్రాణలింగ స్థల' మని అందురు. యోగాంగుడు ప్రసాదలింగ ధ్యానపరుడై, అనంద భక్తి' గలిగి శరణుడై, 'శరణస్థల' మనబరగును. 'సమరసభక్తి'తో మహాలింగముతో నైక్యమై, ఏకుడై 'ఐక్యస్థల' మని వ్యవహారమును బొందును.

వీరశైవముగూడ నితర శైవశాఖలవలె ముప్పదియారు తత్త్వ ముల బోధించును. ఇవి చిత్, చిదచిత్, అచిద్రూపమున ద్రివిధములై, ప్రథమ పంచకము చిత్ రూపముగను, ద్వితీయము చిదచిదాత్మకమై, తర్వాత తత్త్వసప్తకమును గలిగి, తృతీయము చతుర్వింశతత్త్వము లతో అచిద్రూపముగ నున్నది. మరియు నిందు ప్రథమ పంచకము లోని ప్రథమ శివత్వము పరాశక్తితో ప్రసాదలింగముగను, ద్వితీయ మైన శక్తి ఆదిశక్తితో చరలింగముగను, తృతీయమైన సదాశివ తత్త్వము ఇచ్ఛాశక్తితో శివలింగముగను, నాలుగవది యగు ఈశ్వ రతత్త్వము జ్ఞానశక్తితో గురులింగముగను, పంచమమైన సద్విద్యా తత్త్వము క్రియాశక్తితో ఆచార లింగముగను వీరశైవము సూచించును.

లింగాయత తాత్పర్యమున నీ తత్త్వములలో నున్న ప్రపం చము అనభివ్యక్త స్థితిలో నముద్రమున దరంగ, ఫేనబుద్బుదాదులు

లయించి యున్నట్లు పర శివునిలో లయించి యుండునని యు, నముద్రమున మరల నవి ఉద్భవించునట్లు ఇవియు అభివ్యక్తమగు ననియు, నందుచే నీ సృష్టికార్యమున నెట్టి వినూత్నత్వము గానరాక, అవ్యక్తముయొక్క రూపాంతరము మాత్రమే అని విశ్వసించెదరు.

ఈ చందము వీరశైవ సిద్ధాంతము చాలవరకు పూర్వ శైవమునే తాత్త్వికముగ ననుసరించుచు, గొందరు పండితులు తాత్పర్యమున, రామానుజుని విశిష్టాద్వైతమునుబోలి, భక్తికి అధికతర ప్రాధాన్యత నొసంగియున్నది. అంతియగాక సమాప్తమున మనము గాంచినట్లు యీ మతము కొన్ని నూత్న పారిభాషిక పదముల నిర్మించి, వానికి వినూత్న నిర్వచనముల అన్వయముల గావించి యున్నది. మరియు నది పారమార్థికముగ నెంతకృషి సల్పియున్నదో అంతవరకు సాంఘికముగగూడ నంత శ్రమ దీసికొని సంఘ సంస్కరణము గావించియుండుట గమనార్హము. ఇంత సువిశాల మతశాఖను నిర్మించి, వ్యాపింపజేసిన అసమ ప్రజ్ఞాశీలుడు బసవ దేవుడు మననీయుడు, మాన్యుడు, పూజ్యుడు. అతని అచంచల దీక్షాయత్త చిత్తమునకు నమోవాక నహస్రములు.

సమాప్తి వచనము

నాగేంద్రహారాయ త్రిలోచనాయ
భస్మాంగరాగాయ మహేశ్వరాయ।
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై 'న'కారాయ నమః శివాయ॥

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ।
మందార పుష్ప బహుపుష్ప సుపూజితాయ
తస్మై 'మ'కారాయ నమః శివాయ॥

శివాయ గౌరీవదనారవింద
సూర్యాయ, దక్షాధ్వరనాశకాయ।
శ్రీనీలకంఠాయ వృషధ్వజాయ
తస్మై 'శి'కారాయ నమః శివాయ॥

వశిష్ఠ కుంభోద్భవ గౌతమార్య
మునీంద్ర దేవార్చిత శేఖరాయ।
చంద్రార్క వైశ్వానర లోచనాయ
తస్మై 'వ'కారాయ నమః శివాయ॥

యజ్ఞస్వరూపాయ జటాధరాయ
పినాకహస్తాయ సనాతనాయ।
దివ్యాయ దేవాయ దిగంబరాయ
తస్మై 'య'కారాయ నమః శివాయ॥

ఇట్లు శివ పంచాక్షరీ స్తోత్రము, ఇంతవరకు ఈ గ్రంథమున మీమాంసించియున్న శివస్వరూప లక్షణముల నన్నింటిని గ్రోడీకరించి, మధుర శ్లోకముల రూపొందించి, వేదముల మధ్య హృదయ రూపమున వెలుగొందినదై, అజ్ఞ మానవాంధకార నిర్మూలనపరమైన మహా జ్యోతి వంటిది శివ పంచాక్షరీ సంస్మరణము గావించియున్నది. అభ్యుదయ నిఃశ్రేయస రూప సుఖశాంతుల సాధకులకు ప్రసాదించు శివ శంకర స్వరూపుడై, ఎందెందు సాధకకోటియున్న వందడు, భౌతికావధుల దాటి, జాతి వర్ణ లింగ విభేదముల వతీతించి ప్రత్యక్షమై, సాధకుల కోర్కు లెంతటివైనను వర ప్రదాన మొసంగు నా పరమ శివుని యెంతని కొనియాడగలము। సర్వ దేశముల నా మూర్తి చిహ్నములే గోచరముగదా। ఎల్ల

శాస్త్రముల నా చిన్మయుని గాధాలహరి భూషణములే గదా: ఏకవి హృదయము పరికించినను నా సర్వ కళా స్వరూపుని సంస్తుతి పరంపరలేగదా: ఏ యోగి దహరము ప్రవేశించి చూచినను ఆ మూర్తామూర్త విధూరుని లింగస్వరూప ప్రదర్శనమేగదా: ప్రతిమగ, ప్రతీకముగా, నిరాకారముగ, నిరామయముగ, నెన్నెన్ని యుపాసనా రీతులు ప్రపంచమున గలవో అన్నింటికి దానే యన్ని తత్త్వములలో దోచి, శాంతి దాత యగుటగదా శివనామ విభూషితు డయ్యెను: తాత్త్విక విచారణమున ముఖ్య రీతులుగ ప్రఖ్యాతి నొందిన ద్వైతాద్వైత విశిష్టాద్వైతముల కాధారమైన తత్త్వము తానెయై, నెల్లరకు దానే గమ్యమై, పరతత్త్వమై, ప్రదర్శించు పరతత్త్వము శివతత్త్వముగాక వేరెద్ది యీ జగతి గలదు: కేవలము మాధవశాలలో నుండి, పశుత్వమున మునింగి, పశువే అనబడు అజ్ఞ మానవునుండి, అలౌకికానందమే నిమగ్న చిత్తముల ప్రపంచోపశమన ఉన్మనీ స్థిత ప్రజ్ఞులవరకు నెల్లర దృష్టపథముల దోచు నరమాన తత్త్వము యిదిగాక అన్య మెక్కడిది?

అట్టి శివంకర తత్త్వమునుగూర్చి ప్రగాఢంముగా యత్నించితిమి. అందులకై వేదవేదాంగ, ఉపనిషదాగమ, పురాణేతిహాస, పద్య, కీర్తనాది శాస్త్రగ్రంథముల తొచ్చితిమి. ఆ సర్వాతీతుని సమ్మోహన దివ్యమంగళాకారమును మనసా ధ్యానించుకొని మురిసిపోతిమి. స్థూల లింగాకారముల వెంట బడినించి, ఆకాశలింగమువరకు ఆతని మూర్తి వెంటనంటి, ఆత్మతత్త్వములో నతని ఐక్యతను గమనించి, అందును మనమైక్యము నొంది శివతత్త్వమునుగూడ తొందియుంటిమేమో:

ఈ మూర్తి నాశ్రయించి పరిణమించిన శైవ మతము గనుని వలె అనాదినిసిద్ధమై, వేదముతో సహోత్పన్నమై, గాలక్రమమున

ననేక శాఖోపశాఖలుగ మూర్తీభవించి, ప్రపంచమయొక్క నలు మూలల నావిర్భవించి యుండుటయు గాంచియున్నారము. అట్లు అతని విశ్వతోముఖ విశ్వరూపము వీనిని ఆకర్షించి చకితుల గావింపదు; ఆ దివ్యమంగళాకారుని జుట్టును పూర్వోక్త చందము సకలవిధ జీవులు, పన్నగ, నగ, వ్యాఘ్ర భూత, పిశాచాది గణములుగూర జేరి, ఆనందించి తరించినవి గదా; ఇక నితరుల విషయము తెలుపనేల?

ఆ మూర్తినిగూర్చి చింతించి, ధ్యానించి, అనేక తాత్త్విక సిద్ధాంతముల జిత్రించిన లకులేశాది బసవేశ్వరుని వరకుగల సర్వ విజ్ఞులు ధన్యులు. వారిననుసరించి, నియమపాలనమున శివ సాక్షాత్కార సాయుజ్యముల నొందిన అసంఖ్యాక శివయోగులు ధన్యాతి ధన్యులు. వారు శివనామ మహాత్మ్యముచే బునీతులై తరించి, సర్వ జగతిని బవిత్రము గావించిరి. వారి శక్తి అజేయము అద్భుతము. వారెల్లరకు 'సారభము' సహస్రాధిక నమస్కృతు లొనర్చుచున్నది. వారినెల్లరు గ్రహించి అనుసరించి, తరింతురుగాక అని విశ్వసించు చున్నది.

నమ స్సచ్చిదంబోధిహంసాయ తుభ్యం
నమ: కాలకంఠాయ కాలాత్మకాయ।
నమస్తే నమస్తాఘ సంహారకర్త్రే
నమస్తే మృషాచిత్తవృత్యేక భోక్త్రే॥

శివగీత - 7.87.

ఓ దేవదేవా; సచ్చిదానంద సముద్రమున హంసవైన నీకు నమస్కారము. గరళకంఠునికి, కాలాత్మునికి, సమస్త పాపసంహారునికి, మిథ్యాభూత చిత్తవృత్తులందు భోక్తవగు నీకు నమస్కారము.

హరి: ఓం తత్ సత్